'నా ప్రస్థానంలో ప్రతి మలుపూ జన జీవితంతో ముడిపడి ఉంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14 వెల: ₹ 6.50

సంపుటి: 18
సంచిక: 271

సోమవారం 22-12-2025

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

జెమీమా జోరు..

టి20లో శ్రీలంకపై 8 వికెట్ల తేడాతో నెగ్గిన భారత మహిళల జట్టు -10లో

యువ భారత్ పరాజయం

ఆసియా కప్ అండర్-19 టోర్నీ ఫైనల్లో పాకిస్తాన్ గెలుపు -10లో

కాంగ్రెస్.. దేశ వ్యతిరేకి

దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో కాంగ్రెస్ పార్టీ తలమునకలైందని.. చొరబాటుదారులకు అండగాఉంటోందని ప్రధాని మోదీ అన్నారు.

వివరాలు 6లో ▸



బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో పార్లమెంటు ఆమోదించిన వీబీ జీ రామ్ జీ బిల్లుపై రాష్ట్రపతి ముర్ము ఆదివారం సంతకం చేశారు.

వివరాలు 6లో ▸



మారుమూలల్లోనూ హలో హలో!

మారుమూల ప్రాంతాలకూ మొబైల్ కనెక్టివిటీ అందించేందుకు వీలుగా ఇస్రో బుధవారం ఉపగ్రహాన్ని ప్రయోగించనుంది.

వివరాలు 6లో ▸

స్థానికంలో మహాయుతి హవా

మహారాష్ట్రలోని స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని అధికార మహాయుతి కూటమి సత్తా చాటింది.

వివరాలు 6లో ▸

న్యూస్‌రీల్

పాఠశాల నుంచే పర్యావరణ చైతన్యం పెంచాలి



పాఠశాల స్థాయి నుంచే పర్యావరణ మార్పులను విద్యా విధానంలో భాగంగా చేర్చాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.వి. విశ్వనాథన్ సూచించారు. విశాఖలో నిర్వహించిన డీవీ సుబ్బారావు 7వ స్మారక ఉపన్యాస కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

వివరాలు 3లో ▸

రాష్ట్రపతి పేరుతో డీప్ ఫేక్ వీడియో

సైబర్ నేరగాళ్లు ఏకంగా రాష్ట్రపతి ముర్ము డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించారు. ఏఐ ద్వారా రాష్ట్రపతి ప్రసంగం వీడియోను రూపొందించి.. అమాయకులను మోసగిస్తుండడంపై బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

వివరాలు 14లో ▸

చిరస్మరణీయుడు వైఎస్సార్

కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి పరిధిలోని యానాంలో మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ స్మృతి మందిరాన్ని ఆదివారం ప్రారంభించారు. ప్రజా సంక్షేమం, రైతుల పట్ల అంకితభావం ఉన్న నాయకుడిగా వైఎస్సార్ చిరస్మరణీయులని నేతలు కొనియాడారు.

వివరాలు 10లో ▸

ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల్సిందే

విజయవాడ: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మేధావులు డిమాండ్ చేశారు. ప్రజారోగ్యం వ్యాపారం కాదు.. ప్రజల హక్కు అని స్పష్టం చేశారు. విజయవాడలో పీడీఎస్‌వో ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో వారు తమ గళం వినిపించారు.

పేదల బియ్యం సంచుల్లో పందికొక్కులు

రేషన్ స్మగ్లర్లు

చౌక బియ్యం కాజేసి అమ్ముకుంటున్న కూటమి ముఠాలు

బియ్యం పాలిషింగ్, రీ ప్యాకింగ్ చేసి ఆఫ్రికా దేశాలకు ఎగుమతి

- ఏడాది దందా రూ. వేల కోట్ల పైమాటే..
- నియోజకవర్గాల వారీగా వాటా లేసుకుని మరీ పంచేసుకున్నారు
- బఫర్ గోడౌన్లు, ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి నేరుగా మిల్లులకు
- రాత్రిళ్లు పోర్టులకు సమీపంలోని మిల్లులకు తరలుతున్న బియ్యం
- విశాఖ, కాకినాడ పోర్టులతో పాటు తమిళనాడు, కర్ణాటకకు తరలింపు
- చంద్రబాబు బినామీ మంత్రి వియ్యంకుడి నేతృత్వంలో గోదావరి జిల్లాల్లో దందా
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో పేట్రేగిపోతున్న జనసేన నేత
- ప్రజాపంపిణీ వ్యవస్థను భ్రష్టు పట్టించిన చంద్రబాబు సర్కార్.. నాణ్యమైన సార్టెక్స్ బియ్యం స్థానంలో నాసిరకం..
- ఇంటింటికీ ఉచిత రేషన్ సరఫరా ఎత్తేసి.. అరకొరగా పంపిణీ.. నచ్చినవాళ్లకే రేషన్.. నచ్చనివాళ్ల కార్డులు కట్..
- పేదలు బియ్యం అడిగితే కార్డులు రద్దు చేస్తామని బెదిరిస్తున్న డీలర్లు
- ఇంటింటికీ ఈ-పాస్ మెషిన్లతో వెళ్లి బలవంతంగా వేలిముద్రలు
- పదో పరకో చేతిలోపెట్టి బియ్యం ఎగవేత

2లో

నెల్లూరు జిల్లా ఉదయగిరిలోని సివిల్ సప్లైస్ గోదాములో రేషన్ బియ్యం స్వాహాను పరిశీలిస్తున్న అధికారులు(ఫైల్)

▲ తిరుపతిలో వైఎస్ జగన్ సంక్షేమ పథకాల పేర్లతో శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజలు

జగమంతా సంబరం

రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు

భారీగా రక్తదాన శిబిరాలు.. స్వచ్ఛందంగా యువత రక్తదానం.. ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. చర్చిలు, మసీదుల్లో ప్రార్థనలు

విద్యార్థులు, యువతకు ఆటల పోటీలు.. రైతులకు ఎడ్ల పందేలు.. జగనన్న మళ్లీ సీఎం కావాలంటూ యువత ర్యాలీలు

మీ ప్రేమ, ఆప్యాయతలకు ఉప్పొంగిపోయా

అందరికీ కృతజ్ఞతలు

మాజీ సీఎం వైఎస్ జగన్

5లో

జడ్జి బదిలీ జరిగినా జగన్‌పై విషం

ఈనాడు దుష్ప్రచారంలో మరో విషపు కథనం

- కేసులే తప్పుడు కేసులు.. కాంగ్రెస్, టీడీపీ కుమ్మక్కై పెట్టిన కేసులు
- అలాంటి కేసుల్లో విచారణ జాప్యం జరగాలని ఎవరైనా కోరుకుంటారా?
- నిజానికి జాప్యం జరగాలని కోరుకుంటున్నది ఎల్లోమీడియానే
- వేగంగా విచారణ పూర్తయితే తప్పుడు కేసులని తేలిపోతాయి.. దానిని అడ్డుకోవడానికే ఎల్లో మీడియా కుయుక్తులు
- సాక్షిలో పెట్టుబడులు సక్రమమేనని తేల్చిన ఐటీ, ఈడీ ట్రిబ్యునళ్లు
- అన్ని కేసులకూ అదేగతి పడుతుందని 'ఈనాడు' భయం
- అందుకే తప్పుడు కథనాలతో తైతక్కలు
- రామోజీరావు బతికి ఉన్నన్నాళ్లూ మార్గదర్శి కేసులో తప్పు జరగలేదన్నారు..
- మార్గదర్శి అక్రమ డిపాజిట్ల కేసులో రామోజీ ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని తేల్చిన ఆర్బీఐ
- రామోజీ చనిపోయిన తర్వాత ఆ కేసులకు సంబంధంలేదని వాదించిన ఆయన కుటుంబం
- వ్యవస్థలను మేనేజ్ చేసుకోవడం, కోర్టులను తప్పుదోవ పట్టించడం రామోజీకే చెల్లు

2లో

స్వల్పంగా పెరిగిన రైలు చార్జీలు

- నాన్-ఏసీ టికెట్లపై ప్రతి 500 కిలోమీటర్లకు రూ. 10 పెంపు
- సాధారణ బోగీల్లో 215 కి.మీ. దాటితే కిలోమీటర్‌కు పైసా పెంపు
- ఈ నెల 26 నుంచి అమల్లోకి కొత్త ధరలు.. సబర్బన్, సీజనల్ టికెట్ల ధరలు మాత్రం యథాతథం

6లో

'అప్పు'డే తీర్చేయొద్దు!

▪ అన్ని రుణాలనూ ముందుగా తీర్చేయడం ఆర్థికంగా తెలివైన పనేమీ కాదు. ఆర్థికంగా గుల్ల చేసే రుణాలను వదిలించుకోవడంతోపాటు చౌక రుణాలతో నాలుగు రాళ్లు వెనుకేసుకోవడం ఎలాగో చూద్దాం.

- వివరాలు వెల్త్ పేజీలో..

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹96	ఫారం దగ్గర లైవ్ బర్డ్	138 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	239 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	165 కిలో	స్కిన్ లెస్	272 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

నెట్‌వర్క్ ఆస్పత్రులకు సర్కారు ధోకా

ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిల ఓటీఎస్ చేస్తామని అక్టోబర్‌లో ప్రకటన

- ప్రభుత్వ ష్యూరిటీ లేకుండా నేరుగా ఆస్పత్రులకు రుణం ఇప్పించేలా ఎత్తుగడ
- ఆస్పత్రులతో చర్చించిన వైద్యశాఖ ఉన్నతాధికారులు.. బకాయిలు చెల్లించకుండా రుణం ఇప్పిస్తామనడంపై తిరగబడ్డ ఆస్పత్రుల యాజమాన్యాలు
- నమ్మించి నట్టేట ముంచిన సర్కారు తీరుపై ఆగ్రహావేశాలు

10లో

క్లుప్తంగా...

ధ్యానంతోనే మానసిక ప్రశాంతత

ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

ధ్యానంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గురూజీ కమ్లేశ్ పటేల్ తదితరులు

నందిగామ: కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ధ్యానం చేసే అలవాటు చేసుకున్నట్లయితే మానసికంగా ప్రశాంతంగా ఉండగలుగుతారని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతివనంలోని ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన మందిరంలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ గురూజీ, శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు కమ్లేశ్ పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. దీనికి ఉపరాష్ట్రపతి హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ధ్యానాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.. ధ్యానంతో కలిగే ప్రయోజనాలను గుర్తించిన ఐక్యరాజ్యసమితి ఏటా డిసెంబర్ 21ని ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. గురూజీ కమ్లేశ్ పటేల్ మాట్లాడుతూ.. ధ్యానం జడత్వాన్ని వదిలి, ఉన్నత చైతన్యాన్ని చేరుకోవడానికి సాధనంగా పనిచేస్తుందన్నారు. అనంతరం దాజీ రచించిన 'రివీల్ డార్క్' పుస్తకాన్ని ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు.

40 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు

సాక్షి, అమరావతి: పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మందికి పోలియో చుక్కలు వేసినట్టు వైద్య శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఆదివారం రాత్రి 8.30 గంటల వరకూ ఉన్న ప్రాథమిక సమాచారం మేరకు 40 లక్షల మంది ఐదేళ్లలోపు పిల్లలకు వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేసినట్లు పేర్కొంది. 54 లక్షల మందికి పోలియో చుక్కలు వేయడమే లక్ష్యమని, మిగిలిన వారికి సోమ, మంగళవారాల్లో ఇంటింటికీ వెళ్లి సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని స్పష్టం చేసింది.

'ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పించాలి'

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వివిధ ప్రభుత్వశాఖల్లో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ డిమాండ్ చేశారు. విజయవాడలో ఆదివారం నిర్వహించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కల్పించాల్సిన సౌకర్యాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం యథాతథంగా అమలు చేయాలన్నారు.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామని ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ప్రకటించిన విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. ఏపీ గవర్నమెంట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పాణ్యం వేణు, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు మాట్లాడారు.

23, 24 తేదీల్లో విశాఖలో 'పెసా' మహోత్సవ్

సాక్షి, అమరావతి/సాక్షి, న్యూఢిల్లీ: ఏపీలో 2 రోజులపాటు 'పంచాయతీ నిబంధనలు (షెడ్యూల్డ్ ప్రాంతాలకు పొడిగింపు) చట్టం' (పెసా) మహోత్సవ్‌ను నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 24న పెసా వార్షికోత్సవం నిర్వహిస్తుంటారు. అలాగే, ఈ నెల 23, 24వ తేదీల్లో విశాఖలో 'ఉత్సవ్ లోక్ సంస్కృతి కా' థీమ్‌తో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ తెలిపింది. విశాఖలోని ఆర్కే బీచ్, ఇండోర్ స్టేడియం, క్రికెట్ స్టేడియం, ఆకాశవాణి ఆడిటోరియంలో పెసా రన్, కబడ్డీ, ఆర్చరీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపింది.

పేదల బియ్యం సంచుల్లో పందికొక్కులు

రేషన్ స్మగ్లర్లు

చౌక బియ్యం కాజేసి అమ్ముకుంటున్న కూటమి ముఠాలు

బియ్యం పాలిషింగ్, రీ ప్యాకింగ్ చేసి ఆఫ్రికా దేశాలకు ఎగుమతి

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గం రేషన్ బియ్యం స్మగ్లింగ్‌కు కేరాఫ్‌గా మారింది. గొల్లప్రోలు మండల కేంద్రంగా జనసేన నేత ఏలేరు ప్రాజెక్టు వైస్ చైర్మన్ ఊటా నానిబాబు ఆధ్వర్యంలో యథేచ్ఛగా రేషన్ స్మగ్లింగ్ సాగుతోంది. పేదల బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి వివిధ బ్రాండ్ల పేరుతో 26 కేజీల బస్తాను రూ.1600కు విక్రయిస్తున్నారు. ఎక్కువ మొత్తం బియ్యం కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు తరలిస్తున్నారు. ఇటీవల కొత్తపల్లి మండలం అమీనాబాద్‌లో బియ్యం కొంటున్న వ్యక్తిని జనసేన పార్టీకి చెందిన వ్యక్తి పట్టుకుని నిలదీస్తే.. అదే జనసేనకు చెందిన నేత ఊటా నానిబాబు నుంచి ఫోన్ చేయించి మన వాడే వదిలేయి అని చెప్పించిన సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

సాక్షి, అమరావతి: పేదల బియ్యాన్ని కూటమి పందికొక్కులు బొక్కేస్తున్నాయి. చౌక ధరల దుకాణాలు కేంద్రంగా భారీగా బియ్యం స్మగ్లింగ్ దందా సాగుతోంది. ఎక్కడా ఒక్క వాహనం పట్టుబడదు. ఒక వేళ అధికారులు అడ్డగించినా.. ఉదయానికి అక్కడ వాహనం ఉండదు.. పట్టుకున్నా బియ్యం ఉండవు. నాణ్యమైన సార్టెక్స్ బియ్యం సరఫరా నిలిపేశారు. నాసిరకం సరఫరా చేస్తున్నారు. అందులోనూ సగానికి పైగా బ్లాక్ చేసేస్తున్నారు. ఇంటింటికీ తిరిగి అందించే వ్యవస్థను నాశనం చేశారు. అరకొర పంపిణీ చేస్తూ అందులోనూ దోచుకుంటున్నారు. ఏడాదికి ఈ దందా రూ. వేల కోట్లకు పైమాటేనని క్షేత్ర స్థాయిలో పరిశీలనను బట్టి అర్థమౌతోంది. ప్రతి నెలా వచ్చిన బియ్యాన్ని వచ్చినట్టే పక్కదారి పట్టిస్తున్నారు. దీని కోసం రాత్రిళ్లు ప్రత్యేకంగా 'గ్రీన్ చానల్' ఏర్పాటు చేసుకుని బఫర్ గొడౌన్లు, ఎంఎల్ఎస్ పాయింట్లు, చౌక దుకాణాల నుంచి నేరుగా బినామీల మిల్లులకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి రీసైక్లింగ్ చేసి ఎక్కువ రేటుకు మార్కెట్‌లోకి వదలడంతో పాటు రాచమార్గంలో విశాఖ, కాకినాడ, గంగవరం పోర్టుల ద్వారా విదేశాలకు ఎగుమతులు చేస్తూ కోట్లు గడిస్తున్నారు. గోదావరి జిల్లాల రేషన్ దందాలో జనసేన నేతలే ముఖ్యపాత్ర పోషిస్తున్నారు.

బియ్యం అడిగితే కార్డు రద్దు చేస్తాం!

రాష్ట్రంలో 29,793 రేషన్ దుకాణాల్లో 1.48 కోట్లు కార్డులున్నాయి. వీటి ద్వారా ఏటా 25లక్షల టన్నుల బియ్యాన్ని పేదలకు సరఫరా చేయాలి. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా వైఎస్సార్ సీపీ హయాంలో సార్టెక్స్(నాణ్యమైన) బియ్యాన్ని అందించే విధానం తీసుకొచ్చారు. అంటే ఫైన్ వెరైటీలతో సమానంగా రేషన్ బియ్యం ఉంటాయి. కానీ చంద్రబాబు ప్రభుత్వంలో సార్టెక్స్ బియ్యం సరఫరాను అటకెక్కించేశారు. క్వాలిటీ పూర్తిగా పడిపోయింది. గట్టిగా నిలదీస్తే రేషన్ కార్డు రద్దు చేస్తామని పేదలను బెదిరిస్తున్నారు. ఈ క్రమంలోనే వేల మంది రేషన్ డీలర్లపై వైఎస్సార్ సీపీ ముద్ర వేసి అక్రమంగా తొలగించారు. వాటిని తమ అనుయాయులకు కట్టబెట్టి బియ్యాన్ని బొక్కేస్తున్నారు. 29,793 రేషన్ దుకాణాల్లో దాదాపు 7వేలకుపైగా దుకాణాలు అసలు డీలర్ల కంటే ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. డీలర్లపై అక్రమంగా కేసులు బనాయించి వారిని రేషన్ సేవల నుంచి తప్పించడమే దీనికిప్రధాన కారణం.

ఇంటివద్దకే అందించే వ్యవస్థపై విషం చిమ్మి...

గత ప్రభుత్వం అమలు చేసిన ప్రజారంజక వ్యవస్థలను చంద్రబాబు ప్రభుత్వం నిలువునా ముంచేసింది. ఇంటి వద్దకే రేషన్ అందించే ఎండీయూ వ్యవస్థపై విషప్రచారం చేశారు. తమ అవినీతికి అడ్డుగా ఉన్న ఎండీయూ ఆపరేటర్లను తొలగించారు. గతంలో 9,260 ఎండీయూ వాహనాల్లో ఇంటి వద్దకే వెళ్లి, లబ్ధిదారులు కళ్ల ఎదుటే బ్యాగులు తెరచి, ఈ-పాస్, వెయింగ్ మిషన్ అనుసంధానంతో కచ్చితమైన తూకంతో బియ్యాన్ని అందించేవారు. చంద్రబాబు ప్రభుత్వం ఎండీయూ ఆపరేటర్ల ఉపాధిని ఊడగొట్టడంతోపాటు పేదలను రేషన్ దుకాణాల ఎదుట నిలబెట్టింది. ఒకప్పుడు ఇంటి వద్దకే బియ్యం వస్తే..ఇప్పుడు పేదలు రేషన్ దుకాణాలకు వెళ్లినా బియ్యం దొరకట్లేదు.

ఈ-పాస్ మిషన్లతో ఇంటింటికీ..

బియ్యం పంపిణీలో పారదర్శకత లేదు. ఈ-పాస్ మిషన్‌కు, వెయింగ్ మిషన్‌కు అనుసంధానం ద్వారా మాత్రమే కచ్చితమైన తూకంతో బియ్యాన్ని ఇవ్వాలి. కానీ చంద్రబాబు ప్రభుత్వం ఈ అనుసంధానాన్ని గాలికొదిలేసింది. తూకంలో మోసాలతో లబ్ధిదారుల బియ్యాన్ని కొట్టేస్తున్న పరిస్థితి. దీనికి తోడు లబ్ధిదారులకు దుకాణాల్లో బియ్యం ఇవ్వట్లేదు. ఇంటింటికీ ఈ-పాస్ మిషన్లు పట్టుకుని వెళ్లి బలవంతంగా వేలి ముద్రలు తీసుకుని చేతిలో కిలోకు రూ.పదో పరకో పెట్టి వెళ్లిపోతున్నారు.

ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచే దందా షురూ..

అక్రమ రేషన్ దందా ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచే మొదలవుతోంది. వాస్తవానికి లబ్ధిదారుల అవసరాలకు తగ్గట్టుగా ఏనాడు బఫర్ గోడౌన్ నుంచి ఎంఎల్ఎస్ పాయింట్‌కు బియ్యం రావట్లేదు. వచ్చిన బియ్యం కాస్త ఎంఎల్ఎస్ పాయింట్‌లో తరిగిపోతోంది. చాలా చోట్ల డీలర్లకు ఇచ్చే ప్రతి బస్తాలో అరకేజీ నుంచి కేజీ వరకు తరుగు ఉంటోంది. దీనికి తోడు గోనె సంచి బరువునకు అరకేజీ అదనంగా ఇవ్వాల్సి ఉండగా పట్టించుకోవట్లేదు. ఈ మొత్తం బియ్యం దొడ్డిదారి పడుతోంది.

నాయకులకు నెలవారీ కప్పం..

రేషన్ అక్రమ రవాణాలో కూటమి నాయకులు కలిసికట్టుగా పని చేస్తున్నారు. ఎక్కడికక్కడ వాటాలు, వంతులు వేసుకుని మరీ పోటాపోటీ దందా చేస్తున్నారు. నియోజకవర్గాల్లో కొందరు డీలర్లు సిండికేట్‌గా ఏర్పడి లబ్ధిదారులకు ఇచ్చే బియ్యాన్ని కాజేస్తూ దొడ్డిదారిన మిల్లులకు తరలిస్తున్నారు.

బాబు బినామీ బంధువులదే రాజ్యం!

రేషన్ అక్రమ సామ్రాజ్యం చంద్రబాబు బినామీ అయిన ఓ మంత్రికి చెందిన బంధువు చక్రం తిప్పుతున్నాడు. ఏపీ క్యాబినెట్‌లో అత్యంత కీలక పదవిలో ఉన్న సదరు మంత్రికి చెందిన వియ్యంకుడికి కాకినాడ జిల్లాలో ఆగ్రోస్ కంపెనీ ఉంది. ఆ మంత్రి బంధువు సిండికేట్‌గా మారి రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ రేషన్‌ను శాసిస్తున్నారు. విదేశాలకు ఈ బియ్యాన్ని పోర్టుల ద్వారా ఎగుమతి చేయించడం, రీసైక్లింగ్ ద్వారా మార్కెట్‌లోకి ప్రవేశపెట్టడం, మళ్లీ ఇదే బియ్యాన్ని తిరిగి పీడీఎస్‌లోకి జొప్పించడం.. ఇలా సాగుతోంది. ఈ సిండికేట్ విదేశాల్లోని గోడౌన్లలో కోట్ల విలువైన రేషన్ బియ్యాన్ని నిల్వ చేసిందని మిల్లర్లు చెప్పుకుంటున్నారు. అక్కడ నిల్వ చేయడానికి చోటు లేకపోవడం వల్ల ఇప్పుడు మిల్లుల్లో నిల్వ చేస్తున్నారని, విజిలెన్స్ అధికారులు కన్నెత్తి కూడా చూడట్లేదని మిల్లర్లు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

సీజ్ ద షిప్ ఓ కుట్ర!

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2024–25 ఆర్థిక ఏడాదిలో రాష్ట్రంలోని పోర్టుల నుంచి ఏకంగా రూ.23,363 కోట్ల విలువైన 59.78 లక్షల టన్నుల బియ్యం ఎగుమతులు జరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరునెలల్లో (ఏప్రిల్–సెప్టెంబర్) రూ. 8,500 కోట్ల విలువైన 25లక్షల టన్నుల నాన్ బాస్మతి బియ్యం విదేశాలకు చేరింది. ఇక్కడ విచిత్రం ఏమంటే, ఈ దందా కాకినాడ పోర్టుతో పాటు విశాఖ పోర్టుకు పాకింది. ఈ బియ్యం మొత్తాన్ని ఆఫ్రికా దేశాలకు తరలించేశారు. ఇందులో సెనెగల్, టోగో, బెనిన్, గినియా, ఐవరీ కోస్ట్, లైబీరియాలతో పాటు బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, జాంబియా, కామెరూన్, వియత్నాం, అల్జీరియా, ఇండోనేషియా, మడగాస్కర్, మొరాకో వంటి దేశాలున్నాయి. వాస్తవానికి బయట రాష్ట్రాల నుంచి ఏపీ ద్వారా విదేశాలకు ఎగుమతయ్యే బియ్యం కూడా ఉంటాయి. అయితే, అవి ఎక్కువగా సన్న రకాలు కావడంతో వాటికి ఆఫ్రికా దేశాల్లో రేటు ఎక్కువగా ఉంటుంది. ఇలా రేషన్ బియ్యాన్ని మాత్రమే తక్కువ రేటుకు అందించేందుకు వీలుంటుంది.

ఇటీవల గుంటూరు జిల్లా అనంతవరప్పాడులోని ఓ రైస్ మిల్లులో పట్టుకున్న రేషన్ బియ్యం బస్తాలు

వివిధ జిల్లాల్లో రేషన్ దందా ఇలా..

నెల్లూరు టు చెన్నై..

నెల్లూరు జిల్లాలో రేషన్ మాఫియా చెలరేగిపోతోంది. అధికార పార్టీ నేతలు నెల్లూరు, ప్రకాశం, వైఎస్సార్ కడప, గుంటూరు, తిరుపతి జిల్లాల నుంచి బియ్యం సేకరణ కోసం 16 టర్బో లారీలు కొనుగోలు చేశారు. ఇక్కడ పోలీస్, రెవెన్యూ, విజిలెన్స్ అధికారులకు నెలవారీ రూ.లక్షల్లో మామూళ్లు చేరిపోతున్నాయి. జిల్లాకు చెందిన దేవస్థానాల బాధ్యతలు చూసే ఓ మంత్రి ముఖ్య అనుచరుడిగా చెలామణి అవుతున్న అనంతసాగరం మండలం వెంగంపల్లికి చెందిన బెట్రెడ్డి మహేష్‌రెడ్డి ఈ రేషన్ మాఫియా డాన్‌గా వ్యవహరిస్తున్నాడు. ప్రతి నెలా నెల్లూరు జిల్లా నుంచి 9 వేల టన్నుల బియ్యం అక్రమ రవాణా సాగుతోంది. నెల్లూరులోని గుడిపల్లిపాడు, బుచ్చిరెడ్డిపాళెంలోని రైస్‌మిల్లులు లీజుకు తీసుకొని సేకరించిన బియ్యాన్ని పాలిష్ పట్టి బ్రాండెడ్ బ్యాగుల్లో నింపి చెన్నై పోర్టు ద్వారా విదేశాలకు తరలిస్తున్నారు. ఇందులో బాపట్ల జిల్లాకు చెందిన టీడీపీ నేత వణుకూరి సుధాకర్‌రెడ్డి, జనసేన నేత వక్కలగడ్డ సుధీర్ భాగస్వామ్యం ఉంది. ఇక్కడ మాస్టారు మంత్రి అవడంతో ఆయన అనుచరుడు పౌరసరఫరాల శాఖలో డైరెక్టర్‌గా చేరి దగ్గరుండి బియ్యం అక్రమ దందా సాగిస్తున్నారు. కందుకూరు నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలను డీలర్లుగా పెట్టుకుని మిల్లులను లీజుకు తీసుకుని వెంకటేశ్వరనాయుడు, ప్రసాద్‌నాయుడును ముందు పెట్టి బియ్యం దందా సాగిస్తున్నారు.

విశాఖ పోర్టు నుంచి తరలింపు...

విశాఖ పోర్టు నుంచి చైనా, ఎమన్, వియత్నాం దేశాలకు ప్రతి నెలా 6వేల కంటైనర్ల బియ్యం ఎగుమతి జరుగుతుంది. కానీ.. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత.. 2024–25 లో ఏకంగా 10 లక్షల టన్నుల వరకూ బియ్యం ఎగుమతి జరిగిందని తెలుస్తోంది. గంగవరంలోని అదానీ పోర్టు ద్వారా కూడా ఇటీవల కాలంలో బియ్యం ఎగుమతులు ఎక్కువగానే జరుగుతున్నట్లు తెలుస్తోంది. టీడీపీ సానుభూతిపరుడు, సీఎం సామాజికవర్గానికి చెందిన ఓ కార్గో వ్యాపారి వేర్‌హౌస్‌ల ద్వారా గంగవరం పోర్టుకు వెళ్తున్నట్లు సమాచారం. దందా నడిపిస్తోంది మొత్తం టీడీపీ, జనసేనకు చెందిన నేతలే. విశాఖతో పాటు భీమిలి, పద్మనాభం, ఆనందపురం, పెందుర్తి మండలాలు పరిధిలో సేకరించిన బియ్యం మొత్తం.. ఆనందపురం మండలం పెద్దిపాలెంలో ఉన్న రైస్ మిల్లులకే చేరుతున్నాయి.

చిత్తూరు టు కర్ణాటక, తమిళనాడు..

చిత్తూరు జిల్లాలో కార్వేటినగరం, నగరి, ఎస్ఆర్ పురం, జీడీనెల్లూరు, చిత్తూరు, గుడిపాల, తవణంపల్లి, యాదమర్రి, బంగారుపాళ్యం, పలమనేరు, పుంగనూరు, చౌడేపల్లి మండలాల్లో అక్రమ రేషన్ దందా నడుస్తోంది. తవణంపల్లి మండలం అరగొండ ప్రాంతానికి చెందిన అధికార పార్టీకి చెందిన వ్యక్తి రేషన్ మాఫియాకు లీడర్‌గా వ్యవహరిస్తున్నాడు. జిల్లా నలుమూలల నుంచి అక్రమ బియ్యం తీసుకొచ్చి కర్ణాటకలోని బంగారుపేటకు తరలిస్తున్నారు. అక్కడ పాలిష్ చేసే యంత్రాలతో కొత్త బియ్యంగా మార్చి మార్కెట్లోకి విక్రయిస్తున్నారు. పాలసముద్రం, నగరి, గుడిపాల, జీడీనెల్లూరు, మీదుగా చెన్నై పోర్టుకు తరలిస్తున్నారు.

గుంటూరు ఎమ్మెల్యేల కనుసన్నల్లో..

గుంటూరు నగరంలో ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అనుచరుడు సిద్ధిక్ రేషన్ మాఫియాలో కీలకంగా వ్యవహరిస్తున్నారు.. ఆర్టీసీ కాలనీలో ఉన్న మిల్లర్ నాగేశ్వరరావు ద్వారా రేషన్ బియ్యాన్ని రీపాలీష్ చేయించి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. తాడికొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనుచరులే రేషన్ మాఫియాను ముందుకు నడిపిస్తున్నారు. గత కొంతకాలం వరకు ఫిరంగిపురం మండలానికి చెందిన యువనాయకుడు రేషన్ దందా చేస్తుండగా ప్రస్తుతం టీడీపీ నియోజకవర్గ స్థాయి మరో నేత దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. రేషన్ దందాలో ఓటీవీ చానల్ రిపోర్టర్ సోదరుడు భాగమైనట్లు చెబుతున్నారు.

రాజకీయ కక్షతోనే డిపో తొలగింపు

ఆనందపురం మండలం బంటుపల్లి వారి కల్లాలు రేషన్ డిపోలో గత 28 ఏళ్లుగా పని చేస్తున్నా. ఏవిధమైన రిమార్కులూ లేవు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ అనుకూల వ్యక్తి ఫిర్యాదు ఇచ్చారని, నా డిపోని రద్దు చేశారు. ఇద్దరు లబ్ధిదారులకు చెందిన బియ్యం 50 కేజీలు మరుసటి రోజు ఉదయం తీసుకెళ్లేందుకు నా డిపోలో ఒక మూలన ఉంచారు. లెప్రసీతో బాధపడుతున్న వ్యక్తికి చెందినవి 30కిలోలు ఉన్నాయి. ఈ బియ్యం ఎక్కువ ఉన్నాయని 6ఏ కేసు నమోదు చేశారు. వారి వద్ద స్టేట్‌మెంట్ కూడా తీసుకోలేదు. వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుడిననే డిపో రద్దు చేశారు.

– బి. సత్య సుమంగళి, బంటుపల్లి వారి కల్లాలు, ఆనందపురం

ఓర్వలేక రద్దు చేశారు

పాతికేళ్లుగా పుల్లూరు పంచాయతీలో రేషన్ డీలర్‌గా ఉన్నాను. కూటమి ప్రభుత్వం వచ్చాక స్థానిక టీడీపీ నేతలు తప్పుడు ఆరోపణలు చేసి 6(ఏ) నోటీసులు ఇప్పించారు. నేను హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నాను. స్థానిక వీఆర్వో ద్వారా రేషన్ షాప్ నడిపారు. తర్వాత వారికి అనుకూలమైన వడ్డీపల్లికి మార్చుకున్నారు.

– వేలు నాటారు, రేషన్ షాప్ డీలర్, పుల్లూరు, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా

తిరుపతి జిల్లాలో డీలర్లతో దందా..

తిరుపతి జిల్లాలో ఎమ్మెల్యేల అండదండలతో రేషన్ డీలర్లే వ్యాపారులుగా మారారు. కార్డుదారుల నుంచి 70శాతం బియ్యాన్ని డీలర్లు కొనుగోలు చేస్తున్నారు. వాటిని సన్నబియ్యంగా మార్చి కర్నాటక రాష్ట్రంలోని కేజీఎఫ్ ప్రాంతానికి తరలిస్తున్నారు. జిల్లాలో 80శాతం అక్రమ బియ్యాన్ని కర్నాటక రాష్ట్రానికి 15శాతం బియ్యాన్ని తమిళనాడులోని రెడ్‌హిల్స్ ప్రాంతానికి, 5 శాతం బియ్యాన్ని నెల్లూరుకు తరలిస్తున్నారు.

ఉమ్మడి కృష్ణాలో నెలకు రూ.10 కోట్ల దందా..

ఉమ్మడి కృష్ణాజిల్లాలో పార్లమెంట్ ముఖ్యనేతకు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు ప్రతినెలా భారీగా ముడుపులు ముట్టజెప్పుతున్నట్టు సమాచారం. రేషన్ బియ్యాన్ని రైస్ మిల్లులో పాలిష్ చేయించి కిలో రూ.50 నుంచి రూ.60 కి కాకినాడ నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఇలా జిల్లాలో రేషన్ మాఫియా ప్రతి నెలా రూ.10కోట్లకు పైగా సంపాదిస్తున్నట్టు తెలుస్తోంది. తిరువూరు, మైలవరం, విజయవాడ తూర్పు, పశ్చిమ నియోజక వర్గాల్లో రేషన్ దందా సాగుతోంది. అక్రమ బియ్యం రవాణా కోసం పెద్దిరెడ్డి రామచంద్రరావు అనే వ్యక్తి అన్ని మండలాల్లో అధికార పార్టీ నేతలతో అనుచరులను ఏర్పాటు చేసుకున్నారు. బియ్యాన్ని కాకినాడ పోర్టుకు రవాణా చేస్తున్నారు. జగ్గయ్యపేటలో నియోజక వర్గ ప్రజా ప్రతినిధి, నందిగామలో కంచికచర్లకు చెందిన టీడీపీ నేత, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ప్రజాప్రతినిధి, అనుచరులు, పెనమలూరులో నియోజక వర్గ ప్రజా ప్రతినిధి అనుచరులు క్రాంతి కిరణ్, గుడివాడలో నియోజక వర్గ ప్రజాప్రతినిధి పేరుతో గిరి అనే వ్యక్తి, పామర్రులో ప్రజా ప్రతినిధి అండతో మాఫియా డాన్ గొట్టపు రమేష్‌లు ద్వారా బియ్యం దందా నడిపిస్తున్నారు.

రాష్ట్రంలో పోర్టుల నుంచి బియ్యం ఎగుమతులు (నాన్ బాస్మతి) ఇలా...

ప్రదేశం	2024-25 టన్నులు	2024-25 విలువ(రూ.కోట్లలో)	2025-26 (ఏప్రిల్- సెప్టెంబర్ వరకు) టన్నులు	2025-26 (ఏప్రిల్- సెప్టెంబర్ వరకు) విలువ(రూ.కోట్లలో)
కాకినాడ సీ పోర్టు	37,78,775.36	14,812.33	17,99,703.51	5,909.96
విశాఖపట్నం సీ పోర్టు	22,00,212.49	8,550.94	7,96,231.61	2,597.08
గంగవరం	0	0	24,358.25	82.16
మొత్తం	59,78,987.85	23,363.27	26,20,293.37	8,589.20

ఈ ఎగుమతుల్లో ఇతర రాష్ట్రాల వాటా కూడా కలిసి ఉంటుంది

రాష్ట్రంలో రేషన్ పంపిణీ..

చౌక దుకాణాల సంఖ్య **29,793**

పంపిణీ చేయాల్సిన బియ్యం **25** లక్షల టన్నులు

దందా ఇలా..

కిలో బియ్యం అసలు విలువ	రూ.41
బియ్యానికి బదులు చేతిలో పెడుతున్నది	రూ.10-15 (కిలో)
విదేశాలకు ఎగుమతిచేస్తే	రూ.25-30 (కిలో)
పాలిష్ చేసి బ్రాండ్ బ్యాగుల్లో నింపితే	రూ.50-60(కిలో)
పక్కదారి పడుతున్న బియ్యం	50% పైనే
రేషన్ మాఫియా దందా విలువ	రూ.5వేల కోట్లపైనే (ఏడాదికి)

జడ్జి బదిలీ జరిగినా జగన్‌పై విషం

ఈనాడు దుష్ప్రచారంలో మరో విషపు కథనం

సాక్షి, అమరావతి: వాస్తవాలను వక్రీకరిస్తూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విషం చిమ్మడంలో తనకు తానే సాటి అని 'ఈనాడు' మరో మారు చాటుకుంది. సీబీఐ కోర్టు జడ్జి బదిలీ అంశాన్నీ వక్రీకరిస్తూ మళ్లీ మొదటికొచ్చిన జగన్ అక్రమాస్తుల కేసులు అంటూ తప్పుడు కథనాన్ని అచ్చేసింది.. నిజానికి జగన్‌పై కేసులు వేసింది ఎవరు? కాంగ్రెస్, టీడీపీ కుమ్మక్కై రాజకీయ కక్షతో జగన్‌ను రాజకీయంగా అణచివేసేందుకు వేసిన అక్రమ కేసులు. వాటిలో వాస్తవాలు లేవన్నది అందరికీ తెలిసిన విషయమే. సాక్షి పెట్టుబడులు సక్రమమేనని ఐటీ ట్రిబ్యునల్, ఈడీ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పులు చూసినా జగన్‌పై ఆరోపణలలో పసలేదని, కేసులు వీగిపోవడం ఖాయమని తెలుస్తుంది. ఎలా చూసినా ఈ కేసులు త్వరగా పూర్తయితే జగన్‌కే లాభం.. ఈ విషయాన్ని చిన్నపిల్లాడినడిగినా చెబుతాడు. 13 ఏళ్లుగా ఎదుర్కొంటున్న వ్యక్తిత్వ హననం నుంచి, దుర్మార్గ పూరితంగా చేస్తున్న దుష్ప్రచారాల నుంచి బైటపడాలని జగన్ కోరుకుంటారా లేక ఇది ఇలా కొనసాగాలని కోరుకుంటారా? కోర్టులో విచారణ త్వరగా పూర్తయి తన నిర్దోషిత్వం లోకానికి వెల్లడి కావాలని, కడిగిన ముత్యంలా కనిపించాలని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎవరైనా భావిస్తారు. అలా జరిగిపోతే తాము కొనసాగిస్తున్న విషప్రచారానికి ఫుల్‌స్టాప్ పెట్టాల్సి వస్తుందన్న దుగ్ధతోనే ఈనాడు ఈ విషపు కథనాన్ని వండింది. జాప్యం వల్ల జగన్‌కు నష్టం జరుగుతుంటే.. జగన్‌కి ఏదో లాభం జరుగుతున్నట్లు ఈనాడు కథనం. ఈనాడు దొంగ ఏడుపుల గురించి అర్థం చేసుకోలేనంత అమాయకులేం కాదు పాఠకులు.. నిజానికి ఆర్థిక నేరాలకు పాల్పడటం, మోసాలు చేయడం 'ఈనాడు' రామోజీరావుకూ ఆయన కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య. మార్గదర్శి ఫైనాన్షియర్స్ అక్రమ డిపాజిట్ల వ్యవహారమే అందుకు తార్కాణం. ఈనాడును అడ్డం పెట్టుకుని వ్యవస్థలను మేనేజ్ చేయడం, న్యాయవ్యవస్థనూ పక్కదారి పట్టించడం రామోజీరావుకు తెలిసినంతగా మరెవరికీ తెలియదేమో.. రామోజీరావు మరణించాక.. ఆయన కుటుంబ సభ్యులు ప్లేటు ఫిరాయించి.. ఆయన మరణించారని.. ఆయన చేసిన తప్పులకు తమకు సంబంధం లేదంటూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలను మేనేజ్ చేసుకుని ఆ కేసును కొట్టేయించుకోవడం కళ్లారా చూశాం. 12 లక్షల సర్క్యులేషన్‌తో, అధునాతన ప్రింటింగ్ టెక్నాలజీతో 28 ఎడిషన్లతో వెలువడిన సాక్షి షేర్ రూ. 350 ఉండడం కుంభకోణం అంటూ రాగాలు తీసిన రామోజీరావు.. అదే ఈనాడు రూ. 100 విలువైన షేర్‌ను రూ.5.28లక్షలు చేసి అమ్ముకోవడం మాత్రం సక్రమమేనట. నిజానికి ఆ సమయంలో ఈనాడు రూ.1,800 కోట్ల నష్టాలలో ఉంది. ఇలా గురివింద రామోజీరావు ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కథనాలతో విషం వెదజల్లడం ఐదు దశాబ్దాల ఈనాడు చరిత్ర చూసినవారికెవరికైనా తెలుస్తుంది. తండ్రి వారసత్వాన్ని కిరణ్ మరింత ప్రభావవంతంగా ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్నట్లుగా ఉంది జగన్‌పై రాసిన తప్పుడు కథనం చూస్తే..

మళ్లీ మొదటికొచ్చిన జగన్ అక్రమాస్తుల కేసులు

అక్రమకేసులు.. వ్యక్తిత్వ హననం..

సీబీఐ కోర్టు జడ్జి బదిలీ కావడం జగన్‌కు ఏం సంబంధం? దీనిని సాకుగా చేసుకుని వైఎస్ జగన్ వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ ఈనాడు బురదజల్లింది.. జడ్జి బదిలీ వల్ల వైఎస్ జగన్‌కు ప్రయోజనం చేకూరుతుందనే కోణంలో వాస్తవాలను అడ్డగోలుగా వక్రీకరిస్తూ విషం చిమ్మింది.. విచారణ జరిగితే.. కేసులు వీగిపోతాయని.. వైఎస్ జగన్ నిర్దోషిగా బయటపడతారని, దాంతో.. ఇన్నాళ్లూ తాము చేసిందంతా దుష్ప్రచారమేనన్నది బట్టబయలు అవుతుందన్నది చంద్రబాబుకు, ఎల్లో మీడియా భయం. అప్పుడిక వైఎస్ జగన్ పై దుష్ప్రచారం చేసేందుకు అస్త్రాలే ఉండవన్నది ఆ దుష్టచతుష్టయం భయం. అందుకే వ్యవస్థలను మేనేజ్ చేస్తూ వైఎస్ జగన్‌పై నమోదైన అక్రమకేసుల విచారణను ప్రభావితం చేస్తున్నారనే దుర్మార్గపు కథనాలను అల్లుతున్నారు. మహానేత వైఎస్ అకాల మరణాన్ని తట్టుకోలేక వందలాది మంది గుండె పగిలి అసువులు బాశారు. గుండె పగిలి మరణించిన వారి కుటుంబ సభ్యులను వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఓదార్చుతానని నల్లకాలువలో నిర్వహించిన సంస్మరణ సభ సాక్షిగా వైఎస్ జగన్ హామీ ఇచ్చారు.. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ హూంకరించినా ఇచ్చిన మాటకు కట్టుబడి జగన్ ఓదార్పుయాత్ర చేపట్టారు. ప్రజలు చూపించిన అభిమానం చూసి సోనియా, చంద్రబాబు తట్టుకోలేకపోయారు. పార్టీని వీడిన తర్వాత జగన్‌పై అక్రమ కేసులు మోపారు. 13 ఏళ్లుగా వాటిని చూపుతూ దుష్ప్రచారం చేస్తూనే ఉన్నారు.

తప్పుడు కేసులేనని ఒప్పుకున్న శంకర్‌రావు..

కాంగ్రెస్, టీడీపీ కుట్రలో భాగంగానే అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్‌రావుతో హైకోర్టులో కేసు వేయించారు. అవే ఆరోపణలతో ఎర్రన్నాయుడు, అశోకగజపతిరాజు ద్వారా చంద్రబాబు కేసు వేయించారు. వాటిపై సీబీఐ దర్యాప్తునకు కోర్టు ఆదేశించింది. టీడీపీ, కాంగ్రెస్ కుమ్మక్కై పెట్టిన కేసుల్లో దర్యాప్తు కోసమని ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్న వైఎస్ జగన్‌ను 2012, మే 27న సీబీఐ పిలిచి.. ఆ తర్వాత అరెస్టు చేసింది. 16 నెలలపాటు జైల్లో అక్రమంగా నిర్బంధించింది. సీబీఐ దర్యాప్తు జరుగుతున్న సమయంలో లేనిది ఉన్నట్టు ఉన్నది లేనట్టు వక్రీకరిస్తూ వైఎస్ జగన్‌పై ఎల్లో మీడియా విషం చిమ్మింది. వైఎస్ జగన్‌పై కేసు తాను వేయలేదని.. కాంగ్రెస్ అధిష్టానం తనకు ఏవో కాగితాలను పంపిందని.. కనీసం వాటి చదవకుండానే వాటిపై సంతకం చేశానని... అంతకు మించి తనకేమీ తెలియదంటూ హైకోర్టులో ఆ కేసు వేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్‌రావు అనేకమార్లు స్పష్టం చేశారు. వైఎస్ జగన్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగి ఉంటే కేసులు ఉండేవి కావని, ముఖ్యమంత్రి అయ్యేవారని గులాం నబీ ఆజాద్ వంటి వాళ్లు తరచూ అనేవారు... వీటిని బట్టి చూస్తే వైఎస్ జగన్‌పై పెట్టిన కేసులు రాజకీయ ప్రేరేపితమైనవనే అంశం సుస్పష్టమవుతుంది.

దుర్గమ్మ సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం, ఆలయ ఏఈవో వెంకటరెడ్డి, స్థానాచార్య శివప్రసాద్‌శర్మ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, పట్టువస్త్రాలను అందజేశారు.

– ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ)

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల శ్రీవారిని ఆదివారం హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ శివప్రతాప్‌శుక్లా, ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్యామ్‌సుందర్, జస్టిస్ రామకృష్ణ ప్రసాద్, చిత్తూరు అడ్మినిస్ట్రేటివ్ జస్టిస్ నైనాల జైసూర్య, ఛత్తీస్‌గఢ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాకేష్ మోహన్‌పాండే, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిద్ధార్థ వర్మ, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంజీ ఉమా దర్శించుకున్నారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించగా, అధికారులు లడ్డూ ప్రసాదాలు అందజేశారు. కాగా, జస్టిస్ నైనాల జైసూర్య జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని కూడా దర్శించుకున్నారు. – తిరుమల/ శ్రీకాళహస్తి

ఆలయం వెలుపల హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్యామ్‌సుందర్, జస్టిస్ రామకృష్ణప్రసాద్, చిత్తూరు అడ్మినిస్ట్రేటివ్ జస్టిస్ నైనాల జైసూర్య

ఛత్తీస్‌గఢ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాకేష్ మోహన్ పాండే

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిద్ధార్థ వర్మ

కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంజీ ఉమా

పాఠశాల స్థాయి నుంచే పర్యావరణ చైతన్యం పెంచాలి

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ విశ్వనాథన్



ప్రసంగిస్తున్న సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ విశ్వనాథన్

విశాఖలీగల్: పాఠశాల స్థాయి నుంచే పర్యావరణ మార్పులను విద్యా విధానంలో భాగంగా చేర్చాలని సుప్రీం కోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ కె.వి.విశ్వనాథన్ సూచించారు. విశాఖలోని నోవాటెల్ హోటల్‌లో సెంటర్ ఫర్ పాలసీ స్టడీస్, పౌర గ్రంథాలయం సంయుక్తంగా నిర్వహించిన డీవీ సుబ్బారావు ఏడవ స్మారక ఉపన్యాస కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజ్యాంగ దృష్టికోణంలో వాతావరణ మార్పులు, పరిష్కారాలు అనే అంశంపై ఆయన ప్రసంగించారు. డీవీ సుబ్బారావు నైతిక విలువలకు మారుపేరని, ఆయన నేటి తరానికి ఆదర్శనీయుడని కొనియాడారు. ప్రస్తుతం వాడుతున్న శిలాజ ఇంధనాలకు బదులుగా పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. మన దేశంలో 1986లో పర్యావరణ చట్టాలు చేసినా వాటి అమలు సరిగా జరగడం లేదని పేర్కొన్నారు. భోపాల్ దుర్ఘటన తర్వాత పర్యావరణ మార్పులపై అవగాహన పెరిగిందని, పరిశ్రమలు అభివృద్ధి చెందుతూనే ప్రకృతి సమతుల్యతను కాపాడాలని ఎం.సి. మెహతా కేసును ప్రస్తావించారు. అకాల వర్షాలు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, కర్బన ఉద్గారాలు, గ్రీన్ హౌస్ వాయువుల వల్ల సముద్ర మట్టాలు పెరిగి ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు మాట్లాడుతూ విశాఖ నగర చరిత్రలో తన తండ్రి డీవీ సుబ్బారావుకు ఒక విశిష్ట స్థానం ఉందని గుర్తుచేసుకున్నారు.

ఏడాదిగా గౌరవ వేతనం ఏది బాబూ..?

క్రైస్తవుల సంక్షేమంపై ప్రభుత్వం చిన్నచూపు

పాస్టర్‌లకు దక్కని గౌరవవేతనం

జెరుసలేం యాత్రకు సాయం అందించలేదు

సర్కార్ నిర్లక్ష్యంపై క్రిస్టియన్ మైనార్టీల మండిపాటు

సాక్షి, అమరావతి: చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో రాష్ట్రంలోని క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం, అభివృద్ధిపై కనీసం శ్రద్ధ చూపకపోవడంపై క్రైస్తవ సమాజం మండిపడుతోంది. క్రిస్మస్ నెల డిసెంబర్‌లోనైనా క్రైస్తవులు గురించి చంద్రబాబు ప్రభుత్వానికి ధ్యాసలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం రాష్ట్రంలో ఏడాదికాలంగా పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లించడం లేదు. 12 నెలల కాలానికి ఇవ్వాల్సిన మొత్తం రూ.50.56 కోట్ల గౌరవ వేతనం బకాయిలను క్రిస్మస్ సందర్భంగానైనా విడుదల చేసే దిశగా ప్రభుత్వ చర్యలు లేవు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక క్రైస్తవులు అత్యంత పవిత్రంగా భావించే జెరుసలేం యాత్రకు సాయం అందించకపోవడం దారుణం. గత టీడీపీ (2014–19) పాలనలో కూడా ఏ విధమైన కీలక పదవులు ఇవ్వలేదు. ఏకంగా నాలుగేళ్ల 9 నెలలపాటు పట్టించుకోకుండా.. 2019 ఎన్నికలకు మూడు నెలల ముందు క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను మాత్రమే నియమించి అప్పటి బాబు సర్కార్ మభ్యపెట్టింది. కాగా, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలతోపాటు క్రిస్టియన్ మైనార్టీలకు కూడా ఆర్థిక, రాజకీయ, సామాజికంగా మేలు చేశారు. 2019–24 కాలంలో ఐదు కీలక పదవులు క్రిస్టియన్ మైనార్టీలకు ఇచ్చారు. వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా 1,82,270 మంది లబ్ధిదారులకు రూ.416 కోట్లు ఖర్చు చేశారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ క్రైస్తవులకు ఈ స్థాయిలో ప్రయోజనాలు అందలేదు.

సామూహిక అత్యాచారం కేసులో 4గురి అరెస్ట్

మంగళగిరి టౌన్: గుంటూరు జిల్లా మంగళగిరిలో బాలికపై సామూహిక అత్యాచారం చేసిన నలుగురిని అరెస్ట్ చేసినట్లు నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ తెలిపారు. మంగళగిరిలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు తెలిపారు. ఆయన తెలిపిన మేరకు.. మంగళగిరికి చెందిన బాలిక ఈనెల 18వ తేదీ రాత్రి స్థానిక రైల్వేస్టేషన్‌లో ఉండగా తాడేపల్లి కేఎల్ రావు కాలనీకి చెందిన షేక్ ఖాదర్‌బాషా, విజయవాడ సుందరయ్య నగర్‌కు చెందిన షేక్ సలీం, షేక్ రబ్బానీ ఆటోలో ఎక్కించుకుని మంగళగిరి జాతీయ రహదారి సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి లైంగికదాడి చేశారు. అనంతరం షేక్ సలీం బాలికను నగరంలోని లక్ష్మీనరసింహస్వామి కాలనీ సమీపంలోకి తీసుకువెళ్లి మరోసారి అత్యాచారం చేశాడు. తరువాత బాలికను తాడేపల్లి కేఎల్ రావు కాలనీ వద్దకు తీసుకువెళ్లి షేక్ ఖాదర్ బాషా, షేక్ కమల్ సాహెబ్ అత్యాచారం చేశారు. షేక్ రబ్బాని ఆ బాలికను ఆటోలో విజయవాడ తీసుకువెళుతుండగా మార్గంమధ్యలో కేకలు వేసింది. గమనించిన స్థానికులు ఆమెను రక్షించారు. అనంతరం బాధితురాలు ఇంటికి చేరుకుని జరిగిన విషయాన్ని తల్లికి చెప్పడంతో ఇద్దరూ కలిసి పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఉత్తర్వులతో, డీఎస్పీ మురళీకృష్ణ సారథ్యంలో మంగళగిరి పట్టణ సీఐ వీరాస్వామి, ఎస్ఐ శ్రీహరి తమ సిబ్బందితో బృందాలుగా ఏర్పడి నలుగురు నిందితులను మంగళగిరి మండలం యర్రబాలెం డాన్‌బాస్కో ఉన్నత పాఠశాల వద్ద అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరిచి, రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారు. బాలికపై సామూహిక అత్యాచారం చేసిన నలుగురు నిందితులను మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి కోర్టు వరకు నడిపించుకుంటూ తీసుకెళ్లారు. ఈ నలుగురు నిందితులపై రౌడీషీట్లు తెరవనున్నట్లు డీఎస్పీ చెప్పారు.

నువ్వు బలవంతుడివైతే బలహీనులను హింసించకు.
ఆ విధంగా నీ సామ్రాజ్య వృక్షంపై నువ్వే గొడ్డలి వేటు వేసుకోకు.
– గురు గోవింద్ సింగ్

సాక్షి
సోమవారం, 22 డిసెంబర్ 2025

అవార్డులూ... సాహిత్యమూ

సాహితీవేత్తలు, కళాకారుల ప్రతిభా వ్యుత్పత్తులను గుర్తించి, సత్కరించే సంప్రదాయం పురాతన గ్రీకు, రోమన్ సామ్రాజ్యాలలో ఉండేది. రాచరికాలు కొనసాగిన కాలంలో రసహృదయం కలిగిన రాజులు కవులు, కళాకారులకు సత్కారాలు చేసేవారు. అనితర సాధ్యమైన ప్రతిభాసంపదను ప్రదర్శించిన కవులు, కళాకారులకు కొందరు రాజులు గండపెండేరాలు తొడిగి, కనకాభిషేకాలు చేసిన ఉదంతాలు కూడా చరిత్రలో నమోదై ఉన్నాయి.

'దీనార టంకాల దీర్థమాడించితి దక్షిణాధీశు ముత్యాలశాల' అంటూ శ్రీనాథుడు రాజుల నుంచి తాను పొందిన సత్కారాలన్నింటినీ ఏకరువు పెట్టాడు. 'బిరుదైన కవి గండపెండేరమున కీవె తగుదని తానె పాదమును దొడిగె' అని అల్లసాని పెద్దన – శ్రీకృష్ణదేవరాయలు తన కాలికి బంగారు గండపెండేరాన్ని స్వయంగా తొడిగిన ఉదంతాన్ని చెప్పుకున్నాడు. తంజావూరు పాలకుడు విజయరాఘవ నాయకుడు తన ఆస్థాన కవయిత్రి రంగాజమ్మకు కనకాభిషేకం జరిపించాడు. సామాజిక స్థాయిని పెంచే రాజాశ్రయం కోసం; రాజులు ఇచ్చే బిరుదులు, పారితోషికాల కోసం; కనకాభిషేకాలు జరిపించుకుని, గండపెండేరాలు తొడిగించుకోవాలనే ఉబలాటం తీర్చుకోవడం కోసం ఎందరో కవులు, కళాకారులు అర్రులు చాచేవారు.

అలాంటి కాలంలోనే 'ఇమ్మనుజేశ్వరాధములకిచ్చి పురంబులు వాహనంబులున్/ సొమ్ములు గొన్ని పుచ్చుకొని సొక్కి శరీరము వాసి కాలుచే/ సమ్మెట పోటులంబడక సమ్మతి శ్రీహరికిచ్చి చెప్పె నీ/ బమ్మెర పోతరాజొకడు భాగవతంబు జగద్ధితంబుగన్' అని ఘంటాపథంగా చెప్పి, రాజాశ్రయానికి దూరంగా మిగిలిన పోతనలాంటి వారు కూడా ఉండేవారు. భాగవతం రాసిన పోతనే కాదు, రామాయణం రాసిన మొల్ల కూడా రాజాశ్రయానికి దూరంగానే ఉంది. అంతమాత్రాన పోతన కవిత్వానికీ, మొల్ల కవిత్వానికీ వచ్చిన లోటేమీ లేదు. పోతన, మొల్ల మాత్రమే కాదు, రాజాశ్రయానికి దూరంగా ఉండిపోయిన కవులు ఎందరో! రాజాశ్రయంతోను, బిరుద సత్కారాలతోను నిమిత్తం లేకుండా కొందరి కవిత్వం మాత్రమే నేటికీ నిలిచి ఉంది.

రాచరికాలు అంతరించడం మొదలవుతున్న కాలంలో– అంటే, ఇరవయ్యో శతాబ్ది తొలినాళ్లలో సత్కారాలు ఆధునిక రూపాన్ని సంతరించుకున్నాయి. సాహిత్యం సహా వివిధరంగాలలోని ప్రతిభావంతులను గుర్తించి, ప్రభుత్వంతో పాటు ప్రైవేటు సంస్థలు కూడా అవార్డులు, బిరుదులు ఇవ్వడం మొదలైంది. ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ బహుమానాలు ఇవ్వడం 1901 నుంచి మొదలైంది. అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఒలింపిక్స్‌లో క్రీడలకు మాత్రమే కాదు, 1912 నుంచి 1948 వరకు సాహితీ కళా రంగాలలోని ప్రతిభ చూపిన వారికీ పతకాలను ఇచ్చేవారు.

అవార్డులు, బిరుదుల వ్యవహారంలో సాహిత్యరంగాన్ని చూసుకుంటే, మన కేంద్ర ప్రభుత్వం 1954లో కేంద్ర సాహిత్య అకాడమీని ప్రారంభించింది. ఈ అకాడమీ 1955 నుంచి వివిధ భాషలకు చెందిన సాహితీవేత్తలకు అవార్డులు ఇవ్వడం మొదలుపెట్టింది. దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ తమ రాష్ట్రాల్లో సాహిత్య అకాడమీలను ఏర్పాటు చేసుకుని, సాహితీవేత్తలకు అవార్డులు ఇస్తున్నాయి. ఇవి కాకుండా ప్రైవేటు సంస్థలు ఇస్తున్న జ్ఞానపీఠ అవార్డు, సరస్వతీ సమ్మాన్ వంటివి సాహితీరంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మక పురస్కారాలుగా గుర్తింపు పొందాయి. ఢిల్లీ స్థాయిలోని కేంద్ర సాహిత్య అకాడమీ సరే, గల్లీ స్థాయిలో అవార్డులిచ్చే చిల్లర మల్లర సంస్థలు ఇప్పుడు ఊరూరా ఉన్నాయి. ప్రతిష్ఠాత్మక అవార్డుల కోసం పైరవీలు సాగించే ఘరానా సాహితీ వేత్తలతో పాటు సాహితీరంగంలో చిల్లర సంస్థలు ఇచ్చే అవార్డులు పుచ్చుకుని, సంబర పడిపోయే అల్పజీవులూ ఉన్నారు. అయితే, ఇటీవలి కాలంలో పసలేని రచనలకు కూడా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుల పందేరం చేస్తోందని సాహితీరంగంలో విమర్శలు వినిపిస్తూ వచ్చాయి. తాజాగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుల ప్రకటన నిలిచిపోవడంతో అకాడమీ పనితీరుపై సాహితీరంగంలో రకరకాల అనుమానాలు రేకెత్తుతున్నాయి. అయినా, అమెరికన్ రచయిత, చిత్రకారుడు క్రిస్ వాన్ ఆల్స్‌బర్గ్ చెప్పినట్లు 'అవార్డులు ఒక పుస్తకం పసను మార్చలేవు'. అవార్డులు అవార్డులే, సాహిత్యం సాహిత్యమే!

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు పుష్య మాసం, **తిథి:** శు.విదియ ఉ.9.34 వరకు, తదుపరి తదియ, **నక్షత్రం:** ఉత్తరాషాఢ తె.4.47 వరకు (తెల్లవారితే మంగళవారం) తదుపరి శ్రవణం, **వర్జ్యం:** ప.11.47 నుండి 1.29 వరకు, **దుర్ముహూర్తం:** ప.12.16 నుండి 1.00 వరకు, తదుపరి ప.2.27 నుండి 3.11 వరకు, **అమృత ఘడియలు:** రా.9.50 నుండి 11.32 వరకు.

సూర్యోదయం : 6.29
సూర్యాస్తమయం: 5.26
రాహుకాలం : ఉ.7.30 నుండి 9.00 వరకు
యమగండం : ఉ.10.30 నుండి 12.00 వరకు

పేరు సరే... తీరు మారేనా?

అభిప్రాయం

డి. పాపారావు

2005లో నాటి యూపీఏ-1 ప్రభుత్వం 'మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం' పేరిట, గ్రామీణ కుటుంబాల వారికి సాలీనా వంద పని దినాల ఉపాధి హామీ చేస్తూ ఒక పథకాన్ని ప్రవేశ పెట్టింది. దాని కింద అర్హులైన గ్రామీణ పేదలకు వారు పనిని కోరిన 15 రోజుల లోగా ఉపాధిని కల్పించవలసి ఉంటుంది. అలా జరగకుంటే, వారికి నిరుద్యోగ భృతిగా, నిర్దిష్ట మొత్తాన్ని అందించవలసి ఉంటుంది.

గ్రామీణ పేదలకు, వారికి రోజువారీ కూలీ పనులు దొరకని రోజులలో, వారికి ఉపాధిని కల్పించడం ద్వారా, వారి కొనుగోలు శక్తినీ, మార్కెట్ డిమాండ్‌నూ కాపాడటం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం తన ఉద్దేశిత లక్ష్యాలను అత్యద్భుతంగా నిర్వహించ గల్గింది. దీనికి తార్కాణమే 2008లో అమెరికా కేంద్రంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభ ప్రభావంతో ప్రపంచ వ్యాప్తంగా ప్రజల కొనుగోలు శక్తీ, మార్కెట్ డిమాండ్ పతనమైన కాలంలో ఈ జాతీయ ఉపాధి హామీ చట్టం మన దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టింది. ఆ సంక్షోభ తీవ్రతకు తార్కాణమే, 2007–08 కాలం వరకూ సగటున 9%గా ఉన్న మన దేశీయ ఆర్థిక వృద్ధి రేటు 2008–09లో 6.7%కి పతనం కావడం.

అదా ఘనత?

ఈ క్రమంలోనే 2009 ఫిబ్రవరిలో, దేశ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నాటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ ఈ పథకానికి కేటాయింపులను, అంతకు ముందరి సంవత్సరపు బడ్జెట్‌లో కంటే 144% మేరన భారీగా పెంచారు. తద్వారా నాడు ఆర్థిక మందగమనాన్ని అధిగమించేందుకు ఈ పథకాన్ని యూపీఏ ప్రభుత్వం ఆసరాగా చేసుకుంది. ఈ పథకానికి కేటాయింపులను పెంచడం వలన అప్పటి (2008–09) ప్రభుత్వ ద్రవ్య లోటు, దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో 6.2%కి పెరిగింది. ఈ ద్రవ్య లోటు, అంతకు ముందరి ఆర్థిక సంవత్సరం (2007–08)లో కేవలం 2.7%గా ఉండటం గమనార్హం. అంటే, నాటి యూపీఏ ప్రభుత్వం సంక్షోభ పరిస్థితులలో ప్రజల కొనుగోలు శక్తిని కాపాడేందుకుగానూ ప్రభుత్వ వ్యయాలకు లక్ష్మణ రేఖగా భావించబడే ద్రవ్య లోటు పరిమితులను కూడా దాటేందుకు వెనుకాడలేదు.

అయితే, యూపీఏ–2 హయాం చివరి నాటికే, ఈ పథకం అమలులో మొదలైన అలసత్వం, మోదీ నేతృత్వంలోని ఎన్డీయే పాలనలో మరింత తీవ్రతరమైంది. ఈ సందర్భంలోనే మోదీ, జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్ల పాలనా వైఫల్యాలకు సజీవ తార్కాణంగా పేర్కొనడాన్ని గుర్తు చేసుకోవచ్చు. అంతకాలం తరువాత కూడా ప్రజలకు జీవనోపాధిగా ఈ పథకం అవసరం ఏర్పడిందనేది మోదీ మనోగతం. విమర్శ బాగానే ఉంది. కానీ, నేడు మోదీ హయాంలోనూ 80 కోట్ల మందికి, ధాన్యం గింజలను ఉచితంగా పంచే 'ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన' పథకం అమలులో ఉండటం ఏ 'ఘనత'కు తార్కాణం?

కేటాయింపులేవీ?

నిజానికి, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే, ఈ పథకానికి కేటాయింపులు, ఏటికేడు తగ్గిపోతున్నాయి. 2025–26 బడ్జెట్‌లో కేటాయింపు రూ. 86 వేల కోట్లు. అంతకు ముందరి బడ్జెట్(2024–25)లోనూ కేటాయింపులు దరిదాపు అంత మొత్తమే. 2025–26 బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన ఫిబ్రవరి 1, 2025 నాటికి, దాని ముందరి బడ్జెట్ కాలానికి సంబంధించిన రూ. 9,860 కోట్ల నిధుల లోటు ఉంది. 2025 జనవరి 25 నాటికి చెల్లించకుండా ఉండిపోయిన, కూలీల వేతనం బకాయి రూ. 6,948 కోట్లు. అంటే, వీటన్నింటినీ ఈ సరికొత్త 2025–26 బడ్జెట్ కేటాయింపులో భర్తీ చేసుకోవాలి.

'వీబీ – జీ రామ్ జీ' పథకం, దాని పాత రూపంలోని వంద రోజుల పని దినాల హామీ స్థానంలో... 125 రోజుల ఉపాధిని వాగ్దానం చేస్తోంది. బడ్జెట్ కేటాయింపులు తగిన మేర లేకపోవడంతో ఆ పథకం ఇప్పటికే అరకొరగా నడుస్తోంది. అలాంటిది పని దినాలను పెంచుతున్నామంటూ చేస్తున్న వాగ్దానం నిజంగా అమలు జరిగేనా?

మరో కోణాన్ని తప్పనిసరిగా చెప్పుకోవాలి. ఈ పథకం సాలీనా 100 రోజుల పని దినాలను హామీ చేసింది. వాస్తవంలో అనేక సంవత్సరాలుగా తలసరిన ఒక్కో కూలీకి లభిస్తోన్న పని దినాలు 50 మాత్రమే. ఫిబ్రవరి 2025 గణాంకాల ప్రకారం, లభించిన పని దినాలు 44 మాత్రమే. అలాగే, వేతనాల చెల్లింపులకు ఆధార్ అనుసంధానం పేరిట అదనపు చిక్కుముడులు, డిజిటల్ హాజరు అంటూ సృష్టించిన సంక్లిష్టతల నేపథ్యంలో గ్రామీణ పేదలకు ఉద్దేశించిన ఈ పథకం మరికొంత దూరమయ్యింది. నేడు సరికొత్తగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 'వీబీ – జీ రామ్ జీ' బిల్లులోని బయో మెట్రిక్ ధ్రువీకరణలు, జియో స్పేషియల్ టెక్నాలజీల తప్పనిసరి అమలు వంటివన్నీ పేద ప్రజానీకానికి ఈ పథకాన్ని మరింత దూరం చేసేవే.

వీటన్నింటికి తోడు...

ఇదంతా చాలదన్నట్లుగా ఈ సరికొత్త పథకం తీరు 'సొమ్మొకడిది సోకొకడిది'గా మారుతోంది. గతంలో, 90% నిధులను కేంద్ర ప్రభుత్వం భరించేది. మిగతా 10% మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాల వాటాగా ఉండేది. ఇప్పుడు కేంద్రం వాటాను 90% నుంచి 60%కి తగ్గించుకొని, రాష్ట్రాల వాటాను 10% నుంచి 40%కి పెంచేశారు. 2017లో అమలులోకి వచ్చిన జీఎస్టీ వలన పన్నుల ఆదాయంలో కేంద్రం వాటా పెరిగిపోయింది. ఆర్థిక వనరుల విషయంలో కేంద్రం పెత్తనం పెరిగింది. ఇప్పుడు ఈ సరికొత్త ఉపాధి పథకం రూపంలో రాష్ట్రాలపై మరింత భారాన్ని పెడుతున్నారు. అదీ కథ!

ఇక, 'ఉట్టికెక్కలేనమ్మ, స్వర్గానికి ఎగురుతాను అన్నట్టుగా' ఈ కొత్త పథకం, దాని పాత రూపంలోని వంద రోజుల పని దినాల హామీ స్థానంలో... 125 రోజుల ఉపాధిని వాగ్దానం చేస్తోంది. పథకానికి బడ్జెట్ కేటాయింపులు తగిన మేర లేకపోవడం, రకరకాల బ్యూరాక్రటిక్ ఆటంకాల వలన ఈ పథకం ఇప్పటికే అరకొరగా నడుస్తోంది. అలాంటిది పని దినాలను 125 రోజులకు పెంచుతున్నామంటూ చేస్తోన్న సరికొత్త వాగ్దానం, నిజంగా అమలు జరిగేనా? పాత పథకం పేరులోని మహాత్మా గాంధీ పేరును తొలగించి వేయడం నేడు వివాదానికి మరొక కేంద్ర బిందువు అవుతోంది. పథకం పేరు నుంచి గాంధీని మినహాయించడం కూడా, ఆయన ఆత్మకు కొంత శాంతిని కల్గించడమేనేమో! సత్యాన్ని నమ్ముకున్న గాంధీజీ పేరు... అసత్యానికి మేలి ముసుగుగా ఉపయోగపడకపోవడం కాస్తంత మంచిదే!

వ్యాసకర్త సామాజిక, ఆర్థిక రంగాల విశ్లేషకులు

అభిప్రాయం

బి. వెంకట్

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ, కేంద్ర ప్రభుత్వం 'వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ)' (వీబీ–జీ రామ్ జీ) అనే నూతన బిల్లును లోక్‌సభలో ఆమోదించింది. 'వికసిత్ భారత్–2047' లక్ష్యంలో భాగంగా ఈ మార్పులు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, దీని వెనుక ఉన్న నిబంధనలు గ్రామీణ శ్రామిక వర్గం హక్కులను కాలరాసేలా ఉన్నాయి. ఈ బిల్లులో 8 అధ్యాయాలు, 37 సెక్షన్లు, రెండు షెడ్యూళ్లు ఉన్నాయి. ఎమ్‌జీ నరేగా చట్టం గ్రామీణ వయోజనులకు 100 రోజుల పనిని హక్కుగా కల్పిస్తూ, డిమాండ్ ఆధారిత బడ్జెట్ కేటాయింపులతో నడుస్తోంది. అయితే, నూతన బిల్లు ఈ చట్ట మౌలిక సూత్రాలనే దెబ్బతీస్తోంది.

నిధులకు లోబడి...

పాత చట్టం ప్రకారం, పనులు అడిగిన వారందరికీ బడ్జెట్ పరిమితి లేకుండా నిధులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రంపై ఉండేది. కానీ, నూతన బిల్లులోని సెక్షన్4(5) ప్రకారం, కేంద్రం ప్రతి రాష్ట్రానికీ ఎంత బడ్జెట్ ఇవ్వాలో ముందే నిర్ణయిస్తుంది. దీనివల్ల పని హక్కు అనేది నిధుల లభ్యతకు లోబడి ఉంటుంది. సెక్షన్ 4(6) ప్రకారం, కేంద్రం కేటాయించిన నిధుల కంటే ఎక్కువ ఖర్చయితే ఆ భారాన్ని పూర్తిగా రాష్ట్రాలే భరించాలి. నిధుల కొరతతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు ఈ భారంతో ఉపాధి పనులకు స్వస్తి చెప్పే ప్రమాదం ఉంది.

కొత్త బిల్లులోని సెక్షన్ 6(2) ప్రకారం, వ్యవసాయ సీజన్‌లో కూలీల లభ్యత కోసం 60 రోజుల పాటు ఉపాధి పనులను నిషేధిస్తున్నారు. ఇది రైతులకు మేలు చేస్తుందని ప్రభుత్వం వాదిస్తున్నప్పటికీ, వాస్తవ గణాంకాలు మరోలా ఉన్నాయి. ఉపాధి పనులు చేసే వారిలో 36% దళిత, గిరిజనులు కాగా, మిగిలిన 64% మందిలో మెజారిటీ చిన్న , సన్నకారు రైతులే ఉన్నారు. వీరు తమ సొంత పనులు లేనప్పుడే ఉపాధి పనులకు వెళ్తున్నారు. గత గణాంకాలను పరిశీలిస్తే... 70–80% పని దినాలు ఫిబ్రవరి నుండి జూన్ మధ్య, అంటే వ్యవసాయ పనులు లేని కాలంలోనే జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 60 రోజుల నిషేధం అనేది 'బోడి గుండుకీ మోకాలికీ ముడివేయడం' వంటిదే. ఇది కనీస మద్దతు ధర (ఎమ్ఎస్‌పీ) వంటి ప్రధాన సమస్యల నుండి రైతుల దృష్టిని మళ్లించే కుట్రగా కనిపిస్తోంది.

ప్రస్తుత చట్టం ప్రకారం వ్యయంలో 90% కేంద్రం, 10% రాష్ట్రాలు భరిస్తున్నాయి. నూతన బిల్లులో కేంద్రం వాటా 60%కి తగ్గించి, రాష్ట్రాల వాటాను 40%కి పెంచారు. దీనివల్ల దేశవ్యాప్తంగా రాష్ట్రాలపై సుమారు రూ. 37,500 కోట్ల అదనపు భారం పడుతుంది. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, ఆంధ్రప్రదేశ్‌పై 2,600 కోట్లు, తెలంగాణపై రూ. 1,300 కోట్ల అదనపు భారం పడనుంది.

ప్రభుత్వం 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని ప్రచారం చేస్తోంది. కానీ, పాత చట్టంలో 'కనీసం 100 రోజులు' అని ఉంది తప్ప, గరిష్ఠ పరిమితి లేదు. మోదీ హయాంలో గత ఏడాది కేవలం 8% లోపు కుటుంబాలు మాత్రమే 100 రోజుల పనిని పూర్తి చేయగలిగాయి. నిధుల కేటాయింపులను 4% నుండి 1.37%కి తగ్గించి, 125 రోజుల పని ఇస్తామనడం కేవలం ప్రజలను మభ్యపెట్టడమే! ప్రస్తుతం సగటున ఒక కుటుంబానికి 50 రోజుల పని కూడా దొరకడం లేదు.

ఎమ్‌జీ నరేగాలో గ్రామసభల ద్వారా పనుల ప్రణాళిక జరిగేది. కానీ కొత్త బిల్లులో 'నేషనల్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్టాక్' ద్వారా కేంద్రమే పనులను నిర్ణయిస్తుంది. ఇది గ్రామసభల హక్కులను కాలరాస్తూ, బ్యూరోక్రసీకి అధికారం కట్టబెడుతోంది. వేతన నిర్ణయంలో కూడా కనీస వేతన చట్టం–1948తో సంబంధం తెంచేశారు. ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలు పెరిగే అవకాశం ఇక ఉండదు. టెక్నాలజీ పేరుతో ఇప్పటికే ఆధార్, కేవైసీ నెపంతో కోట్లాదిమంది జాబ్ కార్డులను రద్దు చేశారు. బయోమెట్రిక్, ఫొటో అప్‌లోడ్ వంటి కఠిన నిబంధనల ద్వారా కూలీలను పనుల నుండి దూరం చేసే ప్రయత్నం జరుగుతోంది.

పేరు మార్పు – రాజకీయ ఎజెండా

ఈ పథకం నుండి మహాత్మాగాంధీ పేరును తొలగించి, హిందూత్వ ఎజెండా ప్రతిబింబించేలా 'వీబీ–జీ రామ్ జీ' అని పేరు మార్చారు. అక్షరాల కూర్పులో కూడా తమ రాజకీయ ఎజెండా నెరవేరేలా హిందీ, ఇంగ్లీష్ పదాలను కలిపారు. ఒక ఆరోగ్యకరమైన కుక్కను చంపాలనుకున్నప్పుడు అది 'పిచ్చి కుక్క' అని ప్రచారం చేసినట్లుగా, అద్భుతంగా అమలవుతున్న ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడానికి ప్రభుత్వం దానిపై తప్పుడు ప్రచారాలు చేస్తూ, కొత్త చట్టం ముసుగులో పేదల పొట్ట కొడుతోంది. దీనిపై శ్రామికులు ఉద్యమించాలి.

వ్యాసకర్త అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి

సోషల్ టాక్

బోధన

విద్యా బోధన అంటే కేవలం పుస్తకాలలో ఉన్నవాటిని చెప్పటం కాదు. విద్యార్థుల మనస్సులలో విమర్శనాత్మకమైన ఆలోచనలను రేకెత్తించటం, సృజనాత్మకతను ప్రేరేపించటం! అప్పుడే భవిష్యత్ నాయకులను తయారు చేయగలం.

– అజింక్యా పాటిల్, విద్యావేత్త

ఇంధనం

చేస్తున్న పనిని మీరు ఇష్టపడుతున్నట్లయితే ఎంత ప్రయాసైనా మీకు కష్టంగా అనిపించదు. భారంగా తోచదు. అసాధ్యం అనుకున్న వాటిని కూడా మీలోని ఇష్టం అన్నది ఇంధనంలా మండించి, వాటిని సాధ్యం అయ్యేలా చేస్తుంది.

– జోహార్ అలీఖాన్, వయొలిన్ విద్వాంసుడు

నిరాశ వద్దు!

గేమింగ్‌లో మీరు అనుసరించే ప్రతి ట్యుటోరియల్ కంటే కూడా, మీరు పరిష్కరించే ప్రతి బగ్ మీకు ఎక్కువ నేర్పుతుంది. మీరు కనిపెట్టిన మొదటి గేమ్ పని చెయ్యకపోతే నిరాశ చెందకండి. మీరు నిజంగానే ఆ 'కనిపెట్టే పనిని' ప్రారంభించారన్న దానికి అది రుజువు.

– శివం సాయి గుప్తా, గేమ్ డెవలపర్

కెరీర్ ఫస్ట్

అమ్మాయిలకు నాదో సలహా. అబ్బాయిలను వెంబడించకండి. ఎవరిపైనా ఆధారపడకండి. మీ పని మీరే స్వయంగా చేసుకోండి. కెరీర్ పైన దృష్టి పెట్టండి. జీవిత భాగస్వామి కంటే కెరీర్ విశ్వసనీయమైనది. మీ కాళ్లపై మీరు నిలబడటమే పెద్ద విజయం.

– నిక్కీ మినాజ్, ర్యాపర్

బ్యాలెన్స్

వర్క్‌ని, లైఫ్‌ని బ్యాలెన్స్ చేసుకోవటం అన్నది బయటి విషయం. రెండూ బ్యాలెన్స్ అవాలంటే మొదట మీతో మీరు బ్యాలెన్స్‌డ్‌గా ఉండాలి. సఖ్యంగా, స్నేహపూర్వకంగా ఉండాలి. ఇది వింతైన విషయం. కానీ ప్రయత్నించి చూడండి. మీకే తెలుస్తుంది.

– తమన్నా భాటియా, సినీ నటి

పట్టింపు

వృద్ధాప్యం ఒక ప్రత్యేక హక్కు అని నాకు తెలుసు. వృద్ధాప్యంలోని గొప్ప ఆనందాలలో ఒకటి ఇతరులు మన గురించి ఏమనుకుంటున్నారో మనం పట్టించుకోక పోవటం. మిమ్మల్ని సజీవంగా ఉంచేది యవ్వనం కాదు. ఏ పట్టింపూ లేకపోవటం!

– జేన్ ఫోండా (88), నటి–యాక్టివిస్టు

హ్యూమన్ కంప్యూటర్

వైజ్ఞానిక వేగుచుక్కలు-35

ఆధునికత, సంప్రదాయం, వంటలు, హోమోసెక్సువాలిటీ వంటి అంశాలపై రచనలతో పాటు నవలలు, జ్యోతిష్యం... వీటికి మించి ఆరు కోట్ల మందిలో ఒకరికి మాత్రమే లభించే అపారమైన గణిత ప్రతిభ... వీటన్నిటి బీజగణితాత్మక సమాకలనం శకుంతలా దేవి!

'హ్యూమన్ కంప్యూటర్'గా ప్రాచుర్యం పొందిన శకుంతలా దేవి ఎటువంటి శిక్షణా, అధ్యయనం లేకుండా చదవడం, రాయడం వంటి సామర్థ్యాలు పొందినట్లు కీర్తి గడించారు. 1929 నవంబరు 4న ఆమె బెంగళూరులో జన్మించారు. మూడేళ్ళ ప్రాయంలో తండ్రితో పేకాట ఆడుతున్న సమయంలో ఆమె అద్భుత ప్రతిభ వెల్లడయ్యింది. దీంతో కూతురితో చిన్న చిన్న ప్రదర్శనలు చేయించడం మొదలు పెట్టారు. అదే సమయంలో దాన్నే కూడు పెట్టే ఉపాధిగా మార్చుకున్నారు. తండ్రితో శకుంతలా దేవి లండన్ వెళ్ళి సుమారు ఒక పదిహేనేళ్ళు అక్కడే పెరిగారు.



శకుంతలా దేవి

1960లో భారతదేశం తిరిగి వచ్చారు. కలకత్తాకు చెందిన ఐఏఎస్ ఆఫీసర్ పరితోష్ బెనర్జీని వివాహం చేసుకున్నారు. 1979లో భర్త హోమోసెక్సువాలిటీ కారణంగా వారి వివాహ బంధం విచ్ఛిన్నమై, విడాకులుగా మిగిలింది. 1977లో ఆమె రాసిన 'ద వరల్డ్ ఆఫ్ హోమోసెక్సువల్స్' పుస్తకం అప్పటికి ఆ అంశంపై వచ్చిన మనదేశపు తొలి రచన.

1982 సంవత్సరంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శకుంతలా దేవి పేరు నమోదు చేశారు. కేవలం 28 సెకన్లలో రెండు పదుమూడు అంకెల సంఖ్యల హెచ్చవేతను చెప్పగలిగారు. ఇలాంటి ఆశ్చర్యకరమైన విశేషాలు శకుంతలా దేవి గురించి చాలా ఉన్నాయి. 17,08,59,375 అనే సంఖ్యకు ఏడవ వర్గమూలమెంత అని అంటే 15 అని ఆవిడ చెప్పారు. 15 ఇంటూ 15 ఇంటూ అని ఏడుసార్లు వేసి గుణిస్తే ఈ 17,08,59,375 సంఖ్య వస్తుంది. క్యాలిఫోర్నియా యూనివర్సిటీ సైకాలజీ ప్రొఫెసర్ డా॥ ఆర్థర్ జెన్‌సెన్ ఈ పరీక్షలు పెట్టి నోట్‌బుక్‌లో రాసుకునే ముందే శకుంతలా దేవి జవాబు చెప్పడంతో ఆయన నివ్వెరపోయారు. ఈ వివరాలను ఆయన 1990లో పరిశోధన పత్రంగా వెలువరించారు.

ఆమె కుమార్తె అనుపమతో 1980లో బెంగుళూరులో స్థిరపడి గణిత క్రీడలతో పాటు రకరకాల రచనలు మొత్తం 30 దాకా చేశారు. తన కన్నా ఇరవై ఏళ్లు పెద్దవాడైన కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన లక్కోజు సంజీవరాయ శర్మ గణిత ప్రతిభను శకుంతలా దేవి విశేషంగా గౌరవించారు. 1980లో మెదక్ లోక్‌సభ స్థానం నుంచి ఇందిరాగాంధీపై పోటీ చేశారు. మొత్తానికి ఆమె మానవ ప్రపంచంలో ఓ అద్భుతం!

– డా॥ నాగసూరి వేణుగోపాల్ | ఆకాశవాణి పూర్వ సంచాలకులు

'క్రిప్టో' పన్నుల కళకళ

క్రిప్టో లావాదేవీలు నిర్వహించే ప్లాట్‌ఫామ్‌లు వసూలు చేసే మూలం వద్ద పన్ను (టీడీఎస్) గత మూడేళ్లలో పెరిగింది. ఇందులో కర్ణాటక, మహారాష్ట్రలదే సగానికి పైగా ఉండటం విశేషం.



అదే తేడా!

కావేరిపూంపట్టిణంలో పట్టినత్తార్ ధనిక వ్యాపారి. ఆయనను పట్టినత్తార్ అడిగళ్ అని కూడా పిలుస్తారు. ఆయన అసలు పేరు తిరువేంగడర్. చోళుల కాలంలో, అంటే క్రీ.శ. 11వ శతాబ్దంలో నివసించిన ఓ అసలు సిసలు సాధువు. భౌతిక వస్తువుల అశాశ్వతత్వాన్ని గ్రహించి, ఆయన దేవుని పట్ల ఆకర్షితులై సన్యసించారు. కేవలం నడుముకు ఓ వస్త్రం చుట్టుకుని ఇంట్లో నుంచి వెళ్ళిపోయారు. సన్యాసిగా ఉంటూ భిక్షాటన చేసేవారు. తరువాత కొంతకాలానికి అది కూడా గిట్టక గ్రామీణ ప్రాంతంలోనే గడిపారు. త్యాగ విశిష్టతను ప్రజలకు అవగాహన కల్పించడానికి అనేక తాత్విక పాటలను పాడారు. మానవ జీవితం, సంక్లిష్ట పరిణామాల గురించి పాటలల్లారు. ఆయన సాహిత్యాన్ని సామాన్యులకు మరింత ఆకర్షణీయంగా మార్చారు. 'నా పట్ల శ్రద్ధ వహించి ఎవరైనా నన్ను కనుగొని నాకు ఆహారం ఇస్తేనే నేను తింటాను' అనేది ఆయన సంకల్పం.

ఒకానొకసారి, ఓ చోళ రాజు ఆయన సందర్శనం కోసం వెళ్ళారు. రాజు ఆయనను 'మీరు చాలా ధనవంతులు. కానీ ఆ సుఖభోగాలన్నింటినీ త్యజించి ఎందుకిలా సన్యాసిగా మారారు?' అని అడిగారు. 'అవును... ఈ జీవితం నేను ఎంపిక చేసుకున్నది' అన్నారు పట్టినత్తార్. రాజు తదుపరి 'మీరు ధనవంతుడు కావడానికీ, ఇప్పుడు సన్యాసిగా ఉండటానికీ మధ్య తేడా ఏమిటి' అని ప్రశ్నించారు. దానికి, పట్టినత్తార్ ఇలా జవాబిచ్చారు: 'నేను సన్యాసిని. నేను కూర్చుని మీతో మాట్లాడుతున్నాను. మీరు రాజు, నిల్చుని నా జీవితం గురించి అడుగుతున్నారు. ఇదే తేడా. నేను వ్యాపారిగా ఉండి ఉంటే రాజును ఆరాధించాల్సి ఉండేది. కానీ, నేనిప్పుడు దేవుడిని మాత్రమే పూజిస్తే చాలు. ఎందుకంటే రాజు కోరికలు కలిగిన వ్యక్తి. దేవుడికి లోబడి ఉంటాడు' అని పట్టినత్తార్ చెప్పగానే రాజు మరో మాట మాట్లాడక ఆయనకు హృదయపూర్వకంగా నమస్కరించి వెళ్ళిపోయారు. పట్టినత్తార్ శ్రీకాళహస్తి ఆలయంలో శివుడిని పూజించారు. ఇదే ఆయన గొప్ప కవిత, సంగీత రచనలకు ప్రేరణనిచ్చింది. – యామిజాల జగదీశ్

వైఎస్ జగన్ జన్మదినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా రొంపిచెర్ల మండలం వడ్లమూడివారిపాలెంలో మొక్కజొన్న తోటలో కేక్ కట్ చేస్తున్న కూలీలు

విజయనగరం జిల్లా గరివిడిలో శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు భారీగా హాజరైన జనం

ప్రకాశం జిల్లా తాళ్లూరులో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ

జగమంతా సంబరం

రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు | పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు

కనిగిరిలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణ చిరు వ్యాపారులకు పంపిణీ చేసిన తోపుడు బండ్లు

నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో పేదలకు వస్త్రాలను పంపిణీ చేస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మహిళా నేత పూజిత, జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ తదితరులు

వైఎస్సార్‌సీపీ ఫీనిక్స్ ఎన్ఆర్ఐ కమిటీ ఆధ్వర్యంలో వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు యూఎస్‌లోని ఫీనిక్స్, అరిజోనాలో ఘనంగా నిర్వహిస్తున్న నాయకులు

సాక్షి, అమరావతి: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు ప్రతి గ్రామంలోనూ పండుగను తలపించేలా వేడుకలు జరుపుకొన్నారు. కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అన్ని నియోజకవర్గాల్లోనూ పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టారు. పార్టీ జిల్లా, నియోజకవర్గ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలకు అనూహ్య స్పందన వచ్చింది. యువత, స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేసి వైఎస్ జగన్‌పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. జిల్లా కేంద్రం నుంచి గ్రామాల వరకు అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. పేదలు, అనాథలకు దుస్తులు పంపిణీ చేశారు. వికలాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, ఆహారం, కేక్‌లు పంచిపెట్టారు. మరోవైపు పలు ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు అవసరమైన పరీక్షలు చేసి మందులు అందించారు. నేత్ర వైద్య శిబిరాలు కూడా నిర్వహించారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. యువతకు షటిల్, క్రికెట్ పోటీలు, రైతులకు ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించారు.

ప్రత్యేక పూజలు.. పెద్ద ఎత్తున ర్యాలీలు..

వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం ఉదయం నుంచే అభిమానులు, వైఎస్సార్‌సీపీ నాయకులు రాష్ట్రంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, హోమాలు జరిపించారు. వైఎస్ జగన్ ఆయురారోగ్యాలతో ఉండాలని, 2029లో మళ్లీ సీఎం కావాలని వేడుకున్నారు. అదేవిధంగా చర్చిలు, మసీదుల్లో కూడా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వైఎస్ జగన్ చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పలు ప్రాంతాల్లో యువత భారీ బైక్ ర్యాలీలు నిర్వహించారు. 'జై జగనన్న.. రావాలి జగనన్న.. కావాలి జగనన్న..' అని నినదించారు. గ్రామాల్లో జరిగిన వేడుకల్లో రైతులు, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని వైఎస్ జగన్ పాలనలో తమకు కలిగిన లబ్ధి గురించి వివరించారు. ప్రస్తుతం చంద్రబాబు పాలనలో తాము ఎదుర్కొంటున్న కష్టాలను ఏకరువు పెట్టారు.

ఇతర రాష్ట్రాలు.. దేశాల్లోనూ..

జగన్ జన్మదిన వేడుకలను దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు తెలంగాణ, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లోనూ అభిమానులు ఘనంగా నిర్వహించారు. అమెరికా, లండన్, సింగపూర్, ఆస్ట్రేలియా, కెనడా, ఇంగ్లండ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఖతార్ సహా పలు దేశాల్లోనూ వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను అభిమానులు వైభవంగా జరుపుకొన్నారు. గుజరాత్‌లోని మార్వాడి యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్న తెలుగు విద్యార్థులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.

సామాజిక మాధ్యమాల్లో జగ'నిజం'

వైఎస్ జగన్ పుట్టిన రోజు శుభాకాంక్షల పోస్టులతో సామాజిక మాధ్యమాలు హోరెత్తాయి. ఆదివారం ఆయన పుట్టిన రోజు పురస్కరించుకుని శనివారం నుంచే సోషల్ మీడియాలో ప్రజాభిమానం వెల్లువెత్తింది. 'హ్యాపీ బర్త్‌డే వైఎస్ జగన్' అంటూ ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగామ్, ఇతర మాధ్యమాల్లో వెల్లువెత్తిన పోస్టులు ట్రెండింగ్‌లో నిలిచాయి. అధిక వ్యూస్ సంపాదించాయి. 'ఎక్స్'లో అయితే 'హ్యాపీ బర్త్ డే వైఎస్ జగన్ హ్యాష్‌ట్యాగ్' టాప్ ట్రెండింగ్‌గా నిలిచింది.

తూర్పు గోదావరి జిల్లా కడియంలో నిర్మాణ దశలో ఉన్న మెడికల్ కాలేజీల చిత్రపటాలను చుట్టూ ఏర్పాటు చేసి, వాటి మధ్య అరటికాయలతో రూపొందించిన వైఎస్ జగన్ చిత్రపటం

మీ ప్రేమ, ఆప్యాయతలకు ఉప్పొంగిపోయా: వైఎస్ జగన్

తన పుట్టిన రోజు సందర్భంగా బర్త్‌డే విషెస్ తెలిపిన అందరికీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు చూపిన ప్రేమ, ఆప్యాయతలకు ఉప్పొంగిపోయానని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రజలు, వైఎస్సార్‌సీపీ కటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 'మీ అందరి మద్దతే నాకు గొప్ప బలం' అని ఈ సందర్భంగా వైఎస్ జగన్ పేర్కొన్నారు.

అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం కట్టకింద పల్లిలోని పొలంలో కేక్ కట్ చేస్తున్న కూలీలు, రైతులు

విజయవాడలోని వైఎస్సార్‌సీపీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో రక్తదానం చేస్తున్న యువత, మహిళలు

రైల్వేకోడూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తదితరులు

ఏలూరులో దివ్యాంగులకు అన్నం తినిపిస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మామిళ్లపల్లి జయప్రకాష్, పార్టీ నాయకులు

జగన్ జన్మదినం సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలోని గాయత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి

వైఎస్ జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని శ్రీకాకుళంలోని దుర్గా ఆలయంలో బగళాముఖి హోమం చేస్తున్న మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్, ముఖ్య నాయకులు

కర్నూలు బి.క్యాంప్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్‌లో బాలికలకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న ఎస్వీ మోహన్‌రెడ్డి తదితరులు

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం బోయిలకింతాడలో అవ్వతాతల మధ్య చిన్నారులతో కేక్ కట్ చేయిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

వైఎస్ జగన్ జన్మదినోత్సవం సందర్భంగా కువైట్‌లో కేక్ కట్ చేస్తున్న సాంబశివారెడ్డి, గల్ఫ్ కన్వీనర్ బీహెచ్ ఇలియాస్ తదితరులు

వైఎస్ జగన్‌కు ప్రముఖుల జన్మదిన శుభాకాంక్షలు

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పలువురు ప్రముఖులు ఆదివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితోపాటు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. 'దేవుడు మీకు మంచి ఆరోగ్యం, సంతోషం, దీర్ఘాయుష్షు ఇవ్వాలి. ప్రజాసేవలో సుదీర్ఘకాలం ఉండాలి' అంటూ వారు తమ 'ఎక్స్' ఖాతాల్లో పోస్టు చేశారు.

ఢిల్లీలో ఘనంగా వేడుకలు

సాక్షి, న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం రఫీమార్గ్ వల్లభాయ్ పటేల్ హౌజ్‌లోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఆధ్వర్యంలో వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తెలుగు ప్రజల మధ్య కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు జై జగన్, లాంగ్ లివ్ జగన్ నినాదాలు చేశారు. కాగా.. ఏపీ, తెలంగాణ భవన్‌లోనూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమాని సపావత్ జబ్బార్ నేతృత్వంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కావాలి జగన్, రావాలి జగన్ అంటూ నినాదాలు చేశారు.

ఢిల్లీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీ గురుమూర్తి తదితరులు

జనం తలరాత మార్చేలా జగన్ పాలన

ఐదు దశాబ్దాల్లో జరగాల్సిన అభివృద్ధిని ఐదేళ్లలో చేసి చూపించిన వైఎస్ జగన్

- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి
- వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు
- పేదలకు చీరల పంపిణీ.. పెద్ద సంఖ్యలో యువత రక్తదానం

సాక్షి, అమరావతి: ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జనం తలరాతలు మార్చేలా అద్భుత పాలన అందించిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశంసించారు. అందుకే పార్టీ ఓడిపోయినా వైఎస్ జగన్‌కు ఏమాత్రం ప్రజాదరణ తగ్గలేదని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి సజ్జల రామకృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఈ వేడుకలను ప్రారంభించారు. పార్టీ నాయకులతో కలిసి భారీ కేకును కట్ చేశారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... కోట్లాది మంది తెలుగు ప్రజల ఆరాధ్య నాయకుడు వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు మా పార్టీకి పండగ రోజు. తమ పాలన ద్వారా జనం తలరాతలు మార్చేలా పాలన అందించిన గొప్ప నాయకుల్లో దివంగత్ వైఎస్సార్ తర్వాత వైఎస్ జగన్ గుర్తుకొస్తారు. కూటమి ఏడాదిన్నర పాలన చూసిన తర్వాత తాము ఏం కోల్పోయామో రాష్ట్ర ప్రజలు గుర్తించారు. ఐదు దశాబ్దాల్లో జరగాల్సిన అభివృద్ధిని వైఎస్ జగన్ ఐదేళ్లలో చేసి చూపించారు. వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజన జరిగి రాష్ట్రానికి 225 సీట్లు వస్తాయి. అప్పుడు వైఎస్ జగన్ 200లకు పైగా సీట్లు గెలిచి మళ్లీ అధికారాన్ని చేపట్టి, నేడు తిరోగమనంలోకి వెళ్తున్న రాష్ట్రాన్ని మళ్లీ ముందుకు తీసుకెళ్తారు' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతరావు, లేళ్ల అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పార్టీ నాయకులు పుత్తా ప్రతాప్‌రెడ్డి, గాదిరాజు సుబ్బరాజు, దొంతిరెడ్డి వేమారెడ్డి, కొమ్మూరి కనకారావు, పూనూరు గౌతం రెడ్డి, షేక్ ఆసిఫ్, వెన్నపూస రవీంద్రారెడ్డి, హైకోర్టు సీనియర్ న్యాయవాదులు ఎం.మనోహర్ రెడ్డి, జల్లా సుదర్శన్‌రెడ్డి, కొమ్మసాని శ్రీనివాసరెడ్డి, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి

చెన్నైలోని వేల్‌టెక్ యూనివర్సిటీ వద్ద యువత కోలాహలం

చెన్నైలో వైభవంగా జగన్ జన్మదినోత్సవం

సాక్షి, చెన్నై: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం చెన్నైలో అత్యంత ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సేవాదళ్ నేతృత్వంలో సోమ సుందరం నగర్‌లో కార్ల ర్యాలీ నిర్వహించారు. వ్యాసార్పాడి డాన్‌బాస్కో అనాథ, వృద్ధుల ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు జరిగాయి. పిల్లలతో కేక్ కట్ చేయించారు. బిర్యానీ ప్యాకెట్లు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సేవా దళ్ అధ్యక్షుడు ఏకే జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి సూర్యారెడ్డి, యువ నేతలు భాను ప్రకాష్, సాయి సింహారెడ్డి, అధికార ప్రతినిధి కృతిక, వైఎస్సార్ సీపీ నేత శరత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే, చెన్నై శివారులోని భారత్ వర్సిటీ, వేల్ టెక్ వర్సిటీలలో చదువుకుంటున్న విద్యార్థుల ఆధ్వర్యంలోనూ వేడుకలు జరిగాయి. భారత్ వర్సిటీ సమీపంలోని పేదలకు విద్యార్థులు అన్నదానం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పాఠశాల విద్యా శాఖ
టెండరు ప్రకటన NIT No.:10/2025
డైరెక్టర్, మిడ్ డే మీల్ & స్కూల్ శానిటేషన్, ఆంధ్రప్రదేశ్ వారు 2026–2027 సంవత్సరం కోసం పాఠశాలలకు గ్రో బ్యాగ్ కిట్స్ సేకరించి, సరఫరా చేసేందుకు అర్హులైన బిడ్డర్ల నుండి టెండర్లు కోరుతున్నారు. వివరాలను 22-12-2025న ఉ.10.00 గం. నుండి ఇ–ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ https://tender.apeprocurement.gov.inలో చూడవచ్చును.
సం/- డైరెక్టర్, మిడ్ డే మీల్ & స్కూల్ శానిటేషన్, ఆంధ్రప్రదేశ్
DIPR RO No.4685PP/CL/Advt/1/1/2021-22, Dt: 19-12-2025

దేశ వ్యతిరేకి!

కాంగ్రెస్‌పై మోదీ నిప్పులు

- అధికారమే ఆ పార్టీ ఏకైక లక్ష్యం
- చొరబాటుదారులు అసోంలో స్థిరపడేందుకు అండదండలు
- నామ్ రూప్ సభలో ప్రధాని
- భారీ ఎరువుల ప్లాంట్ ప్రారంభం
- రెండు రోజుల పర్యటనకు తెర

నామ్ రూప్: ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి నిప్పులు చెరిగారు. దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో ఆ పార్టీ తలమునకలుగా ఉందని మండిపడ్డారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ చొరబాటుదారులు అసోంలో స్థిరపడేందుకు అన్నివిధాలా సాయం చేస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. 'అందుకే ఓటర్ల జాబితా సవరణను కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఓటు బ్యాంకు తప్ప దానికి మరేమీ పట్టదు. ఎలాగైనా అధికారాన్ని ఒడిసిపట్టడమే ఆ పార్టీ ఏకైక లక్ష్యం' అని ఎద్దేవా చేశారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలున్న అసోంలో దిబ్రుగఢ్ జిల్లాలోని నామ్ రూప్ లో రూ.10,601 కోట్లతో నిర్మించిన భారీ ఎరువుల కర్మాగారాన్ని ఆదివారం ప్రధాని ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ ను దునుమాడారు. ''ఆ రాష్ట్రంపై దానిది ఎప్పుడూ సవతి ప్రేమే. అస్సామీల అస్తిత్వం, సంస్కృతి, ప్రతిష్ఠ కాంగ్రెస్‌కు ఏనాడూ పట్టలేదు. వాటి పరిరక్షణకు పాటుపడుతున్నది బీజేపీ మాత్రమే. కాంగ్రెస్ అనే విషం బారినుంచి అస్సాంను కాపాడాల్సిన అవసరముంది . ఈ విషయంలో బీజేపీ ఒక కవచం లా నిలుస్తుంది' అన్నారు. రాష్ట్రంలో దశాబ్దాల హింసాకాండకు శాశ్వతంగా తెర దించేందుకు బీజేపీ ఎంతో కృషి చేస్తోందన్నారు. నాటి అహోం రాజ వంశ పాలనలో ఉన్నంత శక్తిమంతంగా అసోంను తీర్చిదిద్ది తీరుతామన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో


ప్రధాని మోదీ

నామ్ రూప్‌లో ఎరువుల కర్మాగారం మోడల్‌ను పరిశీలిస్తున్న ప్రధాని మోదీ

ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని మోదీ చెప్పారు.

ద్రోహాలను కడుగుతున్నాం

దేశానికి కాంగ్రెస్ ఎన్ని ద్రోహాలు చేసిందో లెక్కే లేదని మోదీ అన్నారు. దాంతో, 12 ఏళ్లుగా తమ సర్కారు ఎంతగా సరిచేస్తున్నా, ఇంకా చక్కదిద్దాల్సిన తప్పిదాలు ఎన్నో ఉన్నాయని చెప్పుకొచ్చారు. 'అసోం ఆణిముత్యం భూపేన్ హజారికాకు భారతరత్న ప్రకటిస్తే బాహాటంగా వ్యతిరేకించిన చరిత్ర కాంగ్రెస్ ది! 'ఆడిపాడే వారికి మోదీ భారతరత్న ఇస్తున్నాడు' అంటూ ఎద్దేవా చేసి అస్సామీల మనసులకు తీరని గాయం చేసింది' అని మండిపడ్డారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్ విభాగం ఏర్పాటు చేసినా వ్యతిరేకించిన కాంగ్రెస్ ను ఏమనాలో కూడా అర్థం కావడం లేదన్నారు. పారిశ్రామికీకరణ, కనెక్టివిటీ అస్సాం కలలు క్రమంగా సాకారం చేస్తున్నాయంటూ హర్షం వెలిబుచ్చారు. సభకు మహిళలు భారీగా తరలిరావడం హర్షణీయమని మోదీ అన్నారు. ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో తాను భేటీ అయినపుడు ఆయనకు అసోం బ్లాక్ టీ పొడి కానుకగా ఇచ్చినట్టు గుర్తు చేశారు.

స్టూడెంట్స్‌తో బోటు షికారు

ప్రధాని మోదీ ఆదివారం ఉదయం అసోంలో బ్రహ్మపుత్రా నదిలో బోటు షికారు చేశారు. వినూత్నంగా క్రూయిజ్ షిప్ లో విద్యార్థులతో గంటపాటు పరీక్షా పే చర్చా కార్యక్రమం జరిపారు. పలు స్కూళ్లకు చెందిన 25 మంది స్టూడెంట్లు ఇందులో పాల్గొన్నారు. అంతకుముందు గువాహతిలో అసోం ఆందోళన అమర వీరుల స్తూపం వద్ద మోదీ ఘనంగా నివాళులు అర్పించారు. అసోంలోకి అక్రమ చొరబాట్లను వ్యతిరేకిస్తూ చేపట్టిన స్వహిద్ సమరక్ ఉద్యమంలో 860 మందికి పైగా అసువులు బాశారు. ఇందుకు గుర్తు నిర్మించిన స్వహిద్ సమరక్ క్షేత్ర వద్ద వెలిగే నిత్య ప్రమిదకు మోదీ ప్రణమిల్లారు. ఆయన రెండు రోజుల అసోం పర్యటన ఆదివారంతో ముగిసింది.

ఇక ఎక్కడికైనా హలో హలో!

నెట్‌వర్క్ లేని చోట్లా ఇక మొబైల్ సేవలు

- బ్లూ బర్డ్ బ్లాక్2 ఉపగ్రహంతో సుసాధ్యం
- బుధవారం ప్రయోగించనున్న ఇస్రో
- పూర్తయిన అన్ని ఏర్పాట్లు

హిమాలయాల్లోని చొరరాని అతి శీతల ప్రాంతాలు. రాజస్తాన్ థార్ ఎడారిలోని అతి మారుమూల మంచు దిబ్బలు. మధ్యప్రదేశ్ లోని దట్టమైన అటవీ ప్రాంతం. సుదూర సాగర జలాలు. ఇలా టవర్ కనెక్టివిటీ ఊసే ఉండని ప్రాంతాల్లో కూడా త్వరలో మొబైల్ మోగనుంది. అలాంటి ప్రాంతాలకు కూడా మొబైల్ కనెక్టివిటీ అందించే దిశగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో నడుం బిగించింది. ఇందుకు వీలు కల్పించే బ్లూ బర్డ్ బ్లాక్2 ఉపగ్రహాన్ని బుధవారం ప్రయోగించనుంది. ఈ రంగంలో విశేష అనుభవమున్న అమెరికాకు చెందిన ప్రసిద్ధ ప్రైవేట్ కంపెనీ ఏఎస్టీ స్పేస్ మొబైల్ ఈ ఉపగ్రహాన్ని తయారు చేయడం విశేషం. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి బుధవారం బ్లూ బర్డ్ బ్లాక్2 ప్రయోగం జరగనుంది. ఇందుకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఇస్రో బాహుబలిగా పేరొందిన లాంచ్ వెహికల్ మార్క్ (ఎల్‌ఎం వీ3–ఏం6) వాహక నౌక ఉదయం 8:54 గంటలకు ఉపగ్రహంతో నింగిలోకి దూసుకుపోనుంది. ఈ

బ్లూ బర్డ్‌తో లాంచ్ వెహికల్

వాహక నౌకకు ఇది 9వ మిషన్. ఇక ఇస్రో ఇది ఏకంగా 101వ ఉపగ్రహ ప్రయోగం కానుంది. ఈ ప్రయోగం విజయవంతమైతే భారత టెలికమ్యూనికేషన్స్ రంగంలోనే విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోనున్నాయి.

భూ కక్ష్యలో పెద్ద యాంటెన్నా

బ్లూ బర్డ్ బ్లాక్2 ఉపగ్రహం ప్రత్యేకతలు ఇన్నీ అన్నీ కావు. అది అందించే సేవలూ విశేషమైనవే...

- ఈ ఉపగ్రహం బరువు ఏకంగా 6,100 కిలోలు! భారత్ నుంచి ఇప్పటిదాకా ప్రయోగించిన అత్యంత బరువైన పేలోడ్ గా ఇది రికార్డుకెక్కనుంది.
- సాధారణ స్మార్ట్ ఫోన్లన్నీ దీని సేవలను నేరుగా పొందవచ్చు. ప్రత్యేకమైన హార్డ్ వేర్ గానీ, అదనపు యాంటెన్నా వంటివాటి అవసరం ఎంతమాత్రమూ ఉండదు.
- మారుమూలల్లో మాత్రమే కాదు, సంప్రదాయ సెల్ సిగ్నల్స్ అందుబాటులో ఉందని విమాన ప్రయాణాలు తదితర చోట్ల కూడా ఇది భేషుగ్గా సేవలు అందించగలదు.
- బ్లూ బర్డ్ బ్లాక్2 భూ దిగువ కక్ష్యలోకి ప్రవేశించిన మీదట అక్కడ ఏకంగా 223 చదరపు మీటర్ల విస్తీర్ణంతో కూడిన యాంటెన్నాను ఉపగ్రహం ఏర్పాటు చేయనుంది.
- అక్కడ మోహరించిన అతి పెద్ద కమర్షియల్ కమ్యూనికేషన్స్ యాంటెన్నాగా ఇది రికార్డు సృష్టించనుంది.
- బ్లూ బర్డ్ బ్లాక్2ను రూపొందించిన ఏఎస్టీ స్పేస్ మొబైల్ కంపెనీకి ఈ రంగంలో విశేషమైన అనుభవముంది.
- బ్లూ బర్డ్ ఉపగ్రహాల ద్వారా అమెరికాలో అన్ని మారుమూల ప్రాంతాలకూ మొబైల్ సేవల విస్తరణలో నాసాకు ఈ కంపెనీ దోహదపడింది.
- గత బ్లూ బర్డ్ ఉపగ్రహాలతో పోలిస్తే ఏకంగా 10 రెట్లు ఎక్కువ బ్యాండ్ విడ్త్ అందించే సామర్థ్యంతో బ్లాక్2ను రూపొందించడం విశేషం.
- సెకనుకు 120 మెగాబైట్ల వేగంతో మొబైల్ సేవలు అందుతాయి.
- 4జీ, 5జీ నెట్ వర్కులు రెండింట్లోనూ వాయిస్ కాల్స్, మెసేజింగ్, డేటా మార్పిడితో పాటు అంతరాయం లేని వీడియో స్ట్రీమింగ్ సాధ్యపడుతుంది.

– సాక్షి, నేషనల్ డెస్క్

పబ్‌లో కాల్పులు

దక్షిణాఫ్రికాలో 9 మంది మృతి

జొహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికాలోని మరో పబ్‌లో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. జొహన్నెస్‌బర్గ్‌కు 46 కిలోమీటర్ల దూరంలోని బెక్కెర్స్‌డాల్ పట్టణంలోని క్వానొక్వొలా టావెర్న్ పబ్‌లో శనివారం అర్ధరాత్రి దాటాక ఒంటిగంట సమయంలో దుండగుల కాల్పుల్లో 9 మంది చనిపోగా, 10 మంది వరకు గాయాలపాలయ్యారు. రెండు వాహనాల్లో వచ్చిన సుమారు 12 మంది గుర్తు తెలియని వ్యక్తులు పబ్‌లోకి ప్రవేశించి, యథేచ్ఛగా కాల్పులకు దిగారు. భయంతో పరుగులు తీసిన వారిని సైతం వదల్లేదు. వీధిలో కనిపించిన వారిపైనా వీరు కాల్పులకు దిగారని పోలీసులు తెలిపారు. అనంతరం వీరంతా తిరిగి తమ వాహనాల్లో పరారయ్యారన్నారు. మృతుల్లో పబ్ బయట కారులో ఉన్న డ్రైవర్ సైతం ఉన్నాడన్నారు. దుండగుల కోసం ముమ్మర గాలింపు చేపట్టామన్నారు. ఈ నెలారంభంలో జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ పబ్‌లో జరిగిన కాల్పుల ఘటనలో 12 మంది చనిపోగా, 13 మంది గాయపడటం తెల్సిందే.

స్వల్పంగా పెరిగిన రైలు ఛార్జీలు

- నాన్–ఏసీ టికెట్లపై ప్రతి 500 కిలోమీటర్లకు రూ.10 పెంపు
- సాధారణ బోగీలో 215 కిలోమీటర్లు దాటితే కిలోమీటరుకు ఒక పైస పెంపు

న్యూఢిల్లీ: రైల్వే శాఖ ఈ నెల 26వ తేదీ నుంచి హేతుబద్ధీకరించిన ప్రయాణికుల ఛార్జీల విధానాన్ని అమలు చేయనుంది. దీని ప్రకారం, సుదూర ప్రయాణాలకు సంబంధించిన ఛార్జీలు స్వల్పంగా పెరుగుతాయి. తక్కువ దూరం ప్రయాణించే వారు, సబర్బన్ రైలు ప్రయాణికులు, సీజన్ టికెట్ కలిగి ఉన్న వారిపై ఈ పెరుగుదల ప్రభావం ఉండదని రైల్వే శాఖ తెలిపింది. అదేవిధంగా, సాధారణ బోగీల్లో 215 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించే వారికి టిక్కెట్ల ధరలో ఎటువంటి మార్పు ఉండదని పేర్కొంది. 215 కిలోమీటర్లు దాటితే మాత్రం కిలోమీటరుకు ఒక పైసా చొప్పున టికెట్ ధరలో పెరుగుదల ఉంటుందని రైల్వే శాఖ వివరించింది. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో నాన్ ఏసీ బోగీల్లో కిలోమీటర్‌పై రెండు పైసలు చొప్పున, ఏసీ బోగీల్లో ప్రయాణించే వారు కూడా కిలోమీటర్‌కు 2 పైసల చొప్పున అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. దీనివల్ల, నాన్–ఏసీ బోగీల ప్రయాణికులు 500 కిలోమీటర్ల దూరం వరకు అదనంగా రూ.10 వరకు చెల్లించాల్సి ఉంటుందని రైల్వే శాఖ తెలిపింది. చార్జీల పెంపుదల ఈ నెల 26వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. దీని ఫలితంగా రైల్వే శాఖకు ఏడాదికి అదనంగా రూ.600 కోట్ల మేర ఆదాయం సమకూరనుంది. 2025 జూలైలో పెంచిన టికెట్ల ధరలతో ఇప్పటి వరకు రైల్వే శాఖకు రూ.700 కోట్ల మేర ఆదాయం అదనంగా సమకూరింది.

ఛార్జీలను ఎందుకు సవరించిందంటే...

'గత దశాబ్ద కాలంలో రైల్వే నెట్‌వర్క్ గణనీయంగా విస్తరించింది. అదే స్థాయిలో కార్యకలాపాలు పెరిగాయి. ఆ మేరకు సిబ్బంది సంఖ్య పెరిగింది. భద్రత, నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపర్చింది. వీటన్నిటికీ ఖర్చులు భారీగా పెరగడంతో స్వల్పంగా ఛార్జీలను పెంచాల్సి వచ్చింది'అని రైల్వే శాఖ వర్గాలు అంటున్నాయి.

'చలి'ంచిన ఉత్తరాది

- దట్టమైన పొగమంచు ముప్పు
- ఢిల్లీలో 105కు పైగా విమానాల రద్దు
- 450 విమానాలు ఆలస్యం
- జమ్మూ కశ్మీర్‌లో హిమపాతం

రాంచీ/న్యూఢిల్లీ/రాజౌరీ/జమ్మూ: ఉత్తర భారత దేశంలో చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగి పోయింది. అటు జమ్మూ కశ్మీర్‌లోని ఎత్తయిన ప్రాంతాల్లో హిమపాతం కారణంగా కీలక రహదారులు మూతపడగా, ఇటు జార్ఖండ్‌లో కనిష్ట ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. మరోవైపు, దట్టమైన పొగమంచు ప్రభావంతో దేశ రాజధాని ఢిల్లీలో విమాన సర్వీసులు స్తంభించి, ప్రయా ణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

జార్ఖండ్‌లో 'ఆరెంజ్, ఎల్లో అలర్ట్'

జార్ఖండ్ రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు పడిపోవడంతో.. భారత వాతావరణ శాఖ ఆదివారం 'ఎల్లో అలర్ట్' ప్రకటించింది. దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. గర్వా, పలాము, లాతేహార్, చత్రా, హజారీబాగ్ జిల్లాల్లో సోమవారం ఉదయం 8.30 గంటల వరకు దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. గర్వా, పలాము, చత్రా, లాతేహార్, లోహర్దగా జిల్లాలకు చలి తీవ్రత దృష్ట్యా ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

కశ్మీర్‌లోని పూంఛ్‌లో రోడ్డుపై మంచు తొలగింపు

విమానాలకు తీవ్ర ఆటంకం

దేశ రాజధాని ఢిల్లీని దట్టమైన పొగమంచు కమ్మేయడంతో విమాన ప్రయాణాలు అస్తవ్యస్తమయ్యాయి. ఆదివారం మంచు కారణంగా దృశ్యమానత లోపించడంతో ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దాదాపు 105కు పైగా విమానాలు రద్దయ్యాయి. ఫ్లైట్‌రాడార్24 వెబ్‌సైట్ వివరాల ప్రకారం.. సుమారు 450 విమానాలు ఆలస్యంగా నడిచాయి. సగటున ప్రతి విమానం 36 నిమిషాల పాటు ఆలస్యంగా నడిచింది. కాగా, విమానాశ్రయ కార్యకలాపాలు సాఫీగానే సాగుతున్నాయని 'డైల్' సంస్థ ఎక్స్ వేదికగా ఆదివారం సాయంత్రం ప్రకటించింది. సాధారణంగా ఈ విమానాశ్రయం రోజుకు దాదాపు 1,300 విమానాల రాకపోకలను నిర్వహిస్తుంది. కొన్ని రోజులుగా ఢిల్లీతో పాటు ఉత్తరాదిలోని ఇతర ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కారణంగా విమాన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటం తెలిసిందే.

కశ్మీర్‌ను కలిపే మార్గాల్లో నిలిచిన రాకపోకలు

జమ్మూ కశ్మీర్‌లోని ఎత్తయిన ప్రాంతాల్లో మోస్తరు హిమపాతం కారణంగా కశ్మీర్ లోయను కలిపే ప్రత్యామ్నాయ మార్గాలైన 'మొఘల్ రోడ్డు', 'సింథాన్ టాప్' రహదారులపై ఆదివారం ట్రాఫిక్‌ను నిలిపివేసినట్లు అధికారులు వెల్లడించారు. కాగా, లోయను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించే ఏకై క కీలక మార్గమైన 270 కిలోమీటర్ల జమ్మూ–శ్రీనగర్ జాతీయ రహదారిపై రాకపోకలు యధావిధిగా కొనసాగుతున్నాయి. సుమారు ఒకటిన్నర నెలల సుదీర్ఘ పొడి వాతావరణం తర్వాత కురిసిన జల్లుల మధ్య ఇక్కడ ట్రాఫిక్ సాఫీగానే సాగుతోంది.

ముగ్గురు వ్యాపారుల్ని రక్షించిన పోలీసులు

పీర్ కీ గలీ ప్రాంతంలో చిక్కుకుపోయిన ముగ్గురు టీ వ్యాపారులను పోలీసులు, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ సిబ్బంది సంయుక్త ఆపరేషన్ చేపట్టి రక్షించారు. తమను రక్షించాలంటూ వారు సోషల్ మీడియాలో పోస్టు చేసిన వీడియో ద్వారా విజ్ఞప్తి చేయడంతో అధికారులు వెంటనే స్పందించారు. 'ప్రతికూల వాతావరణం, తక్కువ దృశ్యమానత ఉన్నప్పటికీ, పోలీస్ బృందం వేగంగా స్పందించి సమన్వయంతో వారిని సురక్షిత ప్రాంతానికి తరలించింది. ప్రస్తుతం వారు క్షేమంగా ఉన్నారు'.. అని పోలీస్ ప్రతినిధి తెలిపారు.

అమెరికా బలగాలు స్వాధీనం చేసుకున్న చమురు ట్యాంకర్

వెనెజులా చమురు ట్యాంకర్‌ను

అడ్డుకున్న అమెరికా

- రెండు వారాల వ్యవధిలో ఇది రెండోది
- ఆ దేశ ట్యాంకర్లను సీజ్ చేస్తామని ఇప్పటికే ట్రంప్ ప్రకటన

వాషింగ్టన్: వెనెజులా అధ్యక్షుడు నికొలస్ మదురోపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడిని మరింతగా పెంచుతున్నారు. వెనెజులాకు చెందిన చమురు ట్యాంకర్‌ను శనివారం ఆ దేశ తీరానికి సమీపంలోనే అమెరికా బలగాలు అడ్డుకున్నాయి. రెండు వారాల వ్యవధిలో ఇలా అడ్డగించడం ఇది రెండోసారి. ఆంక్షలు విధించిన ఆయిల్ ట్యాంకర్లను దిగ్బంధిస్తామంటూ ట్రంప్ ప్రకటించిన తర్వాత ఈ నెల 10న అమెరికా బలగాలు మొదటిసారిగా ఓ ట్యాంకర్‌ను నిలువరించాయి. తాజా చర్యను హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టి నోయెమ్ ధ్రువీకరించారు. సెంచరీస్ అనే పేరున్న ట్యాంకర్‌పైకి అమెరికా బలగాలు హెలికాప్టర్ ద్వారా దిగుతున్న వీడియోను ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. నార్కో టెర్రరిజానికి ఊతమిచ్చే ఆయిల్ రవాణాను అమెరికా అడ్డుకుంటుందని ఆమె తెలిపారు. పనామాకు చెందిన ముడిచమురు ట్యాంకర్ సెంచరీస్ ఇటీవల వెనెజులా తీరంలో కనిపించినట్లు మెరైన్ ట్రాఫిక్ అనే సంస్థ తెలిపింది. అయితే, సెంచరీస్ ట్యాంకర్ అమెరికా ఆంక్షల పరిధిలో ఉన్నదీ లేనిదీ వెల్లడించలేదు. ఈ పరిణామంపై రక్షణ శాఖ గానీ, వైట్‌హౌస్ అధికారులు గానీ స్పందించలేదు. అయితే, అమెరికా చర్యలను నేరపూరితంగా వెనెజులా అభివర్ణించింది. 'ఈ అంశాన్ని భద్రతా మండలి దృష్టికి తీసుకెళతాం. అమెరికాను వదిలేది లేదు, చట్టపరంగా ఎదుర్కొంటాం'అని స్పష్టం చేసింది.

చట్టోగ్రామ్‌లోని భారత్ వీసా కేంద్రం

మూసివేత

ఢాకా: బంగ్లాదేశ్‌లోని తీర నగరం చట్టోగ్రామ్‌లోని భారత వీసా కేంద్రాన్ని అధికారులు ఆదివారం నిరవధికంగా మూసివేశారు. తదుపరి నిర్ణయం తీసుకునే వరకు మూసివేసి ఉంటుందని భారత వీసా దరఖాస్తు కేంద్రం(ఐవీఏసీ) ఒక ప్రకటనలో తెలిపింది. పరిస్థితులను బట్టి వీసా కేంద్రాన్ని తిరిగి తెరిచే విషయం ఆలోచిస్తామని పేర్కొంది. యువనేత హదీ హత్య ఘటన నేపథ్యంలో కొనసాగుతున్న తీవ్ర ఉద్రిక్తతలు, భారత వ్యతిరేక నిరసనలు కొనసాగుతున్నాయి. గురువారం చట్టోగ్రామ్‌లోని భారత అసిస్టెంట్ హైకమిషనర్ నివాసంపై దుండగులు రాళ్లు రువ్వారు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లుగా భావిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో రాజధాని ఢాకాతోపాటు ఖుల్నా, రాజ్‌సాహి, చట్టోగ్రామ్, సిల్హెట్‌లలో ఐవీఏసీలున్నాయి. చట్టోగ్రామ్ మినహా మిగతా నాలుగు కార్యాలయాలు తెరిచే ఉ ంటాయని ఓ అధికారి తెలిపారు. భద్రతా పరిస్థితుల నేపథ్యంలో శుక్రవారం మూసివేసిన ఢాకాలోని వీసా కేంద్రాన్ని అధికారులు శనివారం తిరిగి తెరవడం తెల్సిందే.

ట్రంప్, అదానీల కోసమే

శాంతి బిల్లు

కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ ధ్వజం

న్యూఢిల్లీ: ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా(శాంతి)బిల్లుపై కాంగ్రెస్ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, పారిశ్రామికవేత్త అదానీల కోసమే ఈ బిల్లును పార్లమెంట్‌లో బుల్‌డోజ్ చేయించిందని ప్రభుత్వంపై మండిపడింది. ఈ బిల్లులోని ది రియాక్టర్ యూజ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం నిబంధనలను ట్రంప్ కోసం, యాసిలరేటెడ్ డామేజింగ్ అధినియమ్ ఫర్ న్యూక్లియర్ ఇండియా నిబంధనలను అదానీ కోసమే తీసుకువచ్చిందని ఆరోపించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆదివారం ఈ మేరకు వచ్చిన మీడియా కథనాన్ని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అణు రంగంలో ప్రైవేట్ సంస్థల ప్రవేశానికి వీలుకల్పించే ఈ బిల్లుతో అదానీ గ్రూప్ ఈ రంగంలోకి అడుగుపెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు ఆ కథనం పేర్కొంది. ప్రధాని మోదీ ఒకప్పటి దగ్గరి స్నేహితుడైన ట్రంప్‌తో తిరిగి మైత్రిని సాగించేందుకే బిల్లులోని న్యూక్లియర్ లయబిలిటీ రూల్స్‌లో ప్రతిపాదనలున్నాయన్నారు. అమెరికా, భారత్ కంపెనీలు ఉమ్మడి భాగస్వామ్యంతో అణు రంగంలోకి ప్రవేశించేందుకు ఇటీవలే ట్రంప్ నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ చట్టంపై సంతకం కూడా చేశారని ఆ కథనంలో ఉందని జైరాం రమేశ్ తెలిపారు. శాంతి చట్టాన్ని ట్రంప్ చట్టం(ది రియాక్టర్ యూజ్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రామిస్ యాక్ట్)గా కూడా చెప్పుకోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు.

వీబీ-జీ రామ్ జీ బిల్లుకు

రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) స్థానంలో మోదీ సర్కారు ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆదివారం సంతకం చేశారు. దాంతో అది వీబీ–జీ రామ్ జీ చట్టం –2025గా అమల్లోకి వచ్చింది. ఈ మేరకు గెజిట్ ఆఫ్ ఇండియాలో నోటిఫికేషన్ కూడా వెలువడింది. గ్రామీణ ఉపాధి, అభివృద్ధి సాధన దిశలో ఇది కీలక మైలురాయిగా నిలవగల సంస్కరణ అని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. 2047కల్లా భారత్ ను వికసిత దేశంగా తీర్చిదిద్దాలన్న లక్ష్య సాధనలో భాగంగానే కొత్త చట్టాన్ని తెచ్చినట్టు కేంద్రం వివరించింది. దీనికింద గ్రామీణులకు ఏటా కనీసం 125 పనిదినాలు కల్పించనున్నారు. ఈ బిల్లును నిరసనలు, ఆందోళనల మధ్యే గత వారం పార్లమెంటులో ప్రవేశపెట్టడం తెలిసిందే. తమ హయాంలో వచ్చిందన్న ఒకే ఒక్క కారణంగా చరిత్రాత్మక ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ ను కక్షకొద్దీ మోదీ సర్కారు రద్దు చేసిందని కాంగ్రెస్ ఆరోపించింది. వీటిని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివ రాజ్ పాటిల్ తోసిపుచ్చారు. కొత్త చట్టంపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారు. ఇది ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ కన్నా ఒకడుగు ముందున్న చట్టం' అని ఆదివారం ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

శాంతి బిల్లుకు కూడా

పౌర అణు శక్తి రంగంలోకి ప్రైవేటు భాగస్వాములను కూడా అనుమతించేందుకు ఉద్దేశించిన సస్టైనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్ మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్ఫార్మింగ్ ఇండియా (శాంతి) బిల్లుకు కూడా రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఆ బిల్లుపై శనివారం ఆమె సంతకం చేశారు. ఆదివారం వెలువడ్డ కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ఈ మేరకు పేర్కొంది. 1962 నాటి అటామిక్ ఎనర్జీ యాక్ట్, 2010 నాటి సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్ స్థానంలో దీన్ని తీసుకొచ్చారు.

మహా స్థానికంలో మహాయుతి హవా

నాగ్‌పూర్: మహారాష్ట్రలోని స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని అధికార మహాయుతి ప్రభుత్వం సత్తా చాటింది.ఎన్నికలు జరిగిన 288 మున్సిపల్ కౌన్సిళ్లు, నగర పంచాయతీలకు గాను స్థానిక సంస్థల 207 అధ్యక్ష పోస్టులను అధికార పక్షం కై వసం చేసుకుంది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీకి మొత్తం కలిపి 44 మాత్రమే దక్కాయి. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదివారం రాత్రి వెలువరించిన వివరాల ప్రకారం ..బీజేపీ 117 మున్సిపల్ అధ్యక్ష పదవులను, శివసేన 53, ఎన్‌సీపీ 37 అధ్యక్ష పదవులను కై వసం చేసుకున్నాయి. ప్రతిపక్ష కాంగ్రెస్‌కు 28, ఎన్‌సీపీ(ఎస్‌పీ)కి ఏడు, శివసేన (యూబీటీ) 9 అధ్యక్ష పదవులు గెలుచుకున్నాయి. ఫలితాలపై సీఎం ఫడ్నవీస్ స్పందించారు.స్థానిక సంస్థల్లోని 48 శాతం మంది కౌన్సిలర్లు పార్టీ గుర్తుతో విజయం సాధించారని, 129 మున్సిపల్ కౌన్సిళ్లకు బీజేపీకి చెందిన వారే అధ్యక్షులయ్యారని చెప్పారు. మున్సిపల్ కౌన్సిళ్లు, నగర పంచాయతీలకు రెండు దశల్లో జరిగిన పోలింగ్‌లో ఆదివారం కౌంటింగ్ చేపట్టారు. ఈ ఫలితాలతో మరోసారి ఏకై క అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందని సీఎం చెప్పారు. రికార్డు స్థాయిలో 3,300 మంది కౌన్సిలర్లు తమ పార్టీకి చెందిన వారేనని ప్రకటించారు. మున్సిపల్ అధ్యక్షులుగా ఎన్నికైన వారిలో 75 శాతం మంది మహాయుతి సభ్యులేనన్నారు. అధికార మహాయుతికి అనుకూలంగా ఎన్నికల కమిషన్ వ్యవహరించిందని ప్రతిపక్ష కాంగ్రెస్, శివసేన (యూబీటీ)లు ఆరోపించాయి. భారీగా డబ్బు వెదజల్లడంతోపాటు ఈవీఎంల టాంపరింగ్‌కు పాల్పడినందునే మహాయుతి గెలిచిందని శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ విమర్శించారు. అయితే, అభివృద్ధిని చూసే ప్రజలు బీజేపీని గెలిపించారని సీఎం ఫడ్నవీస్ చెప్పారు. ప్రభుత్వం, పార్టీ సమష్టి కృషికి దక్కిన ఫలితమన్నారు. మొదటిసారిగా ప్రజలు 100 శాతం పాజిటివ్ ఫలితాలను అందించారని తెలిపారు. ఈ ఫలితాలపై ప్రధాని మోదీ స్పందించారు. బీజేపీ, మహాయుతి సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిన మహారాష్ట్ర ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి లక్ష్యంతో పనిచేసిన ప్రభుత్వంపై ప్రజలుంచిన నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకు కట్టుబడి ఉంటామని ఎక్స్‌లో తెలిపారు.

ఒకే కుటుంబంలో ఆరుగురు పరాజయం

బీజేపీ తరపున నాందేడ్‌లోని లోహా మున్సిపల్ కౌన్సిల్‌లో అధ్యక్ష పదవికి పోటీ పడిన గజానన్ సూర్యవంశీ, ఆయన కుటుంబంలోని ఐదుగురు పరాజయం పాలయ్యారు. గజానన్‌తోపాటు ఆయన భార్య గోదావరి, సోదరుడు సచిన్, మరదలు సుప్రియ, బావమరిది యువరాజ్ వాఘ్మారె, మరో బంధువు రీనా వ్యాఘ్‌మారె ఓటమి చెందారు.

సాక్షి గుంటూరు

సోమవారం । 22 । డిసెంబర్ । 2025

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం ఆదివారం 568.80 అడుగులకు చేరింది. ఇది 253.5634 టీఎంసీలకు సమానం.



పులిచింతల సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి నీరు నిలిచిపోయింది. దిగువకు 2,400 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నీటి నిల్వ 41.7827 టీఎంసీలు.

నారసింహ అలంకరణలో శ్రీవారు

సత్తెనపల్లి: ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా సత్తెనపల్లి రైల్వేస్టేషన్ రోడ్డులోని వేంకటేశ్వర ఆలయంలో ఆదివారం శ్రీవారిని శ్రీ వేంకట నారసింహ అవతారంలో అర్చకులు అలంకరించారు.

న్యూస్‌రీల్

తిరుపతమ్మ ఆలయానికి విరాళం

పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీతిరుపతమ్మవారి ఆలయానికి ఆదివారం గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన అత్తోటి సుబ్బారావు, వెంకట పద్మావతి దంపతులు రూ.2లక్షలకు పైగా విరాళాన్ని ఆలయ ఈఓ బి. మహేశ్వరరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి రూ.1,00,116, గోశాలలో గోవుల సంరక్షణకు రూ.1,00,116 విరాళంగా అందజేశారు. దాతలను అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో ఆలయ అధికారులు సత్కరించారు.

బకింగ్‌హామ్ కెనాల్‌లో యువకుడు గల్లంతు

గల్లంతైన పఠాన్ గఫూర్ (ఫైల్)

తాడేపల్లి రూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని వడ్డేశ్వరంలో ఉండే యువకుడు బకింగ్‌హామ్ కెనాల్‌లోకి దూకి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించగా, గల్లంతైన సంఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తాడేపల్లి ఎస్ఐ ఖాజావలి తెలిపిన వివరాల ప్రకారం.. వడ్డేశ్వరానికి చెందిన నాగూర్, షంషుద్దీన్‌ల పెద్ద కుమారుడు గఫూర్ (25) బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతూ ఆరోగ్య సమస్యలతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. గ్రామంలోనే ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నాడు. మానసిక పరిస్థితి సరిగా లేదు. శనివారం సాయంత్రం వడ్డేశ్వరం నుంచి బకింగ్‌హామ్ కెనాల్ దాటే బ్రిడ్జిపై ద్విచక్ర వాహనాన్ని పెట్టి కాలువలోకి దూకి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించగా, గల్లంతయ్యాడు. అతని ఆచూకీ కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గాలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

31న హాయ్‌ల్యాండ్‌లో మ్యూజికల్‌నైట్

లబ్బీపేట(విజయవాడతూర్పు): న్యూ ఇయర్‌ని పరిష్కరించుకుని అమిగోస్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీన మంగళగిరి సమీపంలోని హాయ్ ల్యాండ్‌లో మ్యూజికల్ నైట్ జరగనుందని ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తెలిపారు. మ్యూజికల్ నైట్‌లో మాస్ పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ ఈవెంట్‌లో విజయవాడ గుంటూరు ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. విజయవాడ నగరంలోని ఓ హోటల్‌లో న్యూ ఇయర్ వేడుకల పోస్టర్‌ను రాహుల్ సిప్లిగంజ్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. మ్యూజికల్ నైట్‌లో తనతోపాటు మరో 30 మంది సింగర్లు పాల్గొంటారని తెలిపారు. ఆరు వేల మంది పాల్గొనవచ్చని, టికెట్స్ బుక్ మై షోలో అందుబాటులో ఉన్నాయని వివరించారు.

సూర్యారాధనతో ఆరోగ్యం, ఆయుష్షు

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): సూర్యారాధనతో ఆరోగ్యం, ఆయుష్షు, ఐశ్వర్యం సిద్ధిస్తాయని దుర్గగుడి అర్చకులు పేర్కొన్నారు. శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఆదివారం సూర్యోపాసన సేవ జరిగింది. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో రాజగోపురం వద్ద సూర్య భగవానుడి చిత్రపటానికి అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం జరిగిన సూర్య నమస్కారాలు, సూర్యోపాసన సేవలో పాల్గొన్న ఉభయదాతలను ప్రత్యేక క్యూలైన్ ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతించారు.

గుంటూరు తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన పార్టీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా

తాడికొండలో కేక్ కట్ చేస్తున్న నియోజకర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు

వెనిగండ్లలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న పొన్నూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

ఘనంగా జననేత జన్మదిన వేడుకలు

- కేక్ కటింగ్, స్వీట్స్ పంచుకున్న ప్రజలు, నేతలు, కార్యకర్తలు
- భారీగా రక్తదాన శిబిరాలు, పేదలకు సహాయ కార్యక్రమాలు
- పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున అన్నదానం చేసిన అభిమానులు
- జగనన్న సుపరిపాలన గుర్తుచేసిన నియోజకవర్గ సమన్వయకర్తలు

పట్నంబజారు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. గుంటూరు నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల రెడ్డి, పార్టీ నగర అధ్యక్షురాలు షేక్ నూరిఫాతిమాలు వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో భాగంగా 53 కిలోల కేక్‌ను కట్ చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో 240 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు నిమ్మకాయల రాజనారాయణ, షేక్ గులాం రసూల్‌తోపాటు పార్టీ ముఖ్యనేతలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన అనేక సేవా కార్యక్రమాలు, కేక్ కటింగ్ కార్యక్రమాల్లో అంబటి రాంబాబు, నేతలు పాల్గొన్నారు.

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో

గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా ఆధ్వర్యంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని డివిజన్‌లలో కేక్ కటింగ్ నిర్వహించారు. పార్టీ కార్యకర్త గౌస్ ఇటీవల కాలంలో మృతి చెందిన నేపథ్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఒక మహిళకు తోపుడు బండిని అందించారు. కార్యకర్త కుటుంబానికి కుట్టుమిషన్ అందజేశారు. తూర్పు పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అంబటి రాంబాబు పాల్గొన్నారు. నూరి ఫాతిమాతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా వ్యాప్తంగా సంబరాలు

గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం

తెనాలి నియోజకవర్గంలో..

తెనాలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధికలు వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో కేక్ కటింగ్ చేశారు. పట్టణంలోని రెండు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు 70 మంది రక్తదానం చేశారు. 500 మందికి దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలు, రోగులకు పండ్లు, బ్రెడ్లు అందించారు. తెనాలి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, పట్టణ పరిధిలోని అన్ని వార్డుల్లో వైఎస్ జగన్ జన్మదిన వేడుకల కేక్‌ను కట్ చేశారు.

ప్రత్తిపాడు నియోజకవర్గంలో...

ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్తిపాడులోని వైఎస్సార్ కాంస్య విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి బలసాని కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ నియోజకవర్గ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బలసాని ప్రారంభించారు. పెదనందిపాడు మండలంలోని వరగాని, జీజీపాలెం, నందిపాడు గ్రామాల్లో పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వస్త్రదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. వెంట నియోజకవర్గ పరిశీలకులు షేక్ గులాం రసూల్ తదితరులున్నారు.

తాడికొండ నియోజకవర్గంలో..

తాడికొండ నియోజకవర్గ సమన్వయర్త వనమా బాల వజ్రబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అన్ని మండలాల్లో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తాడికొండ అడ్డరోడ్డులో భారీ రక్తదాన శిబిరం, అన్నదానం నిర్వహించారు. పార్టీ జిల్లా పరిశీలకులు పోతిన మహేష్ హాజరయ్యారు. 180 మంది రక్తదానం చేయగా, వెయ్యి మందికి అన్నదానం చేశారు. లాం నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అన్ని మండలాల్లో అన్నదానాలు జరిగాయి. లాం, పొన్నెకల్లులో భారీ స్థాయి అన్నదానం కార్యక్రమం చేపట్టారు. కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. తుళ్ళూరులో అన్నదానం, కేక్ కటింగ్ జరిగాయి.

పొన్నూరు నియోజకవర్గంలో...

పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని పెదకాకాని, చేబ్రోలు, పొన్నూరు పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మహానేత వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెదకాకాని మండలం వెనిగండ్లలో యువజన విభాగం ఆధ్వర్యంలో రక్తదానం శిబిరంలో 102 మంది రక్తదానం చేశారు. వైఎస్సార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను అంబటి మురళీకృష్ణ ప్రారంభించారు. పొన్నూరు పట్టణంలోని వేడుకల్లో కేక్‌లను కట్ చేసి, వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

మంగళగిరిలో నియోజకవర్గంలో..

మంగళగిరిలో నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల్లో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కటింగ్‌తోపాటు పలు సేవా కార్యక్రమాలు చేశారు. చినకాకానిలో ఇద్దరు విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. పలు అనాథ ఆశ్రమాల్లో అన్నదానం నిర్వహించారు. పాతూరులో భారీ స్థాయిలో అన్నదానం చేశారు. ఉండవల్లి చిగురు ఆశ్రమంలో పండ్లు పంపిణీ జరిగింది. పెనుమాకలో రాష్ట్ర స్థాయిలో షటిల్ పోటీలు నిర్వహించారు. యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయానికి రక్తదానం చేసేందుకు వెళ్లారు. 53 కిలోల కేక్‌ను కట్ చేశారు.

రెడ్డిపాలెం వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

కొలకలూరులో 105 కిలోల కేక్ కటింగ్ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్

మంగళగిరి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి తదితరులు

పెదనందిపాడులో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్

పోలియో చుక్కలతో నిండు జీవితం

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

గుంటూరు మెడికల్: రెండు పోలియో చుక్కల ద్వారా చిన్నారులకు నిండు జీవితాన్ని ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా అన్నారు. ఆదివారం స్థానిక శ్రీనివాసతోట అర్బన్ పీహెచ్‌సీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయించాలన్నారు. జిల్లాలో ఐదు సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలు 2,14,981 మంది ఉన్నారన్నారు. మొత్తం 4,406 మంది సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. డీఎంహెచ్ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ బాబు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా కలెక్టర్

రాష్ట్ర స్థాయి ఖోఖో చాంపియన్ ప్రకాశం

బాలికల విభాగంలో చిత్తూరుకు ప్రథమ స్థానం

జె.పంగులూరు: ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక ఎంఎస్ఆర్, బీఎస్ఎం జూనియర్ కళాశాలలో గత మూడు రోజుల నుంచి పంగులూరులో జరుగుతున్న 44వ రాష్ట్ర స్థాయి బాలబాలికల పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన ప్రకాశం బాలుర జట్టు ప్రథమ స్థానం సాధించింది. ద్వితీయ స్థానం కృష్ణా, మూడో స్థానం వైజాగ్, విశాఖ పట్నం సంయుక్తంగా సాధించాయి. బాలికల విభాగంలో చిత్తూరు మొదటి స్థానం సాధించింది. రెండో స్థానం శ్రీకాకుళం సాధించగా, మూడో స్థానం విజయనగరం, ప్రకాశం జట్లు సంయుక్తంగా సాధించాయి. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గరటయ్య, కె.హనుమంతరావు, యూనియన్ బ్యాంక్ అసోసియేషన్ సెక్రటరీ రాజేష్ ఖన్నా, కేకేఎఫ్ఐ సెక్రటరీ సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు చూపిన బాటలో నడవాలి

- ఏపీ శాసన మండలి ఛైర్మన్ కొయ్యే యోషేన్ రాజు
- ఘనంగా 'తెనాలి గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు'

కేక్ కట్ చేస్తున్న కొయ్యే యోషేన్ రాజు, ముఖ్య నాయకులు

కొల్లిపర: ఏసు క్రీస్తు బోధనలను ఆచరించి, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ మండలి చైర్మన్ కొయ్యే యోషేన్ రాజు అన్నారు. తెనాలి నియోజవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో కొల్లిపర గ్రామం మాయబజార్ సెంటర్‌లో తెనాలి గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు పార్టీ ముఖ్య నేతలు నడుమ గ్రామ పార్టీ నాయకులు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సభాధ్యక్షులుగా తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ వ్యవహించారు. ముఖ్యఅతిథిగా కొయ్యే యోషేన్ రాజు మాట్లాడుతూ ఏసు జన్మదినం, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజున ఈ ప్రాంత ప్రజలు రెండూ కలిపి ఒకే రోజు జరుపుకోవటం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఏసుప్రభువు దేవుడై ఉండి.. ప్రజలందరి రక్షణ నిమిత్తం ఈ లోకానికి వచ్చారన్నారు. మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ ప్రేమ, శాంతి, కరుణ అనే సూత్రాలను క్రైస్తవులు పాటించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ఏసు జన్మించడం చరిత్రాత్మక ఘట్టమన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన మార్గాన్ని అనుసరించాలన్నారు. అనంతరం ముఖ్యఅతిథులతో చర్చి పాస్టర్లు, గ్రామ పార్టీ నాయకులు కలిసి సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. వందలాది మంది క్రీస్తును స్తుతిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముఖ్యఅతిథులను ఉన్నవ నాని కుటుంబసభ్యులు, ఇతరులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం అనంతరం 100 మంది పాస్టర్లకు నూతన వస్త్రాలు, 150 మంది పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గెద్దటి సురేంద్ర, తెనాలి పురపాలక సంఘం చైర్మన్ తాడిబోయిన రాధికా రమేష్ , వైఎస్సార్‌సీపీ తెనాలి రూరల్ మండల అధ్యక్షుడు చెన్నుబోయిన శ్రీనివాసరావు, కొల్లిపర మండల పార్టీ అధ్యక్షుడు కళ్ళం వెంటప్పారెడ్డి, ఎంపీపీ భీమవరపు పద్మావతి, సర్పంచ్ పిల్లి రాధిక, ఉపసర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి, ఎంద్రపాటి స్టాలిన్, ఉన్నవ నాని, కనపర్తి రంగరావు, అక్కిదాస్ కిరణ్, మండ్రు రాజు, పిల్లి గంగాధర్, బడుగు కాటయ్య, నాల్లాడి బుజ్జిబాబు, ఎంపీటీసీ ఝాన్సీ, పార్టీ గ్రామ కన్వీనర్ భీమవరపు శివకోటిరెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షుడు అవుతు సాంబిరెడ్డి, వంగా సుజాత, మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, బొమ్ము శ్రీనివాసరెడ్డి, మోర్ల శ్రీను, భీమవరపు సంజీవరెడ్డి, బొల్లిముంత పోతురాజు, కళ్ళం వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పౌర హక్కుల సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నెహ్రూనగర్: ఆంధ్ర ప్రదేశ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆదివారం లాడ్జి సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో పౌర హక్కులు అడుగంటి పోతున్నాయని రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులకు నేడు తీవ్ర విఘాతం కలుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో వేలాదిమంది పోలీసు బలగాలను అడవుల్లో దింపి అక్కడ ఆదివాసుల జీవితాలను నర్వనాశనం చేస్తుందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయటం వంటి చర్యలను నిరసించాలన్నారు. జాయింట్ సెక్రటరీ చిన్ని మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం హిందూ మతోన్మాదాన్ని నెలకొల్పుతూ ఈ దేశ ప్రజల పైన మతదాడులు చేస్తున్నారన్నారు. జనవరి 10, 11 తేదీల్లో తిరుపతిలో జరిగే పౌర హక్కుల సంఘం మహాసభలకు మేధావులు, మైనార్టీలు, దళితులు, ఆదివాసీలు వచ్చి ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. వి ప్రభాకర్ ఎన్ నీలాంబరం, డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపును పంచడమే నిజమైన ఆట

విజయవాడ నగర డీసీపీ కేజీవీ సరిత

గుంటూరు ఎడ్యుకేషన్ క్రీడలంటే పతకాలు కాదని, గెలుపును పంచడమే ఆటకు నిజమైన నిర్వచనమని విజయవాడ నగర డీసీపీ కేజీవీ సరిత అన్నారు. వికాస్‌నగర్‌లోని వికాస్ క్రీడా మైదానంలో భాష్యం ఒలంపస్ పేరుతో మూడు రోజులపాటు జరిగిన వార్షిక స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీపీ సరిత మాట్లాడుతూ క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే శక్తినిస్తాయన్నారు. మన అనే భావన క్రీడా స్ఫూర్తి ద్వారా పెంపొందించబడుతుందన్నారు. దేశానికి వన్నెతెచ్చిన ఎంతోమంది క్రీడాకారులు మీకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ దిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న భాష్యం యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. తొలుత డీసీపీ సరిత భాష్యం స్పోర్ట్స్ మీట్ జెండాలను ఆవిష్కరించి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. విద్యార్థులు నిర్వహించిన ఓపెన్ పరేడ్ లో వారి నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ రకాల క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డీసీపీ సరిత చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌ఈఓ లు శివ, స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుండెపోటుతో నిండు గర్భిణి మృతి

ప్రవల్లిక (ఫైల్)

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణంలో శానిటరీ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్న యువతి గుండెపోటుతో ఆదివారం మృతి చెందింది. తాడేపల్లి పట్టణ పరిధిలోని 1వ వార్డు, పోలకంపాడు, పోలీస్‌స్టేషన్ ప్రాంతాల్లో మేడూరి ప్రవల్లిక(30) శానిటరీ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రవల్లిక భర్త రాజకుమార్ కూడా ఇదే శాఖలో పనిచేస్తున్నారు. ప్రవల్లిక నిండు గర్భిణి. గుండెపోటుతో మృతిచెందింది. ప్రవల్లిక మృతివార్త తెలుసుకున్న మున్సిపల్ అధికారులు నివాళులర్పించారు.

కమ్యూనిస్టులపై వ్యాఖ్యలు విడ్డూరం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల

లక్ష్మీపురం: బీజేపీ అనుసరిస్తున్న విధానాలు ప్రజలను మరింత అంధకారంలోకి నెట్టివేసే విధంగా ఉన్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ విమర్శించారు. గుంటూరు కొత్తపేటలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తూ పేదలు, కార్మికులు, రైతుల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి కమ్యూనిస్టులపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ దేశంలో కార్మిక వర్గం హక్కులను సాధించుకున్నది కమ్యూనిస్టు ఉద్యమం వల్లేనని స్పష్టం చేశారు. అనంతరం సీపీఐ గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు, సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్ మాట్లాడారు.

ప్రతి గడపకు సంక్షేమం అందించిన జగన్

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు
- గుంటూరులో జిల్లా కార్యాలయంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు
- మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన 240 మంది

రక్తదాన శిబిరంలో అంబటి రాంబాబు, మోదుగుల వేణుగోపాలరెడ్డి తదితరులు

పట్నంబజారు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బృందావనగార్డెన్స్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, మాజీ ఎంపీ, పల్నాడు, ఎన్టీఆర్ జిల్లాల పరిశీలకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, పార్టీ నగర అధ్యక్షులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా పాల్గొన్నారు. తొలుత 53 కిలోల కేక్ కట్ చేశారు. అనంతరం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో భారీగా వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు, యువకులు, విద్యార్థులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సంతోష సంబరాల నడుమ ఒక పండుగ వాతావరణంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి పేద గడప ముందుకు సంక్షేమాన్ని పంపిన గొప్ప వ్యక్తి వైఎస్ జగన్ అని కొనియాడారు. జగన్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను పార్టీ నేతలు, కార్యకర్తలు చేపట్టారని, దానిలో భాగంగానే మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఏడాది రక్తదానం చేసే వారి సంఖ్య పెరుగుతోందని, రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. మాజీ ఎంపీ, పల్నాడు, ఎన్టీఆర్ జిల్లాల పరిశీలకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడి భవిష్యత్తుకు భరోసా కల్పించిన ఏకైక నేత వైఎస్ జగన్ అని అన్నారు. 2029 ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కానున్నారని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ అత్యంత ఇబ్బందికర పరిస్థితుల్లో సాటి వారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం ఎంతో అవసరమని, అటువంటి పరిస్థితుల్లో ఎంతో మందికి ప్రాణదానం చేసేందుకు రక్తం ఇవ్వటం అభినందనీయమన్నారు. పార్టీ నగర అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా మాట్లాడుతూ వైఎస్ జగన్ జన్మదినాన్ని ప్రతి ఒక్కరూ వారి ఇంట్లో సభ్యుడి పుట్టినరోజులాగా ఎంతో ఆప్యాయంగా జరుపుకుంటున్నారన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో 240 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు నిమ్మకాయల రాజనారాయణ, షేక్ గులాం రసూల్, అనుబంధ విభాగాల అధ్యక్షులు మండేపూడి పురుషోత్తం, చదలవాడ రవీంద్రనాథ్, పఠాన్ సైదాఖాన్, సత్తెనపల్లి రమణీ, ఆళ్ల ఉత్తేజ్ రెడ్డి, సీహెచ్ వినోద్, సీడీ భగవాన్, కొరిటిపాటి ప్రేమ్‌కుమార్, యేటి కోటేశ్వరరావు, కానూరి శశిధర్, భాను, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటాలి

వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

పెదకాకాని: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటాలని వైఎస్సార్ సీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలంలోని వెనిగండ్లలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వైఎస్సార్ ట్రోఫీ ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు మాకిరెడ్డి గోపిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నుంచి జనవరి 13వ తేదీ వరకూ నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్‌ను అంబటి మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల్లో స్నేహసంబంధాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. అలానే క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని చెప్పారు. తొలుత క్రీడాప్రాంగణంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు కేక్ కత్తిరించి అందరికీ పంచిపెట్టారు. క్రీడాకారుల పరిచయ కార్యక్రమంలో పాటు అందరికీ టీషర్ట్‌లు అందజేశారు. క్రీడాకారులతో కలసి క్రికెట్ ఆడి యువతను ఉత్సాహ పరిచారు. కార్యక్రమంలో సర్పంచి వేల్పుల శ్రావణి, జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ల జ్యోతి, మాజీ ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు ముదియాల మల్లికార్జునరెడ్డి, మాజీ సర్పంచి కొండమడుగుల శ్రీనివాసరెడ్డి, ఆత్మకూరి శేషిరెడ్డి, స్థానిక విద్యార్థి, యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అంబటి మురళీకృష్ణ

ఉండవల్లిలో ఫ్లెక్సీలు చింపివేసిన గుర్తుతెలియని వ్యక్తులు

ఉండవల్లిలో చింపివేసిన ఫ్లెక్సీ

ఘటనపై సీఐ వీరేంద్రకు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పోలీసులకు వైఎస్సార్‌సీపీ నాయకుల ఫిర్యాదు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని అమరావతి రోడ్డులో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫ్లెక్సీలను ఆదివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు చింపివేశారు. పార్టీ ఉండవల్లి కమిటీ అధ్యక్షులు వీర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీ వాళ్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నా ఉండవల్లిలో ఇలాంటి సంస్కృతి ఎప్పుడూ లేదని ఎవరు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినా ఒకేచోట, పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తారని ఎవరైనా వేరే పార్టీవారి ఫ్లెక్సీ ఉంటే మర్యాదపూర్వకంగా మాట్లాడుకుని తొలగిస్తారని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు చించివేయడం దారుణమన్నారు.

తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో ఇటువంటి విష సంస్కృతి ఎప్పుడూ లేదని, ఇక్కడ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న నారా లోకేష్ కూడా ఇటువంటి విషయాలపై దృష్టి సారించి, ఫ్లెక్సీలు చించిన వారు ఏ పార్టీ వారు అయినా కఠినంగా శిక్షించాలని కోరారు. శనివారం రాత్రి 12 గంటలకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను రాత్రి 2 గంటలకు చింపివేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు.

ఎవరి ఫ్లెక్సీలకు వారే బాధ్యులు: సీఐ వీరేంద్ర

ఏ పార్టీ వారు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటే అవి ఎవరు చించినా మాకు ఎటువంటి సంబంధం లేదని, ఫ్లెక్సీలు ఏ పార్టీ వారు ఏర్పాటు చేసుకుంటే ఆ పార్టీ వారే సంరక్షించుకోవాలని సీఐ వీరేంద్ర తెలిపారు. ఫ్లెక్సీలు తొలగిస్తే వెంటనే మరో ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

తపాలా ఉద్యోగుల సమస్యలపై పోరాటంలో కీలకపాత్ర

అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్–సీ ప్రధాన కార్యదర్శి నరేష్‌గుప్తా

మాట్లాడుతున్న నరేష్ గుప్తా

తెనాలి: సంఘ గుర్తింపు రద్దయినప్పటికీ తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులతో నిరంతర చర్చలు కొనసాగిస్తున్నామనీ, రాబోయే ఉద్యమాల్లో సంఘం కీలక పాత్ర పోషిస్తుందని తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్–సీ ప్రధాన కార్యదర్శి నరేష్‌గుప్తా స్పష్టం చేశారు. అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం (ఏఐపీ ఈయూ)గ్రూప్–సి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలు ఆదివారం చెంచుపేటలోని రావి టవర్స్‌లో ఘనంగా ప్రారంభించారు. గ్రూప్–సి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గణపతి అధ్యక్షత వహించారు. రిసెప్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు, కాకతీయ కో–ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ డీఎల్ కాంతారావు మాట్లాడుతూ నాటి తరం కార్మికుల పోరాట స్ఫూర్తిని నేటి తరం అందిపుచ్చుకోవాలని సూచించారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసించాలని, ముఖ్యంగా నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దుకు సమష్టి పోరాటాలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గుర్తింపు రద్దు చేసినా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం గ్రూప్ 'సి' సంఘం మరింత బలపడిందని పేర్కొన్నారు. ఇదే ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత ఉద్ధతమైన పోరాటాలు చేపడతామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్‌ఎఫ్‌పీఈ మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్.పరాశర్ మాట్లాడుతూ అఖిల భారత తపాల ఉద్యోగుల సంఘం (ఏఐపీ ఈయూ) గ్రూప్ 'సి' సంఘ గుర్తింపును కేంద్రప్రభుత్వం అప్రజాస్వామికంగా రద్దు చేసిందన్నారు. కోర్టు ఉత్తర్వులున్నా అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. పి–4 సంఘ రాష్ట్ర అధ్యక్షులు కె. మురళి, రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.విద్యాసాగర్, జీడీఎస్ సంఘ రాష్ట్ర కార్యదర్శి మర్రెడ్డి, పీ3, పీ4, జీడీఎస్ సంఘాల జాతీయ, రాష్ట్ర నాయకులు, పెన్షనర్ల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల స్వీకరణ

గుంటూరు ఎడ్యుకేషన్: కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పూర్తి చేసి ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్నట్లు సమితి అధ్యక్షుడు మల్లెల హరేంద్రనాథ్ చౌదరి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. టెన్త్‌లో 85 శాతానికి పైగా మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థినులు గుంటూరు కుందులరోడ్డులోని కమ్మజన సేవా సమితి కార్యాలయంలో వ్యక్తిగతంగా, సంస్థ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాలు పొంది, పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 30లోపు అందజేయాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల చెందిన విద్యార్థినులకు 80 శాతం మార్కులు వచ్చినా అర్హులేనని, తల్లిదండ్రులు లేని విద్యార్థినులకు 50 మార్కులతో ఉత్తీర్ణులైనా దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. విద్యార్థినుల ఆర్థిక పరిస్థితి ఆధారంగా ఉపకార వేతనాలకు ఎంపిక చేస్తామని, ఎంపికైనవారికి రూ.ఏడువేలు చొప్పున ఉపకార వేతనం అందజేస్తామని తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

హోటల్‌లో పట్టుబడ్డ వ్యభిచార ముఠా సభ్యులు

పెదకాకాని: అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చెప్పారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం ఆదివారం పెదకాకాని పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న జీవీఆర్ ప్రైమ్ హోటల్‌లో ఆదివారం తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో వ్యభిచారం నిర్వహిస్తున్న ఏడుగురు మహిళలు, 9 మంది పురుషులు (విటులు), ఒక మేనేజర్, ఒక ఆర్గనైజర్ మొత్తం 18 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 11 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. వారందరిపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకునేందుకు పెదకాకాని పోలీసుస్టేషన్‌కు తరలించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, పేకాట, వ్యభిచారం, కోడిపందాలు, సింగిల్ నెంబర్ లాటరీలు వంటి చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సంహించేది లేదన్నారు. అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారు, నిర్వహించే వారు, వాటికి సహకరించే వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మంగళగిరిలో యువత భారీ ర్యాలీ

నియోజకవర్గ కార్యాలయం నుంచి సర్వీస్‌రోడ్డులో భారీ ర్యాలీగా వెళుతున్న యువత

కేంద్ర కార్యాలయం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న వేమారెడ్డి

మంగళగిరి టౌన్: జననేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ యువజన, విద్యార్థి, సోషల్ మీడియా విభాగాల ఆధ్వర్యంలో మంగళగిరిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మంగళగిరి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయం నుంచి పాత మంగళగిరి వరకు, అక్కడి నుంచి జాతీయ రహదారిపై నుండి తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి కట్ చేశారు. సుమారు 800 మందికి పైగా వివిధ విభాగాల యువత పాల్గొని జగనన్న పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఉత్తేజ్‌రెడ్డి, మంగళగిరి నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు పులగం సందీప్‌రెడ్డి, మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ గౌస్‌మొహిద్దీన్, మంగళగిరి మండల, పట్టణ, రూరల్ యువజన విభాగ అధ్యక్షులు మాదాల గోపి, కె.గోపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిన్నారి యాదవ్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి భీమిరెడ్డి శరణ్ కుమార్ రెడ్డి, కొల్లిపర మండల యువత అధ్యక్షులు యశ్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్ట్ ఫెస్టివల్‌కు పేర్లు నమోదు చేసుకోవాలి

గుంటూరు ఎడ్యుకేషన్: శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మార్చి 1న నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ ఆర్ట్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు ఆసక్తి గల చిత్రకారులు జనవరి 20లోపు పేర్లు నమోదు చేసుకోవాలని క్రియేటివ్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ డాక్టర్ కేపీ బాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, యువతలో సృజనాత్మకతను కళలను, పెంపొందించడంతో పాటు సామాజిక సమస్యలపై అవగాహన కల్పించేందుకు కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులు జూనియర్, సీనియర్ విభాగాల్లో పాల్గొనవచ్చునని తెలిపారు. చిత్రలేఖన పోటీలతో పాటు ప్రదర్శనలో పాల్గొనేందుకు వివరాల కోసం 98853 77653 నంబర్లో సంప్రదించాలని సూచించారు.

మాదక ద్రవ్యాలతో సమాజానికి పెనుముప్పు

ఏపీ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఆకే రవికృష్ణ, రోటరీ క్లబ్ ప్రతినిధులు, అధికారులు

గుంటూరు ఎడ్యుకేషన్: మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు సమాజానికి పెనుముప్పుగా పరిణమించాయని ఏపీ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఆధ్వర్యంలో జేకేసీ కళాశాలలో నిర్వహించిన ''రోటోఫెస్ట్–2025'' ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవికృష్ణ మాట్లాడుతూ యువత క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజ సేవ పట్ల నిబద్ధత కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. రోటరీ అనేది మానవాళి ఆరోగ్యం, భవిష్యత్తు కోసం నిరంతరం సేవలు అందిస్తున్న అద్భుతమైన సంస్థ అని పేర్కొన్నారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు 1972 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదుల ఆధారంగా అనేక మంది విద్యార్థులను డీ–అడిక్షన్ సెంటర్లకు పంపించి పునరావాసం కల్పిస్తున్నామని వివరించారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలవుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ ప్రతినిధులు మామిడి సుబ్బారావు, నంబూరు కృష్ణమూర్తి, కనమర్లపూడి రవి కిరణ్, ఏవీ హరనాథ్ బాబు, గార్లపాటి రవి కిరణ్, ముప్పవరపు వెంకట సత్యనారాయణ, పట్టాభిపురం సీఐ జి.వెంకటేశ్వర్లు, ఈగల్ సీఐ విక్టర్, ఎస్సై సునీల్ బాబు, విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడుతున్న ఎమ్మెల్యేల తాట తీయండి

వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంటు పరిశీలకులు పోతిన మహేష్



మాట్లాడుతున్న పోతిన మహేష్, పక్కన వనమా బాల వజ్రబాబు(డైమండ్)

తాడికొండ: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ తాట తీస్తా చాలా మందికి రోమాలు లెక్కబెడతా అని మాట్లాడుతున్నాడని, ఆయన ఆ మాటలు మాట్లాడే ముందు మీ మాట వినని అవినీతి, అక్రమాలు, భూ సెటిల్‌మెంట్‌కు పాల్పడుతున్న జనసేన పార్టీ ఎమ్మెల్యేల తాట తీయాలని వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంటు పరిశీలకులు పోతిన మహేష్ అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గుంటూరు జిల్లా తాడికొండ అడ్డరోడ్డు వద్ద ఏర్పాటు చేసిన భారీ రక్తదాన, అన్నదాన శిబిరాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ల్యాండ్ సెటిల్‌మెంట్ విషయంలో నిన్నే డబ్బులు అడిగిన మీ ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, అవినీతికి రసీదులు ఇచ్చి సంవత్సరానికి రూ.5–6 కోట్లు వసూలు చేస్తానని చెప్పిన మీ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, అమ్మాయిలను లోబర్చుకున్న జానీ మాస్టర్ లాంటి వాళ్ల తాట తీయాలని అన్నారు. కులాలు, మతాల పేరుతో దూషిస్తున్న జనసేన నాయకుల తాట తీయాలని పేర్కొన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో పరిగెత్తుకొని ముందుకెళుతుందని పవన్ అంటున్నారని 18 నెలల్లో రూ.2.65 లక్షల కోట్లు అప్పులు తీసుకున్నందుకు అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా ఈ రాష్ట్రం ముందుకెళుతుందా అని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డిపై పవన్ ఇష్టాను సారం మాట్లాడడం కాదని దమ్ము, ధైర్యం ఉంటే జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో పోటీపడి ఆయన కంటే మెరుగ్గా పాలన చేయండి అంతే కానీ చావలేని మాటలు, పనికిమాలిన మాటలు మాట్లాడకుండా పాలన మీద, మీ ఎమ్మెల్యేలను గాడిలో పెట్టుకునేలా దృష్టి సారించాలని పవన్ కళ్యాణ్‌కు ఆయన సూచించారు. కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు(డైమండ్) పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్ల ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలి

మాట్లాడుతున్న జోసఫ్ సుధీర్‌బాబు

గుంటూరు ఎడ్యుకేషన్: ఏపీ మోడల్ హైస్కూళ్లలో పని చేస్తున్న ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచాలని ఏఐఎస్టీఎఫ్ ఆర్థిక కార్యదర్శి సిహెచ్ జోసఫ్ సుధీర్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కంకరగుంటలోని ఎస్టీయూ భవన్‌లో ఆదివారం ఏపీ మోడల్ స్కూల్స్ ఎస్టీయూశాఖ రాష్ట్ర అధ్యక్షుడు పి.మోహన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. సుధీర్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ వయస్సును పెంచడంతో పాటు కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ ఉపాధ్యాయుల మ్యాచింగ్ గ్రాంట్ సమస్యను పరిష్కరించడంతో పాటు టీజీటీ, పీజీటీ, ప్రిన్సిపాల్స్ ఉద్యోగోన్నతులను చేపట్టాలన్నారు. ఫిట్మెంట్ అమలుతోపాటు, పే ప్రొటెక్షన్, సర్వీస్ రూల్స్, సెలవు రోజుల్లో స్టడీ అవర్స్ తగ్గింపు, తెలుగు, హిందీ భాషా పండితుల అప్‌గ్రేడేషన్‌కు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ ముందు ఉంటుందని అన్నారు, ఏపీ మోడల్ స్కూల్స్ రాష్ట్రోపాధ్యాయ సంఘ అధ్యక్షుడు మోహన్ రెడ్డి మాట్లాడుతూ టెన్త్ స్టడీ అవర్స్ విషయంలో ఏర్పడుతున్న ఇబ్బందులను తొలగించడంతో పాటు, స్లిప్ టెస్టులను నిర్వహించి, తక్షణ మూల్యాంకనం, మార్కులు ఆన్‌లైనంలో అప్‌లోడ్‌కు తగిన పమయం కేటాయించాలని డిమాండ్ చేశారు. వెబ్ ఎక్స్ సమావేశాలను తగ్గించాలని కోరారు కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఏపీ మోడల్ స్కూల్స్ ఎస్టీయూ అధ్యక్షుడు పి.సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శౌరిరాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎం.ప్రభుదాసు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లెపు శ్రీనివాసరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ మేరీ వేలాంగిణి, సీహెచ్ ఝాన్సీవాణి, పద్మజ, విజయలక్ష్మి, పద్మావతి, మేరీ సూజన్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PROPERTY FOR SALE

■ Guntur Edlapadu near NH-5 6 years age Red Sandel Trees with Plots Sale Any Marketing Teams & Developers Wanted 9885068298, 9963015243.

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

■ బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. ✆ 87907 41166

WANTED

■ Suman TV, చీరాల, అద్దంకి, నియోజకవర్గాలలో మండలాల వారీగా పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. సంప్రదించండి. సెల్.9059002707

■ సెక్యూరిటీ గార్డ్స్ అమరావతి కొత్త CRDA ప్రాంతంలో 12 గం కావలెను వ 45 Q: 10th P/F, జీతం: 17 వేలు+ PF, ESI. ✆ 94903 80213, 94902 48039

■ గుంటూరు మెయిన్‌రోడ్డు లక్ష్మీపురం నందు ట్రాన్స్ మీడియా టెక్నాలజీస్(ఏ.పి) ప్రై॥లి॥ కంపెనీలో పనిచేయుటకు టెక్నీషియన్స్ (M) కావలెను. 9059812327, 9603433969

■ బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్/బిజినెస్ మేనేజర్స్ కావలెను. డిగ్రీ, 3సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, 30 సం॥ లోపు వారు రెజ్యూములను kamatham job@gmail.com కు పంపగలరు.

■ గుంటూరు, మంగళగిరి, సత్తెనపల్లి, తాం, గుజ్జనగుండ్ల, ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్, & గుంటూరు ఆఫీసులో DTP ఆపరేటర్ కావలెను. సం॥ 9866618811, 9866618877

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ క్యాంపస్ హాస్టల్ A.Oగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/–నుండి18000/– వరకు ఇవ్వబడును (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములు కొరకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 92487 33320

■ గుంటూరు బ్రాడిపేటలో కొత్తగా పెడుతున్న గోల్డ్ పర్చేస్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన గోల్డ్ అప్రైజర్స్ కావలెను. సంప్రదించండి. సెల్: 89777 58477.

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు టెలికాలర్స్ మార్కెటింగ్ ఏజెంట్స్ మరియు సీనియర్ టీం లీడర్స్ కావలెను. సంప్రదించండి. సెల్ : 9550008895

సాక్షి క్లాసిఫైడ్స్

గుంటూరు ఎడిషన్ రూ. 475/- మాత్రమే

ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే

ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం

గుంటూరు

7075167663

7075167541

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాం. ప్రకటనదారుడు చెప్పిన లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ లావాదేవీలు ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

గుండెపోటుతో వ్యక్తి మృతి

అజయ్‌కుమార్ (ఫైల్)

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ, మండలానికి చెందిన విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు పిన్నిబోయిన అజయ్‌కుమార్(56) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. తాడేపల్లి పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు, వివిధ విభిన్న ప్రతిభావంతుల సంఘం నాయకులు ఆయనకు నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పిన్నిబోయిన అజయ్‌కుమార్ అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ విభిన్న ప్రతిభావంతుల సమస్యలను పరిష్కరిస్తూ వారి సంక్షేమానికి నిరంతరం కృషిచేసేవారని తెలిపారు. తాడేపల్లిలోని ఆయన నివాసం నుంచి సోమవారం ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

బీసీల డిమాండ్‌ల సాధనే లక్ష్యం

మంగళగిరి టౌన్: సంఘనిర్మాణ పటిష్టత, బీసీల డిమాండ్ల సాధనే లక్ష్యంగా సంఘం పనిచేస్తుందని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన డోగిపర్తి శ్రీనివాసరావును నియమిస్తూ ఆదివారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాత మంగళగిరి హుస్సేన్ కట్ట వద్ద నుంచి గౌతమ్ బుద్ధ రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వరకు బీసీ సంఘ నాయకులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం టిప్పర్ల బజారులోని ఫంక్షన్ హాల్‌లో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్, ఉపాధ్యక్షులుగా గౌరీ శంకర్‌తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

కాలువ వెంట చెత్త తొలగింపు

సాక్షి ఎఫెక్ట్

దుగ్గిరాల: మండలంలో ప్లాస్టిక్ వినియోగం విచ్చలవిడిగా ఉందని.. 'విరుచుకుపడుతున్న ప్లాస్టిక్ భూతం' శీర్షికన శనివారం సాక్షి పత్రికలో ప్రచురించిన కథనానికి దుగ్గిరాల అధికారులు డిప్యూటీ ఎంపీడీవో కె.జె. నెహ్రూ, గ్రామ కార్యదర్శి తెనాలి మురళీకృష్ణ, గ్రామ సర్పంచ్ బాణావత్ ఖుషి బాయి స్పందించారు. దుగ్గిరాల ముర్తుజానగర్ కాలువ వద్ద గల చెత్తను ఆదివారం పూర్తిగా తొలగించారు. పాఠశాలల వెనుక వైపు ఉన్న డంపింగ్ వద్ద వస్తున్న మంటలను ఆర్పివేశారు. చెత్తను రెండు జేసీబీ మిషన్‌లతో చదును చేశారు. క్రైస్తవ శ్మశానవాటికకు వెళ్లే దారి కూడా పరిశుభ్రం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉచిత ఎల్‌పీజీ ఇస్త్రీ పెట్టెలు పంపిణీ

మంగళగిరి టౌన్: మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద ఇస్త్రీ వృత్తిదారులకు ఆదివారం ఉచితంగా ఎల్‌సీజీ ఆధారిత ఇస్త్రీ పెట్టెలు అందజేశారు. మంగళగిరి గణపతి నగర్‌లోని వీజే జూనియర్ కాలేజీ ఆవరణలో రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ ఎస్‌వీ రామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 20 మంది ఇస్త్రీ దారులకు ఉచితంగా ఇస్త్రీ పెట్టెలు అందజేశారు. రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ.. ఎల్‌పీజీ ఇస్త్రీ పెట్టెల వినియోగంతో వృత్తిదారులకు నెలకు సుమారు రూ.2 వేల వరకు ఇంధన వ్యయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. బొగ్గు వినియోగం తగ్గడంతో బట్టలు పాడవకుండా నాణ్యమైన సేవలు అందించగలుగుతారని తెలియజేశారు. కార్యక్రమంలో మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రగడ రాజశేఖర్, కార్యదర్శి నిరంజన్ గుప్త తదితర రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేరాల నివారణకు నాకాబందీ

మంగళగిరి టౌన్: నేరాల నివారణకు నాకాబందీ నిర్వహిస్తున్నట్లు మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్ సీఐ బ్రహ్మం తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాల మేరకు మంగళగిరి ఎన్‌ఆర్‌ఐ జంక్షన్, ఆత్మకూరు జంక్షన్, డాన్‌బాస్కో జంక్షన్ ప్రాంతాల్లో ఆదివారం నాకాబందీ నిర్వహించారు. ఈ మేరకు వాహనాలను విస్తృత తనిఖీలు చేశారు. ఆయా ప్రాంతాల్లో వాహనాలను నిలిపి పత్రాలను, రికార్డులను పరిశీలించారు. చట్టవిరుద్ధంగా నడుపుతున్న 4వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులపై కేసులు నమోదు చేసి, సంబంధిత వాహనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకట్, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల పెన్నిధి వైఎస్ జగన్

ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదినోత్సవం

జగనన్న జన్మదినోత్సవంలో మాట్లాడుతున్న వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు

లాంలో వేడుకలు నిర్వహిస్తున్న వనమా బాల వజ్రబాబు

మంగళగిరి టౌన్: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను వాడవాడలా సంబరంగా నిర్వహించారు. పేదల పెన్నిధి వైఎస్ జగన్ అని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావు పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజల వద్దకే పాలన సాగించిన ఘనత జగనన్నకే దక్కిందని మురుగుడు, వేమారెడ్డి, చిల్లపల్లి అన్నారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ, మండల అధ్యక్షులు ఆకురాతి రాజేష్, నాలి వెంకట కృష్ణ, తాడేపల్లి పట్టణ, మండల అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, అమరా నాగయ్య, దుగ్గిరాల మండల అధ్యక్షులు శివగోపయ్య, నాయకులు ఈదులమూడి డేవిడ్ రాజు, ఫిరోజ్, పి.రత్నకుమారి, ముదిగొండ ప్రకాష్, మల్లవరపు సుధారాణి, సంకె సునీత, భూక్యా షాలిని, తమ్మిశెట్టి గౌతమి, సుభాకర్, బుజ్జి, గోరేబాబు తదితరులు పాల్గొన్నారు.

చినకాకానిలో ఘనంగా వేడులకు..

చినకాకాని గ్రామంలో జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేమారెడ్డి నాయకులతో కలిసి కేట్ కట్ చేశారు. పేదలకు దుప్పట్లు, విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. జిల్లా యువజన విభాగ అధ్యక్షులు గౌతమ్, నియోజకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షులు సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

మంగళగిరి టౌన్: చినకాకానిలోని షైన్ అనాథ ఆశ్రమంలో ఆదివారం జగనన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో కేక్ కట్ చేయించి, వారికి అన్నదానం నిర్వహించారు. గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ నిమ్మకాయల రాజా నారాయణ, మంగళగిరి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ శివపార్వతి, నాయకులు తాడిబోయిన సుబ్బారావు, సురేష్, గంగయ్య, నాగయ్య, గోపీకృష్ణ, వెంకట్, రాజు, పరమేష్, కృష్ణ పాల్గొన్నారు. నవులూరులో నిర్వహించిన వేడుకల్లో శంకర్ షాలినీ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా విభాగ జాయింట్ సెక్రటరీ భూక్యా షాలినీ, నాయకులు నిర్మల, అనిత, నీలిమ, ప్రియ, అజయ్, దేవ పాల్గొన్నారు.

ఆటోకార్మికుల ఆధ్వర్యంలో..

తాడేపల్లి మహానాడు మణిపాల్ వద్ద ఆటోకార్మికుల ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు. వేమారెడ్డి, వేణుగోపాల సోమిరెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమాల్లో రాష్ట్రస్థాయి నాయకులు ఎండీ గోరేబాబు, ముదిగొండ ప్రకాష్, జిల్లాస్థాయి నాయకులు ఈదులమూడి డేవిడ్‌రాజు, చిన్నబోతుల దుర్గారావు, మేడ వెంకటేశ్వరరావు, గాలయ్య, మహేష్, మహిళా అధ్యక్షురాలు దర్శి విజయశ్రీ, చిట్టిమళ్ల స్నేహసంధ్య, కల్యాణ్, వెంకట రామిరెడ్డి, చిట్టిమళ్ల సుబ్బారావు, మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకులు దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. కుంచనపల్లి వేడుకల్లో నాయకులు పాటిబండ్ల కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రకాష్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండీ గోరేబాబు, గ్రామ అధ్యక్షులు మిరియాల రాంబాబు, తాతయ్య, సాంబిరెడ్డి పాల్గొన్నారు.

ఇప్పటంలో ఘనంగా వేడుకలు..

ఇప్పటం గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద గ్రామ అధ్యక్షులు వీరంకి ప్రవీణ్ ఆధ్వర్యంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపాలిటీ విభాగ అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి పాల్గొని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులర్పించి అనంతరం కేక్ కటింగ్ చేశారు. ప్రాతూరులో పార్టీ అధ్యక్షులు డోగిపర్తి చలపతిరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎస్సీ సెల్ తాడేపల్లి మండల అధ్యక్షులు సంకురు మరియబాబు, ఉపాధ్యక్షులు సంకురు యేసు, యువజ నాయకులు వరప్రసాద్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ మేరిరాణి, మండల కార్యదర్శి దిలీప్ తదితరులు పాల్గొన్నారు. గుండిమెడలో గ్రామ పార్టీ అధ్యక్షులు నామతోటి శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటిబండ్ల కృష్ణమూర్తి, మేరుగ రమేష్, నామతోటి కోటేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లిలో కేక్ కటింగ్..

ఉండవల్లి పార్టీ అధ్యక్షులు మున్నంగి వీరశ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న జన్మదినం సందర్భంగా పలుచోట్ల కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, పంచాయతీరాజ్ విభాగ రాష్ట్ర నాయకులు రవీంధర్‌రెడ్డి, ప్రభుదాసు, దంటు గోవర్ధన్ రెడ్డి, వల్లభాపురం శివశంకర్, కె.జోజిబాబు, పల్లె ప్రేమ్‌కుమార్, దండాలపల్లి అనిల్, సంకురు జీవన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లి రూరల్ పరిధి చిర్రావూరులో గ్రామ పార్టీ అధ్యక్షులు మేకలసాంబశివరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తాడేపల్లి మండల మహిళా విభాగం అధ్యక్షులు జి.నాగస్రవంతి, తాడేపల్లి మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షులు సున్న కుమారస్వామి, ఆంజనేయులు, బాజీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. కొలనుకొండ పార్టీ అధ్యక్షులు నూతక్కి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా దొంతిరెడ్డి వేమారెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. శిఖా పాలు, తమ్మా కుమార్, శిఖా బాజీ, బానావత్ వెంకటేశ్వరరావు, గాలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. వడ్డేశ్వరం వేడుకల్లో గ్రామ పార్టీ అధ్యక్షులు గొడవర్తి శ్రీనివాసరావు, కత్తిక రాఘవరావు, కత్తిక మల్లికార్జునరావు, ఎస్‌కే మీషా, వడ్డేశ్వరం చంద్రరావు, కృపాకరరావు తదితరులు పాల్గొన్నారు. పెనుమాకలో పార్టీ అధ్యక్షులు, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ మేకా శివారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న జన్మదినం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు మేకా అంజిరెడ్డి, దామేష్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి నిర్వహించిన రాష్ట్రస్థాయి షెటిల్ టోర్నమెంట్‌ను పార్టీ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి, బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి ప్రారంభించారు. నాయకులు బషీర్, సుభానీ, భుజంగరావు, పచ్చల విజయ్‌కుమార్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ జగన్..

మేడికొండూరు: వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని మేడికొండూరు మండలం, పేరేచర్ల సెంటర్‌లో సంబరాలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పేరేచర్ల సెంటర్‌లో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మహమ్మద్ ఖాసీం, అయాన్ బాషా, నాగుల్ షరీఫ్, ఎం.జాన్ పీరా, సయ్యద్ ఖాదర్, ఘన్సీదా, బాజి, రసూల్, ఖుషి, సయ్యద్ సుభాని పాల్గొన్నారు.

మేడికొండూరు: మేడికొండూరు మండలంలో కొరివి చెన్నయ్య ఆధ్వర్యంలో వైఎస్ జగన్ జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాళ్లూరు వంశీకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ రబ్బాని, కొరివి కిషోర్, అల్లు శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల బాలస్వామి, గండికోట రసూలు, లూర్దు రాజు, షేక్ సుభాని, ఉడతా శ్రీనివాసరావు, జిలానీ, గోపి, దేశి శ్రీను, దండా సాంబిరెడ్డి పాల్గొన్నారు.

ఫిరంగిపురం: రాజన్న రాజ్యం జగనన్నతోనే సాధ్యం అని వనమా బాల వజ్రబాబు అన్నారు. మండలంలోని వేములూరిపాడు, ఫిరంగిపురంలోని విజ్ఞానపురం, గొల్లపాలెం, బేతపూడి, కండ్రిక, మునగపాడు, గుండాలపాడు గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన జగనన్న జన్మదినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. జగనన్న జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్‌లు కట్‌చేశారు. అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తక్కెళ్లపాడులో వైఎస్సార్ యూత్ ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకును వైస్ ఎంపీపీ మార్పుల విజయలక్ష్మీ, సర్పంచ్ విజయలక్ష్మీలు కట్‌చేసి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు సయ్యద్ హబీబుల్లా, కమలారెడ్డి, నాయకులు కొమ్మారెడ్డి చిన్నపరెడ్డి, పెరికల చిన్నా, చేవూరి రామమోహన్‌రెడ్డి, కె.ప్రవీణ్‌రెడ్డి, దాసరి మెల్కియా, ఎస్.చిన్నప్ప, జె.ఆనంద్, డి.వెంకట్రావు, ఈశ్వరరెడ్డి, సుధాకరరెడ్డి, రాజశేఖరరెడ్డి, సయ్యద్ సైదుసాహెబ్, సాల్మన్, షేక్.సుభానీ, మీరా, మౌళాలి, షేక్ అబ్దుల్ గఫార్, ఎస్‌కే మస్తాన్‌వలి, మోరంరెడ్డి, అమానుల్లా, కె.ఆనంద్, రాయప్ప, ఎం.బాబు, యోహాన్, కరిముల్లా, టి.కృష్ణ, శివాజీ, రామయ్య, జి.బాబు, షరీఫ్, షేక్.ఖాజావలి, సుభానీ, జుబేర్, జి.మస్తాన్‌వలి, జిలానీ, గౌస్, మిల్లుబాబు, విజయ్, ప్రతాప్ పాల్గొన్నారు.

ఫిరంగిపురం: తాడికొండ నియోజకవర్గంలో వనమా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు మండలంలోని నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రక్తదాన శిబిరాలల్లో 20 మంది పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా వేడుకలు..

దుగ్గిరాల రైలుపేట వేడుకల్లో నాయకులు

చుక్కపల్లివారిపాలెంలో ఘనంగా వేడుకలు

దుగ్గిరాల: మహానేత వైఎస్సార్ అడుగు జాడలో జననేత జగనన్న నడుస్తున్నారని వేమారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలో నిర్వహించిన జగనన్న పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దుగ్గిరాల రైలుపేటలో మండల అధ్యక్షులు శివగోపయ్య ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. మోరంపూడి సర్పంచ్ ఇత్తడి రమేష్, వీర్లపాలెం సర్పంచ్ బి.శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఎన్.నాగేశ్వరరావు, వై.ధనుంజయ్, జానీ బాషా, షేక్.సుభాని, ఎం.నాగరాజు, రామకోటి రెడ్డి, ఎ.నాగేశ్వరరావు, ఎ.మహేష్, మహిధర్, కె.రవి, బాజి, పాల్గొన్నారు. పెదపాలెం గ్రామం సెంటర్‌లో నిర్వహించిన వేడుకల్లో గ్రామ అధ్యక్షులు చిలకా తిమోతి, జి.ప్రతాప్, కె.కోటయ్య, ఎన్.రాజేశ్వరరావు, కె.రవి, కె.శరత్‌బాబు, కె.రాజేష్, కె.కోటేశ్వరరావు, కె.రమేష్, ఎం.శేఖర్, కె.శ్రీనివాస్, జి.ప్రమీల, కె.మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు. చుక్కపల్లివారిపాలెంలో పంచాయతీ రాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి వీరయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. గ్రామ సర్పంచ్ డి.సుందరమ్మ, దుగ్గిరాల జెడ్పీటీసీ సభ్యురాలు డి.అరుణ పాల్గొన్నారు. పెనుమూలి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు షేక్ కలాం, ఎంపీటీసీ సల్మా, నజీర్, ఎ.శేషురెడ్డి, కె.సాంబశివరావు, ఎ.రంగారెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, టి.రవీంద్రరెడ్డి, బి.రాంబాబు, రమేష్ పాల్గొన్నారు. పేరుకలపూడిలో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ జి.గంగాధర్ గంగాధర్‌రావు, మల్లయ్య పాల్గొన్నారు. తుమ్మపూడి వేడుకల్లో జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ జానీ బాషా, పాల్గొని అన్నదానం చేశారు. కంఠంరాజు కొండూరు కార్యక్రమంలో సర్పంచ్ ఉన్నం ఝాన్సీ, డి.వీరవసంతరావు, షేక్ బాజీ, రామ చంద్రయ్య, రామనాథం, రమణ, శేషయ్య, జార్జి, వెంకటరమణ, ధర్మతేజ, ఇమ్రాన్, కె.బుల్లిబాబు. పాల్గొన్నారు.

ఘనంగా జగనన్న జన్మదినోత్సవం..

తాడేపల్లి పట్టణ పరిధిలో వేడుకలు నిర్వహిస్తున్న దొంతిరెడ్డి

పెనుమాకలో పోటీలను ప్రారంభిస్తున్న మున్నంగి వివేకానందర రెడ్డి, బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి

తాడేపల్లి రూరల్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తాడేపల్లి పట్టణ, రూరల్‌లో జన్మదినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సెంటర్‌లో పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, మండల అధ్యక్షులు అమరా నాగయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి, అన్నదానం నిర్వహించారు. సీనియర్ నాయకులు కళ్లం రాజశేఖర్, పార్టీ రాష్ట్ర జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల అధ్యక్ష కార్యదర్శులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్టహాసంగా రక్తదాన శిబిరాలు..

రక్తదానం చేస్తున్న తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు

తాడికొండ: తాడికొండ నియోజకవర్గంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడికొండ అడ్డరోడ్డులో నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ బృందంతో నిర్వహించిన బ్లడ్ బ్యాంక్‌కు మంచి ఆదరణ లభించింది. రక్తదాన శిబిరంలో వజ్రబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్తందానం చేశారు. అనంతరం కేక్ కటింగ్, బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ పార్లమెంట్ పరిశీలకులు పోతిన మహేష్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని సందర్శించి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 4 మండలాల పార్టీ అధ్యక్షులు వంగా పోలారెడ్డి, మైనేని మల్లేశ్వరరావు, మార్పుల శివరామిరెడ్డి, తాళ్లూరి వంశీకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తుళ్లూరు, పొన్నెకల్లులోనూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

షైన్ ఆనంద శరణాలయంలో చిన్నారులకు అన్నదానం

వేములూరిపాడు వేడుకల్లో వనమా బాల వజ్రబాబు

తక్కెళ్లపాడులో కేక్ కట్ చేస్తున్న వైస్ ఎంపీపీ మార్పుల విజయలక్ష్మీ

పేరేచర్ల సెంటర్ వేడుకల్లో రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్ వలి

మంగళగిరి రూరల్ స్టేషన్‌కు నూతన ఎస్ఐలు

నూతన ఎస్ఐలకు సూచనలు చేస్తున్న ఎస్‌హెచ్‌వో వెంకట్

మంగళగిరి టౌన్: ఇటీవల శిక్షణ పూర్తిచేసుకున్న ఎస్ఐలను జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లకు కేటాయిస్తూ పోలీస్‌ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా ముగ్గురు ఎస్ఐలను కేటాయించారు. వారు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు దుగ్గిరాల పోలీస్‌స్టేషన్‌లో ట్రెనింగ్ పూర్తిచేసుకున్న ఎస్ఐ బి.హరికృష్ణ, కొల్లిపర పోలీస్‌స్టేషన్‌లో శిక్షణ పూర్తిచేసుకున్న ఎస్ఐ సురేష్, తెనాలి 3వ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శిక్షణ పూర్తిచేసుకున్న రవితేజలను రూరల్ స్టేషన్‌కు నియమించారు. అధికారికంగా స్టేషన్ ఎస్‌హెచ్‌వో ఎస్ఐ వెంకట్‌కు వారు రిపోర్ట్ చేశారు. నూతన ఎస్ఐలకు ఎస్ఐ వెంకట్ శుభాకాంక్షలు తెలిపారు. నిర్భయం, నిస్పక్షపాతం, క్రమశిక్షణ, నిజాయతీ, పారదర్శకత, జవాబుదారీ తనం పాటిస్తూ బాధ్యతలకు న్యాయం చేయాలని ఎస్ఐ వెంకట్ సూచించారు. ప్రజలకు దగ్గరై మరింత సేవలు చేయాలని ఆయన కోరారు.

ప్రమాదకరంగా చిలువూరు వంతెన!

రక్షణ గోడ లేని చిలువూరు వంతెన

దుగ్గిరాల: చిలువూరు గ్రామం నుంచి నంబూరు వెళ్లే దారిలో రక్షణ గోడ లేకుండా చిలువూరు వంతెన ప్రమాదకర స్థితిలో ఉంది. చుట్టు పక్కల గ్రామాల నుంచి రోజూ నంబూరు యూనివర్సిటీకి విద్యార్థులు, వ్యవసాయం పనుల నిమిత్తం రైతులు, అమ్మవారి దేవాలయం సందర్శన కోసం భక్తులు అధిక సంఖ్యలో ఈ వంతెన పైనుంచి ప్రయాణం సాగిస్తుంటారు. కాగా వంతెన కూడా శిథిలావస్థకు చేరిందని స్థానికులు చెబుతున్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని తరలించేందు భారీ వాహనాలు, లారీలను ఇటుగా తీసుకు వెళుతున్నారు. దీనిపై అధికారులు, నాయకులు పరిశీలించి ముందస్తు చర్యలుగా రక్షణ గోడ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. అలానే శిథిలావస్థకు చేరడంతో మరమ్మతులు నిర్వహించాలని వేడుకుంటున్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

ఫిరంగిపురం: మండలంలోని నుదురుపాడు, ఫిరంగిపురం పీహెచ్‌సీ పరిధిలో జోసిల్ కంపెనీ వద్ద ఆదివారం మొబైల్ టీం సభ్యులు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కమ్యూనిటీ హెల్త్ అధికారి పి.లింగరాజు, మలేరియా హెల్త్ అసిస్టెంట్ బాబురావు, ఆరోగ్య పర్యవేక్షకులు అబ్దుల్ రెహమాన్, ఎన్.రాజశేఖర్, కిరణ్‌బాబులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

మేడికొండూరు: మండలంలోని డోకిపర్రు గ్రామంలో ఆదివారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీటీసీ సభ్యులు కందుల సిద్ధయ్య హాజరయ్యారు. పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉడతా ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ జానీ బాషా, అంగన్‌వాడీ కార్యకర్తలు తోట శివపార్వతి, గుంటుపల్లి నాగలక్ష్మి, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

దుగ్గిరాల: మండలంలోని దుగ్గిరాల, ఈమని ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 25 పోలియో బూత్‌లలో ఆదివారం చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించారు. మండల కేంద్రంలోని దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఇజాజ్ అబ్దుల్ రెహమాన్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సి.ఇందిర, ఎ.శ్రీవల్లి, షేక్.రహమున్నీసా, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ పోటీలు ప్రారంభం

చెస్ పోటీలలో తలపడుతున్న విద్యార్థులు

తాడికొండ: మోతడక చలపతి ఫార్మసీ కళాశాలలో ఆదివారం రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ పోటీలు ఘనంగా ప్రారంభించారు. ఈ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 250 జట్లు వివిధ జిల్లాల నుంచి పాల్గొనగా తొలిరోజు పలు జిల్లాలకు చెందిన విద్యార్థుల మధ్య రసవత్తరంగా పోటీ జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ నల్లాని వెంకట రామారావు మాట్లాడుతూ.. చెస్‌లో తలపడి ప్రావీణ్యం పెంపొందించుకోవడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరిగి మానసిక వికాసానికి తోడ్పడుతుందన్నారు. మొత్తం 7 రౌండ్‌లలో నిర్వహించనున్న ఈ పోటీలలో విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. పోటీలలో పాల్గొంటున్న విద్యార్థినీ విద్యార్థులను చలపతి విద్యా సంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు అభినందించారు.

వాహనాల తనిఖీలు

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని సొలస బస్టాండు సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, పెట్రోల్ బంకు సమీపంలో ఆదివారం నాకాబందీలో భాగంగా వాహనాల తనిఖీలు చేసినట్లు సీఐ శివరామకృష్ణ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామంలో వాహనాల తనిఖీలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఎస్ఐలు సురేష్, శ్రీనివాసరావు, రైటర్ దాసు, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com



సింగిల్స్ విజేతలు ఆన్ సె యంగ్, క్రిస్టో పొపోవ్

ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) సీజన్ ముగింపు టోర్నీ వరల్డ్ టూర్ ఫైనల్స్ సింగిల్స్ విభాగంలో ఆన్ సె యంగ్ (దక్షిణ కొరియా), క్రిస్టో పొపోవ్ (ఫ్రాన్స్) విజేతలుగా నిలిచారు. చైనాలోని హాంగ్జౌలో ఆదివారం ఈ టోర్నీ ముగిసింది. 96 నిమిషాలపాటు జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ నంబర్‌వన్ ఆన్ సె యంగ్ 21-13, 18-21, 21-10తో ప్రపంచ రెండో ర్యాంకర్ వాంగ్ జి యి (చైనా)పై గెలిచింది. ఈ ఏడాది ఆన్ సె యంగ్‌కిది 11వ టైటిల్ కావడం విశేషం. 45 నిమిషాల పాటు జరిగిన పురుషుల సింగిల్స్ తుది పోరులో ప్రపంచ 8వ ర్యాంకర్ క్రిస్టో పొపోవ్ 21-19, 21-9తో ప్రపంచ నంబర్‌వన్ షి యు కి (చైనా)పై విజయం సాధించాడు. తద్వారా వరల్డ్ టూర్ ఫైనల్స్ టోర్నీలో టైటిల్ నెగ్గిన తొలి ఫ్రాన్స్ ప్లేయర్‌గా పొపోవ్ చరిత్ర సృష్టించాడు. ఈ టైటిల్ గెలిచే క్రమంలో పొపోవ్ ప్రపంచ 2వ ర్యాంకర్ కున్లావుత్ వితిద్‌సర్న్ (థాయ్‌లాండ్), ప్రపంచ 3వ ర్యాంకర్ ఆంటోన్సెన్ (డెన్మార్క్), ప్రపంచ 5వ ర్యాంకర్ జొనాథన్ క్రిస్టీ (ఇండోనేసియా)లను ఓడించడం విశేషం. విజేతలుగా నిలిచిన ఆన్ సె యంగ్, క్రిస్టో పొపోవ్‌లకు 2,40,000 డాలర్ల (రూ. 2 కోట్ల 14 లక్షలు) చొప్పున ప్రైజ్‌మనీ లభించింది.

యువ భారత్ పరాజయం

- ఫైనల్లో 191 పరుగులతో పాకిస్తాన్ గెలుపు
- అండర్-19 ఆసియా కప్ టైటిల్ సొంతం


సమీర్ మిన్హాస్

వైభవ్ సూర్యవంశీ

దుబాయ్: అండర్-19 ఆసియా కప్ వన్డే క్రికెట్ టోర్నీలో అజేయంగా ఫైనల్‌కు చేరిన భారత జట్టు... చివరి మెట్టుపై పరాజయం పాలైంది. ఆదివారం జరిగిన తుది పోరులో ఆయుశ్ మాత్రే సారథ్యంలోని యువ భారత జట్టు 191 పరుగుల తేడాతో పాకిస్తాన్ చేతిలో ఓడింది. గ్రూప్ దశలో పాకిస్తాన్‌పై అలవోక విజయం సాధించిన యంగ్ ఇండియా... ఫైనల్లో అదే జోరు కనబర్చడంలో విఫలమైంది. టోర్నీ ఆసాంతం దంచికొట్టిన భారత యువ తారలు... కీలక మ్యాచ్‌లో విఫలమవడంతో టీమిండియా రన్నరప్‌తో సరిపెట్టుకుంది. 2012లో తొలిసారి ఆసియాకప్ ట్రోఫీ గెలిచిన పాకిస్తాన్ జట్టుకు ఇది రెండో టైటిల్. భారత జట్టు ఇప్పటికే రికార్డు స్థాయిలో ఎనిమిదిసార్లు ఆసియాకప్ గెలిచింది. ఫైనల్లో భారత్ టాస్ గెలిచి మొదట ఫీల్డింగ్ ఎంచుకోగా... దాయాది పాకిస్తాన్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 347 పరుగులు చేసింది. సమీర్ మిన్హాస్ (113 బంతుల్లో 172; 17 ఫోర్లు, 9 సిక్స్‌లు) భారీ సెంచరీతో కదంతొక్కాడు. అహ్మద్ హుసేన్ (72 బంతుల్లో 56; 3 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్‌సెంచరీ నమోదు చేయగా... ఉస్మాన్ ఖాన్ (35; 3 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. ఈ టోర్నీలో పరుగుల వరద పారించిన సమీర్‌ను యువ భారత బౌలర్లు అడ్డుకోలేకపోయారు. 29 బంతుల్లోనే హాఫ్‌సెంచరీ పూర్తి చేసుకున్న అతడు... 71 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. మన బౌలర్లలో దీపేశ్ 3 వికెట్లు పడగొట్టగా... హెనిల్ పటేల్, ఖిలాన్ పటేల్ చెరో రెండు వికెట్లు ఖాతాలో వేసుకున్నారు. అనంతరం భారీ లక్ష్యఛేదనలో భారత జట్టు 26.2 ఓవర్లలో 156 పరుగులకు ఆలౌటైంది. పదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన దీపేశ్ దేవేంద్రన్ (16 బంతుల్లో 36; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్ కాగా... 14 ఏళ్ల ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (10 బంతుల్లో 26; 1 ఫోర్, 3 సిక్స్‌లు) మెరుగైన ఆరంభాన్ని భారీ స్కోరుగా మలచలేకపోయాడు. కెప్టెన్ ఆయుశ్ మాత్రే (2), హైదరాబాద్ ఆటగాడు ఆరోన్ జార్జ్ (16; 4 ఫోర్లు), విహాన్ మల్హోత్రా (7), వేదాంత్ త్రివేదీ (9), అభిజ్ఞాన్ కుండు (13), కనిష్క్ చౌహాన్ (9) విఫలమయ్యారు. ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే వైభవ్ రెండు సిక్స్‌లు ఒక ఫోర్‌తో 21 పరుగులు రాబట్టగా... ఆరోన్ వరుసగా మూడు ఫోర్లతో ఆకట్టుకున్నాడు. దీంతో 4 ఓవర్లలోపే 49/1తో పటిష్టంగా కనిపించిన యువ భారత్ వీరిద్దరూ వరుస బంతుల్లో అవుటవడంతో ఛేదనలో వెనుకబడిపోయింది. పాకిస్తాన్ బౌలర్లలో అలీ రజా 4 వికెట్లు పడగొట్టగా... మొహమ్మద్ సయ్యామ్, అబ్దుల్ సుభాన్, హుజైఫా తలా రెండు వికెట్లు తీశారు. సమీర్ మిన్హాస్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు దక్కాయి.

జెమీమా జోరు...

తొలి టి20లో భారత్ ఘనవిజయం

- 8 వికెట్లతో శ్రీలంక పరాజయం
- రేపు విశాఖలోనే రెండో టి20

మహిళల వన్డే ప్రపంచకప్ ట్రోఫీ చేజిక్కించుకున్న తర్వాత తొలిసారి మైదానంలో అడుగుపెట్టిన భారత జట్టు చాంపియన్ ఆటతీరు కనబర్చింది. శ్రీలంకతో తొలి టి20లో టీమిండియా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. మొదట కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేసిన హర్మన్‌ప్రీత్ బృందం... స్వల్ప లక్ష్యాన్ని మరో 32 బంతులు మిగిలి ఉండగానే ఛేదించి సిరీస్‌లో బోణీ కొట్టింది. వరల్డ్‌కప్ సెమీఫైనల్ స్టార్ జెమీమా రోడ్రిగ్స్ అజేయ అర్ధశతకంతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది.

సాక్షి, విశాఖపట్నం: వన్డే ప్రపంచకప్ విజయం సాధించిన నెల రోజుల విరామం తర్వాత మైదానంలో అడుగు పెట్టిన భారత మహిళల జట్టు సమష్టి ఆటతీరుతో మెరిపించింది. శ్రీలంకతో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో భాగంగా విశాఖపట్నం వేదికగా ఆదివారం జరిగిన తొలి పోరులో టీమిండియా 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 121 పరుగులు చేసింది. విశ్మీ గుణరత్నే (43 బంతుల్లో 39; 1 ఫోర్, 1 సిక్స్) టాప్ స్కోరర్ కాగా... హాసిని పెరీరా (20; 2 ఫోర్లు), హర్షిత (21; 2 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. భారత బౌలర్లలో క్రాంతి గౌడ్, దీప్తి శర్మ, నల్లపురెడ్డి శ్రీచరణి తలా ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనలో భారత జట్టు 14.4 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 122 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' జెమీమా రోడ్రిగ్స్ (44 బంతుల్లో 69 నాటౌట్; 10 ఫోర్లు) అజేయ అర్ధశతకంతో దుమ్మురేపగా... వైస్ కెప్టెన్ స్మృతి మంధాన (25; 4 ఫోర్లు), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (15 నాటౌట్) ఆమెకు అండగా నిలిచారు. ఈ మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ అరంగేట్రం చేసిన లెఫ్టార్మ్ స్పిన్నర్ వైష్ణవి శర్మ వికెట్ పడగొట్టకపోయినా పొదుపుగా బౌలింగ్ చేసి ఆకట్టుకుంది. ఇరు జట్ల మధ్య రెండో టి20 మంగళవారం ఇక్కడే జరగనుంది.

శుభారంభం లభించకున్నా...

స్వల్ప లక్ష్యఛేదనలో టీమిండియాకు శుభారంభం దక్కలేదు. తొలి ఓవర్‌లో రెండు ఫోర్లు కొట్టిన షఫాలీ వర్మ (9) మరుసటి ఓవర్‌లో అవుట్ కాగా.. స్మృతి, జెమీమా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. చమరి ఓవర్‌లో స్మృతి రెండు ఫోర్లు కొట్టగా ... శషిని ఓవర్‌లో జెమీమా వరుసగా రెండు ఫోర్లు బాదింది. దీంతో పవర్ ప్లే ముగిసేసరికి భారత్ 55/1తో లక్ష్యం దిశగా సాగింది. కాసేపటికి స్మృతి అవుటైనా... హర్మన్‌ప్రీత్ అండతో జెమీమా దూసుకెళ్లింది. శషిని వేసిన ఇన్నింగ్స్ 12వ ఓవర్‌లో జెమీమా నాలుగు ఫోర్లు కొట్టడం విశేషం. ఈ క్రమంలో 34 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్న ఆమె... చివరి వరకు అజేయంగా నిలిచి జట్టును గెలిపించింది. స్మృతితో రెండో వికెట్‌కు 54 పరుగులు జోడించిన జెమీమా... హర్మన్‌తో మూడో వికెట్‌కు అజేయంగా 55 పరుగులు జత చేసింది.

బౌలర్లు అదుర్స్...

శ్రీలంక ఇన్నింగ్స్‌లో పెద్దగా మెరుపులు కనిపించలేదు. ఆరంభం నుంచే మన బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో లంకేయులు స్వేచ్ఛగా ఆడలేకపోయారు. మూడు ఫోర్లతో మంచి టచ్‌లో కనిపించిన కెప్టెన్ చమరి (15) మూడో ఓవర్‌లోనే వెనుదిరగగా... విశ్మీ, హాసిని, హర్షిత తలా కొన్ని పరుగులు సాధించారు. అయితే వరుస విరామాల్లో వికెట్లు పడగొట్టిన టీమిండియా... లంకను భారీ స్కోరు చేయకుండా అడ్డుకుంది. ఈ మ్యాచ్‌లో మూడు రనౌట్‌లు చేసిన మన అమ్మాయిలు ఫీల్డింగ్‌లో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా 15వ ఓవర్ చివరి బంతికి హర్షిత కొట్టిన బంతిని అందుకునే క్రమంలో జెమీమా అమాంతం గాల్లోకి ఎగిరిన విధానం అబ్బురపరిచింది.

స్కోరు వివరాలు

శ్రీలంక ఇన్నింగ్స్: విశ్మీ గుణరత్నే (రనౌట్) 39; చమరి ఆటపట్టు (బి) క్రాంతి 15; హాసిని (సి) క్రాంతి (బి) దీప్తి 20; హర్షిత (బి) శ్రీచరణి 21; నీలాక్షిక (రనౌట్) 8; కవిశ (రనౌట్) 6; కౌశిని (నాటౌట్) 9; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్లకు)**121. **వికెట్ల పతనం:** 1-18, 2-49, 3-87, 4-103, 5-108, 6-121. **బౌలింగ్:** క్రాంతి గౌడ్ 3-0-23-1; అరుంధతి రెడ్డి 4-0-23-0; దీప్తి శర్మ 4-1-20-1; వైష్ణవి శర్మ 4-0-16-0; శ్రీచరణి 4-0-30-1; అమన్‌జ్యోత్‌కౌర్ 1-0-8-0.

భారత్ ఇన్నింగ్స్: స్మృతి (సి) నీలాక్షిక (బి) ఇనోక 25; షఫాలీ (సి) శషిని (బి) కావ్య 9; జెమీమా (నాటౌట్) 69; హర్మన్‌ప్రీత్ (నాటౌట్) 15; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (14.4 ఓవర్లలో 2 వికెట్లకు)** 122. **వికెట్ల పతనం:** 1-13, 2-67. **బౌలింగ్:** మల్కి మదార 2-0-19-0; కావ్య 3-0-20-1; చమరి 2-0-16-0; శషిని 2-0-32-0; ఇనోక 3.4-0-17-1; కవిశ 2-0-18-0.

శ్రీచరణి

2 మహిళల టి20 క్రికెట్‌లో 4000 పరుగులు పూర్తి చేసుకున్న రెండో ప్లేయర్‌గా స్మృతి మంధాన (154 మ్యాచ్‌ల్లో 4007) నిలిచింది. న్యూజిలాండ్ ప్లేయర్ సుజీ బేట్స్ (177 మ్యాచ్‌ల్లో 4716) అగ్రస్థానంలో... హర్మన్‌ప్రీత్ కౌర్ (183 మ్యాచ్‌ల్లో 3669) మూడో స్థానంలో ఉన్నారు.

89 భారత్ తరఫున మహిళల అంతర్జాతీయ టి20ల్లో అరంగేట్రం చేసిన 89వ ప్లేయర్‌గా వైష్ణవి శర్మ గుర్తింపు పొందింది. శ్రీచరణి, క్రాంతి గౌడ్ తర్వాత టి20 ఫార్మాట్‌లో భారత్ నుంచి ఈ ఏడాది అరంగేట్రం చేసిన మూడో ప్లేయర్‌గా వైష్ణవి నిలిచింది.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

క్లుప్తంగా...

మల్లిక స్పైన్ సెంటర్‌కు మూడు జాతీయ అవార్డులు

అవార్డులు అందుకుంటున్న డాక్టర్ నరేష్‌బాబు

గుంటూరు (మెడికల్): గుంటూరు కొత్తపేట ఓల్డ్‌క్లబ్ రోడ్డులోని మల్లిక స్పైన్ సెంటర్ చీఫ్ డాక్టర్ జె.నరేష్‌బాబు ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ (ఐఓఏ) నిర్వహించిన 70వ వార్షిక జాతీయ సదస్సులో మూడు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. గౌహతిలో ఈ నెల 18 నుంచి జరిగిన జాతీయ సదస్సులో డాక్టర్ నరేష్‌బాబు అవార్డులు అందుకున్నారు. వెన్నునొప్పితో బాధపడే వారిలో ఎవరికి ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ సరైనది అన్న అంశంపై చేసిన పరిశోధనకుగాను హెచ్‌కే టీ రజా గోల్డ్ మెడల్-2024 లభించింది. రోజువారీ జీవనశైలి కార్యకలాపాలు, లంబార్ డిస్క్ ఆరోగ్యం, అరుగుదల, నడుం నొప్పిపై ఎలా ప్రభావం చూపుతాయో విశ్లేషించిన పరిశోధనకు ఎస్.పీ. మండల్ గోల్డ్ మెడల్-2025 వరించింది. ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్‌లో అత్యున్నత గౌరవంగా భావించబడే గోల్డెన్ జూబ్లీ ఒరేషన్ అవార్డు-2025ను డాక్టర్ నరేష్‌బాబు అందుకున్నారు. సర్వైకల్ స్పాండిలైటిస్ ద్వారా వచ్చే నరాలపై ఒత్తిడి గురించి జరిపిన పరిశోధనకు ఈ అవార్డు లభించింది. డాక్టర్ జె.నరేష్‌బాబును పలువురు సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్‌లు అభినందించారు.

18 నెలలకే చంద్రబాబు గ్రాఫ్ పడిపోయింది

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

నెల్లూరు (వీఆర్సీసెంటర్): రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే చర్యను సీపీఐ పూర్తిగా వ్యతిరేకిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య స్పష్టం చేశారు. ఆదివారం ఆయన ఇక్కడి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలకే ప్రభుత్వ గ్రాఫ్ పడిపోయిన విషయం స్వయంగా సీఎం చంద్రబాబే కలెక్టర్ల సమావేశంలో ఒప్పుకున్నారన్నారు. ఉపాధిహామీ పథకం రద్దుపై 10 వామపక్ష పార్టీల పిలుపుమేరకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య కోరారు. ఆదివారం ఆయన ఏపీ సీఎం చంద్రబాబుకు రాసిన లేఖను మీడియాకు విడుదల చేశారు.

నెట్‌వర్క్ ఆస్పత్రులకు సర్కారు ధోకా

ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిల ఓటీఎస్ చేస్తామని అక్టోబర్‌లో ప్రకటన

బకాయిలు తీర్చడం కోసం బ్యాంకర్లను ఆశ్రయించిన బాబు సర్కారు

- ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌కు రుణాలివ్వలేమని చేతులెత్తేసిన బ్యాంకర్లు
- ప్రభుత్వ ష్యూరిటీ లేకుండా నేరుగా ఆస్పత్రులకు రుణం ఇప్పించేలా ఎత్తుగడ
- ఆస్పత్రులతో చర్చించిన వైద్యశాఖ ఉన్నతాధికారులు
- బకాయిలు చెల్లించకుండా రుణంఇప్పిస్తామనడంపై తిరగబడ్డ ఆస్పత్రుల యాజమాన్యాలు
- నమ్మించి నట్టేట ముంచిన సర్కారు తీరుపై ఆగ్రహావేశాలు

సాక్షి, అమరావతి: ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులను చంద్రబాబు సర్కారు మరోసారి మోసం చేసింది. ఆరోగ్యశ్రీ బకాయిలను వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) చేస్తామన్న ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రుల నెత్తిన భస్మాసుర హస్తం పెట్టేందుకు యత్నించి భంగపడింది. ప్రభుత్వం తమ బకాయిల మొత్తంలో కొంత తగ్గినా ఒప్పందం మేరకు ఒకేసారి అందుతుందని ఆస్పత్రుల యాజమాన్యాలు ఓటీఎస్‌కు అంగీకరించగా.. బకాయిల మొత్తాన్ని బ్యాంకుల ద్వారా రుణాల రూపంలో ఇప్పిస్తామని తిరకాసు పెట్టడంతో యాజమాన్యాలు మండిపడుతున్నాయి.

ఏరు దాటాక తెప్పతగలేసినట్టుగా..

నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.3 వేల కోట్లకుపైగా చంద్రబాబు సర్కారు బకాయి పడింది. బకాయిల వసూలు కోసం ఆస్పత్రుల యాజమాన్యాలు ఈ ఏడాది సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 31 వరకూ ఆరోగ్యశ్రీ సేవల్ని నిలిపివేసి సమ్మెలోకి వెళ్లాయి. బకాయిల కోసం ఆస్పత్రుల యాజమాన్యాలు రోడ్లెక్కి ర్యాలీలు, నిరసనలు కార్యక్రమాలు సైతం చేపట్టాయి. ఈ నేపథ్యంలో వైద్యశాఖ మంత్రి వై.సత్యకుమార్, ఉన్నతాధికారులు నెట్‌వర్క్ ఆస్పత్రుల ప్రతినిధులతో చర్చలు జరిపారు. బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చి ఆస్పత్రులకు బకాయిలన్నీ ఓటీఎస్ చేస్తామని హామీ ఇచ్చారు. ఓటీఎస్ ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు అంగీకరించినట్టు వెల్లడించారు. ప్రభుత్వమే ఓటీఎస్ ప్రతిపాదనను తెరపైకి తేవడంతో మొత్తం బకాయిలన్నీ రాబట్టుకుని ఆరోగ్యశ్రీ పథకంతో తెగదెంపులు చేసుకోవచ్చని ఆస్పత్రుల యజమానులు భావించారు. కానీ.. సమ్మె విరమించాక చంద్రబాబు సర్కార్ ధోకా ఇచ్చినట్టు తెలుస్తోంది.

సర్కారు ష్యూరిటీ ఉంటేనే రుణం

ఆరోగ్యశ్రీ బిల్లుల్ని వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసేందుకు ప్రభుత్వం రూ.3 వేల కోట్ల రుణానికి వేట ప్రారంభించింది. అధికారులు ఇప్పటికే నాలుగు సార్లు బ్యాంకర్లతో సమావేశమయ్యారు. ప్రభుత్వం ష్యూరిటీ ఉంటుందనే ఉద్దేశంతో మొదటి భేటీలో బ్యాంకర్లు అధికారులు చెప్పిన ప్రతిపాదనకు ప్రాథమికంగా సానుకూలత తెలిపారు. రెండో భేటీలో ప్రభుత్వం ష్యూరిటీ ఉండబోదని.. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ మాత్రమే ష్యూరిటీ ఉంటుందనే విషయాన్ని అధికారులు వెల్లడించడంతో మెజారిటీ శాతం బ్యాంకర్లు రుణాలిచ్చేందుకు వెనక్కి తగ్గినట్టు సమాచారం. రెండు బ్యాంకులు మాత్రం ప్రభుత్వం లెటర్ ఆఫ్ కన్సెంట్ ఇస్తే నేరుగా ఆస్పత్రులకు రుణాలిస్తామని చెప్పినట్టు తెలిసింది. ఇదే ప్రతిపాదనను అధికారులు ఆస్పత్రుల ముందు ఉంచగా.. 'ప్రభుత్వం నుంచి మాకు రావాల్సిన డబ్బులకు మేం రుణాలు పొందడం ఏమిటి. బ్యాంకుల్లో మేం నేరుగా రుణాలు తెచ్చుకోగలం. మీరేమీ మాకు మధ్యవర్తిత్వం చేయనవసరం లేదు' అని తెగేసి చెప్పినట్టు సమాచారం. తామే ప్రైమరీ పార్టీగా ఉండి రుణాలు తీసుకుంటే భవిష్యత్‌లో బ్యాంక్‌లు రుణాలు తిరిగి చెల్లించమని తమ పీకమీద కత్తి పెడతాయని యాజమాన్యాలు తిరగబడటంతో ప్రభుత్వ ఎత్తుగడ బెడిసికొట్టింది. ఈ పరిణామాలతో ఆ రెండు బ్యాంక్‌లు ప్రభుత్వం ష్యూరిటీ ఉంటేనే రుణాల అంశాన్ని పరిశీలిస్తామని తెగేసి చెప్పినట్టు సమాచారం. రుణం తెచ్చి బకాయి తీరుస్తామని చెప్పిన ప్రభుత్వం బ్యాంకులకు ష్యూరిటీ ఇవ్వకపోవడంపై నెట్‌వర్క్ ఆస్పత్రుల యాజమాన్యాల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. గతంలో బకాయిల కోసం సమ్మె చేసిన సమయంలో కల్లబొల్లి హామీలిచ్చి మోసం చేశారని, ఇప్పుడూ అదే జరిగిందని ఆస్పత్రుల యాజమాన్యాలు ప్రభుత్వంపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నాయి.

చేసిన అప్పులన్నీ ఏమైనట్టు

ఎఫ్ఆర్‌బీఎం, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలన్నింటినీ ఉల్లంఘిస్తూ ఇప్పటికే చంద్రబాబు సర్కార్ రూ.2.81 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసింది. ఇంత పెద్దఎత్తున అప్పులు తెచ్చినా రాష్ట్ర ప్రజలకు సంజీవని అయిన ఆరోగ్యశ్రీ పథకం బిల్లులు చెల్లించకపోవడంపై సర్వత్రా విస్మయం వ్యక్తం అవుతోంది. విద్య, వైద్య శాఖల్లో నాడు-నేడు పనులను ప్రభుత్వం నిలిపివేసింది. ప్రభుత్వ వైద్య కళాశాలల్ని ప్రైవేట్‌కు కట్టబెట్టేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా గుంతల రోడ్లే దర్శనం ఇస్తున్నాయి. ఇటు అభివృద్ధి, అటు సంక్షేమం అన్ని కార్యక్రమాలు ఆపేసి.. ప్రజల ప్రాణరక్షణలో కీలకమైన ఆరోగ్యశ్రీ బకాయిలు కూడా తీర్చని ప్రభుత్వం రూ.2.81 లక్షల కోట్లను ఏం చేసిందనే ప్రశ్నలు సామాన్యుల్లోనూ రేకెత్తుతున్నాయి.

చిరస్మరణీయుడు వైఎస్సార్

యానాంలో వైఎస్సార్ స్మృతి మందిరం..
ప్రారంభోత్సవంలో పాల్గొన్న కేవీపీ, రఘువీరారెడ్డి, పిల్లి సుభాష్‌చంద్రబోస్, పళ్లంరాజు


వైఎస్సార్ స్మృతి మందిరాన్ని ప్రారంభించిన నేతలు

యానాం: ప్రజా సంక్షేమంపై అంకిత భావం ఉన్న నాయకుడిగా, పేదల పరిరక్షకుడిగా, రైతుల్ని కాపాడే నేతగా, సేవాభావంతో అందరి హృదయాలపై చెరగని ముద్ర వేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయులని పలువురు నేతలు అన్నారు. కేంద్రపాలిత ప్రాంతం యానాంలో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ స్మృతి మందిరాన్ని ఆదివారం ప్రారంభించారు. ఢిల్లీలో పుదుచ్చేరి ప్రభుత్వ ప్రతినిధి, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు సుమారు రూ.2 కోట్ల సొంత నిధులతో దీనిని నిర్మించారు. ఈ మందిరం ప్రారంభం సందర్భంగా మల్లాడి రచించిన 'ఆత్మీయులు రాజన్న స్మృతిలో' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మల్లాడి మాట్లాడుతూ.. యానాం నియోజకవర్గ అభివృద్ధికి వైఎస్సార్ అందించిన సహాయ సహకారాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, నాయకులు కేవీపీ రామచంద్రరావు,చిన్నారెడ్డి, విజయసాయిరెడ్డి, పల్లంరాజు, రఘువీరారెడ్డి, కొణతాల రామకృష్ణ, గిడుగు రుద్రరాజు,ఉండవల్లి అరుణ్‌కుమార్, ఎమ్మెల్యే పంతం నానాజీ తదితరులు పాల్గొన్నారు.

11 జిల్లాలు అగ్రవర్ణాలకే..

- కొందరికి జోడు పదవులు
- పలు జిల్లాల్లో స్థానికేతరులకు పట్టం
- ఎట్టకేలకు టీడీపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల నియామకం
- అధినేత తీరుపై అసంతృప్తితో రగిలిపోతున్న ఆశావహులు

సాక్షి, అమరావతి: టీడీపీ ఎట్టకేలకు జిల్లా పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ప్రకటించింది. మహానాడు జరిగిన 8 నెలల తర్వాత పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా జాబితాను చంద్రబాబు ఆదివారం ప్రకటించారు. 25 జిల్లాల్లో 11 జిల్లాల బాధ్యతలు ఓసీ వర్గాలకు చెందిన వారికే కట్టబెట్టారు. ఏలూరు, హిందూపురం, నంద్యాల, ఒంగోలు పార్లమెంటు జిల్లాల బాధ్యతలను ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణ, ఎంఎస్ రాజు, గౌరు చరితారెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డికి ఇవ్వడం విశేషం. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సతీమణి అనూరాధకు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చారు. పశ్చిమగోదావరి జిల్లాకు ఏపీ ఐఐసీ చైర్మన్‌గా ఉన్న మంతెన రామరాజునే మళ్లీ అధ్యక్షుడిని చేశారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుమారుడు నవీన్‌కు కాకినాడ జిల్లాని అప్పగించారు. ఎమ్మెల్సీగా ఉన్న బీద రవిచంద్రకు నెల్లూరు అధ్యక్ష పదవి ఇచ్చారు. గౌడ కార్పొరేషన్ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తికి కృష్ణా జిల్లా అధ్యక్ష పదవిని అప్పగించారు. ఒకరికి ఒకే పదవి అని పైకి చెబుతూ ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారికే మళ్లీ జిల్లా పదవులు ఇవ్వడంపై పార్టీలో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

స్థానికేతరులకు పెద్దపీట

మరోవైపు కొన్ని జిల్లాల్లో స్థానికేతరులకు పదవులు ఇవ్వడంపైనా పార్టీలో అసహనం కనిపిస్తోంది. తిరుపతి, చిత్తూరు, హిందూపురం అధ్యక్షులుగా నియమించిన పనబాక లక్ష్మి, షణ్ముఖరెడ్డి, ఎంఎస్ రాజులు స్థానికేతరులే. దీంతో ఇన్నాళ్లు పార్టీ పదవుల కోసం ఆశగా ఎదురు చూసిన టీడీపీ నాయకులు అధినేత తీరుపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు.

సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య అరెస్ట్

జఫర్‌గఢ్: సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు అరెస్టు చేశారు. తెలంగాణలోని జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం టీబీతండా వద్ద 'మా ఇల్లు'అనే అనాథాశ్రమాన్ని నిర్వహిస్తున్న ఇన్నయ్యను అధికారులు అరెస్ట్ చేయడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో కలకలం రేపింది. ఆదివారం ఉదయం ఎన్ఐఏ డీఎస్పీ కాకి రాహుల్‌తేజ ఆధ్వర్యంలో పోలీసులు ఆశ్రమానికి చేరుకున్నారు. లోపల సోదాలు నిర్వహించిన అనంతరం ఇన్నయ్యకు నోటీసు అందజేశారు. ఇటీవల మరణించిన మావోయిస్టు నేత కాతా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ అంత్యక్రియల సభలో గాదె ఇన్నయ్య పాల్గొని, అక్కడ జన సమూహాన్ని ఉద్దేశించి రెచ్చగొట్టే ప్రసంగం చేశారని, నిషేధిత మావోయిస్టులకు మద్దతు పలకడంతో పాటు వారి కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఆయన ఉన్నట్లు నోటీసులో పేర్కొన్నారు. అనంతరం ఇన్నయ్యను హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టుకు తరలించారు. మాజీ మావోయిస్టు నేత, టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన గాదె ఇన్నయ్య కేసీఆర్‌తో విభేదించి తెలంగాణ రాష్ట్ర పార్టీని స్థాపించారు. అనంతరం మా ఇల్లు పేరిట చాలా సంవత్సరాలుగా అనాథ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నారు.

"ఇండియాలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగే ప్రాంతాలలో మంచుతో కూడిన కొండ ప్రాంతాల నుండి ఉష్ణమండల బీచ్‌ల వరకు ఉన్నాయి. వీటిలో ప్రతి ప్రదేశం ప్రత్యేకమైన క్రిస్మస్ వేడుకలను అందిస్తుంది. కుటుంబాలు, జంటలు, స్నేహితులు, ఒంటరి సాహసికులు. క్రిస్మస్ జరుపుకోవడానికి ఉత్తమమైన ప్రదేశాలు మీ కోసమే..."

క్రిస్మస్ వేడుకల ప్రదేశాలపై ప్రత్యేక కథనం — సాక్షి ట్రావెల్ ఈపేపర్‌లో..

● మంచిమాట

కర్మ యోగం... కర్తవ్య పాలన

భారతీయ జీవన దర్శనం ప్రకారం ఈ జగత్తంతా దైవమయం. మనం చేసే ప్రతి కర్మను ఆ పరమాత్మకు అర్పించే 'నైవేద్యం'గా భావించాలి. ఉపనిషత్తులు బోధించిన సూత్రం ప్రకారం, కర్మలను చేస్తూనే వాటి ఫలితాలకు అంటకుండా ఉండటమే జీవన ముక్తి. అహంకారాన్ని వీడి, 'నేను కర్తను కాదు, కేవలం ఒక నిమిత్త మాత్రుడను' అనే భావనతో పని చేసినప్పుడు ఆ కర్మకు పుణ్యపాపాలు అంటవు.

ఆర్ష ధర్మం ప్రతిపాదించిన అద్భుత జీవన వేదాంతం కర్మ యోగం. లోకంలో జన్మించిన ప్రతి మానవుడు కర్మ చేయక తప్పదు. అయితే, ఆ కర్మను బంధనంగా మార్చుకోవాలా లేక మోక్ష మార్గంగా మలచుకోవాలా అన్నదే ఇక్కడి అసలైన ప్రశ్న. భగవద్గీతలో కృష్ణ పరమాత్మ అందించిన 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే దివ్య శ్లోకం మానవాళికి ఒక శాశ్వత దిక్సూచి. పని చేయడంపైనే నీకు అధికారం ఉంది గానీ, ఫలితంపై లేదని చెప్పడం వెనుక లోతైన మనస్తత్వ శాస్త్రం దాగి ఉంది. ఫలితంపై అతిగా ఆశ పెంచుకున్నప్పుడు మనిషిలో ఆందోళన, భయం, అసహనం ప్రవేశిస్తాయి. అదే పనిని దైవ కార్యంగా భావించి చేసినప్పుడు ఆ కర్మ 'యోగం'గా మారుతుంది. ఇది కేవలం సిద్ధాంతం కాదు, నిత్య జీవితంలో అనుసరించదగిన పరమ సత్యం.

కర్మయోగం అంటే పలాయనవాదం కాదు, అది సంపూర్ణమైన క్రియాశీలత. ఒక శిల్పి విగ్రహాన్ని చెక్కుతున్నప్పుడు కేవలం ఆ ప్రతిమ ఎంత ధరకు అమ్ముడవుతుందనే ఆలోచనతో ఉంటే, ఆ శిల్పంలో జీవం ఉట్టిపడదు. అదే శిల్పి తన నైపుణ్యాన్ని పరమాత్మకు అర్పిస్తున్నాననే భావనతో చెక్కితే, ఆ పనిలో ఒక అలౌకికానందం వెల్లివిరుస్తుంది. అలాగే ఒక వైద్యుడు కేవలం ధనం కోసమే చికిత్స చేస్తే అది వ్యాపారం అవుతుంది. అదే వైద్యుడు రోగిలో దైవాన్ని చూస్తూ, తన విజ్ఞానాన్ని ప్రాణదానానికి అంకితం చేస్తే అది పవిత్ర యజ్ఞమవుతుంది. ఫలితం భగవంతుడి నిర్ణయమని నమ్మి, తన శక్తినంతా చికిత్సపైనే కేంద్రీకరించినప్పుడు ఆ వైద్యుడికి మానసిక ఒత్తిడి ఉండదు. ఈ నిష్కామ బుద్ధి మనిషిని నిరంతరం ఉన్నత స్థితిలో నిలబెడుతుంది. అగ్ని తన ధర్మాన్ని తాను నిర్వర్తించినట్లు, మనిషి తన స్వధర్మాన్ని నిష్కామంగా ఆచరించాలి.

ఈ మార్గంలో అత్యంత ముఖ్యమైనది 'ఫలత్యాగం'. అంటే ఫలితాన్ని వదిలేయడం కాదు, ఫలితం వల్ల కలిగే హర్ష విచారాలకు అతీతంగా ఉండటం. విజయం వస్తే పొంగిపోకుండా, అపజయం ఎదురైతే కుంగిపోకుండా ఉండే స్థితి కర్మయోగికి మాత్రమే సాధ్యం.

యోగశాస్త్రం బోధించిన ఈ నిష్కామ కర్మ సిద్ధాంతం వ్యక్తిని కర్తవ్యోన్ముఖుడిని చేస్తుంది. చేసే పనిలో దైవత్వాన్ని వెతుక్కున్నప్పుడు ఒత్తిడి మాయమై శాంతి ప్రవహిస్తుంది. ప్రతి క్షణం మన కర్మను ఒక ఆరాధనగా మలుచుకుంటే, ఈ ప్రపంచమే ఒక వైకుంఠమవుతుంది. స్వార్థపు చీకటిని తొలగించి, సేవా భావం అనే జ్యోతిని వెలిగించుకుందాం. సర్వం ఈశ్వరార్పణమస్తు!

> నిప్పు
> నిప్పును కాల్చదు గానీ, దానిపై పడిన వస్తువును కాలుస్తుంది. అలాగే, అహంకారంతో చేసే కర్మలు బంధాలను సృష్టిస్తే, నిరహంకారంతో చేసే కర్మలు మనసును నిర్మలం చేస్తాయి. సూర్యుడు ప్రతిరోజూ లోకానికి వెలుగును ఇస్తాడు. తనే వెలుగునిస్తున్నాననే అహంకారం ఆయనకు ఉండదు. అటువంటి నిస్వార్థ గుణమే మనల్ని మహోన్నతులుగా తీర్చిదిద్దుతుంది. నిత్య జీవిత సవాళ్లను సాకులు చెప్పకుండా ఎదుర్కోవడం, బాధ్యతలను భారం కాకుండా గౌరవంగా భావించడం కర్మయోగపు అంతరార్థం. ఈ జ్ఞానమే మనల్ని నిరంతరం కర్మపథంలో నడిపిస్తూ, అంతిమంగా ఆత్మానందానికి చేరువ చేస్తుంది.

– కె. భాస్కర్ గుప్తా
వ్యక్తిత్వ వికాస నిపుణులు

● తాత్త్వికథ

లోతైన ఆలోచన

ఒక ఊర్లో కూలీలను పెట్టి బావుల్ని తవ్వించే మేస్త్రీ ఉండేవాడు. ఆ బావి మేస్త్రీ పల్లెలన్నీ తిరిగి ఎవరు బావి తవ్విస్తారో వారికి కూలీలను ఏర్పాటు చేసి బావుల్ని తవ్వించే పని చేసేవాడు. అతడు పనికి ఒప్పుకున్నాడంటే ఆ బావిలో నీళ్ళు పడాల్సిందే. కాబట్టి ఆ చుట్టుపక్కల గ్రామాల్లో అతడికి మంచి పేరుంది. దాంతో బాగా డబ్బు సంపాదించి కొంచెం స్థిమితపడ్డాడు.

ప్రతి పౌర్ణమికీ అతడు వీలు కల్పించుకుని దగ్గరున్న పట్టణంలోని గుడికి వెళ్ళేవాడు. అక్కడ ఇచ్చే ఆధ్యాత్మిక ఉపన్యాసాలను, రామాయణ భారత భాగవతాలను విని ఇంటికి వచ్చేవాడు. తీరికగా ఆ విషయాలన్నీ భార్యకు చెప్పేవాడు. ఆమె చాలా ఆసక్తిగా వినేది. తనకు వచ్చిన అనుమానాలను భర్తనడిగి తెలుసుకునేది. అయితే తాము మాత్రమే వాటిని తెలుసుకోవడం ఆమెకు రుచించలేదు. 'మరింత మందికి ఆ మంచి విషయాలు తెలియజేస్తే బాగుంటుంది కదా' అని ఆలోచించసాగింది.



ఒకరోజు పనులన్నీ ముగించుకుని ఉపన్యాసాలు వినడానికి పట్టణానికి బయలుదేరబోయాడు మేస్త్రీ. అతడి స్నానానికని ఇంట్లోని చేదబావిలోని నీళ్ళను తోడుతూ 'ఎవరింట్లో అయినా బావి తవ్విస్తే ఏమి జరుగుతుంది?' అని అడిగింది. 'ఆ ఇంట్లో వాళ్ళందరూ బావిలోని నీళ్ళు తోడుకుంటారు. వంటకీ, ఇంటికీ వాడుకుంటారు' అని సమాధానమిచ్చాడు.

'అదే ఊరి మధ్యలో చేదబావి తవ్వితే ఏమవుతుంది?' అని ప్రశ్నించింది.

'అనుమానమెందుకు? ఊర్లో వాళ్ళందరూ బావిలోని నీళ్ళు వాడుకుంటారు' అని సమాధానమిచ్చాడు. 'మరి ఆధ్యాత్మిక ఉపన్యాసాలు మీరు మాత్రమే విని నాకు చెబితే మనవరకే ఆధ్యాత్మిక జ్ఞానం లభిస్తుంది. అదే మీరు ఉపన్యాసకులను మన ఊరికి పిలిపిస్తే ఇంకా బాగుంటుంది. మన ఊరి రాములవారి గుడిలో నెలకొకసారి కార్యక్రమం ఏర్పాటు చేస్తే పిల్లలూ, పెద్దలూ అందరూ వింటారు. నలుగురు వింటే నాలుగు లోకాలు విన్నట్లు కదా' అని మెత్తగా చెప్పింది.

'ఇన్నాళ్ళూ నా భార్యని బావిలోని కప్పనుకున్నాను. కానీ, లోతుగా ఆలోచన చేసే మనిషి' అని గుర్తించాడు. వెంటనే వెళ్ళి ఉపన్యాసకులతో మాట్లాడి వారిని ఒప్పించాడు. తమ ఊర్లోనే కార్యక్రమాలు ఏర్పాటు చేయించాడు. మొదటగా ఊర్లో వాళ్ళు మాత్రమే వినడానికి వచ్చే వారు. చిన్నగా చుట్టుపక్కల గ్రామాలకు విషయం పాకింది. ఇతర గ్రామాల ప్రజలు మైళ్ళ దూరం నడిచి వచ్చి శ్రద్ధగా వినడం ప్రారంభించారు.

ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి, వచ్చి నాలుగు మంచిమాటలు వినే జనాన్ని చూసిన మేస్త్రీ దంపతులకు, నిండుగా నీళ్ళున్న బావిని చూసినంత ఆనందం కలిగింది.

– ఆర్.సి.కృష్ణస్వామి రాజు

● ముగ్గు ముచ్చట

పి. లక్ష్మీదేవి
వైఎస్ఆర్ కడప

21 చుక్కలు
సందు చుక్క
2 వరసలు

శాంతి సర్వా
సరూర్ నగర్
హైదరాబాద్

20 చుక్కలు
20 వరసలు
సరిచుక్కలు

ముగ్గులకు ఆహ్వానం

ముగ్గులు పంపవలసిన చిరునామా:
ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ,
సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్,
హైదరాబాద్–34.
ఈ మెయిల్: muggulu.sakshi@gmail.com

● అమృత బిందువులు

- సహాయం అనేది అత్యవసర పరిస్థితిలోనే స్వీకరించాలి, లేకపోతే అది వ్యక్తిత్వాన్ని బలహీనపరుస్తుంది.
- తృప్తి పేదవాడిని కూడా ఆనందంగా ఉంచుతుంది, అసంతృప్తి ధనవంతుడిని సైతం అశాంతిగా చేస్తుంది.
- జీవితంలో ప్రతి అడ్డంకీ ఒక పాఠం నేర్పుతుంది. కానీ దాన్ని నేర్చుకునే ధైర్యం ఉన్నవారే ముందుకు సాగుతారు.

సాక్షి సినిమా

ఢిల్లీలో పెద్ది

● రామ్ చరణ్

రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'. 'ఉప్పెన' మూవీ ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో జగపతిబాబు, శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా ఫిల్మ్‌గా తెరకెక్కుతోన్న ఈ మూవీపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. ఇదిలా ఉంటే.. ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతోంది. రాష్ట్రపతి భవన్ పరిసరాల్లో రామ్ చరణ్‌పై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు బుచ్చిబాబు. ఈ సన్నివేశాల చిత్రీకరణకు సంబంధించిన ఫోటోలు లీక్ అయ్యాయి. చేతిలో సంచితో మాస్ లుక్‌లో నడుచుకుంటూ వెళుతున్న రామ్ చరణ్ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఫోటోలను చూసిన మెగా ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో 2026 మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించిన ఈ సినిమా నుంచి విడుదలైన 'చికిరి చికిరి...' పాట 150 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించినట్లు చిత్రబృందం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సహ నిర్మాత: ఇషాన్ సక్సేనా, కెమెరా: ఆర్. రత్నవేలు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై.ప్రవీణ్ కుమార్.

సరికొత్త నాడియా

● కియారా

'కేజీఎఫ్' వంటి బ్లాక్‌బస్టర్ సినిమా తర్వాత యశ్ హీరోగా నటిస్తున్న ద్విభాషా (ఇంగ్లిష్, కన్నడ) చిత్రం 'టాక్సిక్'. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్‌లైన్. యశ్‌తో కలిసి ఈ సినిమా కథ రాసి, దర్శకత్వం వహిస్తున్నారు గీతూ మోహన్‌దాస్. ఈ చిత్రంలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆమె నాడియా పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడించి, ఫస్ట్‌లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. ''కొన్ని పాత్రల్లో నటించినప్పుడు అవి సినిమాకే పరిమితం కావు.. సరికొత్త గుర్తింపును తీసుకొస్తాయి. నాడియా పాత్రలో కియారా అద్వానీ సరికొత్తగా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. ఆమె నటన చూసి చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాను. ఈ సినిమా కోసం ఆమె సపోర్ట్ చేస్తున్న తీరుకి ధన్యవాదాలు'' అని పేర్కొన్నారు గీతూ మోహన్‌దాస్. వెంకట్ కె.నారాయణ, యశ్ నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న రిలీజ్ కానుంది. ఇంగ్లిష్, కన్నడ, హిందీ, తెలుగు, తమిళం, మలయాళంతో సహా మరికొన్ని భాషల్లో ఈ సినిమాని విడుదల చేయనున్నారు.

ఇలాంటి సినిమాలనే కోరుకుంటున్నారు - నాని

● నాని, ఆది

''శంబాల' మూవీ ట్రైలర్ అద్భుతంగా ఉంది. ప్రస్తుతం ప్రేక్షకులు కూడా ఇలాంటి జానర్ సినిమాలనే కోరుకుంటున్నారు. ఇలాంటి చిత్రాల్ని టెక్నికల్‌గా, మేకింగ్ పరంగా కరెక్ట్‌గా తీస్తే ఎలాంటి ఇంపాక్ట్‌ను క్రియేట్ చేస్తాయో ఇది వరకే చూశాం. 'శంబాల'తో ఆదికి మంచి విజయం దక్కాలి'' అని హీరో నాని తెలిపారు. ఆది సాయికుమార్, అర్చనా అయ్యర్ జోడీగా నటించిన చిత్రం 'శంబాల'. యుగంధర్ ముని దర్శకత్వంలో షైనింగ్ పిక్చర్స్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించిన ఈ మూవీ ఈ నెల 25న విడుదల కానుంది. ఈ మూవీ ట్రైలర్‌ని నాని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ–''ట్రైలర్‌లో బ్యాక్ గ్రౌండ్‌లో వచ్చే ఇంగ్లిష్ సాంగ్ చాలా స్టైలిష్‌గా ఉంది.. అదిరిపోయింది. ఆది చాలా ఏళ్ల నుంచి నాకు తెలుసు. మంచి నటుడు, డ్యాన్సర్. మంచి నటుడికి ఓ మంచి సినిమా పడితే ఎలా ఉంటుందో చెప్పాల్సిన పని లేదు. 'శంబాల' పెద్ద హిట్ అవ్వాలి.. టీమ్‌కి ఆల్ ది బెస్ట్'' అని చెప్పారు. ఆది సాయికుమార్, అర్చనా అయ్యర్, యుగంధర్ ముని, రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఐ యామ్ ఎ చాంపియన్!

● అవంతిక, రోషన్

'ఐ యామ్ ఎ చాంపియన్...' అంటూ ఎనర్జిటిక్‌గా డ్యాన్స్ చేశారు రోషన్, అవంతిక. రోషన్ హీరోగా, అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించిన చిత్రం 'చాంపియన్'. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించారు. సి.అశ్వినీదత్, జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ బ్యానర్స్‌పై ప్రియాంక దత్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 25న విడుదల కానుంది. మిక్కీ జె మేయర్ సంగీతం అందించారు. ఈ చిత్రం నుంచి 'ఐ యామ్ ఎ చాంపియన్...' అంటూ సాగే మూడో పాటని హీరోయిన్ సమంత విడుదల చేశారు. 'కమ్ కమ్ చాంపియన్... లెట్స్ డ్యాన్స్ చాంపియన్... నాతో ఆడి పాడరా ఓ హ్యాండ్సమ్...' అంటూ ఈ పాట సాగుతుంది. కేకే సాహిత్యం అందించిన ఈ పాటని పి.జయరామ్, రమ్య బెహరా పాడగా, పోనీ వర్మ కొరియోగ్రఫీ అందించారు.

క్లైమాక్స్ కొత్తగా ఉంటుంది - వంశీ నందిపాటి

● బన్నీ వాసు, వంశీ నందిపాటి

అఖిల్ రాజ్, త్రిగుణ్ హీరోలుగా, హెబ్బా పటేల్, సిరి హనుమంతు హీరోయిన్లుగా నటించిన సినిమా 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకత్వం వహించారు. కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న విడుదల కానుంది. ఈ సినిమాని బన్నీ వాసు, వంశీ నందిపాటి రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా వంశీ నందిపాటి మాట్లాడుతూ–''మేము ఇటీవల డిస్ట్రిబ్యూట్ చేసిన 'లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి' చిత్రాలు సూపర్‌హిట్స్ అయ్యాయి. 'ఈషా' విషయంలోనూ అదే జరుగుతుందన్న నమ్మకం ఉంది. 'ఈషా' కేవలం హారర్ సినిమానే కాదు. మంచి థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడా ఉన్నాయి. చాలా రియల్‌లైఫ్ ఇన్సిడెంట్స్ ఈ చిత్రంలో ఉంటాయి. ఈ సినిమా క్లైమాక్స్ చాలా కొత్తగా ఉంటుంది. ఓ మంచి సినిమా చూశామనే ఫీలింగ్ ఆడియన్స్‌కు కలుగుతుంది. 'పొలిమేర 3' సినిమా చిత్రీకరణ వచ్చే ఏడాది ఏప్రిల్‌లో స్టార్ట్ కావొచ్చు. ఏషియన్ సునీల్‌గారు, బీవీ వర్క్స్‌తో కలిసి ఈ సినిమా ఉంటుంది. ఈటీవీ విన్ వారితో మా అసోసియేషన్ కొనసాగుతుంది. 'ఇంకా ఏమీ అనుకోలేదు' అనే టైటిల్‌తో ఓ సినిమా ప్లాన్ చేస్తున్నాం'' అన్నారు.

బన్నీ వాసు మాట్లాడుతూ–''ఈషా' ఫస్ట్ కాపీ చూసిన తర్వాతే సినిమాను తీసుకున్నాం. ఈ చిత్రం ఆడియన్స్‌ను నిరాశపరచదు. ఓ స్ట్రాటజీ ప్రకారం నాన్ థియేట్రికల్ క్లోజ్ చేసి, ప్రమోషన్స్ చేసి, సినిమాలను విడుదల చేస్తున్నాం. మాదొక కొత్త ట్రెండ్ అనుకోవచ్చు. ఇక బీవీ (బన్నీ వాసు) వర్క్స్‌పై నేను నిర్మించిన 'మిత్రమండలి' సినిమా విఫలమైంది. నా సొంత బ్యానర్‌లో రెండు పెద్ద సినిమాలు రాబోతున్నాయి. అల్లు అరవింద్‌గారితో నా అసోసియేషన్ కొనసాగుతుంది. గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మాణంలో ఓ పెద్ద సినిమా ఉంది. ఎమ్ఎస్ సుబ్బులక్ష్మిగారి జీవితంపై ఓ మ్యూజిక్ డ్రామా ఉంది. రాక్‌లైన్ వెంకటేశ్ ప్రధాన నిర్మాత. బీవీ వర్క్స్ అసోసియేషన్ ఉంది. నాగచైతన్య కొత్త సినిమా నిర్మాణంలోనూ అసోసియేట్ అయ్యాను'' అని చెప్పారు.

పతంగుల పోటీ నేపథ్యంతో...

● ప్రణవ్, ప్రీతి, వంశీ

ప్రణవ్ కౌశిక్, ప్రీతి పగడాల, వంశీ పూజిత్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'పతంగ్'. గౌతమ్ వాసుదేవ్ మీనన్, ఎస్పీ చరణ్ కీలక పాత్రలు పోషించారు. ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకత్వంలో డి. సురేష్‌బాబు సమర్పణలో విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మకా, సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి, రమ్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న రిలీజ్ కానుంది. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ప్రణవ్ కౌశిక్ మాట్లాడుతూ–''పతంగుల పోటీ నేపథ్యంతో సినిమా చేయడం అంత సులభం కాదు. మా 'పతంగ్'లో వీఎఫ్ఎక్స్ వర్క్స్ కోసం దర్శక–నిర్మాతలు, టెక్నికల్ టీమ్ చాలా కష్టపడ్డారు. ఈ క్రిస్మస్‌కి మా చిత్రంతో పాటు విడుదలవుతున్న అన్ని సినిమాలు హిట్ కావాలి. ఫైనల్‌గా సినిమా గెలవాలి'' అన్నారు. ''మా సినిమా అందరికీ నచ్చుతుంది'' అని వంశీ పూజిత్, విజయ్ శేఖర్ అన్నే, సురేష్ కొత్తింటి, ప్రీతి పగడాల తెలిపారు. ''ఈ సినిమా నిర్మాణంలో రోజూ ఓ కొత్త సవాల్ ఎదుర్కొన్నాం'' అన్నారు రమ్య. ''ఈ ఏడాది విడుదలయ్యే మంచి సినిమాల్లో 'పతంగ్' కూడా ఉంటుంది'' అని పేర్కొన్నారు సంపత్ మకా, నాని బండ్రెడ్డి.

బొమ్మ హిట్టు ఆరంభం

● పూజ, అభినవ్

అభినవ్ మణికంఠ హీరోగా నటిస్తున్న చిత్రం 'బొమ్మ హిట్టు'. రాజేశ్ గడ్డం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమాలో పూజ యడం హీరోయిన్‌గా నటిస్తున్నారు. అంజనీపుత్ర ఫిలిమ్స్‌పై గుర్రాల సంధ్యారాణి నిర్మిస్తున్న ఈ మూవీ హైదరాబాద్‌లో ప్రారంభం అయింది. ఈ సందర్భంగా అభినవ్ మణికంఠ మాట్లాడుతూ–''బొమ్మ హిట్టు'లో వినోదంతో పాటు భావోద్వేగాలున్నాయి'' అని చెప్పారు. ''ఈ సినిమాను వీలైనంత త్వరగా పూర్తి చేసి, వేసవికి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాం'' అన్నారు రాజేష్ గడ్డం. గుర్రాల సంధ్యారాణి మాట్లాడుతూ–''హీరో, హీరోయిన్ల ప్రేమ కథతో పాటు తల్లిదండ్రులు, కొడుకు మధ్య ఉండే అనుబంధంతో మా సినిమా ఉంటుంది'' అని పేర్కొన్నారు. ''ఈ చిత్రం మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అవుతుందనే నమ్మకం ఉంది'' అన్నారు పూజ యడం.

అప్నీ హద్ సే...

● రిఫత్, మహమ్మద్ నజీర్

మహమ్మద్ నజీర్, రిఫత్ రజూర్ జంటగా నటించిన చిత్రం 'అప్నీ హద్ సే'. హరి తాటిపల్లి దర్శకత్వం వహించారు. షారుఖ్ షేక్ సంగీతం అందించిన ఈ సినిమా నుంచి 'అప్నీ హద్ సే..' అంటూ సాగే వీడియో సాంగ్ లాంచ్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లో నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, సాంగ్ లాంచ్ చేసి, మాట్లాడుతూ–''దక్షిణాదిలో 'అప్నీ హద్ సే' వంటి హిందీ సినిమా చేయటం చాలా మంచి పరిణామం. యువ ప్రతిభను ప్రోత్సహించడం సంతోషంగా ఉంది. ఈ సినిమా మంచి విజయం సాధించాలి'' అని తెలిపారు. ''అభయ్ జోధ్‌పుర్కర్ వంటి గొప్ప సింగర్ 'అప్నీ హద్ సే..' పాట పాడటం మాకు గర్వకారణం'' అని మహమ్మద్ నజీర్ పేర్కొన్నారు.

స్టాక్ మార్కెట్లు (శుక్రవారం ముగింపు)

గతవారం (15-12-25 నుంచి 19-12-25 వరకు)

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
338	81
84,929	25,966

విదేశీ సూచీలు

సూచీ	ముగింపు		మార్పు
నాస్‌డాక్	23,290	△	284
డోజోన్స్	48,101	△	149
ఎఫ్‌టీఎస్‌ఈ 100	9,897	△	59
డాక్స్	24,288	△	89
షాంఘై	3,890	△	14
నికాయ్	49,507	△	505

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

	కరెన్సీ		కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	89.60	90.62
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	119.10	122.04
€	యూరో	ఎస్‌బీఐ	104.20	107.03
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	57.05	58.45
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	57.61	61.74
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	66.77	70.46
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	22.91	24.42
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.41	24.67
¥	చైనా యువాన్	థామస్‌కుక్	11.80	13.62

అప్పుడే తీర్చేయొద్దు!

- **ఈజీగా వస్తున్నాయి కదా అని రుణాలు తీసుకోవద్దు**
- **తీసుకున్నాక, దాన్ని క్లోజ్ చేయటంలో తొందరపాటు వద్దు**
- **తక్కువ వడ్డీ రుణాలను ముందే క్లోజ్ చేయటంతో నష్టమే**
- ఆ మొత్తాన్ని సరైన పద్ధతిలో ఇన్వెస్ట్ చేస్తే మంచి లాభం
- ఎక్కువ వడ్డీ రుణాలను మాత్రం త్వరగా తీర్చేస్తేనే మేలు
- గృహ రుణాలు, విద్యా రుణాలపై వడ్డీ రేటు తక్కువే
- క్రెడిట్ కార్డు అప్పులు మాత్రం అస్సలుంచుకోవద్దు

ఇపుడు ఫోన్ తెరిచి మెసేజ్‌లు, వాట్సాప్‌లు చూసినా... మెయిల్ తెరిచినా రుణాలిస్తామంటూ రోజూ ఆఫర్ల కొద్దీ ఆఫర్లు. దీంతో పాటు ఫోన్లు. ఫోన్ చేసి మరీ... లోన్ కావాలా? అని అడిగే ఏజెన్సీలు కోకొల్లలు. ఇలాంటివేమీ లేకున్నా.. జస్ట్ యాప్ తెరిచి క్లిక్ కొడితే మన ఖాతాలోకి డబ్బులిచ్చేసే రుణ యాప్‌లు కూడా ఉన్నాయి. అదీ ఫిన్‌టెక్ మహిమ. నిజానికి ఈ యాప్‌లన్నీ అప్పులిచ్చేది వాటి సొంత డబ్బేమీ కాదు. అవన్నీ ఏదో ఒక ఫైనాన్స్ కంపెనీతోనో, బ్యాంకుతోనో జతకట్టి ఉంటాయి. వాటికన్నా కాస్త ఎక్కువ వడ్డీ వేసుకుని... అత్యంత ఈజీగా మీ ఖాతాలోకి వేసేస్తూ ఉంటాయి. తీర్చటం కాస్త ఆలస్యమయినా, తీర్చకపోయినా వీటి వ్యవహారశైలి కూడా చాలా దుర్మార్గంగా ఉంటుంది. అందుకే రుణం తీసుకునేటపుడు జాగ్రత్తగా ఉండాలి. ఎక్కడ తీసుకున్నాం? ఎంత వడ్డీకి తీసుకున్నాం? ప్రాసెసింగ్ ఛార్జీలెంత? ప్రీపేమెంట్ పెనాల్టీ ఎంత? ఇవన్నీ తప్పనిసరిగా చూడాలి.

సరే! ఇవన్నీ చూశాకే రుణం తీసుకున్నారనుకుందాం. ఇల్లు, కారు, స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, గృహోపకరణాల కొనుగోళ్లు, టూర్లు... ఇలా దేనికైనా రుణం తీసుకుని ఉండొచ్చు. కాకపోతే చాలామంది ఈజీగా వస్తున్నాయి కదా అని ప్రతిదానికీ రుణం తీసేసుకోవటం ... ఆ తరువాత దాన్ని భారంగా భావించి త్వరగా వదిలించుకునే మార్గాల కోసం వెతకడం చేస్తుంటారు. దేశంలో ముందస్తు రుణ చెల్లింపులు పెరుగుతుండడం దీన్నే సూచిస్తోంది. 1వ తారీఖు వస్తుందంటే మనసులో ఆందోళన పెరగడం... 'ఈఎంఐ' కట్టడంలో ఉన్న నొప్పి... వారితో అలా చేయిస్తుంటాయి. కానీ, అన్ని రుణాలనూ ఇలా ముందుగా తీర్చేయడం ఆర్థికంగా తెలివైన పనేమీ కాదు. రుణాల్లో మనల్ని పిండేసే వాటితో పాటు కొన్ని మనకు లాభాన్నిచ్చేవి కూడా కొన్ని ఉంటాయి. ఆర్థికంగా గుల్ల చేసే రుణాలను వదిలించుకోవడం, చౌక రుణాలతో నాలుగు రాళ్లు వెనుకేసుకోవడం ఎలాగో చూద్దాం...

రుణాన్ని ముందుగా తీర్చేయడం ఎందుకు?

- రుణ భారం నుంచి బయటపడాలన్న ప్రయత్నం వెనుక ఎన్నో కారణాలుంటాయి.
- అత్యవసరమో లేక నచ్చిన వస్తువును సొంతం చేసుకోవాలన్న బలహీనత వల్లో రుణం తీసుకుని ఉండొచ్చు. నెలవారీ రుణ చెల్లింపులు మొదలయ్యాక భారంగా అనిపించొచ్చు. ఆదాయం నుంచి ఈఎంఐలకు సర్దుబాటు చేయలేక, రుణాన్ని ముగించాలని భావించొచ్చు.
- పెట్టుబడులు గడువు తీరి చేతికి రావొచ్చు. లేదా పనిచేస్తున్న కంపెనీ నుంచి బోనస్ బ్యాంక్‌లో జమ కావొచ్చు. వీటితో రుణం భారం తగ్గించుకుందామని అనిపించొచ్చు.
- నెలవారీ ఆదాయంలో చాలా వరకు రుణ చెల్లింపులకే ఖర్చు చేసేస్తుంటే.. ఇక ఇతర ఖర్చులకు చాలని పరిస్థితులతో ఇంట్లో ఒత్తిళ్లు తట్టుకోలేక.. రుణాన్ని క్లోజ్ చేసే ప్రయత్నాలు మొదలు పెడుతుంటారు.

రుణంతో కలసి సాగడమే..

కొన్ని రుణాలను ముందుగా చెల్లించడం కంటే, వాటిని కొనసాగించుకోవడం ద్వారా రుణ గ్రహీత అదనపు ప్రయోజనం పొందొచ్చు. అది ఎప్పుడంటే..

- రుణంపై వడ్డీ రేటు 9–10 శాతం మించకుండా ఉండాలి. సాధారణంగా గృహ రుణం, వాహన రుణం, విద్యా రుణాలు ఇంత తక్కువ రేటుకు వస్తుంటాయి. ప్రాపర్టీ తనఖాపైనా ఇంతే తక్కువ రేటుకు రుణాలు లభిస్తున్నాయి.
- రుణాన్ని తీర్చే బదులు, ఆ మొత్తాన్ని పెట్టుబడి పెడితే.. రుణ రేటు కంటే అధిక రాబడి వచ్చేట్టు ఉండాలి. సాధారణంగా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌పై రాబడులు 10–15 ఏళ్ల అంతకుమించిన దీర్ఘకాలంలో 12–20 శాతం మధ్య ఉన్నట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.
- అత్యవసరాల కోసం ఉద్దేశించిన నిధిని తీసుకెళ్లి రుణానికి కట్టేయడం వివేకం అనిపించుకోదు. ఉన్నట్టుండి ఉద్యోగం కోల్పోతేనో లేదా వైద్య అత్యవసరం ఏర్పడితేనో నిధుల కోసం మళ్లీ అప్పు చేయాల్సి వస్తుంది. కనుక అత్యవసర నిధిని రుణాల కోసం ఉపయోగించొద్దు.
- నెలవారీ రుణ చెల్లింపులు ఆదాయంలో 30% లోపే ఉన్నప్పుడు దాన్ని ముందుగా తీర్చడం కంటే.. మిగులు ఆదాయాన్ని పెట్టుబడులకు మళ్లించుకునే మార్గాలను చూడొచ్చు.
- పన్ను ఆదా ప్రయోజనాలున్న రుణాలను వదిలించుకోవడం కంటే కొనసాగించడం ద్వారా ప్రయోజనం పొందొచ్చు. ఉదాహరణకు గృహ రుణం. పాత పన్ను విధానంలో సెక్షన్ 80సీ కింద ఇంటి రుణం కోసం చేసే చెల్లింపుల్లో అసలు రూ.1.50 లక్షల వరకు, సెక్షన్ 24 కింద వడ్డీ రూ.2 లక్షలపైనా పన్ను మినహాయింపు పొందొచ్చు. పన్ను ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని చూస్తే ఇంటి రుణంపై 8.3% వడ్డీ రేటు చెల్లిస్తున్నప్పటికీ.. నికరంగా పడే భారం 6.5–7% మించదు. పైగా ముందస్తు చెల్లింపులను ఈక్విటీ, బంగారంలోకి పెట్టుబడిగా మళ్లించి మెరుగైన రాబడులూ సొంతం చేసుకోవచ్చు.

ఇలాంటపుడు తీర్చేయటమే బెటర్...

- నెలవారీ సంపాదనలో ఈఎంఐలు 45 శాతం మించినట్టయితే, ఆయా రుణాలను త్వరగా చెల్లించే మార్గాలను చూడొచ్చు.
- పదవీ విరమణకు చేరువవుతుంటే (మరికొన్నేళ్లే ఉంటే)... అప్పుడు వీలైనంత త్వరగా ఆ రుణాల నుంచి బయటకు రావాలి.
- రుణాల్లో అధిక వడ్డీ రేటుతో ఉన్న వాటిని త్వరగా వదిలించుకోవాలి. ఉదాహరణకు క్రెడిట్ కార్డులపై 36– 44 శాతం వరకు వడ్డీ పడుతుంది. ఆ తర్వాత వ్యక్తిగత రుణాలపైనా 15 శాతం వరకు వడ్డీ ఉంటుంది. ఇలాంటి వాటిని ముందుగా చెల్లించడం వల్ల లాభమే కానీ, నష్టం ఉండదు.
- కొన్ని వాహన రుణాలపై వడ్డీ రేటు 12 శాతం వరకు ఉంటుంది. ఇలాంటివీ ముందుగా తీర్చేయొచ్చు.
- గృహ, విద్యా రుణం తప్ప మిగిలిన రుణాలపై ఎలాంటి పన్ను ప్రయోజనాల్లేవు. కనుక అధిక రేటుతో ఉంటే త్వరగా బయటకు వచ్చేయడం లాభమే.
- కొందరు ఈక్విటీ పెట్టుబడులపై మెరుగైన రాబడి వచ్చినప్పటికీ.. పెట్టుబడి కంటే రుణాన్ని ముగించేందుకే మొగ్గు చూపుతుంటారు. అధిక రాబడి కోసం పెట్టుబడులపై రిస్క్ తీసుకోవడం వారికి నచ్చదు. పైగా రుణాన్ని ఎక్కువ కాలం పాటు కొనసాగించేందుకు ఇష్టంలేని వారికి సైతం రుణభారం దింపుకోవడమే మెరుగైన మార్గం అవుతుంది.
- ఏది ఏమైనా మెరుగైన రాబడులు ఇస్తున్న పెట్టుబడులను ముందస్తు రుణ ముగింపునకు వినియోగించడం వివేకం అనిపించుకోదు.

ఆదా మామూలుగా లేదుగా..!

- రూ.20 లక్షల గృహ రుణాన్ని 15 ఏళ్ల టర్మ్‌తో తీసుకున్నారు. వడ్డీ రేటు 8.3%.
- ఇందులో రూ.5 లక్షలను ముందుగా చెల్లించినట్టయితే 15 ఏళ్ల కాలంలో మొత్తం మీద రూ.3.2 లక్షలు వడ్డీ రూపంలో ఆదా అవుతుంది.
- రూ.5 లక్షలను ముందస్తు రుణం చెల్లింపులకు వినియోగించకుండా, 12 శాతం రాబడినిచ్చే ఈక్విటీ మ్యూచువల్ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేస్తే ఏమవుతుంది?
- 15 ఏళ్ల కాలంలో రూ.27.36 లక్షలు సమకూరుతుంది.
- ముందస్తు రుణ చెల్లింపులకు బదులు.. ఇన్వెస్ట్ చేయడం వల్ల రూ.24 లక్షలు సమకూర్చుకోవచ్చని ఈ ఉదాహరణ తెలియజేస్తోంది.

- పెట్టుబడులపై రాబడి, రుణం రేటు కంటే అధికంగా ఉంటే అలాంటప్పుడు ముందస్తు చెల్లింపులతో వచ్చే ప్రయోజనం ఏమీ ఉండదు.

వీటిని గమనించాలి..

అధిక రేటుతో తీసుకున్న రుణాలను ముందుగా తీర్చేయడం లాభమే. కానీ, గడువు కంటే ముందుగానే వాటిని ముగించేందుకు బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలు ఉచితంగా అనుమతించకపోవచ్చు. ఫోర్‌క్లోజర్ చార్జీలంటూ చాలా సంస్థలు రుణ గ్రహీతల నుంచి వసూలు చేస్తున్నాయి. రుణాన్ని గడువులోపు తీర్చేస్తుంటే.. అప్పటికి మిగిలిన బకాయిపై 2–5 శాతం వరకు ఈ రూపంలో చార్జీలు చెల్లించాల్సి వస్తుంది. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ తదితర కొన్ని బ్యాంక్‌లు అయితే వ్యక్తిగత రుణాలను ముందుగా తీర్చేస్తుంటే ఎలాంటి చార్జీలు విధించడం లేదు. కనుక ఇలాంటి చార్జీల్లేని చోటే రుణాలు తీసుకోవడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. దీనివల్ల తర్వాతి కాలంలో వీలైనంత ముందుగానే గుడ్‌బై చెప్పేయొచ్చు.

శాంటా క్లాజ్ ర్యాలీకి చాన్స్!

- ఈ వారం ట్రేడింగ్ 4 రోజులే
- 25న క్రిస్మస్ సందర్భంగా సెలవు
- మౌలిక రంగ గణాంకాలపై దృష్టి
- యూఎస్ క్యూ3 జీడీపీకి ప్రాధాన్యం

సుమారు 3 వారాలుగా దేశీ స్టాక్ మార్కెట్లు మద్దతు స్థాయిలనుంచి రికవర్ అవుతూ వస్తున్నాయి. తొలుత అమ్మకాలు.. తదుపరి కొనుగోళ్లతో నిఫ్టీ 26,000, సెన్సెక్స్ 85,000 పాయింట్లకు అటూఇటుగా కదులుతున్నాయి. అయితే ఈ వారం మార్కెట్లు మరోసారి సైడ్‌వేస్‌లో కదలనున్నాయా లేక శాంటా ర్యాలీకి దారి ఏర్పడుతుందా చూడవలసి ఉంది!

- సాక్షి, బిజినెస్ డెస్క్

క్రిస్మస్ పండుగ సందర్భంగా గురువారం (25న) మార్కెట్లు పనిచేయవు. దీంతో ఈ వారం ట్రేడింగ్ నాలుగు రోజులకే పరిమితంకానుంది. మరోపక్క యూఎస్‌సహా.. పలు యూరోపియన్ మార్కెట్లకు కొత్త ఏడాది సెలవులు సైతం జత కలవనుండటంతో దేశీయంగానూ ట్రేడింగ్ పరిమాణం నీరసించవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవల ఆటు పోట్ల మధ్య మార్కెట్లు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నరీతిలో కదులుతున్నాయి. దీంతో ఈ వారం కూడా హెచ్చుతగ్గుల మధ్య మార్కెట్లు అక్కడక్కడే అన్నచందాన ట్రేడ్‌కావచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే మరోపక్క ఇదే సమయంలో ఈ వారం శాంట క్లాజ్ ర్యాలీకి బీజం పడవచ్చని మరికొంతమంది అభిప్రాయపడుతున్నారు. చూద్దాం ఏం జరుగుతుందో?

పరిశీలించదగ్గ అంశాలు

- దేశీయంగా నేడు(22న) నవంబర్ నెలకు మౌలిక రంగ పురోగతి వివరాలు వెల్లడికానున్నాయి. 2025 అక్టోబర్‌లో దాదాపు యథాతథంగా 3.3 శాతం వృద్ధి నమోదైంది. 14 నెలల తదుపరి ఎలాంటి పురోగతి నమోదుకాకపోవడం గమనార్హం! యూఎస్ టారిఫ్‌లు ప్రభావం చూపినట్లు నిపుణులు పేర్కొన్నారు.
- డాలరుతో మారకంలో దేశీ కరెన్సీ చరిత్రాత్మక కనిష్టం 91 స్థాయి నుంచి భారీ రికవరీ సాధించింది. ఇంటర్‌బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్లో రూపాయి మారకపు విలువ వారాంతాన 89.67 వద్ద స్థిరపడింది.
- దేశీ మార్కెట్లలో పటిష్ట లిక్విడిటీ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఓవైపు పలు ఐపీవోలతో ప్రైమరీ మార్కెట్లు కళకళలాడుతుంటే.. మరోపక్క సెకండరీ మార్కెట్లలో రిటైలర్లతోకలసి దేశీ ఫండ్స్ పెట్టుబడులు భారీగా నమోదవుతున్నాయి. దీంతో కొద్ది నెలలుగా విదేశీ ఇన్వెస్టర్లు దేశీ స్టాక్స్‌లో విక్రయాలకే అధిక ప్రాధాన్యమిస్తున్నప్పటికీ మార్కెట్లు నిలదొక్కుకుంటున్నట్లు విశ్లేషకులు వివరించారు.



సాంకేతిక అంచనాలు ఇలా

గత వారం అంతక్రితం వారంలాగే మార్కెట్లు రెండో సపోర్ట్ లెవల్స్‌వద్ద నుంచి రికవరీ సాధించాయి. సాంకేతిక నిపుణుల విశ్లేషణ ప్రకారం ఈ వారం శాంట ర్యాలీకి తెర తీయవచ్చని అంచనా. నిఫ్టీ 26,060కు ఎగువన నిలదొక్కుకుంటే 26,450 వరకూ బలపడవచ్చు. 25,700 స్థాయిలో పటిష్ట మద్దతు లభిస్తోంది. బలహీనపడి 25,600కు చేరితే మరింత నీరసించవచ్చు.

విదేశీ ఎఫెక్ట్

- ఈ వారం(23న) యూఎస్ మూడో త్రైమాసిక(జులై–సెప్టెంబర్) జీడీపీ వృద్ధిపై ద్వితీయ అంచనాలు వెలువడనున్నాయి. క్యూ2(ఏప్రిల్–జూన్)లో యూఎస్ జీడీపీ వార్షికంగా 3.8%పుంజుకుంది. 3.3% అంచనాలను అధిగమించింది.
- ఇదే రోజు యూఎస్ ప్రయివేట్ రంగ ఉద్యోగ గణాంకాలు వెలువడనున్నాయి. 24న నిరుద్యోగ గణాంకాలు సైతం విడుదలకానున్నాయి.
- ద్రవ్యోల్బణం, ఉపాధి గణాంకాల ప్రభావంతో యూఎస్ ఫెడ్ మరోసారి వడ్డీ రేట్ల కోత అమలుకు మొగ్గు చూపవచ్చని అంచనాలు పెరిగాయి.

స్టాక్స్ వ్యూ

మిండా కార్పొరేషన్ | బ్రోకరేజ్: యాక్సిస్ సెక్యూరిటీస్ | కొనొచ్చు

ప్రస్తుత ధర: రూ. 595 **టార్గెట్: రూ. 690**

ఎందుకంటే: ఆటోవిడిభాగాల తయారీ దేశీ దిగ్గజాలలో ఒకటైన మిండా కార్పొరేషన్ విభిన్న ప్రొడక్టుల పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది. ఈ జాబితాలో ఎలక్ట్రానిక్, మెకానికల్ సెక్యూరిటీ సిస్టమ్స్, డై క్యాస్టింగ్, కీ సొల్యూషన్స్, టెలిమాటిక్స్, ఐటీఎస్, ఐవోటీ, వైరింగ్ ప్రొడక్టులు, ఎస్ఆర్‌సీలు, ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్స్, సెన్సార్స్, ఇంటీరియర్ ప్లాస్టిక్స్ తదితరాలున్నాయి. కంపెనీ చైర్మన్ అశోక్ మిండా అభిప్రాయం ప్రకారం మిండా కార్పొరేషన్ పూర్తిస్థాయిలో సిస్టమ్ సొల్యూషన్స్ కంపెనీగా అవతరిస్తోంది. ఎలక్ట్రిఫికేషన్, ప్రీమియమైజేషన్‌సహా.. ఎగుమతులపై పెడుతున్న ప్రత్యేక దృష్టి ఇందుకు దోహదపడనుంది. 2029–30 ఆర్థిక సంవత్సరానికల్లా మూడున్నర రెట్లు వృద్ధితో రూ. 17,500 కోట్ల ఆదాయం సాధించాలన్న విజన్‌కు కట్టుబడి ఉన్నట్లు అశోక్ పేర్కొంటున్నారు. కంపెనీకి కీలకమైన కార్యకలాపాలలో రుణభారాన్ని తగ్గించుకోవడంతోపాటు.. ప్రస్తుత ప్రయాణ అవసరాలకు అనుగుణమైన(సస్టెయినబుల్ మొబిలిటీ) మార్పుల ద్వారా లక్ష్యాన్ని అందుకునే ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ బాటలో గ్రూప్ సీటీవో డి.సురేష్ సైతం మెకట్రానిక్స్ నుంచి ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్‌కు బదిలీకావడం ద్వారా రీసెర్చ్, అభివృద్ధి(ఆర్అండ్‌డీ)కి ఇస్తున్న ప్రాధాన్యతలను నొక్కి చెప్పారు. అంతేకాకుండా అడాస్(ఏడీఏఎస్)లో పెట్టుబడులు, సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్‌వేర్ ఆధారిత వాహనాలు(ఎస్‌డీవీలు), ఈవీ ఎలక్ట్రానిక్స్‌పైనా దృష్టి పెట్టింది. ఆర్అండ్‌డీపై 4 శాతం పెట్టుబడులు వెచ్చిస్తోంది. 310కుపైగా పేటెంట్లతోపాటు.. ఆధునికతరం ప్రొడక్టులను విడుదల చేస్తోంది. వేగవంత వృద్ధిసహా.. పటిష్ట బ్యాలన్స్‌షీట్‌ను కలిగి ఉండటం సానుకూల అంశం. పటిష్ట ఆర్డర్‌బుక్‌కుతోడు పలు కొత్త ఆర్డర్లు పొందడంలో సాఫల్యం కంపెనీకి బలిమినిస్తున్నాయి.

సిర్కా పెయింట్స్ | బ్రోకరేజ్: చాయిస్ ఇంటర్నేషనల్ | కొనొచ్చు

ప్రస్తుత ధర: రూ. 480 **టార్గెట్: రూ. 625**

ఎందుకంటే: దేశీయంగా ప్రీమియం ఉడ్ కోటింగ్ మార్కెట్లో కనిపిస్తున్న దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలను సిర్కా పెయింట్స్ అందిపుచ్చుకునే అవకాశముంది. ఇందుకు ప్రధానంగా యూరోపియన్ ఉడ్ కోటింగ్ దిగ్గజం సిర్కా ఎస్‌పీఏతో ప్రత్యేక సహకార ఒప్పందం ఇందుకు తోడ్పాటునివ్వనుంది. గతేడాది(2024–25)కల్లా దేశీ ప్రీమియం ఉడ్ మార్కెట్ విలువ రూ. 10,000 కోట్లుగా నమోదైంది. రానున్న 5–10 ఏళ్లలో వార్షిక ప్రాతిపదికన 10 శాతం వృద్ధి సాధించగలదని అంచనా. ఉడ్ కోటింగ్స్‌పట్ల వ్యవస్థాగత మార్పునకు వీలున్నట్లు భావిస్తున్నాం. అంటే ఫార్మల్‌డీహైడ్ ఆధారిత మెలామైన్(గతేడాది రూ. 3,000–3,500 కోట్ల మార్కెట్) నుంచి అత్యంత రక్షణాత్మకమైన పీయూ ఆధారిత ప్రొడక్టులకు మార్కెట్ ప్రయాణించనున్నట్లు విశ్వసిస్తున్నాం. అంతేకాకుండా ఫర్నీచర్ పరిశ్రమలో ఎండీఎఫ్ వినియోగం విస్తరిస్తుండటం కూడా ఇందుకు సహకరించనుంది. ఇంజినీర్డ్ మెటీరియల్స్‌తో అతుక్కోవడంలో మెలామైన్‌కు ఎదురవుతున్న సవాళ్లు సైతం దీనికి కారణంకానున్నాయి. ఒకప్పుడు ఆర్కిటెక్ట్ సలహాతో మాత్రమే వినియోగించే పీయూ ప్రొడక్టులు ప్రస్తుతం రిటైల్ ప్రొడక్టుల ప్రధాన స్రవంతిలోకి చేరాయి. సానుకూలంగా మారుతున్న పరిస్థితులలో పీయూ ఆధారిత ప్రొడక్టుల విభాగం 25 శాతం వేగవంత వృద్ధిని సాధించనున్నట్లు భావిస్తున్నాం. వెరసి అత్యంత నాణ్యతగల పీయూ ఆధారిత ఉడ్ కోటింగ్స్ రూపొందిస్తున్న సిర్కా దీంతో అత్యధిక లబ్ధిని పొందే వీలుంది. ఇటీవల వ్యూహాత్మకంగా చేజిక్కించుకున్న వెల్‌కమ్, వెంబ్లే బ్రాండ్లతో ప్రొడక్టుల పోర్ట్‌ఫోలియో మరింత విస్తరించడంతోపాటు.. అధిక కస్టమర్లకు సైతం చేరువవుతోంది. ఈ నేపథ్యంలో రూ. 625 టార్గెట్ ధరను నిర్ణయించాం. రూ. 800 ధరను ఫెయిర్ వేల్యూగా పరిగణించవచ్చు.

గమనిక: ఈ కాలమ్‌లో షేర్లపై ఇచ్చిన సలహాలు వివిధ బ్రోకరేజ్ సంస్థలు వ్యక్తం చేసిన అభిప్రాయాలు మాత్రమే

పాఠకుల ప్రశ్నలు.. నిపుణుల సమాధానాలు

మీ సందేహాలకు నిపుణుల ద్వారా సమాధానాలు కావాలంటే business@sakshi.comకు మెయిల్ చేయండి.

రియల్టీ..

ఇల్లు కొనుక్కోవటం మంచిదా లేక అద్దెకు తీసుకోవటమా?

ఇల్లు కొనుక్కోవటం అనేది ఒక స్థిరత్వాన్నిస్తుంది. దీర్ఘకాలంలో ఒక ఆస్తి ఏర్పడుతుంది పైపెచ్చు దాని విలువ పెరుగుతూ ఉంటుంది. కాకపోతే మీరు ఉద్యోగ రీత్యా వివిధ ప్రాంతాలు మారుతూ ఉండాల్సి వచ్చినపుడు మాత్రం కొనుక్కోవటం కన్నా అద్దెకు ఉండటమే సరైన నిర్ణయం. ఒకవేళ మీరు చెల్లిస్తున్న అద్దెకు మీ ఈఎంఐ గనక మూడు రెట్లు అంతకు మించి ఉంటే... అప్పుడు కూడా అద్దెకు ఉండటమే మంచి నిర్ణయమనిపిస్తుంది.

బ్యాంకింగ్..

సీనియర్ సిటిజన్లకు డిజిటల్ బ్యాంకింగ్ సురక్షితమేనా?

కచ్చితంగా సురక్షితమే. కాకపోతే కొన్ని నిబంధనలను వారు కచ్చితంగా పాటించాలి. ఒకటి 'పిన్' రక్షణ తప్పనిసరిగా ఉండాలి. రెండోది ఎవ్వరికీ ఓటీపీ చెప్పకూడదనే నిబంధనను తప్పనిసరిగా పాటించాలి. ఇక బ్యాంకు యాప్‌లలో కలెక్ట్ రిక్వెస్ట్‌లను డిసేబుల్ చేసుకుంటే మంచిది. ఎందుకంటే వాటి ద్వారానే చాలా ఫ్రాడ్‌లు జరుగుతున్నాయి. పైపెచ్చు ఎస్ఎంఎస్ అలెర్ట్‌లను ఎప్పకటిప్పుడు ఫాలో అవుతూ ఉండాలి. ఎందుకంటే ఎలాంటి ఫ్రాడ్ జరిగినా ఎస్ఎంఎస్ వల్ల వెంటనే తెలుస్తుంది కనక.

బంగారం

పాత బంగారాన్ని మార్చుకోవచ్చంటూ ప్రకటనలిస్తున్నారు. ఇలా చేస్తే లాభమేనా?

మీ జ్యూయలరీ బోర్‌కొట్టి మార్చుకోవాలనిపిస్తే పాత బంగారాన్ని మార్చుకోవటమనేది లాభమేమీ కాదు. షాపుల వాళ్లు సాధారణంగా 5–10 శాతాన్ని వేస్టేజ్‌గా తగ్గిస్తారు. తరుగు తీసేస్తారు. పైపెచ్చు కొత్తవాటికి మేకింగ్ ఛార్జీలు కూడా ఉంటాయి. దీని వల్ల మన బంగారం విలువ తగ్గిపోయినట్లే కదా!. ఇక కొత్తగా మీరు బంగారాన్ని కొనాలంటే రేట్లు చాలా పారదర్శకంగా ఉంటాయి. ఆ రోజుకు ఉన్న ధరల ప్రకారం విక్రయిస్తారు. ఎన్ని డిస్కౌంట్లున్నా పాత బంగారం మార్చుకోవటం లాభమేమీ కాదు.

స్టాక్ మార్కెట్...

స్టాక్ మార్కెట్లో దీర్ఘకాలిక ఇన్వెస్ట్‌మెంట్లు లాభాన్నిస్తాయంటారు కదా? అంటే ఎంతకాలం?

సాధారణంగా దీర్ఘకాలమంటే కనీసం ఐదేళ్లు. గరిష్ఠంగా ఎంతకాలమైనా ఉండొచ్చు. కాకపోతే ప్రస్తుత స్టాక్ మార్కెట్ ఒడిదుడుకుల్లో ఈ సూత్రం కొన్ని పరిమితులకు లోబడే పనిచేస్తోంది. మీరు ఇన్వెస్ట్ చేసిన స్టాక్స్ బ్లూచిప్స్ అయి ఉంటే చాలావరకూ ఓకే. అలా కాకుండా అత్యధికంగా రిస్కుండే ఏ చిన్న కంపెనీల స్టాక్స్‌లోనో ఇన్వెస్ట్ చేస్తే ఐదేళ్లు తిరిగేసరికి అవి కనిపించకుండా పోవచ్చు. కాబట్టి స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేస్తే ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలి. మ్యూచ్‌వల్ ఫండ్స్ అయితే దీర్ఘకాలానికి ఓకే.

మ్యూచువల్ ఫండ్స్...

నేను మ్యూచువల్ ఫండ్స్‌లో 'సిప్' చేస్తున్నాను. ఎప్పుడైనా విత్‌డ్రా చేసుకోవచ్చా?

మీరు ఎలాంటి మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నారో చెప్పలేదు. మామూలు మ్యూచ్‌వల్ ఫండ్స్ అయితే మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ ఈఎల్ఎస్ఎస్ (ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్స్) అయితే మాత్రం వాటికి లాకిన్ పీరియడ్ ఉంటుంది. ఎందుకంటే వాటి వల్ల పన్ను ప్రయోజనాలు పొందుతారు కాబట్టి. అందుకని లాకిన్ పీరియడ్ ముగిశాకే మీరు విత్‌డ్రా చెయ్యగలరు.

ఇన్సూరెన్స్

హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ఉన్న వారికి ఏ ఆసుపత్రిలోనైనా క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ లభిస్తుందా?

లేదు. ఇన్సూరెన్స్ కంపెనీతో జట్టుకట్టిన నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో మాత్రమే క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ దొరుకుతుంది. ఆ ఆసుపత్రులు ఏంటనేది ఇన్సూరెన్స్ కంపెనీ వెబ్‌సైట్లో ఉంటుంది. మీ మెయిల్ డాక్యుమెంట్స్‌లోనూ ఉంటుంది. అలాగని నెట్‌వర్క్‌లో లేని ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాల్సి వస్తే వెనక్కేమీ పంపేయరు. మీరు బిల్లు చెల్లించాక వాటిని ఇన్సూరెన్స్ కంపెనీకి పంపితే రీఇంబర్స్‌మెంట్ లభిస్తుంది. అంటే కొన్ని పరిమితులతో మీ డబ్బులు మీకు తిరిగి చెల్లించేస్తారు.



కష్టపడకుండా డబ్బు కావాలంటే,
మీ మెదడును కష్టపడేలా చేయండి.
- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, జర్మన్ శాస్త్రవేత్త

జస్ట్ 99.. కానీ కాస్ట్‌లీ

చిల్లు చిన్నదే కదా అని వదిలేస్తే జేబుకు ప్రమాదం

ఓ 20 ఏళ్ల కిందటి మాట. అప్పట్లో పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు ఒకటి రెండు రూపాయలు పెరిగితే చాలు. దేశమంతా భగ్గుమనేది. ప్రతిపక్షాలు బంద్‌లకు పిలుపునిచ్చేవి. ధర్నాలు, రాస్తారోకోలు మామూలే. చివరికి ప్రభుత్వం దిగివచ్చి పెంచినదాంట్లో కొంత తగ్గించేది. దాంతో పరిస్థితి సర్దుమణిగేది. కానీ 2017 జులైలో కేంద్ర ప్రభుత్వం రోజువారీ ధరలు మారే విధానాన్ని అమల్లోకి తెచ్చింది. అంటే అంతర్జాతీయ ధరలకనుగుణంగా ఏ రోజుకారోజు ధరలను సవరించటమన్న మాట. కేంద్రం ఈ విధానాన్ని అమల్లోకి తెచ్చేనాటికి పెట్రోలు ధర లీటరుకు రూ.65. నాటి నుంచీ ధరలు రోజూ పైసా నుంచి 5 పైసల వరకు పెరగటం మొదలయ్యాయి. అప్పడప్పడూ తగ్గినట్లు కనిపించినా... అది తాత్కాలికమే. మెల్లగా ఎనిమిదేళ్లు తిరిగే సరికి ప్రస్తుతం లీటరు ధర ఏకంగా రూ.105కు చేరింది. విచిత్రమేంటంటే ఇంతలా పెరిగినా బంద్‌లు, ధర్నాలు, రాస్తారోకోలు జరగలేదు. జనం కనీసం ఆగ్రహాన్ని కూడా వ్యక్తంచేయటం లేదు. ఎందుకంటే ఈ పెరుగుదల అనేది వారికి నొప్పి తెలియకుండా జరిగింది. ఇదంతా ఎందుకంటే... నెలవారీ సబ్‌స్క్రిప్షన్లు కూడా ఇలా నొప్పి తెలియకుండా మన జేబుకు చిల్లు పెట్టేవే. కాస్త అప్రమత్తంగా వ్యవహరిస్తే... వీటిద్వారా వృథా కాకుండా బాగానే ఆదా చేసుకోవచ్చు. అదెలాగో చూద్దాం...

- అనవసర సబ్‌స్క్రిప్షన్లతో ఫ్యామిలీ బడ్జెట్‌కు చిల్లు
- ఓటీటీలు, మ్యూజిక్, న్యూస్, ఫిట్నెస్, ఎడ్‌టెక్ యాప్స్ వల
- తెలియకుండానే ప్రతి నెలా రూ.3.000 వరకు ఖర్చు
- కుటుంబం మొత్తం షేర్ చేసుకుంటే కొంత తగ్గించొచ్చు
- అక్కర్లేని సబ్‌స్క్రిప్షన్లను రద్దు చేసుకోవటం తప్పనిసరి
- కుటుంబం ఎప్పటికప్పుడు సమీక్షించుకోవటం బెటర్

ఏడాదికి 30వేల నుంచి లక్ష వరకూ

డిజిటలైజేషన్ పెరిగాక సబ్‌స్క్రిప్షన్ల యుగం మొదలైంది. ఇపుడవి నగరవాసుల జీవితాల్లో భాగమైపోయాయి. ఓటీటీలు, మ్యూజిక్, క్లౌడ్ స్టోరేజీ, లెర్నింగ్ యాప్‌లు, ఏఐ యాప్‌లు... ఇలా ఒకటే మిటి!. రకరకాల యాప్‌లు. వాటిలో నిజంగా ఏది అవసరం, ఏది అనవసరం అనేది కాస్త ఆగి, ఆలోచించకుండా, ఎడా పెడా సబ్‌స్క్రయిబ్ చేసేసే ధోరణి పెరుగుతోంది. పైపెచ్చు ఎదిగిన పిల్లలున్న ఇంట్లో అయితే ఒకరికి తెలియకుండా మరొకరు ఒకే యాప్‌ను సబ్‌స్క్రయిబ్ చేస్తున్న సందర్భాలు అనేకం. తాజా సర్వేల ప్రకారం ఓ సగటు మధ్య తరగతి కుటుంబానికి యావరేజ్‌గా 5–12 సబ్‌స్క్రిప్షన్లు ఉంటున్నాయి. యాప్‌ని బట్టి ప్రతి నెలా సబ్‌స్క్రిప్షన్ ఖర్చు అత్యంత తక్కువగా తొంభై తొమ్మిది రూపాయలేగా అనే ధోరణితో లైట్‌గా తీసుకుంటున్నప్పటికీ, మొత్తం సబ్‌స్క్రిప్షన్లన్నీ కలిపితే ఈ ఖర్చు ఏడాదికి 30–40 వేలు దాటిపోతోంది. ఇక పిల్లలు కూడా సబ్‌స్క్రయిబ్ చేస్తున్న కుటుంబాల్లో ఈ ఖర్చు లక్షకు దగ్గర్లోనే ఉంటోంది. అందుకోసమే వీటిని నియంత్రించుకోవటంపై దృష్టి పెట్టడం తప్పనిసరి అవుతోంది.

ఒకటీ రెండూ కాదు...

ఓటీటీల్లో నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్‌లతో మొదలు పెడితే హాట్‌స్టార్, జీ5, సన్ టీవీ, ఎయిర్‌టెల్ ప్లే, ఆహా, ఎంఎక్స్ ప్లేయర్ సహా పదులకొద్దీ ఉన్నాయి. వీటిలో 99 శాతానికి సబ్‌స్క్రిప్షన్ తప్పనిసరి. కొన్నింటికి సబ్‌స్క్రిప్షన్ తీసుకున్నా కూడా... యాడ్‌లు లేకుండా చూడాలంటే మరింత ఎక్కువ పెట్టి సూపర్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాలి. ఇక మ్యూజిక్ కోసం స్పాటిఫై, గానా వంటివి... క్లౌడ్ స్టోరేజీ కోసం గూగుల్ వన్, ఐక్లౌడ్ వంటివి... సోషల్ మీడియా, ఏఐ కోసం ట్విటర్, చాట్ జీపీటీ, గ్రోక్ వంటివి... ఇవన్నీ కాకుండా రకరకాల లెర్నింగ్ యాప్‌లు, ఫిట్నెస్ యాప్‌లు, యాంటీ–వైరస్‌లు, ఈ–కామర్స్ మెంబర్‌షిప్‌లు చాలా ఉన్నాయి. వీటిలో చాలావరకూ సబ్‌స్క్రిప్షన్లు రూ. 99, రూ. 149, రూ. 299..రూ.499 ఇలా ఉంటున్నాయి. విడివిడిగా యాప్‌లకు సబ్‌స్క్రయిబ్ చేస్తాం కనక అదేం పెద్ద మొత్తం కాదనిపిస్తుంది. కానీ ఇదో ఉచ్చులాంటిదని గ్రహించం. చాలా మటుకు సబ్‌స్క్రిప్షన్లను కావల్సినప్పుడు క్యాన్సిల్ కూడా చేసుకోవచ్చు కదా అని ముందుగా తీసుకుంటాం. ప్రతి నెలా గుర్తుంచుకుని మరీ కట్టే బాదరబందీ ఎందుకు, ఆటోమేటిక్‌గా రెన్యూ చేసుకునే ఆప్షన్‌ని ఎంచుకోండి అని యాప్ సూచించగానే ఓకే కొట్టేస్తాం. ఆటో రెన్యువల్ మోడల్ పెట్టేస్తాం. కానీ ఆ తర్వాత ఆ విషయాన్నే మర్చిపోతాం. నెల తిరగ్గానే కొద్ది కొద్ది మొత్తం కట్ అయిపోతుంటుంది. ముందుగా మెసేజ్‌లు వస్తాయి గానీ... వంద, రెండొందలే కదా అని పెద్దగా పట్టించుకోం. కానీ అన్ని యాప్‌లూ కలిస్తే ఎంతవుతోంది? నెలకు మొత్తంగా ఎంత కడుతున్నాం? ఏడాదికి ఎంతవుతోంది? అనేది ఆలోచించం. అలా... వేల రూపాయల్ని చెల్లిస్తూనే ఉంటాం.

హైదరాబాద్‌లో ఓ కుటుంబపు నెలవారీ సబ్‌స్క్రిప్షన్లను ఉదాహరణగా తీసుకుంటే	
ఓటీటీ బండిల్:	రూ. 699
క్లౌడ్ స్టోరేజీ:	రూ. 150
మ్యూజిక్:	రూ. 149
ఎడ్యుకేషన్ యాప్:	రూ. 350
ఫిట్‌నెస్ యాప్:	రూ. 1,000
షాపింగ్‌కి మెంబర్‌షిప్:	రూ. 299
ఇవన్నీ కలిపితే దాదాపుగా	
ప్రతి నెలా:	రూ. 2,600
ఏడాదికి:	రూ. 31,200

ప్రధానంగా లీకేజీలు: ఓటీటీలు, క్లౌడ్ స్టోరేజ్, మ్యూజిక్, ఎడ్‌టెక్, ఫిట్‌నెస్ యాప్‌లు మొదలైనవి
ఏం చేయొచ్చు: ప్రతి నెలా సమీక్షించుకోవాలి. ఉపయోగించని వాటిని క్యాన్సిల్ చేయాలి. ఫ్యామిలీ ప్లాన్లను అంతా కలిసి షేర్ చేసుకోవాలి.

సైకాలజీ ఏమంటుందంటే..

దీని వెనుక సైకాలజీ పాయింట్లు కూడా ఉన్నాయి. ఈఎంఐలను, సబ్‌స్క్రిప్షన్లను మెదడు వేర్వేరు రకాలుగా ప్రాసెస్ చేసుకుంటుంది. ప్రతి నెలా ఈఎంఐ కింద కట్టాలంటే అదొక పెద్ద మొత్తంగా కనిపించి, భారంగా అనిపిస్తుంది. కానీ సబ్‌స్క్రిప్షన్ అంటే మరీ పెద్ద మొత్తం కాదు కదా.. ఫర్లేదులే అనే అభిప్రాయం ఉంటుంది. ఉదాహరణకు రూ.1 లక్ష టీవీకి ప్రతి నెలా ఈఎంఐ కట్టాలంటే, అబ్బో అంత కట్టాలా .. అని కాస్త భయం వేస్తుంది. కానీ ప్రతి నెలా ఓ సబ్‌స్క్రిప్షన్‌కి రూ. 199 కట్టాలంటే ఫర్లేదులే అనిపిస్తుంది. కానీ అలాంటివి రూ. 199 చొప్పున ఓ పన్నెండు సబ్‌స్క్రిప్షన్లు ఉన్నాయంటే! నెలకు దాదాపు రూ. 2,400 అవుతుంది. అదే ఏడాదికి చూస్తే సుమారు రూ. 30,000 అవుతుంది. అయినప్పటికీ ఇంత భారీ మొత్తాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, ఒక్కో సబ్‌స్క్రిప్షన్‌కి కట్టే మొత్తం తక్కువగా ఉండటం వల్ల, పెద్ద భారం కాదులే అని మెదడు లైట్‌గా తీసుకుంటుందట!.

దీన్నుంచి ఎలా బయటపడాలంటే

ఎంత పెద్ద పడవైనా, చిన్న రంధ్రం పడితే చాలు. నీరు మెల్లగా చేరి అంత పెద్ద పడవ కూడా మునిగిపోయే ముప్పుంటుంది. అలాగే చిన్న చిన్న మొత్తాలే కదా అని నిర్లక్ష్యం చేస్తే బడ్జెట్ అదుపు తప్పేసే అవకాశాలు ఉన్నాయి. దీన్ని నివారించేందుకు ఏం చేయాలంటే...

→ వన్–స్క్రీన్ విధానం: కుటుంబం ఉపయోగిస్తున్న ప్రతి సబ్‌స్క్రిప్షన్ వివరాలనూ పేపరు మీద రాయండి. ఒక్కొక్క దాని అవసరాన్ని బట్టి 'తప్పనిసరి', 'ఉపయోగకరం', 'వ్యర్థం' అనే రేటింగ్ ఇచ్చుకోండి.
→ మూడు నెలల పాటు... అంటే 90 రోజులుగా ఉపయోగించుకుండా నిరుపయోగంగా ఉన్న సర్వీసులను తక్షణం క్యాన్సిల్ చేయండి.
→ అవసరం అనుకుంటే వార్షిక ప్లాన్లకు మారండి. నెలవారీ ప్లాన్లతో పోలిస్తే యాన్యువల్ ప్లాన్లు సుమారు 15–40 శాతం వరకు చౌకగా ఉంటాయి.
→ ఫ్యామిలీ సబ్‌స్క్రిప్షన్లను షేర్ చేసుకోండి. నెట్‌ఫ్లిక్స్ / స్పాటిఫై / గూగుల్ వన్ ఫ్యామిలీ ప్లాన్లతో 50–80 శాతం వరకు ఆదా అవుతుంది.
→ కొందరు టెలికామ్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తమ సర్వీసులతో పాటు ఓటీటీలు కాంబోగా అందిస్తున్నారు. ఇలాంటివి చాలా తక్కువ ధరే ఉంటాయి. సర్వీసు గనక మంచిదైతే... కాంబోలో ఇస్తున్న ఓటీటీలతో మనకు ఆదా అవుతుందనుకుంటే తీసుకోవచ్చు.

చివరిగా చెప్పేదేమిటంటే.. సబ్‌స్క్రిప్షన్లనేవి పూర్తిగా చెడ్డవేమీ కావు. కాకపోతే వాటి సర్వీసులు, నాణ్యతకన్నా మన అవసరం ముఖ్యం. పెద్దగా అవసరం లేనపుడు ఎంత మంచి యాప్‌ను సబ్‌స్క్రయిబ్ చేస్తే మాత్రం ఏంటి లాభం? అందుకే వాడుకోలేకపోతే ఈ యాప్‌ల వల్ల ఏటా రూ. 20,000 నుంచి రూ. 40,000 వరకు చల్లగా వృధా అయిపోయే ప్రమాదముంది. మధ్య తరగతి వారికి ఈ మొత్తం ఒక నెల, లేదా ఏడాది సిప్‌కి (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్), ఓ రెండు, మూడు గ్రాముల బంగారానికి, ఓ దేశీ విహారయాత్ర ఖర్చులకు సరిసమానం. కాబట్టి జాగ్రత్తగా ఉపయోగించుకుంటే శ్రేయస్కరం.

క్రమశిక్షణే దీర్ఘకాల సంపద రహస్యం

అభిషేక్ తివారి



సీఈఓ, పీజీఐఎం ఇండియా అసెట్ మేనేజ్‌మెంట్

ఆర్థిక మార్కెట్లకు 2025 సంవత్సరం ఆశ్చర్యాలకు గురిచేసింది. సంవత్సరంలో ఎక్కువ భాగం ఈక్విటీ మార్కెట్లు స్థిరంగా ఉన్నప్పటికీ, ఇటీవల రికవరీ కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది రెండో అర్ధభాగంలో రెండు రకాల ఆస్తులు ప్రత్యేకంగా మెరిశాయి.

బంగారం, వెండి: బంగారం, క్యాలెండర్ ఇయర్ 2024లో 30% రాబడిని అందించింది. ఇది ఈక్విటీలను మించిన లాభం. మరోవైపు పరిశ్రమల వినియోగంతో డిమాండ్ పెంచుకున్న వెండి 25.3% లాభపడింది. దీంతో వీటిలో ఎక్కువ పెట్టుబడి పెట్టుంటే బాగుండేది అనుకునే ఇన్వెస్టర్ల సంఖ్య పెరిగింది. కానీ ఇలాంటి సమయంలోనే 'రాబడులు ఇప్పటికే పెరిగాక వాటిని వెంబడించడం' అనే ఉచ్చులో పెట్టుబడిదారులు చిక్కుకుంటారు.

సమూహాన్ని వెంబడించే మానసిక లక్షణం

బంగారంలో రాబడులు పెరిగే సమయంలో పెట్టుబడిదారుల ఆసక్తి కూడా ఒక్కసారిగా పెరుగుతుంది. అయితే ధరలు పడిపోతే అదే ఆసక్తి తగ్గిపోతుంది. ఈ ప్రతిస్పందనాత్మక ప్రవర్తనే, పెట్టుబడుల్లో క్రమశిక్షణ, స్థిరత్వం ఎంత కీలకమో గుర్తు చేస్తుంది.

మార్కెట్ టైమింగ్ కన్నా, దీర్ఘకాలిక దృష్టితో, విభిన్న ఆస్తుల్లో పెట్టుబడి పెట్టడం మెరుగైన ఫలితాలు ఇస్తుంది. మార్కెట్ గతంలో ఇచ్చినట్లుగా భవిష్యత్‌లో కూడా లాభాలను అందిస్తుందనే హామీ ఏమీ ఉండదు.

ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఒక సమర్థవంతమైన మార్గంఔట్‌సోర్స్‌డ్ అసెట్ అలొకేషన్. అంటే, మన డబ్బును ఏ ఆస్తిలో ఎంత పెట్టాలి (షేర్లు, బాండ్లు, గోల్డ్, క్యాష్ వంటివి) అనే నిర్ణయాన్ని ఒక ఫండ్ మేనేజర్‌కే అప్పగించడం.

క్లిష్ట పరిణామాల నేపథ్యంలో పెట్టుబడులు: ఎప్పటికప్పుడు మారుతూ అస్థిరంగా ఉన్న ప్రపంచ మార్కెట్లలో, ఇటీవల బాగా రాబడులు ఇచ్చిందనే కారణంతో ఒకేరకమైన ఆస్తి తరగతిపైనే పెట్టుబడి పెట్టడం ప్రమాదకరం కావచ్చు. విభిన్న ఆస్తి తరగతులు ఇప్పుడెలా ప్రవర్తిస్తున్నాయో చూద్దాం:

బంగారం-వెండి: సంప్రదాయంగా సురక్షిత పెట్టుబడి ఆస్తులుగా భావించే ఈ లోహాలు, ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు లేదా కరెన్సీ బలహీనపడినప్పుడు మెరుగ్గా లాభాలను అందిస్తాయి. పరిశ్రమలతో అనుసంధానమై ఉండడం వల్ల ఎక్కువ ఊగిసలాట ఉన్నా వెండిలో అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి.

ఈక్విటీలు: వృద్ధి అవకాశాలు ఎక్కువగా ఉండే ఆస్తి తరగతి. కానీ వడ్డీ రేట్లు, కంపెనీల లాభాల అంచనాలు, స్థూల ఆర్థిక మార్పులపై ఎక్కువగా ఆధారపడతాయి. ప్రాంతాలు, రంగాల మధ్య పనితీరులో పెద్దగా తేడాలు ఉంటాయి.

ఫిక్స్‌డ్ ఇన్‌కమ్: స్థిరత్వం ఎక్కువ, అంచనా వేయగల ఆదాయాన్ని అందిస్తాయి. వడ్డీ రేట్లు పెరిగితే బాండ్ ధరలపై ఒత్తిడి వచ్చినా, రిస్క్ నియంత్రణకు, మూలధన పరిరక్షణకు ఇవి కీలకం. ముఖ్యంగా సంరక్షణాత్మక పెట్టుబడిదారులకు, పదవీ విరమణకు దగ్గరలో ఉన్నవారికి ఇవి ఉపయోగం.

రియల్ అసెట్స్ ఇతర ప్రత్యామ్నాయాలు: రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కమోడిటీలు ద్రవ్యోల్బణానికి రక్షణనిచ్చే అవకాశముంది. ప్రైవేట్ ఈక్విటీ, హెడ్జ్ ఫండ్స్ వంటి ప్రత్యామ్నాయ పెట్టుబడులు అధిక రాబడులు ఇవ్వగలిగినా, ఎక్కువ రిస్క్, తక్కువ లిక్విడిటీ కలిగి ఉంటాయి.

వైవిధ్యీకరణ ఎందుకు కీలకం?: బుల్ మార్కెట్‌లో ఈక్విటీలు కావొచ్చు, మాంద్య సమయంలో బంగారం కావొచ్చు. అత్యుత్తమ పనితీరు కనబరిచే ఆస్తి వెంట పరుగులుతీయడం, ఇదిపెట్టుబడుల విషయంలో తప్పు టైమింగ్‌కు, అధిక ఊగిసలాటకు దారితీస్తుంది.

వైవిధ్యీకరణ అంటే, వివిధ పరిస్థితుల్లో భిన్నంగా ప్రవర్తించే ఆస్తుల మధ్య పెట్టుబడులను పంచడం. ఇది రిస్క్‌ను తగ్గిస్తుంది.

వైవిధ్యీకరణకి ఉదాహరణ: ఎన్ఎస్ఈ 500 కంపెనీలలో, 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మే 31 వరకు, తక్కువ పనితీరు, నిదానమైన వృద్ధి ఉన్న కంపెనీలు, మంచి పనితీరు, అధిక వృద్ధి కంపెనీల కంటే ఎక్కువ రాబడులు ఇచ్చాయి. కానీ ఈ ధోరణి మళ్లీ మారుతోంది. 2024 జూన్ నుంచి, మార్కెట్ మళ్లీ అధిక పనితీరు, అధిక వృద్ధి కంపెనీలను ప్రోత్సహించడం మొదలుపెట్టింది. అవి గతంలో ఎదుర్కొన్న అండర్‌పర్ఫార్మెన్స్‌లో పావు వంతుకు పైగా రికవరీ సాధించాయి. అందువల ఈక్విటీల పనితీరును బట్టి వైవిధ్యీకరణను పాటించాలి.

ముగింపు: తరచూ ఒడిదుడుకులకు లోనయ్యే పెట్టుబడుల ప్రపంచంలో, ఆలోచనాత్మకమైన వైవిధ్యీకరణతో బలమైన పోర్ట్‌ఫోలియో నిర్మించడం తెలివైన పని మాత్రమే కాదు, అవసరం కూడా. అందుకే పెట్టుబడిదారులు తాత్కాలిక రాబడులకన్నా, సమతుల్యత, క్రమశిక్షణ, దీర్ఘకాలిక వ్యూహంపై దృష్టి పెట్టాలి. ప్రఖ్యాతపారిశ్రామికవేత్త, పెట్టుబడిదారు నావల్ రవికాంత్ చెప్పినట్లుగా:

''జీవితంలో వచ్చే అన్ని రాబడులూ సంపద, సంబంధాలు, జ్ఞానం కలయిక వల్లే వస్తాయి.''

డిజిటల్ చెల్లింపులకు 'కెనరా ఏఐ1పే' యాప్

బెంగళూరు: డిజిటల్ చెల్లింపులను సురక్షితంగా చేసేందుకు ఉపయోగపడేలా ప్రభుత్వ రంగ కెనరా బ్యాంక్ కొత్తగా 'కెనరా ఏఐ1పే' పేమెంట్స్ యాప్‌ని ప్రవేశపెట్టింది. యూపీఐ ప్లాట్‌ఫాం ద్వారా వేగవంతంగా, సురక్షితంగా పేమెంట్స్ చేసేందుకు ఇది ఉపయోగపడుతుందని బ్యాంకు తెలిపింది. నెలవారీగా ఖర్చులను విశ్లేషించుకునేందుకు స్పెండ్ అనలిటిక్స్, సులువుగా క్యూఆర్ స్కాన్ చేసేందుకు విడ్జెట్ సదుపాయం, తక్షణ నగదు బదిలీలు.. బిల్లుల చెల్లింపులు మొదలైన వాటికి యూపీఐ ఆటోపేలాంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయని పేర్కొంది. అలాగే, పిన్ నంబరు ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండా చిన్న మొత్తాలను చెల్లించేందుకు వీలుగా యూపీఐ లైట్ ఫీచరు సైతం ఇందులో ఉన్నట్లు వివరించింది.

పన్ను చెల్లించే విధానం ఇలా..

కె.సీహెచ్. ఎ.వి.ఎస్.ఎన్ మూర్తి
కె.వి.ఎన్ లావణ్య
ట్యాక్సేషన్ నిపుణులు

ఈ నెలాఖరుతో 2025–26లో 9 నెలలు పూర్తవుతాయి. వచ్చే మార్చికి ఏడాది పూర్తి. ఎలాగైతే ఏడాది పొడవునా ఆదాయం వస్తుందో, అదే రకంగా ఆదాయపు పన్ను చెల్లించాలి.

మొదటిది. టీడీఎస్..

ఉద్యోగస్తులైతే మొదటి నెల నుంచి టీడీఎస్ పరిధిలోకి వస్తారు. యజమాని ఉద్యోగి పన్ను భారాన్ని లెక్కించి, పన్నెండు భాగాలుగా విభజించి, ఏప్రిల్ నుంచి రికవరీ చేసి, గవర్నమెంటు ఖాతాలో జమ చేయాలి. ఇలా జరిగిన టీడీఎస్ మీ ఖాతాలోనే పడుతుంది. అంతే కాకుండా బ్యాంకు వాళ్లు మీకు వడ్డీ ఇచ్చినప్పుడు లేదా క్రెడిట్ చేసినప్పుడు టీడీఎస్ చేస్తారు. ఇతరత్రా ఎన్నో ఆదాయాలు చేతికొచ్చే సందర్భంలో టీడీఎస్ జరుగుతుంది. ఇందులో ముఖ్యమైనది లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ఒకటి. అలాగే మీరు విదేశాలకు డబ్బులు పంపించినప్పుడు, బ్యాంకర్లు చేసే టీడీఎస్‌ని టీసీఎస్ అంటారు.

రెండోది. టీసీఎస్..

ఇది కూడా ముఖ్యమైన రికవరీ. కొన్ని నిర్దేశిత వస్తువులను మీరు కొంటున్నప్పుడు, అంటే, ఉదాహరణకి మోటర్ వాహనాన్ని తీసుకుంటే మీరు కొనుగోలుదారు అవుతారు. అప్పుడు అమ్మే వ్యక్తి మీ దగ్గర్నుంచి 1 శాతాన్ని పన్నుగా రికవరీ చేస్తారు. దీన్నే టీసీఎస్ అంటారు.

మూడోది.. ఎస్‌టీటీ..

ఇది షేర్ల క్రయవిక్రయాల్లో వసూలు చేసే పన్ను.

అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లింపులు..

పన్నుభారం కొన్ని పరిమితులు దాటితే, అడ్వాన్స్ ట్యాక్స్ పరిధిలోకి వస్తారు. అలాంటి భారం ఏర్పడ్డ వారు ముందుగానే తమ అడ్వాన్స్ ట్యాక్స్ భారాన్ని లెక్కించి, నాలుగు భాగాలుగా సమర్పించాలి. 60 ఏళ్లు దాటిన వారికి వ్యాపారం /వృత్తి మీద ఆదాయం లేకపోతే వర్తించదు. ఎలా కట్టాలంటే.. జూన్ 15నాటికి 15 శాతం, సెప్టెంబర్ 15 నాటికి 30 శాతం, డిసెంబర్ 15 నాటికి 30 శాతం, మార్చి 15 నాటికి 25 శాతం చెల్లించాల్సి ఉంటుంది. మొదటి విడత జూన్ 15 నాటికి, ఆ తర్వాత ప్రతి క్వార్టర్‌లో చివరి నెల 15లోపు పైన చెప్పిన విధంగా చెల్లించాలి. కొంత మంది ఊహాజనితంగా ట్యాక్స్ చెల్లిస్తారు. వారు 100 శాతాన్ని మార్చి 15లోపల చెల్లించాలి. సకాలంలో చెల్లించకపోతే వడ్డీ పడుతుంది.

→ క్యాపిటల్ గెయిన్స్ ఏర్పడటం ముందుగా ఊహించడం కుదరదు కనుక, అడ్వాన్స్ ట్యాక్స్ లెక్కింపులో దాన్ని పరిగణనలోకి తీసుకోరు. కానీ వ్యవహారం అయిన తర్వాత వచ్చే క్వార్టర్‌లోగా చెల్లించాలి. అలా చెల్లించిన తర్వాత, టీడీఎస్ తీసుకున్నాక, ఇంకా పన్ను భారం ఏర్పడితే, మార్చి 31లోగా పూర్తిగా చెల్లించాలి. వీలైతే ఈ వారంలో మీరు వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి ఈ కింది వాటిని చూడండి.

1. ఫారం 26 ఏఎస్ 2. ఏఐఎస్ 3. టీఐఎస్

సర్వసాధారణంగా ఈ మూడు ఫారాలలోని అంశాల్లో, ఆ రోజు వరకు మీకొచ్చిన ఆదాయం, మీరు చెల్లించిన అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లింపులు, టీడీఎస్, టీసీఎస్ రికవరీ మొదలైనవి కనిపిస్తాయి. ఒక్కొక్కపుడు కొన్ని ఎంట్రీలు పడకపోవచ్చు, కనిపించకపోవచ్చు. గాభరాపడకండి. అవి అప్‌డేట్ అవుతాయి. ఈ సమాచారమంతా గ్రహించిన తర్వాత మీకు తెలుస్తుంది.. మీ పన్ను భారమెంతో. తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని మార్చి 15 వరకు వాయిదాలతో సర్ది, సరిచేసి అంతా చెల్లించి హాయిగా ఉండండి. దీనితో మీ పన్ను భారం చెల్లింపులు పూర్తవుతాయి.

→ ఆరోది..ఆఖరుది. సెల్ఫ్ అసెస్‌మెంటు. సాధారణంగా మార్చి లోపల చేసే చెల్లింపులన్నీ టీడీఎస్, అడ్వాన్స్ ట్యాక్స్ అవుతాయి. మార్చి తర్వాత చేసే పేమెంట్లని, సెల్ఫ్ అసెస్‌మెంట్ చెల్లింపులని అంటారు. రిటర్నులు వేసేటప్పుడు అన్నీ దగ్గర పెట్టుకుని, పన్ను భారం లెక్కించి కట్టేది సెల్ఫ్ అసెస్‌మెంట్. అప్పటికే ఎక్కువ చెల్లించినట్లయితే రిఫండ్ కోరవచ్చు. అసెస్‌మెంట్ చేసినప్పుడు ఆదాయంలో హెచ్చులు, తప్పొప్పులు జరిగితే పన్నుభారం పడొచ్చు. ఆ చెల్లింపుని డిమాండ్ చెల్లింపని అంటారు. దీనితో కథ ముగిసినట్లే.



పన్నుకు సంబంధించిన సందేహాలు ఏవైనా ఉంటే పాఠకులు
business@sakshi.comకు ఈ-మెయిల్ పంపించగలరు.

అమెరికా స్టాక్స్‌లోనూ పెట్టుబడులు

కోటక్ పయనీర్ ఫండ్

ఫండ్ రివ్యూ

దీర్ఘకాలంలో ఈక్విటీలు ఇతర సాధనాల కంటే మెరుగైన రాబడిని (తగినంత లిక్విడిటీతో) ఇస్తాయని గణాంకాలు చూస్తే తెలుస్తుంది. మరి ఈక్విటీ పెట్టుబడుల్లోనూ భౌగోళిక పరమైన వైవిధ్యం అవసరమన్నది నిపుణుల సూచన. అంటే పెట్టుబడులు అన్నింటినీ భారత ఈక్విటీలకే కాకుండా.. కొంత విదేశీ మార్కెట్లలోనూ ఇన్వెస్ట్ చేసుకోవడం ద్వారా అస్థిరతలను, కరెన్సీ విలువల క్షీణతను అధిగమించి, రాబడులను విస్తృతం చేసుకోవచ్చు.

రిస్క్ వైవిధ్యం..

డాలర్‌తో రూపాయి విలువ కాలక్రమేణా క్షీణిస్తుండడం చూస్తున్నాం. దీనివల్ల అమెరికా స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేసిన వారికి, ఆయా స్టాక్స్ ర్యాలీ చేయకుండా అక్కడే ఏళ్ల తరబడి ఉండిపోయినా కానీ.. రూపాయి విలువ క్షీణత కారణంగా రాబడులు సమకూర్చుకోవచ్చు. ఉదాహరణకు 2014లో అమెరికా స్టాక్స్‌లో వెయ్యి డాలర్లు (అప్పుడు రూపాయి మారకం 62 వద్ద ఉంది) ఇన్వెస్ట్ చేశారని అనుకుందాం. అంటే రూ.62,000 పెట్టుబడి పెట్టారు. కానీ, ఇన్వెస్ట్ చేసిన స్టాక్స్ ఎంత పెరిగాయన్న విషయాన్ని పక్కన పెడదాం. ఇప్పుడు డాలర్‌తో రూపాయి మారకం విలువ 89 స్థాయికి పడిపోయింది. అంటే 11 ఏళ్ల క్రితం చేసిన రూ.62,000 పెట్టుబడి కేవలం కరెన్సీ విలువ క్షీణత కారణంగా ఇప్పుడు రూ.89,000కు వృద్ధి చెందింది. ఇక ఇన్వెస్ట్ చేసిన స్టాక్స్ పెరుగుదలతో ఈ రాబడులు మరింత అధికం అవుతుంటాయి. అందుకే ప్రతి ఇన్వెస్టర్ తన పెట్టుబడుల్లో కనీసం 10 శాతాన్ని యూఎస్ స్టాక్స్‌కు కేటాయించుకోవచ్చు. కొన్ని మ్యూచువల్ ఫండ్స్ ఇందుకు అవకాశం కల్పిస్తున్నాయి. ఈ విభాగంలో కోటక్ పయనీర్ ఫండ్ కూడా ఒకటి.

రాబడులు

ఈ పథకం 2019 అక్టోబర్ 31న ప్రారంభమైంది. అప్పటి నుంచి చూస్తే వార్షిక రాబడి 20.65 శాతంగా ఉంది. ఈ పథకం డైరెక్ట్ ప్లాన్ గత ఆరు నెలల్లో 4.93 శాతం, ఏడాదిలో 4 శాతం చొప్పున రాబడి తెచ్చి పెట్టింది. మూడేళ్ల పనితీరును పరిశీలిస్తే వార్షిక రాబడి 23.79 శాతంగా, ఐదేళ్లలో 20.44 శాతం చొప్పున ఉంది. ఈ కాలంలో బీఎస్ఈ 500 టీఆర్ఐ కంటే ఈ పథకమే అదనపు ప్రతిఫలాన్ని ఇన్వెస్టర్లకు అందించింది. బీఎస్ఈఐ 500 టీఆర్ఐతోపాటు (85 శాతం పెట్టుబడులకు), ఎంఎస్‌సీఐ ఏసీడబ్ల్యూఐ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ టీఆర్ఐ (15 శాతం) ఈ పథకం పనితీరుకు ప్రామాణిక సూచీలు.

పెట్టుబడుల విధానం

మార్కెట్ విలువ, రంగాల వారీ పరిమితుల్లేకుండా ఈ పథకం స్వేచ్ఛగా ఇన్వెస్ట్ చేస్తుంది. పెట్టుబడుల్లో కొంత భాగాన్ని విదేశీ స్టాక్స్‌కు కేటాయిస్తుంటుంది. ఆవిష్కరణలపై, కొత్త టెక్నాలజీలపై ఇన్వెస్ట్ చేసే కంపెనీలను ఈ పథకం ఎంపిక చేసుకుంటుంది.

టాప్ ఈక్విటీ హోల్డింగ్స్	
కంపెనీ	పెట్టుబడుల శాతం
ఎటర్నల్	4.23
ఆస్టర్ డీఎం	3.63
భారతీ హెక్సాకామ్	3.30
ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్	3.25
యూనో మిండా	3.04
రిలయన్స్ ఇండస్ట్రీస్	3.03
మారుతి సుజుకీ	2.93
జీఈ వెర్నోవా	2.61
మహీంద్రా అండ్ మహీంద్రా	2.61
విశాల్ మెగామార్ట్	2.57

పోర్ట్‌ఫోలియో

ఈ పథకం నిర్వహణలో ప్రస్తుతం రూ.3,315 కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. ఇందులో సుమారు 96.82 శాతం ఇన్వెస్ట్ చేయగా, మిగిలినది నగదు రూపంలో కలిగి ఉంది. 67.5 శాతం పెట్టుబడులను బ్లూచిప్ కంపెనీల్లోనే ఇన్వెస్ట్ చేసింది. మిడ్‌క్యాప్ కంపెనీలకు 23.16 శాతం, స్మాల్‌క్యాప్ కంపెనీలకు 9.13 శాతం చొప్పున కేటాయించింది. ముఖ్యంగా పెట్టుబడుల్లో 16.96 శాతాన్ని ఐషేర్స్ నాస్‌డాక్ 100 యూసీఐటీఎస్ ఈటీఎఫ్‌లో ఉన్నాయి. అంటే అమెరికా స్టాక్స్‌లో ఇంత ఎక్స్‌పోజర్ కలిగి ఉంది. అత్యధికంగా 16 శాతం పెట్టుబడులు కన్స్యూమర్ డిస్క్రిషినరీ కంపెనీల్లో ఉండగా, హెల్త్‌కేర్ కంపెనీల్లో 13.93 శాతం, టెక్నాలజీ కంపెనీల్లో 11.96 శాతం చొప్పున పెట్టుబడులు కలిగి ఉంది.

విద్యాలయాల్లో డ్రగ్స్ నివారణపై దృష్టి పెట్టాలి

ఒడిశా గవర్నర్ హరిబాబు

ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఒడిశా గవర్నర్ హరిబాబు

ఒంగోలు సబర్బన్: విద్యాలయాల్లో డ్రగ్స్ నివారణపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. ఏబీవీపీ రాష్ట్ర 44వ సదస్సు ముగింపు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి హరిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజ్యాంగానికి సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించి మాట్లాడారు. మాదకద్రవ్యాల కట్టడి విషయంలో కేంద్రంపై నెపం వేయకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. డ్రగ్స్ వినియోగం పై యువత, విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా మదనపల్లికి చెందిన వెల్ విషర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు గిరీష్‌కు జనమంచి గౌరీ శంకర్ యువ పురస్కారం ప్రదానం చేశారు.

ముగిసిన టెట్-2025

సాక్షి, అమరావతి: ఈనెల 10 నుంచి ప్రారంభమైన ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (ఏపీ టెట్ -2025 డిసెంబర్) ఆదివారంతో ముగిశాయి. మొత్తం 2,71,698 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 2,48,427 (91.43 శాతం) మంది హాజరైనట్టు కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి తెలిపారు. పరీక్షల ప్రాథమిక 'కీ'లను http://cse.ap.gov.in వెబ్‌సైట్‌లో పొందవచ్చని కన్వీనర్ తెలిపారు.

రాష్ట్రపతి పేరుతో డీప్ ఫేక్ వీడియో

బనశంకరి: బెంగళూరు మహాలక్ష్మీ లేఔట్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది సోషల్ మీడియా ఖాతాలను పరిశీలిస్తుండగా ఫేస్ బుక్‌లోని దోనె డ్రీమ్స్ అనే ఖాతాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలపై మాట్లాడిన వీడియో కనిపించింది. ఆ వీడియో కింద ఓ లింక్ ఉంది, ఇందులో డబ్బులు పెట్టుబడి పెడితే ఇంట్లో కూర్చుని దండిగా డబ్బులు సంపాదించవచ్చని ప్రకటన ఉంది. వెంటనే నగర పోలీస్ కమిషనర్‌కు సమాచారమిచ్చారు. దుండగులు ఏఐ సాంకేతికత ద్వారా వీడియోను రూపొందించారు. తద్వారా అమాయకులను మోసగించవచ్చని పథకం వేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నేరగాళ్ల కోసం విచారణ చేపట్టారు.

పదింతల ఒత్తిడి



విద్యార్థుల ఉత్తీర్ణత ఆధారంగా ఉపాధ్యాయుల పనితీరు మదింపు చేస్తాం. ఉపాధ్యాయ అవార్డులకు కూడా ఇదే ప్రాతిపదిక. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి. ఆయా సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత బాధ్యత ఆ ఉపాధ్యాయులదే. ఉత్తీర్ణత తక్కువగా ఉంటే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటాం. దీన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేయాలి. 100 రోజుల ప్రణాళికలోనూ నూరు శాతం ఫలితాలు కనిపించాలి'.. పాఠశాల విద్యాశాఖ నుంచి ఇటీవల ప్రభుత్వ ఉపాధ్యాయులకు అందిన ఆదేశాలు... దీంతో ఉపాధ్యాయులు హడలిపోతున్నారు.

– సాక్షి, అమరావతి

- 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని సర్కారు హుకుం
- బోధనకు సమయం ఇవ్వకుండా టార్గెట్లా?
- ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు
- ఈ ఏడాది పది పరీక్షలకు హాజరుకానున్న 6.30 లక్షల మంది
- వీరిలో 3.50 లక్షల మంది ప్రభుత్వ విద్యార్థులు

పదో తరగతి ఫలితాల ఆధారంగా పనితీరును ముడిపెట్టడంపై ఉపాధ్యాయులు మండిపడుతున్నారు. పాఠాలు చెప్పడానికి సమయం లేకుండా చేసి 2025-26 విద్యా సంవత్సరంలో శతశాతం ఫలితాలు సాధించాలని టార్గెట్ విధించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. 2014-19లోనూ ఇదే తీరు అమలు చేశారని గుర్తు చేసుకుంటున్నారు. తక్కువ ఉత్తీర్ణత వచ్చిన సబ్జెక్టుల్లో ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కొందరు టీచర్లను సస్పెండ్ కూడా చేశారు. దీంతో ఇప్పుడూ పాత విధానమే అనుసరిస్తారని, ఇలాగైతే ఉద్యోగాలు చేయలేమని ఉపాధ్యాయులు వాపోతున్నారు. 2024-25 విద్యాసంవత్సరం పదో తరగతి ఫలితాలు ఈ ఏడాది మేలో ప్రకటించారు. మెరుగైన ఫలితాలు సాధించామని చెప్పుకునేందుకు మార్కులకు గేట్లెత్తేశారు. అయినా 2023-24 ఫలితాలతో పోలిస్తే ఉత్తీర్ణత 5.55 శాతం తగ్గింది.

బోధనకు దూరమైన ఉపాధ్యాయులు

ప్రస్తుత విద్యా సంవత్సరం 2025 జూన్ 12న ప్రారంభమైంది. చంద్రబాబు ప్రభుత్వం యోగాంధ్ర పేరుతో జూన్ నెల మొత్తం ఉపాధ్యాయులకు ఇతర విధులు అప్పగించింది. జూలైలో మెగా పీటీఎం పేరుతో హడావుడి చేశారు. ఇందుకోసం రోజుకో నివేదిక పేరుతో ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం, సరిగాలేదని మళ్లీ అడగడంతో నివేదికల నమోదుతోనే కాలం కరిగిపోయింది. పీటీఎం పూర్తయ్యాక కూడా ఆయా కార్యక్రమాల నిర్వహణ ఫొటోలు, వీడియోలు యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేకంగా లీప్‌యాప్‌లో కొత్తగా మాడ్యూల్ సృష్టించారు. అయితే, ఆయా ఫొటోలు, వీడియోలు సరిగా లేవని దాదాపు 10 రోజుల పాటు అప్‌లోడ్‌తోనే కాలం గడిపారు. ఆగస్టులో ఫార్మెటివ్ అసెస్‌మెంట్ పరీక్షలు రావడంతో ఉపాధ్యాయులంతా తలలు పట్టుకున్నారు. సిలబస్ పూర్తికాకుండానే విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయలేక ఆందోళన చెందారు. ఇంతలో ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన అసెస్‌మెంట్ బుక్స్‌పై శిక్షణ, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులపై అవగాహన పేరుతో విద్యా సంవత్సరంలో సగం కాలం గడిచిపోయింది. మరోపక్క వారం వారం స్వచ్ఛాంధ్ర విధులు, ఇప్పుడు కొత్తగా ముస్తాబు పేరుతో ప్రభుత్వ ఉపాధ్యాయులను బోధనేతర పనులతో బిజీగా మార్చేశారు.

సెలవులు బంద్

బోధనేతర పనులు చెప్పి ఇప్పుడు ఫలితాలు 100 శాతం రాకుంటే చర్యలు తప్పవంటూ ఆదేశాలివ్వడంతో గురువులు హడలిపోతున్నారు. ప్రభుత్వ సెలవులు, పండగ రోజుల్లో కూడా శిక్షణ ఇవ్వాల్సిందేనని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల పెంపు కోసం 75 రోజుల ప్రణాళిక అమలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. పాఠాలు చెప్పనీయకుండా బోధనేతర పనులు చెప్పి ఇప్పుడు 100 శాతం ఫలితాలు సాధించాలని హుకుం జారీ చేయడంపై టీచర్లు మండిపడుతున్నారు.

గాడి తప్పనున్న నాణ్యత

ప్రభుత్వ తీరుతో పదో తరగతి పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు అవకాశం పెరుగుతుందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులు టార్గెట్‌ను చేరుకునేందుకు జవాబు పత్రాల మూల్యాంకనంలో జవాబుదారీతనం లోపించే ప్రమాదం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల ఉత్తీర్ణత శాతం పెరిగినా నాణ్యత ఉండదంటున్నారు.

గతేడాది పడకేసిన 'పది' ఫలితాలు

2026-మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షలకు సుమారు 6.30 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో దాదాపు 3.50 లక్షల మంది ప్రభుత్వ విద్యార్థులు ఉన్నారు. 2023-24 విద్యాసంవత్సరంతో పోలిస్తే 2024-25లో 5.55 శాతం ఫలితాలు తగ్గిపోయాయి. వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో విద్యా సంస్కరణల ఫలితంగా మెరుగైన ఫలితాలు వచ్చాయి. 2023-24 విద్యా సంవత్సరంలో 2083 పాఠశాలల్లో శతశాతం ఉత్తీర్ణత నమోదైంది. చంద్రబాబు సర్కారు విధానాలతో 2024-25లో ఫలితాలు తారుమారయ్యాయి. ఉత్తీర్ణత పెంచడానికి అడ్డదారులు ఎన్ని ఎంచుకున్నా 100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల సంఖ్య మాత్రం 1680కే పరిమితమైంది.

భయపెడుతున్న 'గోస్ట్ పేరింగ్ ఎటాక్'

గూగుల్ క్రోమ్, వాట్సాప్ యూజర్లను లక్ష్యంగా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్లు

అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో

సాక్షి, హైదరాబాద్: సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త ఎత్తు వేస్తూ మోసాలకు తెరతీస్తున్నారు. తాజాగా నెటిజన్లను లక్ష్యంగా చేసుకుంటూ గోస్ట్ పేరింగ్ ఎటాక్ (వాట్సాప్ టేక్‌ఓవర్)ను, క్రోమ్ ఎటాక్‌లు మొదలు పెట్టినట్టు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) హెచ్చరించింది. క్రోమ్‌లో హానికరమైన, అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేస్తే వెంటనే వ్యక్తిగత, బ్యాంకులకు సంబంధించిన సమాచారం చోరీ చేస్తున్నట్టు టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయెల్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. అదేవిధంగా వాట్సాప్‌లో వచ్చే సందేశాల్లో ఉండే అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయగానే సైబర్‌నేరగాళ్లు గోస్ట్ పేరింగ్ ఎటాక్‌కు తెరతీస్తున్నట్టు తెలిపారు. లింక్‌పై క్లిక్ చేయగానే మనకు తెలియకుండానే మన వాట్సాప్ అకౌంట్‌ను సైబర్‌నేరగాళ్లు వారి డివైజ్‌లో లింక్ చేస్తున్నట్టు తెలిపారు. ఇలా వాట్సాప్ లింక్ అయిన తర్వాత మనకు వచ్చే.. మనం పంపే మెసేజ్‌లను, చాట్‌లను సీక్రెట్‌గా గమనిస్తూ మన నుంచి సమాచారం సేకరిస్తుంటారని చెప్పారు. అయితే గోస్ట్ ఎటాక్ జరిగినప్పటికీ మన వాట్సాప్ సాధారణంగానే పని చేస్తుందని తెలిపారు. మీ వాట్సాప్ ఇతరులు లింక్ చేసుకున్నట్లు అనుమానిస్తే వెంటనే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

చేయకూడనివి..

- ఓటీపీ, పిన్, సీవీవీ లేదా వాట్సాప్ కోడ్‌లు ఎవరికీ ఎప్పుడూ షేర్ చేయొద్దు.
- ఎస్ఎంఎస్‌లు, ఈ-మెయిల్స్‌లో వచ్చే అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయొద్దు.
- తెలియని వెబ్‌సైట్‌లు లేదా పాప్-అప్‌లలో లాగిన్ కావొద్దు.

చేయాల్సినవి..

- వాట్సాప్ లింక్ చేసిన పరికరాలను తనిఖీ చేయండి.
- ఏదైనా అనుమానాస్పదంగా డివైజ్‌లు లింక్ అయినట్టు కనిపిస్తే వెంటనే వాటిని తీసివేయండి.
- వాట్సాప్‌లో టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ యాక్టివేట్ చేసుకోవాలి.
- మీకు సంబంధించిన కీలక సమాచారం. ఫొటోలు, వీడియోలు వేరే చోట కాపీ చేసి పెట్టుకోండి.
- అనుమానాస్పద సందేశాలు, లింక్‌లు, పాప్-అప్‌ల స్క్రీన్‌షాట్‌లను తీసుకోండి.
- లావాదేవీ ఐడీలు, యూటీఆర్ నంబర్లు, కాల్ లాగ్‌లను సేవ్ చేయండి.
- గూగుల్ క్రోమ్ తాజా వెర్షన్‌ను అప్‌డేట్ చేయండి.
- ఈ-మెయిల్, బ్యాంకింగ్, సోషల్ మీడియా పాస్‌వర్డ్‌లను మార్చండి.
- మీ బ్యాంక్‌లకు అనుమానాస్పద లావాదేవీల సమాచారం వెంటనే తెలియజేయండి.
- క్రోమ్, ఇతర యాప్‌లను ఎల్లప్పుడూ అప్‌డేట్ చేస్తూ ఉండాలి.

లంచం కేసులో ఆర్మీ అధికారి అరెస్ట్

- ఆయుధాల తయారీ కంపెనీ నుంచి రూ.3 లక్షలు లంచం
- బెంగళూరులోని ఆయుధ సరఫరా సంస్థ కార్యాలయాల్లో సీబీఐ దాడులు

యశవంతపుర: దేశ రక్షణ దళంలో పని చేస్తున్న ఓ అధికారి ధనదాహం అతన్ని కటకటాల పాల్జేసింది. ఓ ఆయుధ కంపెనీ నుంచి రూ. 3 లక్షల లంచం తీసుకున్నారన్న ఆరోపణలపై లెఫ్టినెంట్ కల్నల్ దీపక్‌కుమార్ శర్మను సీబీఐ అరెస్ట్ చేసింది. వివరాలు.. అధికారికి లంచం ఇచ్చిన బెంగళూరులో ఆయుధ కంపెనీకి చెందిన రాజీవ్‌యాదవ్ సింగ్, రవీజ్ సింగ్‌కు చెందిన ఆఫీసులు, నివాసాల్లో సీబీఐ అధికారులు ఆదివారం సోదాలు చేశారు. ఆ కంపెనీకి ఆయుధాల కొనుగోళ్లలో లబ్ధిని చేకూర్చేందుకు ప్రతిఫలంగా దీపక్‌కుమార్ శర్మ డబ్బులు డిమాండ్ చేసి తీసుకున్నట్టు గుర్తించి ఆయన్ను సీబీఐ ఢిల్లీలో అరెస్ట్ చేసింది. నిందితుడు ప్రస్తుతం రక్షణ ఉత్పత్తుల విభాగంలో పనిచేస్తున్నాడు. ఆయన భార్య ఆర్మీ కల్నల్ కాజల్ బాలి రాజస్తాన్‌లోని గంగానగర్‌లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో 16వ డివిజన్ కమాండింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇదే కేసులో గంగానగర్‌కే చెందిన వినోద్‌కుమార్ అనే దళారీని కూడా సీబీఐ అరెస్టు చేసింది. కాజల్ బాలిపై కూడా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు సీబీఐ వర్గాలు మీడియాకు తెలిపాయి. ఢిల్లీలోని శర్మ- బాలి దంపతుల ఇంట్లో సోదాలు చేయగా లంచపు సొమ్ముతో పాటు రూ.10 లక్షల లెక్కలు లేని నగదు కూడా దొరికింది. శర్మను కస్టడీలోకి తీసుకున్నట్లు సీబీఐ పేర్కొంది.



Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP)., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

విశ్వవ్యాప్తంగా

వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు

సామాజిక మాధ్యమాల్లో సెలబ్రేషన్ ఫొటోలను షేర్ చేసిన ఎన్ఆర్ఐలు

'హ్యాపీ బర్త్ డే జగనన్నా' హ్యాష్‌ట్యాగ్ వైరల్ | **వైఎస్ జగన్ పాలనలో ముఖ్యఘట్టాల ప్రత్యేక ఆడియో విజువల్ ప్రదర్శన**

సాక్షి, అమరావతి / నెట్‌వర్క్ : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సంబరాలు విశ్వవ్యాప్తంగా పలుచోట్ల ఘనంగా జరిగాయి. వైఎస్ జగన్ అభిమానులు, వివిధ దేశాల్లో స్థిరపడిన ప్రవాస భారతీయులు ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఎక్కడిక్కడ కేకులు కట్ చేసి సంబరాలు జరిపారు. అనేకమంది వర్చువల్ విధానంలో సెలబ్రేషన్స్ నిర్వహించగా.. మరికొందరు జూమ్ కాలింగ్ వంటి విధానాల ద్వారా పుట్టిన రోజు వేడుకలతో సందడి చేశారు. పలుచోట్ల వైఎస్ జగన్ పాలనలో ముఖ్యఘట్టాల ప్రత్యేక ఆడియో విజువల్ ప్రదర్శనలు జరిగాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలు (యూఎస్), అమెరికా ఆగ్నేయ ప్రాంతంలోని నార్త్ కరోలినా, కెనడా, సింగపూర్, ఆస్ట్రేలియా, కువైట్, న్యూజిలాండ్ తదితర దేశాల్లో అభిమానులు కేకులు కట్‌చేసి, సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు షేర్ చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు.

యూకేలో వేడుకలు

వైఎస్సార్‌సీపీ యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) కమిటీ, వైఎస్సార్‌సీపీ మిడిల్స్‌బరో యూత్ ఆధ్వర్యంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ(ఎన్ఆర్ఐ అఫైర్స్) డాక్టర్ ప్రదీప్ చింతా, వైఎస్సార్‌సీపీ యూకే కన్వీనర్ ఓబుల్‌రెడ్డి పాతకోట ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ డాక్టర్ ప్రదీప్ చింతా మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలను మూడు యూకే నగరాలైన కోవెంట్రీ , మిడిల్స్‌బరో, షెఫీల్డ్‌లలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాలకు యూకే నలుమూలల నుండి జగన్ అభిమానులు హాజరయ్యారు. యూకేలోని ఎన్నారైలు శంతన్‌రెడ్డి, జానీ, వంశీ, రాజారెడ్డి, అనిల్, ఉదయ్, మధు, మిత్రుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

ఫీనిక్స్, ఆరిజోనాలో..

వైఎస్సార్‌సీపీ ఫీనిక్స్ ఎన్ఆర్ఐ కమిటీ ఆధ్వర్యంలో ఫీనిక్స్, అరిజోనాలలో మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గ్లోబల్ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివరెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. కేక్ కటింగ్ చేసి.. వైఎస్ జగన్ పాలనలో ముఖ్యఘట్టాల ప్రత్యేక ఆడియో విజువల్ విధానంలో ప్రదర్శించారు. కార్యక్రమాన్ని సోమశేఖర్‌రెడ్డి యర్రాపురెడ్డి, వంశీ ఎరువారం, చెన్నారెడ్డి మద్దూరి, ధీరజ్ పోలా, గురు, లక్ష్మి, శ్రీనివాస్‌గుప్తా, శ్రీధర్ లక్కిరెడ్డి, రుక్మన్, రమేష్, శ్రీనివాస్ మొల్లాల, అంజిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ మామిడి, విఘ్నేష్, కొండారెడ్డి, జగన్, రోహిత్ చెరుకుమిల్లి, జ్ఞానదీప్, అనుష, భవిష్య పర్యవేక్షించారు.

న్యూజిలాండ్‌లోనూ..

వైఎస్సార్‌సీపీ న్యూజిలాండ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరం ఫిక్లింగ్ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం రాత్రి జరిగిన వేడుకల్లో వివిధ ప్రాంతాల నుంచి ఎన్నారైలు పెద్దఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ జూమ్ కాల్ ద్వారా ఏపీ వైఎస్సార్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ న్యూజిలాండ్ కమిటీ సభ్యులు ఆనంద్ ఎద్దుల, సమంత్ డేగపూడి, రమేష్ పానాటి, రాజారెడ్డి, గీతారెడ్డి, విజయ్ అల్లా, బాలశౌర్య, సంకీర్త్‌రెడ్డి, పార్థ పిల్ల, అమర్ ముదిమి, బాల బీరం, కృష్ణారెడ్డి, రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూరప్ దేశాల్లో సందడి

నెదర్లాండ్‌లోని వైఎస్సార్‌సీపీ యూరప్ యూనిట్ సభ్యులు, జర్మనీ, బెల్జియం, స్విట్జర్లాండ్ దేశాల్లో మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఆదివారం సందడిగా సాగాయి. ఎయిండ్‌హోవెన్‌లో వైఎస్సార్‌సీపీ జాతీయ అధికార ప్రతినిధి, యూరప్ కన్వీనర్ కార్తిక్ యల్లాప్రగడ, యూరప్ కోర్ టీమ్ ప్రతినిధులు సారథిరెడ్డి వంగా, కృష్ణతేజరెడ్డి గడ్డం, శ్రీనివాస్‌రెడ్డి సానికొమ్ము పాల్గొన్నారు. వేడుకలు నిర్వహించిన ప్రదేశాలన్నీ జైజగన్ నినాదాలతో మార్మోగాయి.

సింగపూర్‌లో జగన్ వైబ్స్

సింగపూర్‌లో వైఎస్సార్‌సీపీ సింగపూర్ ఎన్ఆర్ఐ విభాగం ఆధ్వర్యంలో వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం నిర్వహించారు. జై జగన్ నినాదాల నడుమ కేక్ కట్ చేశారు. వైఎస్ జగన్ ఆయురారోగ్యాలు, నిండు నూరేళ్లు ఇవ్వాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ సింగపూర్ ఎన్ఆర్ఐ కన్వీనర్ దువ్వూరు మురళీకృష్ణ నేతృత్వం వహించగా.. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై కో–ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి జూమ్ కాల్ ద్వారా హాజరయ్యారు. సింగపూర్ ఎన్ఆర్ఐ అడ్వైజర్ కొమ్మిరెడ్డి కోటిరెడ్డి, మలేషియా కన్వీనర్ విజయభాస్కర్‌రెడ్డి, మేడపాటి సందీప్, రామ్‌రెడ్డి, చంద్ర, సుహాస్, కిరణ్, సుధీర్, భాస్కర్, ప్రసాద్, పవన్, కుమార్, దొర హాజరయ్యారు.

ఆస్ట్రేలియాలో..

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఆస్ట్రేలియాలో సందడిగా సాగాయి. ఆస్ట్రేలియా ఎన్ఆర్ఐ వింగ్ అడ్వైజర్‌గా కిరణ్‌సాయి ప్రసన్ననాయుడు అక్కడి ఎన్ఆర్ఐ సహచరులతో కలిసి వైఎస్ జగన్ జన్మదిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

అరబ్ దేశాల్లోనూ సంబరాలు

అరబ్ దేశాలైన ఖతర్, కువైట్‌లలో ఆదివారం ఘనంగా వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి సంబరాలు జరిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్ఆర్ఐ విభాగం గ్లోబల్ కో–ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. జగనన్న పుట్టినరోజు సందర్భంగా ఖతర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించామన్నారు. రక్తదానం చేసిన అందరికీ జగనన్న సంతకంతో ప్రశంసా పత్రాలను సాంబశివారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో గల్ఫ్ కన్వీనర్ బీహెచ్ ఇలియాస్, కో–కన్వీనర్లు, అడ్వైజర్లు హాజరయ్యారు. కువైట్ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం షర్క్ బెనైదాల్ గార్ పిస్తా హౌస్ పక్కనున్న బ్లూమ్ హోటల్ బేస్‌మెంట్‌లో 600 మంది కువైట్ కమిటీ సభ్యుల నడుమ వైఎస్సార్‌సీపీ ఎన్ఆర్ఐ గ్లోబల్ కన్వీనర్ ఎ.సాంబశివారెడ్డి కేక్ కట్‌చేశారు. వైఎస్ జగన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గల్ఫ్, కువైట్ కన్వీనర్లు ఇలియాస్ బి.హెచ్ ముమ్మడి బాలిరెడ్డి, గల్ఫ్ కో–కన్వీనర్ గోవిందు నాగరాజు, కువైట్ కో–కన్వీన్లు రమణ యాదవ్, మర్రి కళ్యాణ్, షా హుస్సేన్, గల్ఫ్ కోర్ కమిటీ సభ్యులు పులపత్తూరు సురేష్‌రెడ్డి, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.లక్ష్మీప్రసాద్ యాదవ్, షేక్ రహంతుల్లా, షేక్ అప్సర్ అలీ, షేక్ యాసి, గల్ఫ్ అడ్వైజర్ ఎన్.మహేశ్వర్‌రెడ్డి, కో–కన్వీనర్ ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, గల్ఫ్ కోర్ కమిటీ సభ్యుడు ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఖలీల్.. వహ్వా!

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏకైక బుల్‌బుల్ వాయిద్య కళాకారుడు

ఖలీల్ తయారు చేసిన బుల్‌బుల్ తారా వాయిద్యం

బుల్‌బుల్ తారా వాయిద్యాన్ని ప్లే చేస్తున్న ఖలీల్ అహ్మద్

- 16 ఏళ్ల వయస్సులో మొదలు పెట్టి 68 సంవత్సరాలుగా కొనసాగింపు
- వాయిద్యం తయారు చేసుకోవడంతో పాటు ప్రదర్శనల్లో మేటి
- ఖలీల్ నైపుణ్యానికి గుర్తింపుగా తెలుగు కళా సమితి ప్రతిభా పురస్కారం

కర్నూలు కల్చరల్: సంగీత సవ్వడులకు కాలు కదపడం.. మధురమైన సంగీతానికి మైమరిచిపోతుంటాం. అలాంటి సంగీత వాయిద్యాల్లో బుల్‌బుల్ తారా (ఎలక్ట్రికల్ బ్యాంజో) ఒకటి. గజల్, ఖవ్వాలి ప్రదర్శనల్లో ఆ పాటలకు బుల్‌బుల్ తారా వాయిద్యం నుంచే వెలువడే సవ్వడులు, వాయిద్య కారుడు తన చేతివేళ్లతో లయబద్ధంగా వాయిద్యం తీగలను, బటన్స్‌ను మీటడంతో వచ్చే శబ్ధాలు మనసుకు వినసొంపును ఇస్తాయి. అయితే ఈ బులుబుల్ తారా వాయిద్య పరికరాలు కాలంతో పాటు కనుమరుగవుతున్నాయి. ఈ వాయిద్యాన్ని వాయించే వారిని వేళ్లపై లెక్కించ వచ్చు. అలాంటి వారిలో కర్నూల నగరానికి చెందిన బుల్ బుల్ తారా వాయిద్య కళాకారుడు షేక్ ఖలీల్ అహ్మద్. ఇతని కళా నైపుణ్యాన్ని గుర్తించి తెలుగు కళా సమితి ప్రతిభా పురస్కారాన్ని ప్రదానం చేసింది.

వాయిద్యం తయారీలో దిట్ట..

స్వతహాగా కార్పెంటర్ అయిన ఖలీల్ తనకు ఎంతో ఇష్టమైన బుల్‌బుల్ తారా వాయిద్యాన్ని ఆయనే తయారు చేసుకుంటారు. పెద్ద పెద్ద సిటీల్లో మాత్రమే దొరికే ఈ వాయిద్యం ప్రారంభం ధర రూ. 20 వేలు. ఈయన వాయిద్యానికి సంబంధించిన పరికరాలను తెప్పించుకొని తనకు తీరిక ఉన్న సమయాల్లో రూ. 8 వేల లోపు ఖర్చుతో నెల రోజుల్లో తయారు చేసుకుంటారు. ఉమ్మడి జిల్లాల్లో ఈ వాయిద్యాన్ని వాయించడం, తయారు చేయడంలో ఖలీల్ ఒక్కరే ఉన్నారు.

16 ఏళ్ల వయసులో..

కర్నూలులోని నిర్మల్ నగరానికి చెందిన 68 ఏళ్ల వయస్సున్న ఖలీల్ అహ్మద్ ఆరవ తరగతి వరకు మాత్రమే చదువుకున్నారు. చదువుకునే స్థోమత లేకపోవడంతో కార్పెంటర్ పని నేర్చుకున్నారు. ఉన్నత కుంటుంబానికి చెందిన ఒక ఇంట్లో కార్పెంటర్ పని చేస్తుండగా వారింట్లోని పిల్లవాడు సరదాగా తెచ్చుకొని వాయించి పాడైపోవడంతో చిన్నపాటి ఎలక్ట్రికల్ బ్యాంజోను పడేశారు. అప్పటికే అక్కడక్కడ ఖవ్వాలి ప్రదర్శనలు చూసిన ఖలీల్‌కు బుల్‌బుల్ తారా వాయిద్యం అన్నా, దాని సంగీతం అన్నా చాలా ఇష్టం. దాంతో ఇంటి వారి అనుమతితో పాడైపోయిన బ్యాంజోను వెంట తెచ్చుకొని సరిచేసుకొని సాధన చేయడం ప్రారంభించారు. తన స్నేహితుడు ఫైదుల్లా బుల్‌బుల్ తారా వాయిద్యంతో ప్రదర్శనలు ఇచ్చేవారు. అతనితో పాటు వెళ్లడం, సాధన చేయడం, క్రమంగా లయబద్ధంగా పాటలకు సంగీతం సమకూర్చడం మొదలు పెట్టారు. నేర్చుకున్న కళను తన 24 ఏళ్ల వయసు నుంచి పలు చోట్ల ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించారు. కవ్వాల్ న్యామతుల్లా సహకారంతో ప్రదర్శనల సంఖ్య క్రమంగా పెరిగింది. ఇలా గజల్, ఖవ్వాలి ప్రదర్శనల్లో తన వాయిద్యంతో ప్రేక్షకుల మెప్పును అందుకున్నారు.

ప్రదర్శనలు బాగా తగ్గిపోయాయి

పెద్ద ఫంక్షన్స్, జాతరులు, ఉరుసుల్లో ఖవ్వాలి, గజల్స్ ప్రదర్శనల్లో బుల్‌బుల్ తారా వాయిద్య సవ్వడులు ప్రత్యేకంగా ఉండేవి. ఈ సంగీతం వినడానికి ఇష్టపడేవారు. అయితే క్రమంగా ఖవ్వాలి, గజల్స్ ప్రదర్శనలు తగ్గడంతో బుల్‌బుల్ తారా వాయిద్య ప్రాధాన్యం తగ్గిపోయింది. వాయిద్య ప్రదర్శన ఉన్నప్పుడు కొందరు యువకులు నేర్చుకుంటామని చెబుతుంటారు కానీ తర్వాత ఒక్కరూ కూడా రాలేదు. ఇలాంటి పరిస్థితే ఉంటే బుల్‌బుల్ తారా వాయిద్యం కనుమరుగయ్యే అవకాశం ఉంది. రాయలసీమ జిల్లాల్లో కర్నూలులో నేను ఒక్కడిని, కడప జిల్లాలో ఇద్దరు మాత్రమే ఉన్నారు. మిగతా జిల్లాల్లో ఉన్నట్లు సమాచారం కూడా లేదు. – **షేక్ ఖలీల్ అహ్మద్, బుల్‌బుల్ తారా వాయిద్య కళాకారుడు**

ప్రైవేటు సేవలో సూపర్ స్పెషలిస్టులు

జీజీహెచ్‌లో జీతాలు తీసుకుంటూ ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు

సూపర్ స్పెషాలిటీ సేవల కోసం వచ్చే పేద రోగులకు తప్పని తిప్పలు ...

పట్టించుకోని ఆసుపత్రి అధికారులు...

గుంటూరు మెడికల్ : సాధారణ వైద్య సేవలు సైతం ఖరీదైపోతున్న నేటి రోజుల్లో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు పొందాలంటే పేద రోగులు రూ.లక్షల్లో ఖర్చు చేయాల్సి వస్తుంది. గుండె, కిడ్నీ, క్యాన్సర్ వంటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు గుంటూరు జీజీహెచ్ పేదలకు పెద్ద దిక్కుగా ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లాతోపాటు చుట్టుపక్కల జిల్లాల కంటే మెరుగైన, అధిక సంఖ్యలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించే వైద్య విభాగాలు కలిగి ఉన్న గుంటూరు జీజీహెచ్‌లో సూపర్ స్పెషలిస్టుల సేవలు అంతంత మాత్రంగానే లభిస్తున్నాయి. సూపర్ స్పెషాలిటీ వైద్యులు గుంటూరు జీజీహెచ్‌లో జీతాలు తీసుకుంటూ ఎక్కువ సమయం ప్రైవేటు ఆసుపత్రుల్లో సేవలందిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

పాటించని సమయవేళలు

- గుంటూరు జీజీహెచ్‌లో న్యూరాలజీ, న్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, పీడియాట్రిక్ సర్జరీ, కార్డియాలజీ, కార్డియోథొరాసిక్ సర్జరీ, యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, నెఫ్రాలజీ, సర్జికల్ అంకాలజీ, మెడికల్ అంకాలజీ సూపర్ స్పెషాలిటీ వైద్య విభాగాలు ఉన్నాయి.
- గుంటూరు వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న గుంటూరు జీజీహెచ్‌లో సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవల కోసం పలు జిల్లాలకు చెందిన పేద రోగులు ప్రతిరోజూ వేలల్లోనే వస్తున్నారు. అయితే సూపర్ స్పెషలిస్టుల ఓపీ సమయాలు చాలా తక్కువ సమయం ఉంటున్నాయి. ప్రతిరోజూ వైద్య సేవలు లభించడం లేదు.
- వారంలో కేవలం రెండు రోజులు మాత్రమే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఓపీ విభాగాల్లో అందిస్తున్నారు. ఓపీ పనివేళలు సైతం చాలా తక్కువ మొత్తంలోనే ఉంటున్నాయి. చెప్పుకోవడానికి ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపీ బోర్డులపై పనివేళలు రాసి ఉంచుతారు. నిర్ణీత పనివేళల్లో సూపర్ స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉండటం లేదన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.

మధ్యాహ్నం వైద్యం నిల్

- సూపర్‌స్పెషాలిటీ వైద్యులు జీజీహెచ్ ఇతర వైద్యుల సమయ పాలన మాదిరిగా మధ్యాహ్నం ఓపీలు నిర్వహించడం లేదు.
- వైద్యులు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉంది. ఉదయం ఓపీల అనంతరం మధ్యాహ్నం భోజన సమయం అనంతరం తప్పనిసరిగా మధ్యాహ్నం ఓపీలు నిర్వహించాల్సి ఉంటుంది.
- స్పెషాలిటీ వైద్యులు కొందరు మధ్యాహ్నం భోజనం అనంతరం నాలుగు గంటల వరకు ఓపీలు నిర్వహిస్తున్నారు. కాని, సూపర్‌స్పెషాలిటీ వైద్యులు ఒక్కరు కూడా మధ్యాహ్నం ఓపీలు నిర్వహించడం లేదు.
- ఒక పక్క జీజీహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉండక, మరోపక్క ప్రైవేటు ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు చెల్లించే స్థోమత లేక పేద, మధ్యతరగతి ప్రజలు రోగాలతో కాలం గడిపేస్తున్నారు.
- ఆసుపత్రి అధికారులు సైతం సూపర్ స్పెషాలిటీ వైద్యుల పనితీరును పర్యవేక్షించకుండా మిన్నకుండిపోవడం విమర్శలకు తావిస్తోంది.
- జీజీహెచ్ అధికారులు ఇప్పటికైనా సూపర్‌స్పెషాలిటీ వైద్యుల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించి, పేద రోగులకు సత్వర వైద్య సేవలు అందేలా చూడాలని పలువురు బాధితులు కోరుతున్నారు.



జీజీహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్య విభాగాలకు తాళాలు

విభాగాధిపతులే అందుబాటులో ఉండటం లేదు

- సూపర్ స్పెషాలిటీ వైద్య విభాగాధిపతులు పలువురు సొంత ప్రాక్టీస్‌లో బిజీగా ఉండి జీజీహెచ్‌లో నిర్ణీత వేళల్లో అందుబాటులో ఉండటం లేదన్న విమర్శలు న్నాయి.
- కొన్ని వైద్య విభాగాధిపతులు సొంతంగా ఆసుపత్రులు నిర్వహిస్తున్నారు. కొంత మంది వైద్య విభాగాధిపతులు స్థానికంగా నివాసం ఉండకుండా వారంలో కొద్దిరోజులు జీజీహెచ్‌లో ఉండి, మరికొద్ది రోజులు సొంత ఊర్లకు చెక్కేస్తున్నారు.
- వైద్య విభాగాధిపతుల పర్యవేక్షణ లేకపోవడం, కొంత మంది వైద్య విభాగాధిపతులే ఓపీల్లో నిర్ణీత వేళల్లో ఉండకపోవడంతో కింది స్థాయి సిబ్బంది తూతూమంత్రంగా విధులు నిర్వహిస్తున్నారు.
- కొంత మంది అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సైతం సొంత ఆసుపత్రులు, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎక్కువ సమయం గడిపేస్తూ జీజీహెచ్‌కు వచ్చే పేద రోగులకు స్పెషాలిటీ వైద్య సేవల కోసం చుక్కలు చూపిస్తున్నారు.
- అధిక శాతం మంది పీజీ వైద్యులపైనే ఓపీలు నడిపించేస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి, పొరుగు జిల్లాల నుంచి సూపర్ స్పెషలిస్టుల వైద్య సేవల కోసం వచ్చే పేద రోగులకు అడ్మిషన్ దొరకాలంటే వారాల కొద్ది సమయం పడుతోంది.
- అడ్మిషన్ అయిన తరువాత నుంచి చికిత్స పొందేందుకు మరికొంత సమయం పడుతోంది. ఇలా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవల కోసం వస్తున్న పేద రోగులకు సకాలంలో సత్వర వైద్యం అందడంలేదు.

చల్లని ఉదయాలు
సంతోషకరమైన ప్రయాణాలు
క్రిస్మస్ ట్రీలను పోలి ఉండే మంచు పర్వతాలు
పచ్చని తివాచీల మీదుగా పరుచుకున్న ఇంపైన అలంకరణలు
రుచికరమైన సంప్రదాయ విందు భోజనాలు
అన్నింటినీ ఆస్వాదించడానికి
మన దేశంలో క్రిస్మస్ నక్షత్రాల క్రింద కలుద్దాం!

పర్యాటకం - క్రిస్మస్

వెలుగు పూల కాంతి దారులు

క్రిస్మస్ సీజన్‌లో అలసట లేని ప్రయాణం, మంచి వాతావరణం, ఆహ్లాదపరిచే అందమైన దృశ్యాల పరిసరాలు, పెద్ద వారికి, పిల్లలకు అనుకూలంగా ఉండే ప్రాంతాలు మన దేశంలో పేరొందినవి చాలానే ఉన్నాయి. వీటితో పాటు క్రిస్మస్ కాంతులతో విరాజిల్లే నగరాలూ ఉన్నాయి. మన దేశంలో క్రిస్మస్ జరుపుకోవడానికి ఉత్తమమైన ప్రదేశాల ఏంటా అని చెక్ చేస్తుంటే ఇవి మీ కోసమే...

భారతదేశంలోని అత్యంత ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగే ప్రాంతాలలో మంచుతో కూడిన కొండ ప్రాంతాల నుండి ఉష్ణమండల బీచ్‌ల వరకు ఉన్నాయి. వీటిలో ప్రతి ప్రదేశం ప్రత్యేకమైన క్రిస్మస్ వేడుకలను అందిస్తుంది. కుటుంబాలు, జంటలు, స్నేహితులు, ఒంటరి సాహసికులు.. ఆ అందమైన క్రిస్మస్ కాంతిని ఎదనిండా నింపుకోవడానికి వెళ్లవచ్చు. దేశంలోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాల నుంచి బస్సు, రైలు, విమాన సదుపాయాలు ఈ ప్రాంతాలకు ఉన్నాయి.

మిడ్‌నైట్ మ్యాజిక్: గోవా బీచ్

భారతదేశంలోని క్రిస్మస్ ప్రదేశాలలో ముందు గొప్పగా చెప్పుకునేది గోవా బీచ్ పార్టీల గురించే. అంతే కాదు, భక్తి సంప్రదాయాలు, ఉత్సాహభరితమైన మిశ్రమం కోసం గోవాను 'భారతదేశ క్రిస్మస్ రాజధాని' అని పిలుస్తారు. పగటిపూట, శతాబ్దాల నాటి చర్చిలలో ప్రశాంతంగా అర్ధరాత్రి వరకు జరిగే ప్రార్థనలకు హాజరు కావచ్చు. ఇక్కడ పోర్చుగీస్ వారసత్వం అంటే బాసిలికా ఆఫ్ బోమ్ జీసస్ వంటి అందమైన కేథడ్రల్‌లు లైట్లు, క్రీస్తు జనన దృశ్యాలతో అలంకరించబడి ఉంటాయి. రాత్రిపూట తీరప్రాంతం పండుగవాతావరణంతో సందడి చేస్తుంది. బీచ్ పార్టీలు, బాణసంచా, తెల్లవారుజాము వరకు కొనసాగే సంగీతంతో ఉల్లాసభరితంగా గడిచిపోతుంది. శాంటా టోపీలు, గోవా బెబింకా కేక్ అమ్మే ఉత్సాహభరితమైన ఫ్లీ మార్కెట్ల నుండి ప్రతి ఇంటి వెలుపల వేలాడుతున్న స్టార్ లాంతర్ల వరకు, సెలవుదిన స్ఫూర్తి ప్రతిచోటా ఉంటుంది.

పార్టీ ప్రియులు, స్నేహితుల బృందాలు, సముద్రం ఒడ్డున ఉల్లాసమైన క్రిస్మస్‌ను కోరుకునే ఎవరైనా ఈ ఉత్సవాలను ఆస్వాదించవచ్చు, జంటలు స్టార్ లాంతర్లతో వెలిగించిన ఓల్డ్ గోవా మనోహరమైన వీధుల గుండా నడుస్తుంటారు. క్రిస్మస్ ఈవ్ అర్ధరాత్రి ప్రార్థనలో పాల్గొనడం మర్చిపోవద్దు. మతపరమైనవారు కాకపోయినా ఈ వేడుకలో పాల్గొనడం ఓ మరపురాని అనుభవం.

తెల్లటి క్రిస్మస్ కోసం: మనాలి

క్రిస్మస్ వేడుకలను తెల్లటి మంచుతో నిండిన వండర్‌ల్యాండ్‌లో చూడాలంటే హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలి అద్భుతమైన ప్రదేశం. డిసెంబర్ చివరి వరకు శీతాకాలపు అద్భుత ప్రదేశంగా ఈ ప్రాంతాన్ని చెప్పుకోవచ్చు. మంచుతో కప్పబడిన పైన్ అడవులు, గాలిలో చల్లదనం, క్యాంప్‌ఫైర్లు అత్యద్భుతంగా కనువిందు చేస్తాయి. మాల్ రోడ్, ఓల్డ్ మనాలి కేఫ్‌లు లైట్లతో మెరుస్తూ క్రిస్మస్ కరోల్‌లను ప్లే చేస్తాయి. పండుగ వాతావరణాన్ని సృష్టిస్తాయి. పర్యాటకులతో కలిసి పోజులిచ్చే శాంటాలను ఇక్కడ చూడవచ్చు. క్రిస్మస్ రోజులలో కురిసే తాజా హిమపాతం అందానికి ముగ్ధులవకుండా ఉండలేరు. చుట్టుపక్కల శిఖరాలన్నీ మంచుతో కప్పబడి అందంగా కనిపిస్తాయి. సాహసికులు సమీపంలోని సోలాంగ్ వ్యాలీలో స్కీయింగ్ లేదా స్నోబోర్డ్ చేయవచ్చు లేదా స్నోమాన్‌ను నిర్మించి పర్వత దృశ్యాలను ఆస్వాదించవచ్చు. అనేక హోటళ్ళు భోగి మంటలు, క్రిస్మస్ విందులను ఏర్పాటు చేస్తాయి. ఇది ఒక రొమాంటిక్ వాతావరణం కూడా. అందుకే క్రిస్మస్ సెలవులలో జంటలు మనాలికి వెళుతుంటారు. మంచుతో కప్పబడిన ప్రాంతంలో ఉత్సాహంగా ఉన్నవారు క్యాంప్‌ఫైర్ల చుట్టూ కూర్చొని వెచ్చదనాన్ని అనుభవించడం చాలా బాగుంటుంది.

సంగీత, సాంస్కృతిక ఉత్సాహం షిల్లాంగ్

మేఘాలయ రాజధాని షిల్లాంగ్ డిసెంబర్ సెలవులకు అనువైనది. ఈశాన్య నగరమైన షిల్లాంగ్‌లో క్రైస్తవ జనాభా ఎక్కువగా ఉంది. నగరం మొత్తం మెరిసే లైట్లతో కప్పబడి ఉంటుంది. ప్రధాన మార్కెట్ వీధి అలంకరణలు, స్థానికుల చేతిపనులు, వెచ్చని ఉన్ని దుస్తులు, ఇంట్లో తయారుచేసిన పదార్థాలను విక్రయిస్తూ సందడిగా ఉండే క్రిస్మస్ మార్కెట్లతో ఈ ప్రాంతం అబ్బురపరుస్తుంది. కొండల గుండా ప్రతిధ్వనించే కరోల్స్, సువార్త సంగీతం వింటూనే ఉంటారు. షిల్లాంగ్‌ను 'భారతదేశ రాక్ రాజధాని' అని పిలుస్తారు. పండుగ కాలంలో ఆ రాక్ మ్యూజిక్ ప్రతిభను చెవులారా వినచ్చు. బహిరంగంగా జరిగే కచేరీలు, గాయక ప్రదర్శనలతో ప్రకాశిస్తుంది. క్రైస్తవుల మేరీ హెల్ప్ కేథడ్రల్ వంటి చర్చిలు మిడ్నైట్ మాస్ సర్వీసెస్, ఉల్లాసమైన కరోల్ గానం నిర్వహిస్తాయి. సాంప్రదాయ ఖాసీ క్రిస్మస్ విందులు , కమ్యూనిటీ ఈవెంట్‌లలో కూడా పాల్గొనవచ్చు. పర్యాటకులకు ఘనమైన స్వాగతం పలుకుతారు. ఇది సాంస్కృతికంగా గొప్ప వేడుక. ఇక్కడి క్రైస్తవ కమ్యూనిటీ వాతావరణం అపరిచితులతో కూడా ప్లం కేక్, చాయ్ కప్పులతో బంధాన్ని ఏర్పరుస్తుంది. భిన్నమైన ప్రాంతీయ క్రిస్మస్ సంప్రదాయాన్ని ఇక్కడ అనుభూతించవచ్చు. నక్షత్రాల కింద ఉల్లాసమైన జనసమూహంతో 'జింగిల్ బెల్స్' పాడటమనే నిజమైన ఆనందాన్ని పొందవచ్చు.

సిటీ లైట్స్: ముంబై

మంచు, పైన్ అడవులు ముంబైలో లేకపోవచ్చు, కానీ ఈ మెట్రో నగరంలో క్రిస్మస్‌ను ఎంత ఘనంగా జరుపుకోవాలో తెలుసు. భారతదేశ వినోద రాజధానిగా ఉన్న ముంబై ఆకర్షణీయమైన పట్టణ క్రిస్మస్ అనుభవాన్ని అందిస్తుంది. మాల్స్‌లో ఎత్తైన క్రిస్మస్ చెట్లు, వీధుల వెంట మిరుమిట్లు గొలిపే లైట్లు, భారీ అమ్మకాలు ... కొనుగోలుదారులకు ఈ సమయంలో స్వర్గం. బాంద్రా, కొలాబా వంటి ప్రాంతాలు వాటి అలంకరణలకు ప్రసిద్ధి చెందాయి: హిల్ రోడ్ , బాంద్రా ప్రాంతాలలో వేలాడదీసిన నక్షత్రాలు, అద్భుత లైట్లతో నిండి ఉన్నాయి. అతి పెద్ద శాంతా క్లాజ్ కటౌట్, మాల్‌లో కరోల్స్ పాడుతున్న వారిని చూడాల్సిందే. నగరం మధ్యలో సందడి, పవిత్రతను అనుభవించడానికి, బాంద్రాలోని మౌంట్ మేరీ బసిలికా లేదా సెయింట్ మైఖేల్ చర్చిలో అర్ధరాత్రి ప్రార్థనకు హాజరు అవ్వచ్చు. రెండూ చారిత్రాత్మకమైనవి. ఇవి రెండూ క్రిస్మస్ సేవలకు వేలాది మందికి ఆతిథ్యం ఇస్తాయి. ఫైవ్ స్టార్ హోటళ్ళు, క్లబ్‌లు మెరిసే క్రిస్మస్ ఈవ్ పార్టీలు, బ్రంచ్‌లను అందిపాంతమి, కుటుంబాలు వినోద ఉద్యానవనాలలో క్రిస్మస్ కార్నివాల్‌ల వంటి కార్యక్రమాలను ఆస్వాదించవచ్చు. సాంప్రదాయ తూర్పు భారతీయ క్రైస్తవ స్వీట్లు, పాశ్చాత్య శైలి ఫ్రూట్‌కేకులు, బాలీవుడ్ క్రిస్మస్ ప్రదర్శనలు కూడా తిలకించవచ్చు. సముద్రానికి ఎదురుగా ఉన్న హోటల్ లేదా సర్వీస్డ్ అపార్ట్‌మెంట్‌ను ఎంచుకోవచ్చు. క్రిస్మస్ రాత్రి మెరైన్ డ్రైవ్ లేదా జుహూ బీచ్‌లో సాయంత్రం నడక మర్చిపోవద్దు.

పార్క్ స్ట్రీట్ సందడి: కోల్‌కతా

గొప్ప వలస చరిత్ర, ఉత్సాహభరితమైన ఆంగ్లో-ఇండియన్ సమాజంలో లోతుగా పాతుకుపోయిన క్రిస్మస్ ప్రత్యేక ఆకర్షణ ఇక్కడ కనిపిస్తుంది. ప్రతి డిసెంబర్‌లో నగరం లైట్లు, అలంకరణలు, సందడిగా ఉండే అద్భుతమైన దృశ్యంగా కనిపిస్తుంది. క్రిస్మస్ సమయంలో పార్క్ స్ట్రీట్ వంటి ప్రాంతాలలో కొన్ని రోజుల పాటు పాదచారులకు మాత్రమే తిరిగే అవకాశం ఉంటుంది. స్ట్రీట్ ఫుడ్, మ్యూజిక్‌ని ఎంజాయ్ చేస్తూ, వేలాది మంది ఆనందోత్సాహాలలో పాల్గొనవచ్చు. దీనిని తరచుగా పార్క్ స్ట్రీట్‌లో 'కోల్‌కతా క్రిస్మస్ పండుగ' అని పిలుస్తారు. మతంతో సంబంధం లేకుండా నగరం అంతా కలిసి క్రిస్మస్ జరుపుకుంటున్నట్లు అనిపిస్తుంది. న్యూ మార్కెట్‌లోని నహౌమ్స్ వంటి బేకరీలు, శతాబ్దాల నాటి యూదు బేకరీ, ప్లం కేకులు, ఫ్రూట్ బిస్కెట్లు, మిన్స్ పైస్ అమ్ముతుంటారు. స్థానికులు ఇక్కడ తమ క్రిస్మస్ విందుల కోసం వరుసలో పాల్గొంటారు. క్రిస్మస్ ఈవ్ నాడు అర్ధరాత్రి సెయింట్ పాల్స్ కేథడ్రల్‌కు వెళ్లచ్చు. గోతిక్ వాస్తుశిల్పం, కరోలర్ల కోరస్ కచేరీ మనల్ని మంత్రముగ్ధులను చేస్తాయి. అనేక స్థానిక క్లబ్‌లు, సంస్థలు క్రిస్మస్ భోజనాలను నిర్వహిస్తాయి. కోల్‌కతా యొక్క ప్రత్యేకమైన క్రిస్మస్ వంటకాలను తప్పక ఆస్వాదించాల్సిందే.

లిటిల్ పారిస్: పాండిచ్చేరి

జంటలకు, ప్రశాంతతను కోరుకునేవారికి భారతీయ- ఫ్రెంచ్ అట్రాక్షన్ల ప్రత్యేకమైన మిశ్రమాన్ని పుదుచ్చేరి అందిస్తుంది. ఈ పూర్వ ఫ్రెంచ్ కాలనీని తరచుగా 'ఇండియాస్ లిటిల్ పారిస్' అని పిలుస్తారు. క్రిస్మస్‌ను ప్రశాంతమైన, ఇంపైన శైలిలో జరుపుకుంటుంది. స్ట్రింగ్ లైట్లతో వెలిగిపోయే ఫ్రెంచ్ స్టైల్ బాల్కనీలలో వేలాడుతున్న దండలు, రిబ్బన్లను చూడాల్సిందే. వాతావరణం హాయిగా, ప్రశాంతంగా ఉంటుంది. క్రిస్మస్ లైట్ల కింద ప్రొమెనేడ్ బీచ్‌లో సాయంత్రం నడకలు, మృదువైన కరోల్‌లను ప్లే చేస్తూ కేఫ్‌లో మసాలా టీ తాగడం ఓ అందమైన అనుభవం. బాసిలికా ఆఫ్ ది సేక్రెడ్ హార్ట్ ఆఫ్ జీసస్, నోట్రే డామ్ డెస్ ఏంజెస్ వంటి చర్చిలు ఇంగ్లీష్, తమిళం, ఫ్రెంచ్ భాషలలో తమ సేవలను నిర్వహిస్తాయి. ఇక్క తమిళ, యూరోపియన్ సంప్రదాయాలతో కలిపి చూడచ్చు. స్థానికులు దక్షిణ భారత పండుగ వంటకాలతో పాటు ప్లం కేక్, ఇంట్లో తయారుచేసిన వైన్‌ను అందించవచ్చు. చేతితో తయారు చేసిన కొవ్వొత్తులు, బొమ్మలు, రుచికరమైన ఫ్రెంచ్-ఇండియన్ ఫ్యూజన్ పేస్ట్రీలను విక్రయించే కొన్ని క్రిస్మస్ మార్కెట్‌లు కూడా ఈ పట్టణంలో ఉన్నాయి. భారతదేశంలో మరెక్కడా లేని విధంగా ఈ ప్రాంతం ఒక మనోహరమైన క్రిస్మస్ ఆనందాన్ని అందిస్తుంది. పిల్లలతో ఉన్న కుటుంబాలు సురక్షితమైన, నిశ్శబ్ద వీధులు, బీచ్‌ను కూడా ఆనందిస్తారు. ప్రధాన కూడలిలో కొన్నిసార్లు కవాతు లేదా కమ్యూనిటీ కరోల్ ఈవెంట్ కూడా ఉంటుంది. డిసెంబర్‌లో పాండిచ్చేరి సాయంత్రం విహారయాత్రలకు అనువైనది.

కొండల రాణి: సిమ్లా

హిమాచల్ ప్రదేశ్‌లోని 'కొండల రాణి' అయిన సిమ్లాలో జరిగే క్రిస్మస్ వేడుకలను చూస్తే ఆ అందం, ఆనందం మరెక్కడా ఉండదేమో అనిపిస్తుంది. ఒకప్పుడు బ్రిటిష్ ఇండియా వేసవి రాజధానిగా ఉన్న హిల్ స్టేషన్ ఇప్పటికీ ఆ పాత ప్రపంచ కాంతిని మనకు అందిస్తుంది. ముఖ్యంగా క్రిస్మస్ సమయంలో. మాల్ రోడ్‌లోని ఐకానిక్ క్రైస్ట్ చర్చి, దాని నిర్మాణం, అందించే సేవలు, సంగీత గానాల నిర్వహణ... ఉత్సవాలకు కేంద్రంగా చెప్పవచ్చు. మాల్ రోడ్‌లో టిన్సెల్‌తో అలంకరించిన దుకాణ కిటికీలు, శాంటా టోపీలలో బొమ్మల అమ్మకందారులు కనిపిస్తారు. సిమ్లాలో అప్పుడప్పుడు తెల్లటి క్రిస్మస్ కనిపిస్తుంది. తేలికపాటి మంచు వర్షం పట్టణాన్ని కలల ప్రకృతి దృశ్యంగా మారుస్తుంది. ఇక్కడ మరో ప్రత్యేకమైన సంప్రదాయం సిమ్లా వింటర్ కార్నివాల్, ఓపెన్-ఎయిర్ ఐస్ స్కేటింగ్ రింక్. ఆసియాలోని పురాతన ఐస్ స్కేటింగ్ రింక్ సిమ్లాలో ఉంది. డిసెంబర్ దీనికి అనువైన సీజన్. పైన్ చెట్ల మధ్య నుంచి చేసే స్కేటింగ్ అందమైన ఉదయాల ఆనందాన్ని పొందడానికి ఆహ్లాదకరమైన మార్గం. కేఫ్‌లలో ప్రత్యేకమైన హాలిడే మెనూలు కూడా కనిపిస్తాయి. పట్టణం మధ్యలో అలంకరించబడిన భారీ క్రిస్మస్ చెట్టు, పాఠశాల గాయక బృందాల ప్రత్యక్ష ప్రదర్శనలను అబ్బురపరుస్తాయి. ఈ ప్రాంతం ఫోటోగ్రాఫర్‌లకు, క్రిస్మస్‌తో వలస చరిత్రను ఆస్వాదించే వారికి సరైనది.

కార్నివాల్ వినోదం: కేరళ

భారతదేశంలో వాతావరణం, ఆతిథ్యం రెండింటిలోనూ వెచ్చదనాన్ని అందించే క్రిస్మస్ వేడుకకు దక్షిణాన ఉన్న కేరళకు వెళ్లచ్చు. ఆ ప్రాంత పచ్చని దృశ్యాలు, బలమైన క్రైస్తవ సమాజాలతో, కేరళ క్రిస్మస్‌ను ఉత్సాహంగా జరుపుకుంటుంది. ముఖ్యంగా, డిసెంబర్ చివరి వారంలో జరిగే ప్రసిద్ధ కొచ్చిన్ కార్నివాల్ కారణంగా కొచ్చి ఒక హాట్ స్పాట్. ఫోర్ట్ కొచ్చి, మట్టన్‌చెరి వీధులు ప్రకాశవంతంగా ఉంటాయి. క్రిస్మస్ ఈవ్‌కి కేరళలోని పట్టణాలు, గ్రామాలు, చర్చిలు అందంగా అర్ధరాత్రి వరకు ప్రార్థనలు నిర్వహిస్తారు. ఇళ్లలో, వరండాలపై పేపర్ స్టార్ లాంతర్లను అలంకరిస్తారు. ఇంటింటికీ వెళ్లి కరోల్‌లు పాడుతూ ఉండే పిల్లల సమూహాలను చూడవచ్చు. కొచ్చితో పాటు, మున్నార్ వంటి హిల్ స్టేషన్లు, వర్కల వంటి బీచ్ పట్టణాలు కూడా అందమైన క్రిస్మస్ అనుభవాలను అందిస్తాయి. మంచుతో కప్పబడిన టీ తోటల దృశ్యాన్ని చూస్తుంటే కొండ చరియలలో బీచ్ అలలు ఢీకొంటున్నాయా అనే ఊహ అద్భుతం అనిపిస్తుంది.

- నిర్మలారెడ్డి, సాక్షి, ఫీచర్స్ ప్రతినిధి

స్క్రీన్ టూరిజం

చిత్ర యాత్ర

సినిమాలలో కొన్ని లొకేషన్స్ చూసి... 'ఆహా' అనిపిస్తుంది.
ఎప్పుడైనా కొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు...
'ఫలానా సినిమాలో ఈ సీన్ చూశాం కదా!' అని గుర్తు తెచ్చుకుంటాం.
ప్రయాణాలకు, చిత్రాలకు ఎంతో అనుబంధం ఉంది.
ప్రయాణ...చిత్రం, చిత్ర...ప్రయాణం ఎంత అద్భుతం!

తూర్పు లద్దాఖ్‌లోని పాంగాంగ్ సరస్సు ప్రపంచంలోని ఎత్తైన సరస్సులలో ఒకటి. ఈ అద్భుత ప్రకృతి దృశ్యం బాలీవుడ్ సినిమా '3 ఇడియెట్స్'లో కనువిందు చేస్తుంది. కాలేజీ స్నేహాలు ముగిసి కలలు కనే ప్రదేశంగా ఈ ప్రదేశం దర్శనమిస్తుంది. 'పాంగాంగ్ లేక్ క్లైమాక్స్'గా ఈ ఎపిసోడ్‌కు పేరు వచ్చింది. యశ్ చోప్రా 'జబ్ తక్ హై జాన్' ఫర్హాన్ అక్తర్ 'లక్ష్యా' మణిరత్నం 'దిల్ సే'లాంటి చిత్రాలలో లద్దాఖ్ కనిపిస్తుంది. 'భాగ్ మిల్కా భాగ్' సినిమాలో మిల్కాసింగ్ ట్రెనింగ్ దృశ్యాలను లద్దాఖ్‌లో చిత్రీకరించారు. 'ట్యూబ్‌లైట్' సినిమాను మూన్‌ల్యాండ్ ఏరియాలో చిత్రీకరించారు. 'సనమ్ రే' 'రేస్ 3' 'హైదర్' 'తషాన్' 'ఎల్వోసీ: కార్గిల్' సినిమాలలోనూ లద్దాఖ్ కనిపిస్తుంది. 'రోడ్డ్ టు లద్దాఖ్' పేరుతో ఒక రొమాంటిక్ థ్రిల్లర్ ఫిల్మ్ వచ్చింది.

సరస్సుల నగరం మెరిసింది!

రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కి 'సరస్సుల నగరం' అని పేరు. ఆడంబర వివాహాలకు కేరాఫ్ అడ్రస్...ఉదయ్‌పూర్. ధర్మ ప్రొడక్షన్ 'యే జవానీ హై దివానీ' సినిమాలోని రాజసం ఉట్టిపడే సన్నివేశాలను ఈ అందాల నగరంలో చిత్రీకరించారు. చిత్రాలకు సంబంధించి భావోద్వేగ దృశ్యాలు పండాలంటే, పండగ సంతోషాలు వెల్లివిరియాలంటే 'ఉదయ్‌పూర్' సరియైన నగరం అని ఎన్నో చిత్రాలు నిరూపించాయి. పీచోల సరస్సులో పడవలు వయ్యారంగా పరుగెడుతున్న దృశ్యాలు, సూర్యాస్తమయం తరువాత ప్యాలెస్ లైట్ల వెలుగులు నీటి అలలలో తేలియాడుతున్నప్పుడు...ఉదయపూర్‌లో కనిపించిన క్షణాలు జీవితకాలం గుర్తుండిపోతాయి. 'యే జవానీ హై దివానీ' 'దడఖ్' 'జోదా అక్బర్' 'ఏకలవ్య: ది రాయల్ గార్డ్' 'బాజీరావు మస్తానీ' లాంటి ఎన్నో సినిమాలలో ఉదయ్‌పూర్ కనిపిస్తుంది.

గతంలోకి వెళితే...

గైడ్(1965), మేరా సాయ(1966) చిత్రాలలోని సన్నివేశాలను ఉదయ్‌పూర్‌లో చిత్రీకరించారు. సిటీ ప్యాలెస్ కాంప్లెక్స్, లేక్ పిచోలా, జగమందిర్, లేక్ ప్యాలెస్, ఫతేఘర్, అంబ్రాయ్ ఘాట్....మొదలైనవి సినిమాల చిత్రీకరణకు కీలకమైన లొకేషన్స్‌గా మారాయి.

ఆత్మశోధన అద్దం

'గోవా అనేది ఆత్మశోధనకు అద్దంలాంటిది' అంటారు భావుకులు. ఫర్హాన్ అక్తర్ దర్శకత్వం వహించిన 'దిల్ చాహ్తా హై'లో గోవా కనువిందు చేస్తుంది. పోర్ట్ అగ్వాడా ఎంతో మందికి సినిమాటిక్ ల్యాండ్ మార్క్‌గా మారింది. గోవా బీచ్‌ల వెంట నడుస్తూ ఆలోచిస్తుంటే...అలలు ఎగిసి పడే శబ్దాలు వింటుంటే, నవ్వులు గాలిలో తేలుతుంటే, ఉరుకు పరుగుల జీవితం కాస్తా ఆ అలల ముందు ప్రశాంత చిత్తంతో చూస్తుంటే....ఇలా ఎన్నో ఎన్నో భావాలకు గోవా కేరాఫ్ అడ్రస్ అవుతుంది. అందుకే సినీ దర్శకులకు గోవా బాగా నచ్చుతుంది. 'డియర్ జిందగీ' 'గోల్‌మాల్ సిరీస్ (2006-2010), 'దృశ్యం' 'చెన్నై ఎక్స్‌ప్రెస్' 'దిల్‌వాలే' 'ధమ్ మారో ధమ్' ' గో గోవా గాన్'లాంటి ఎన్నో చిత్రాలను గోవాలో చిత్రీకరించారు. గోవా ప్రత్యేకత ఏమిటంటే భారీ బడ్జెట్ సినిమాల దర్శకులకు నచ్చుతుంది. చిన్న నిర్మాతలకు సైతం అందుబాటులో ఉంటుంది.

పొగమంచు కొండలలో...

పొగమంచు కొండలతో స్నేహం చేసే డార్జిలింగ్ ఎన్నో సినిమాలలో కనిపించింది. నేత్రపర్వం చేసే హిమాలయ దృశ్యాలకు, విశాలమైన టీ తోటలకు డార్జిలింగ్ ప్రసిద్ధి పొందింది. డార్జిలింగ్‌ను బాగా అర్థం చేసుకోవాలంటే, ఆ అందాలను ఆస్వాదించాలంటే బాలీవుడ్ సినిమా 'బర్ఫీ' చూడాల్సిందే. 'మై హూ నా' 'యారియాన్' 'పరిణీత' 'రాజు బన్ గయా జెంటిల్‌మెన్' 'మిస్టర్ అండ్ మిస్సెస్ అయ్యర్'లాంటి ఎన్నో చిత్రాల సన్నివేశాలను డార్జిలింగ్‌లో చిత్రీకరించారు. వెనక్కి వెళితే...బర్సాత్ కి ఏక్ రాత్(1982),ప్రొఫెసర్(1962), జబ్ ప్యార్ కైసీ సే హోతా హై(1961), ఆరాధన (1969) చిత్రాల సన్నివేశాలను డార్జిలింగ్‌లో చిత్రీకరించారు.

అద్భుత కట్టడాలతో అలరించే..

శతాబ్దాల సంస్కృతుల ప్రభావంతో రూపుదిద్దుకున్న అండలూసియా ప్రాంత చారిత్రక రాజధాని సెవిల్లె. సూర్య కాంతితో అద్భుతంగా వెలిగే కట్టడాలు, అద్భుతమైన మూరిష్ వాస్తు శిల్పానికి అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందింది సెవిల్లె. జోయా అక్తర్ 'జిందగీ నా మిలేగీ దోబారా' ఇక్కడే చిత్రీకరించారు.



వెనిస్ ఆఫ్ నార్త్

వాయువ్య బెల్జియంలోని అందమైన చారిత్రక నగరం బ్రూజెస్. వంకర కాలువలు, మెట్ల-గేబుల్ ఇళ్ళు, రకరకాల శిల్పాలు, రాతి వంతెనలకు బ్రూజెస్ పెట్టింది పేరు. బ్రూజెస్‌ను 'వెనిస్ ఆఫ్ నార్త్'గా పిలుచుకుంటారు. అమీర్‌ఖాన్ 'పీకే'లో బ్రూజెస్ అందాలు కనువిందుచేస్తాయి. లవర్స్ బ్రిడ్జి, మిన్నె వాటర్ కాజిల్, మార్కెట్ స్క్వేర్, బ్రెల్ఫీ టవర్, వంకలు తిరిగే కాలువలు కనిపిస్తాయి. 'పీకే'లోని 'చార్ కదమ్' పాటను ఇక్కడే చిత్రీకరించారు.

వంద స్తంభాల నగరం

ఎత్తైన గోతిక్ స్తంభాలు, టెర్రకోట-ఎరుపు పైకప్పులు, చారిత్రక కట్టడాలకు ప్రసిద్ధి పొందింది చెక్ రిపబ్లిక్ రాజధాని ప్రాగ్. 'వంద స్తంభాల నగరం' అని పిలవబడే ప్రాగ్‌లో మధ్యయుగాలనాటి ఎన్నో అద్భుత కట్టడాలు ఉన్నాయి. వల్తావా నది ప్రవాహాన్ని చూడడం అద్భుత అనుభవం. రాతి వీధుల్లో ఈల పాట పాడుతూ వేగంగా నడుస్తుంటే, ప్రాగ్ అందాలు ఇంతియాజ్ అలీ 'రాక్‌స్టార్' సినిమాలో కనిపిస్తాయి. సినిమాలోని రకరకాల భావోద్వేగాలకు ప్రాగ్ సరిగ్గా సరిపోయింది. చార్లెస్ వంతెన కింద నది వయ్యారాలను చూడడం మరో అద్భుత అనుభూతి.

- పాషా

ఆసీస్‌దే 'యాషెస్'

ఇంగ్లండ్‌తో మూడో టెస్టులో 82 పరుగులతో ఘనవిజయం

- మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే 3-0తో సిరీస్ కైవసం
- మెరిసిన స్టార్క్
- జేమీ స్మిత్ పోరాటం వృథా
- శుక్రవారం నుంచి నాలుగో టెస్టు

అడిలైడ్: సొంతగడ్డపై ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన ఆ్రస్టేలియా జట్టు... మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే 'యాషెస్' సిరీస్‌ను చేజిక్కించుకుంది. ఆదివారం ముగిసిన మూడో టెస్టులో ఆసీస్ 82 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తుచేసింది. 435 పరుగుల విజయలక్ష్యంతో ఓవర్‌నైట్ స్కోరు 207/6తో చివరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్... చివరకు 102.5 ఓవర్లలో 352 పరుగుల వద్ద ఆలౌటైంది. 2011 నుంచి సొంతగడ్డపై 'యాషెస్' సిరీస్ కోల్పోని కంగారూలు... ఈసారి కూడా పూర్తి ఆధిపత్యం కనబర్చగా... అప్పటి నుంచి కనీసం ఒక్క మ్యాచ్‌లో అయినా విజయం సాధించాలనుకుంటున్న ఇంగ్లండ్ జట్టుకు మరోసారి నిరాశ తప్పలేదు. ఇంగ్లండ్ వికెట్ కీపర్ బ్యాటర్ జేమీ స్మిత్ (83 బంతుల్లో 60; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) కాస్త పోరాడగా... అతడికి విల్ జాక్స్ (137 బంతుల్లో 47; 3 ఫోర్లు), బ్రైడన్ కార్స్(64 బంతుల్లో 39 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్) సహకరించారు. స్మిత్‌తో కలిసి ఏడో వికెట్‌కు 91 పరుగులు జోడించిన జాక్స్... ఎనిమిదో వికెట్‌కు కార్స్‌తో 52 పరుగులు జతచేశాడు. దీంతో ఒకదశలో ఇంగ్లండ్‌కు ఆశలు చిగురించగా... స్టార్ పేసర్ స్టార్క్... స్మిత్, జాక్స్, ఆర్చర్ (3)లను అవుట్ చేసి ఇంగ్లండ్‌కు పరాజయం ఖాయం చేశాడు. ఆసీస్ బౌలర్లలో స్టార్క్, కమిన్స్, లయన్ తలా మూడు వికెట్లు పడగొట్టారు. అంతకుముందు ఆ్రస్టేలియా తొలి ఇన్నింగ్స్‌లో 371 పరుగులు చేయగా... ఇంగ్లండ్ 286 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ 349 పరుగులు చేసి ప్రత్యర్థికి రికార్డు లక్ష్యాన్ని నిర్దేశించింది. 'చాలా సంతోషంగా ఉంది. మేం మా పని పూర్తి చేశాం. జట్టు సభ్యులంతా కలిసి కట్టుగా కష్టపడ్డారు. దానికి ఫలితమే ఇది. గత మ్యాచ్‌లతో పోల్చుకుంటే ఈసారి ప్రత్యర్థులు మెరుగైన పోటీనిచ్చారు. విజయానికి చేరువగా రావడంతో కాస్త ఉత్కంఠ రేగినా... ఫలితంతో సంతృప్తిగా ఉన్నా' అని ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 178 పరుగులు చేసిన ఆసీస్ వికెట్ కీపర్ అలెక్స్ కేరీకి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య శుక్రవారం నుంచి మెల్‌బోర్న్ వేదికగా నాలుగోదైన 'బాక్సింగ్ డే' టెస్టు ప్రారంభం కానుంది.

కాన్వే, లాథమ్ పరుగుల వరద

రెండో ఇన్నింగ్స్‌లోనూ న్యూజిలాండ్ ఓపెనర్ల సెంచరీలు

కివీస్ రెండో ఇన్నింగ్స్ 306/2 డిక్లేర్డ్ ● వెస్టిండీస్ లక్ష్యం 462; ప్రస్తుతం 43/0

కాన్వే

లాథమ్

	కాన్వే	లాథమ్
తొలి ఇన్నింగ్స్	227	137
రెండో ఇన్నింగ్స్	100	101

మౌంట్ మాంగనీ (న్యూజిలాండ్): ఓపెనర్లు టామ్ లాథమ్ (130 బంతుల్లో 101; 9 ఫోర్లు, 2 సిక్స్‌లు), డెవాన్ కాన్వే (139 బంతుల్లో 100; 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) రికార్డు సెంచరీలతో కదం తొక్కారు. ఫలితంగా వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడో టెస్టులో న్యూజిలాండ్ ప్రత్యర్థి ముందు 462 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఓపెనింగ్ వికెట్‌కు రికార్డు భాగస్వామ్యం నమోదు చేసిన లాథమ్, కాన్వే... రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే దూకుడు కొనసాగించారు. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌పై ఈ జంట పరుగుల వరద పారించింది. ఫలితంగా న్యూజిలాండ్ జట్టు 54 ఓవర్లలో 306/2 వద్ద రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. తొలి బంతి నుంచే వేగంగా ఆడేందుకు ప్రయత్నించిన కివీస్... రెండో ఇన్నింగ్స్‌లో 5.66 రన్‌రేట్‌తో పరుగులు రాబట్టడం విశేషం. తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీతో చెలరేగిన కాన్వే... రెండో ఇన్నింగ్స్‌లో 63 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకోగా... లాథమ్ 77 బంతుల్లో ఆ మార్క్ అందుకున్నాడు. ఆ తర్వాత కూడా అదే జోరు కొనసాగిస్తూ... కాన్వే 136 బంతుల్లో శతకం ఖాతాలో వేసుకోగా... లాథమ్ 127 బంతుల్లో మూడంకెల మార్క్ అందుకున్నాడు. వెస్టిండీస్ బౌలర్లు ఏమాత్రం ప్రభావం చూపలేకపోగా... న్యూజిలాండ్ బ్యాటర్లు పరుగుల పండగ చేసుకున్నారు. ఈ క్రమంలో కివీస్ ఓపెనర్లు పలు రికార్డులు బద్దలు కొట్టారు.

వన్డే తరహాలో...

ఓపెనర్లు అవుటైన తర్వాత కేన్ విలియమ్సన్ (37 బంతుల్లో 40 నాటౌట్; 2 ఫోర్లు, 1 సిక్స్), రచిన్ రవీంద్ర (23 బంతుల్లో 46 నాటౌట్; 4 సిక్స్‌లు) కూడా వేగంగా ఆడారు. కేన్ వన్డే తరహాలో బ్యాటింగ్ చేస్తే... రచిన్ టి20లను తలపించాడు. విండీస్ బౌలర్లలో కవెమ్ హాడ్జ్ 2 వికెట్లు పడగొట్టాడు. చివరి సెషన్ మధ్యలో న్యూజిలాండ్ సారథి లాథమ్... ఇన్నింగ్స్ డిక్లేర్ చేసి ప్రత్యర్థిని లక్ష్యఛేదనకు ఆహ్వానించాడు. దీంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన విండీస్ ఆదివారం నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 16 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 43 పరుగులు చేసింది. క్యాంప్‌బెల్ (50 బంతుల్లో 2 బ్యాటింగ్) అచ్చమైన టెస్టు ఇన్నింగ్స్‌తో క్రీజులో పాతుకుపోగా... బ్రాండన్ కింగ్ (46 బంతుల్లో 37 బ్యాటింగ్; 7 ఫోర్లు) వేగంగా ఆడాడు. నేడు ఆటకు చివరి రోజు కాగా... చేతిలో 10 వికెట్లు ఉన్న విండీస్... విజయానికి ఇంకా 419 పరుగులు చేయాల్సి ఉంది. మరి రోజంతా బ్యాటింగ్ చేసి కరీబియన్లు ఆకట్టుకుంటారా... లేక ప్రత్యర్థిని ఆలౌట్ చేసి కివీస్ సిరీస్ చేజిక్కించుకుంటుందా అనేది ఆసక్తికరం. ఇప్పటికే పగుళ్లు తేలిన పిచ్ చివరి రోజు అనూహ్య బౌన్స్‌తో ఇబ్బంది పెట్టే అవకాశాలున్నాయి.

మరో 39 పరుగులు జోడించి...

అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 381/6తో నాలుగో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన వెస్టిండీస్... చివరకు 128.2 ఓవర్లలో 420 పరుగులకు ఆలౌటైంది. కవెమ్ హాడ్జ్ (275 బంతుల్లో 123 నాటౌట్; 15 ఫోర్లు) అజేయంగా నిలవగా... ఆఖరి వరుస బ్యాటర్ల నుంచి అతడికి సహకారం దక్కలేదు. న్యూజిలాండ్ బౌలర్లలో జాకబ్ డఫీ 4 వికెట్లు పడగొట్టగా... ఎజాజ్ పటేల్ 3 వికెట్లు తీశాడు. న్యూజిలాండ్ 575/8 వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేయడంతో... ఆ జట్టుకు 155 పరుగుల ఆధిక్యం లభించింది.

కాన్వే, లాథమ్ 879 పరుగులు...

ఈ సిరీస్‌లోని ఆరు ఇన్నింగ్స్‌ల్లో కలిపి డెవాన్ కాన్వే 75.3 సగటుతో 452 పరుగులు (0, 37, 60, 28, 227, 100) చేయగా... టామ్ లాథమ్ 71.1 సగటుతో 427 పరుగులు (24, 145, 11, 9, 137, 101) చేశాడు. 'వాళ్ల (లాథమ్, కాన్వే) కష్టానికి ప్రతిఫలం ఇది. చాన్నాళ్లుగా వాళ్లు ఇలాంటి ప్రదర్శన చేసేందుకు కఠోర సాధన చేస్తున్నారు. మొండైన ఆత్మవిశ్వాసం వల్లే ఇది సాధ్యం. రెండో ఇన్నింగ్స్‌లో వేగంగా ఆడి ప్రత్యర్థి ముందు మంచి లక్ష్యాన్ని నిర్దేశించారు. పిచ్ కూడా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంది' అని న్యూజిలాండ్ బ్యాటింగ్ కోచ్ ల్యూక్ రోంచీ అన్నాడు.

1 న్యూజిలాండ్ ఓపెనర్లు టామ్ లాథమ్, డెవాన్ కాన్వే ఫస్ట్ క్లాస్ క్రికెట్ చరిత్రలో ఒకే టెస్టు రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు చేసిన తొలి ఓపెనర్లుగా చరిత్ర సృష్టించారు. ఇక ఓవరాల్‌గా ఒకే టెస్టు రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు చేసిన నాలుగో జోడీగా లాథమ్, కాన్వే నిలిచారు. గతంలో ధనంజయ డిసిల్వా, కమిందు మెండిస్ (2024లో బంగ్లాదేశ్‌పై)... అజహర్ అలీ, మిస్బాఉల్ హక్ (2014 ఆస్ట్రేలియాపై)... ఇయాన్ చాపెల్, గ్రేగ్ చాపెల్ (1974లో న్యూజిలాండ్‌పై) ఒకే టెస్టులో రెండేసి సెంచరీలు చేశారు. అయితే వీరెవరూ ఓపెనింగ్ జోడీ కారు.

515 ఈ మ్యాచ్‌లో లాథమ్, కాన్వే జోడించిన పరుగులు. టెస్టు క్రికెట్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో తొలి వికెట్‌కు అత్యధిక పరుగులు ఇవే. దక్షిణాఫ్రికా మాజీ ప్లేయర్లు గ్రేమ్ స్మిత్, నైల్ మెకెంజీ (415 పరుగులు; 2008లో బంగ్లాదేశ్‌పై) రెండో స్థానంలో ఉన్నారు.

10 ఒకే టెస్టులో డబుల్ సెంచరీతో పాటు సెంచరీ చేసిన పదో బ్యాటర్‌గా కాన్వే నిలిచాడు. న్యూజిలాండ్ తరఫున మొదటివాడు. చివరగా ఈ ఏడాది ఇంగ్లండ్‌పై భారత కెప్టెన్ శుబ్‌మన్ గిల్ (269+161) ఈ ఫీట్ నమోదు చేశాడు.

2 న్యూజిలాండ్ తరఫున ఒక టెస్టు మ్యాచ్ రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీ భాగస్వామ్యాలు నమోదు చేసిన రెండో ఓపెనింగ్ జంటగా టామ్ లాథమ్–కాన్వే నిలిచారు. టామ్ లాథమ్ తండ్రి రాడ్ లాథమ్–మార్క్ గ్రేట్‌బ్యాచ్ 1992లో జింబాబ్వేపై రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ వందకు పైగా పరుగులు చేశారు.

1 ఒకే టెస్టులో తొలి వికెట్‌కు ట్రిపుల్ సెంచరీతో పాటు సెంచరీ భాగస్వామ్యం నమోదు చేసిన తొలి ఓపెనర్లుగా లాథమ్, కాన్వే నిలిచారు.

565 ఈ టెస్టులో న్యూజిలాండ్ ఓపెనర్లు లాథమ్, కాన్వే చేసిన మొత్తం పరుగులు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కాన్వే 327 పరుగులు చేయగా... లాథమ్ 238 పరుగులు చేశాడు. దక్షిణాఫ్రికా ఓపెనర్లు గ్రేమ్ స్మిత్, హెర్షల్ గిబ్స్ 2003లో ఇంగ్లండ్‌పై 550 పరుగులు చేసి రెండో స్థానంలో ఉన్నారు.

హైదరాబాద్ జట్టు కెప్టెన్‌గా రాహుల్

ఈ నెల 24 నుంచి విజయ్ హజారే ట్రోఫీ వన్డే టోర్నీ

సాక్షి, హైదరాబాద్: దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో పాల్గొనే హైదరాబాద్ జట్టును ప్రకటించారు. 15 మంది సభ్యులతో కూడిన హైదరాబాద్ జట్టుకు రాహుల్ సింగ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. రాహుల్ బుద్ధిని వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఈనెల 24 నుంచి జనవరి 18వ తేదీ వరకు విజయ్ హజారే ట్రోఫీ టోర్నీ దేశంలోని నాలుగు నగరాల్లో (బెంగళూరు, జైపూర్, రాజ్‌కోట్, అహ్మదాబాద్) జరుగుతుంది. హైదరాబాద్ జట్టు తమ మ్యాచ్‌లను రాజ్‌కోట్‌లో ఆడుతుంది. గ్రూప్ 'బి'లో జమ్మూ కశ్మీర్, విదర్భ, బెంగాల్, బరోడా, అస్సాం, ఉత్తర ప్రదేశ్, చండీగఢ్ జట్లతో హైదరాబాద్ తలపడుతుంది. ఈనెల 24న జరిగే తొలి మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్‌ను హైదరాబాద్ 'ఢీ' కొంటుంది.

హైదరాబాద్ వన్డే జట్టు: జి.రాహుల్ సింగ్ (కెప్టెన్), రాహుల్ బుద్ధి (వైస్ కెప్టెన్), తన్మయ్ అగర్వాల్, తనయ్ త్యాగరాజన్, పేరాల అమన్ రావు, ఎం.అభిరథ్ రెడ్డి, కె.నితేశ్ రెడ్డి, ఎ.వరుణ్ గౌడ్, ఎం.సాయి ప్రజ్ఞయ్ రెడ్డి (వికెట్ కీపర్), ఎ.ప్రతీక్ రెడ్డి (వికెట్ కీపర్), ఎన్.నితిన్ సాయి యాదవ్, సి.రక్షణ్ రెడ్డి, కార్తికేయ కక్, ఇల్యాన్ సథాని, మొహమ్మద్ అర్ఫాజ్. **స్టాండ్ బై:** పి.నితీశ్ రెడ్డి, కె.హిమతేజ, అనికేత్ రెడ్డి, రాహుల్ రాదేశ్, పున్నయ్య. వినోద్ కుమార్ (మేనేజర్), డీబీ రవితేజ (హెడ్ కోచ్), అభిజిత్ చటర్జీ (అసిస్టెంట్ కోచ్), రొనాల్డ్ రాయ్ రోడ్రిగ్స్ (ఫీల్డింగ్ కోచ్), రంజిత్ కుమార్ (ట్రెయినర్), సంతోష్ కందుకూరి (ఫిజియో), కృష్ణా రెడ్డి (ఎనలిస్ట్).

గుల్‌వీర్ రికార్డు

కోల్‌కతా: టాటా స్టీల్ వరల్డ్ 25 కిలోమీటర్ల రేసులో భారత అథ్లెట్ల కేటగిరీలో భారత రన్నర్ గుల్‌వీర్ సింగ్ జాతీయ రికార్డు సృష్టించి విజేతగా నిలిచాడు. గుల్‌వీర్ 25 కిలోమీటర్ల దూరాన్ని 1 గంట 12 నిమిషాల 06 సెకన్లలో పూర్తి చేసి స్వర్ణ పతకాన్ని గెల్చుకున్నాడు. ఈ క్రమంలో 2024లో 1 గంట 14 నిమిషాల 10 సెకన్లతో తానే నెలకొల్పిన రికార్డును గుల్‌వీర్ సవరించాడు. హర్మంజోత్ సింగ్ (1గం:15ని:11 సెకన్లు) రజతం, సావన్ బర్వాల్ (1గం:15ని:25 సెకన్లు) కాంస్యం సొంతం చేసుకున్నారు. ఓవరాల్ పురుషుల విభాగంలో రెండుసార్లు ఒలింపిక్ చాంపియన్ జోషువా కిప్టెగయ్ (ఉగాండా; 1గం:11ని:49 సెకన్లు) విజేతగా అవతరించి పసిడి పతకాన్ని గెలిచాడు. అల్ఫోన్స్ ఫెలిక్స్ సింబు (టాంజానియా; 1గం:11ని:56 సెకన్లు) రజతం, టిబెల్లో రామకొంగోనా (లెసెతో; 1గం:11ని:59 సెకన్లు) కాంస్యం కైవసం చేసుకున్నారు.

నితీశ్ రెడ్డి సారథ్యంలో...

విజయ్ హజారే ట్రోఫీ బరిలో ఆంధ్ర జట్టు

సాక్షి, విశాఖపట్నం: దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో పాల్గొనే ఆంధ్ర క్రికెట్ జట్టును ప్రకటించారు. 15 మంది సభ్యులతో కూడిన ఆంధ్ర జట్టుకు భారత క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి సారథ్యం వహిస్తాడు. ఆంధ్ర జట్టు తమ మ్యాచ్‌లను బెంగళూరులో ఆడుతుంది. గ్రూప్ 'డి'లో ఢిల్లీ, రైల్వేస్, ఒడిశా, సౌరాష్ట్ర, గుజరాత్, హరియాణా, సర్వీసెస్ జట్లతో ఆంధ్ర తలపడుతుంది. ఈనెల 24న తమ తొలి మ్యాచ్‌లో ఢిల్లీతో ఆంధ్ర 'ఢీ'కొంటుంది.

ఆంధ్ర వన్డే జట్టు: నితీశ్ కుమార్ రెడ్డి (కెప్టెన్), రికీ భుయ్, కోన శ్రీకర్ భరత్, అశ్విన్ హెబ్బర్, షేక్ రషీద్, మారంరెడ్డి హేమంత్ రెడ్డి, ఎస్‌డీఎన్‌వీ ప్రసాద్, వై.సందీప్, ఎం.ధనుశ్, సౌరభ్ కుమార్, బి.వినయ్ కుమార్, టి.వినయ్, చీపురుపల్లి స్టీఫెన్, పీవీ సత్యనారాయణ రాజు, కేఎస్ఎన్ రాజు, జె.సాకేత్ రామ్, సీఆర్ జ్ఞానేశ్వర్, సీహెచ్ సందీప్.

గ్రీస్ రాజధాని ఏథెన్స్‌లో ఆదివారం శాంటాక్లాజ్ దుస్తులు ధరించి శాంటారన్‌లో పాల్గొన్న జనం

స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లో శాంటాక్లాజ్ వేషధారణలో 4.5కిలోమీటర్ల పరుగు పందెంలో పాల్గొన్న జనం

ఇంగ్లండ్‌లోని ప్రపంచ ప్రఖ్యాత స్టోన్‌హెంజ్ వద్ద ఆదివారం జరిగిన సూర్యోదయ వేడుకలు

సౌదీలో 'మధు'మాసం!

రహస్యంగా మందు విక్రయాలు | షరతులు వర్తిస్తాయ్ గురూ..

ఇస్లాం పవిత్ర పుణ్యక్షేత్రాలకు నిలయమైన సౌదీ అరేబియాలో ఒకప్పుడు 'మద్యం' మాట వినిపిస్తేనే కఠిన శిక్షలు ఉండేవి. కానీ, ఇప్పడక్కడ క్రమేపీ వాతావరణం మారుతోంది. దశాబ్దాల నిషేధాన్ని పక్కన పెట్టి, అత్యంత రహస్యంగా మద్యం విక్రయాలను విస్తరిస్తోంది సౌదీ ప్రభుత్వం.

నిశ్శబ్దంగా.. నిషా వైపు!

రియాద్‌లోని 'డిప్లొమాటిక్ క్వార్టర్'లో ఒక గుర్తు తెలియని దుకాణం ఉంది.. బయట బోర్డు ఉండదు. లోపలికి కెమెరాలను రానివ్వరు. 2024 జనవరిలో కేవలం ముస్లిమేతర దౌత్యవేత్తల కోసం మొదలైన ఈ దుకాణం తలుపులు ఇప్పుడు మరికొందరికి తెరుచుకున్నాయి. ఎలాంటి అధికారిక ప్రకటన లేకుండానే, 'ప్రీమియం రెసిడెన్సీ' ఉన్న విదేశీయులకు కూడా ఇక్కడ మద్యం కొనుగోలు చేసే అవకాశం కల్పించారు.

రక్షణ మామూలుగా లేదు!

ఈ దుకాణంలోకి వెళ్లడం అంత సులభం కాదు. ప్రవేశ ద్వారం దగ్గర క్షుణ్ణంగా తనిఖీలు చేస్తారు. ఫోన్లు, కెమెరాలను అనుమతించరు. ఆఖరికి మీరు పెట్టుకున్న కళ్లద్దాలు కూడా 'స్మార్ట్ గ్లాసెస్' ఏమో అని సిబ్బంది తనిఖీ చేస్తారు. ధరల విషయానికి వస్తే.. దౌత్యవేత్తలకు పన్ను ఉండదు కానీ, ఈ కొత్త వినియోగదారులకు మాత్రం జేబులు ఖాళీ కావల్సిందే.

ఇప్పడిక రియాద్‌లోనే 'కిక్కు'

ఇప్పటి వరకు మందు తాగాలనిపిస్తే సౌదీ వాసులు పక్కనే ఉన్న బహ్రెయిన్ ద్వీపానికో లేదా దుబాయ్‌కో వెళ్లేవారు. కొంతమంది స్మగ్లింగ్ చేసిన మందును భారీ ధరకు కొనేవారు. కానీ, తాజా మార్పులతో ధనవంతులైన విదేశీయులకు ఇప్పుడు రియాద్‌లోనే 'కిక్కు' దొరుకుతోంది. సౌదీలో సినిమాలు వచ్చాయి, మహిళలు డ్రైవింగ్ సీట్ ఎక్కారు, ఇప్పుడు మద్యం దుకాణాలు కూడా వచ్చేశాయి. అయితే ఇది కేవలం విదేశీయులకే పరిమితమా? లేక భవిష్యత్తులో అందరికీ అందుబాటులోకి వస్తుందా?.. అన్నది వేచి చూడాలి. ఏది ఏమైనా, సౌదీలో ఈ 'లిక్కర్ ఎక్స్‌పెరిమెంట్' ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

దశాబ్దాల నిషేధం!

సౌదీలో మద్యం ఎందుకు నిషేధించారో తెలుసా? 1951లో సౌదీ వ్యవస్థాపక రాజు అబ్దుల్ అజీజ్ కుమారుడు ప్రిన్స్ మిషారీ, మద్యం మత్తులో జెడ్డాలోని బ్రిటిష్ వైస్ కాన్సుల్‌ను కాల్చి చంపాడు. ఆ చేదు జ్ఞాపకంతో అప్పట్లో మద్యంపై కఠిన నిషేధం విధించారు. ఇప్పుడు విజన్ 2030లో భాగంగా మొహమ్మద్ బిన్ సల్మాన్ మళ్లీ మెల్లమెల్లగా నిబంధనలను సడలిస్తున్నారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

భరతం పట్టిన బార్ కోడ్

బార్ కోడ్‌తో వీడిన హత్యాయత్నం మిస్టరీ

మూడు రోజుల్లో ముగ్గురు నిందితుల పట్టివేత

న్యూఢిల్లీ: ఢిల్లీలోని కరోల్ బాగ్ ప్రాంతంలో జరిగిన ఒక హత్యాయత్నం కేసును పోలీసులు ఛేదించిన తీరు ఒక క్రైమ్ థ్రిల్లర్ సినిమాను తలపిస్తోంది. అది డిసెంబర్ 15వ తేదీ.. కరోల్ బాగ్‌లోని అజ్మల్ ఖాన్ పార్కులో ఒక వ్యక్తి తన స్నేహితుడితో కలిసి సరదాగా ఇన్‌స్టా రీల్స్ షూట్ చేసుకుంటున్నాడు. పక్కనే మద్యం తాగుతున్న ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు వారితో అసభ్యంగా ప్రవర్తించడం మొదలుపెట్టారు. గొడవకు కారణమేమిటంటే.. నిందితులు బాధితుడిని అగ్గిపెట్టె అడిగారు. లేదన్నందుకు అతని జేబులు వెతకడం మొదలుపెట్టారు. అది కాస్తా తీవ్ర వాగ్వాదానికి దారి తీసింది. ఆవేశంలో ఒక నిందితుడు బీర్ సీసాను పగులగొట్టి, బాధితుడి తలపై బలంగా బాదాడు. బాధితుడు రక్తపు మడుగులో పడిపోగా, నిందితులు అక్కడి నుండి పరారయ్యారు.

క్లూ దొరికిందిలా..

సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేయగా, దాడికి ఉపయోగించిన పగిలిన బీర్ సీసా దొరికింది. దానిపై 'బార్ కోడ్' చెక్కు చెదరకుండా ఉంది. అదే ఈ కేసులో కీలక మలుపు.. ఆ బార్‌కోడ్ ఆధారంగా పోలీసులు సమీపంలోని వైన్ దుకాణాలన్నీ గాలించారు.

72 గంటల గాలింపు

బార్‌కోడ్ మ్యాచ్ అయిన వైన్ దుకాణం దగ్గర సీసీటీవీ ఫుటేజీని విశ్లేషించగా, నిందితులు వాడిన స్కూటర్ బయటపడింది. వరుస సీసీటీవీలను పరిశీలించిన స్పెషల్ టీమ్, కేవలం 72 గంటల్లోనే నిందితుల చిరునామా కనిపెట్టి వారిని చుట్టుముట్టింది.

అసలు నిందితులు వీరే!

డిసెంబర్ 18న హమ్మద్ అలియాస్ రిజ్వాన్ (22), కామ్రాన్ (24), ఫర్హాన్ (24) అనే ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో హమ్మద్ అనే వ్యక్తి సాధారణ నేరస్తుడు కాదు.. అతనిపై ఇప్పటికే 20 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి. అగ్గిపెట్టె కోసం మొదలైన గొడవలో.. ఒక చిన్న బార్‌కోడ్ ఆధారం నిందితుల్ని కటకటాల వెనక్కి నెట్టింది.

ఆ కేక్ ఇదే

నక్షత్ర

కేకో.. కేక!

- కేక్‌పై కానరాని 'హ్యాపీ బర్త్‌డే'
- 'సెక్యూరిటీ దగ్గర పెట్టేయ్' అన్న మెసేజ్
- జొమాటో పొరపాటు.. కేక్‌పై మారిన క్యాప్షన్

పుట్టినరోజు అంటే కేకులు, బహుమతులు, శుభాకాంక్షల సందేశాలతో సందడిగా ఉండాలి. కానీ జొమాటో డెలివరీలో జరిగిన ఒక చిన్న పొరపాటు.. ఒక పుట్టినరోజు వేడుకను నవ్వుల విందుగా మార్చేసింది. ఆ వింత అనుభవం ఏంటో చదవండి.

చెప్పిందొకటి.. రాసిందొకటి

నక్షత్ర అనే యువతి పుట్టినరోజు సందర్భంగా ఆమె స్నేహితుడు జొమాటోలో ఒక అందమైన కేక్ ఆర్డర్ చేశాడు. అయితే, డెలివరీ చేసే వ్యక్తికి అర్థం కావాలని సూచనల విభాగంలో 'లీవ్ ఎట్ సెక్యూరిటీ'(సెక్యూరిటీ దగ్గర ఇచ్చేయండి) అని రాశాడు. పాపం ఆ కేక్ షాపు యజమాని దాన్ని పొరపాటుగా అర్థం చేసుకున్నాడు. అదేదో కేక్ మీద రాయాల్సిన శుభాకాంక్షల సందేశం అనుకున్నాడు.

కళ్లు తేలేసిన బర్త్‌డే బేబీ

కేక్ బాక్స్ తెరవగానే నక్షత్ర కళ్లు తేలేసింది. కేక్ మీద ఉండాల్సిన 'హ్యాపీ బర్త్‌డే' మాయమై, నీటుగా 'లీవ్ ఎట్ సెక్యూరిటీ'అని రాసి ఉంది. ఆమె ఆశ్చర్యంతో చూస్తుంటే, పక్కన ఉన్న స్నేహితులు మాత్రం ఆ కేక్ చూసి నవ్వు ఆపుకోలేక కిందపడిపోయారు. ఆ గందరగోళాన్ని ఆమె వీడియో తీసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయడంతో.. అది కాస్తా వైరల్‌గా మారింది. దీనిపై ఒక నెటిజన్ వెటకారంగా స్పందిస్తూ.. 'జొమాటో డెలివరీ సూచనల విషయంలో ఎప్పుడూ పొరపాటు చేయదు!'.. అని వ్యాఖ్యానించాడు. ఒకసారి మా అమ్మ పుట్టిన రోజుకి 'పుట్టిన రోజు శుభాకాంక్షలు అమ్మా.. అని రాయి'.. అని సూచిస్తే.. వాళ్లు యథాతథంగా కేకుపై 'పుట్టిన రోజు శుభాకాంక్షలు అమ్మా.. అని రాయి' అని రాసేశారు.. అని తన పాత జ్ఞాపకాన్ని ఇంకో నెటిజన్ గుర్తు చేసుకున్నారు.

'మరిచిపోలేని కామెడీ'.. ఉచిత డెలివరీ

కేక్ మీద ఉండాల్సిన 'హ్యాపీ బర్త్‌డే'కాస్తా.. ఇలా 'సెక్యూరిటీ'పాలవడంతో.. ఆ పుట్టినరోజు వేడుక కాస్తా నవ్వుల జాతరలా మారిపోయింది. నిజానికి ఆ 'మెసేజ్' చూశాక.. కేక్ కట్ చేయాలా? లేక సెక్యూరిటీ గార్డ్‌కి పార్సిల్ చేయాలా?.. అన్నది ఆ అమ్మాయికి అర్థం కాలేదు. ఆ కేక్ రుచి ఎలా ఉన్నా.. జొమాటో వారు మాత్రం ఆమెకు 'మర్చిపోలేని కామెడీ'ని ఉచితంగా డెలివరీ చేసేశారు. ఆ మెసేజ్ పుణ్యమా అని కేక్ కడుపులోకి వెళ్లక ముందే, నవ్వులతో అందరి కడుపులు నిండిపోయాయన్నమాట!

- సాక్షి, నేషనల్ డెస్క్

వెంటాడే గీతానికి 'వంద'నం

రేడియో సిలోన్ @ 100

'భాయో ఔర్ బెహనో!'..

ఈ గంభీరమైన స్వరం వినిపించగానే భారతీయుల ఇళ్లలో సమయం స్తంభించిపోయేది. టీవీలు లేని కాలంలో.. ఇంటర్నెట్ ఊసే లేని రోజుల్లో.. సరిహద్దులు దాటి వచ్చి మన గుండె తలుపులు తట్టిన ఆ అద్భుతమే 'రేడియో సిలోన్'. ఆసియాలోనే మొదటి కమర్షియల్ షార్ట్-వేవ్ స్టేషన్‌గా వెలిగిన ఈ రేడియో, ఈ వారంతో విజయవంతంగా 100 ఏళ్లు పూర్తి చేసుకుంది.

ఒక చరిత్ర.. ఒక ప్రస్థానం

డిసెంబర్ 16, 1925న అధికారికంగా ప్రారంభమైన ఈ రేడియో సర్వీస్, ఆసియాలోనే అతిపెద్ద రికార్డెడ్ సాంగ్స్ లైబ్రరీని కలిగి ఉంది. భారత్‌లో కూడా దొరకని అరుదైన హిందీ పాటల రికార్డులు, ప్రపంచ దేశాల నేతల గొంతులు ఇక్కడ భద్రంగా ఉండటం విశేషం. 1949లో 'రేడియో సిలోన్'గా మారి, 1967లో 'శ్రీలంక బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (ఎస్ఎల్‌బీసీ)గా రూపాంతరం చెందినా, శ్రోతల మనసుల్లో మాత్రం అది ఎప్పటికీ 'రేడియో సిలోన్' మాత్రమే..

అమీన్ సయానీ మ్యాజిక్..

ప్రతి బుధవారం రాత్రి 8 గంటలవుతోందంటే చాలు.. రేడియో దగ్గర జనం గుమిగూడేవారు. అమీన్ సయానీ తన అద్భుత గళంతో హిందీ సినిమా పాటల ర్యాంకింగ్స్‌ను ప్రకటిస్తుంటే, ఆ ఉత్కంఠే వేరు. 1952 నుండి 1988 వరకు దాదాపు నాలుగు దశాబ్దాల పాటు 'బినాకా గీత్‌మాల' భారతీయులను ఉర్రూతలూగించింది. నేటికీ శ్రీలంక రేడియోలో 'కోరా కాగజ్ థా యే మన్ మేరా' వంటి పాత బాలీవుడ్ పాటలు వినిపిస్తుంటే, అదొక మధురమైన కాలయానమే..

పీవో బాక్స్ 574.. ఉత్తరాల వెల్లువ

అప్పట్లో రేడియో సిలోన్‌కు వచ్చే ఉత్తరాల సంఖ్య చూసి శ్రీలంక తపాలా శాఖ ఆశ్చర్యపోయేదట. ముఖ్యంగా 'ఆల్ ఆసియా ఇంగ్లిష్ సర్వీస్' కోసం భారత్ నుండి వేల సంఖ్యలో ఉత్తరాలు వచ్చేవి. 'అప్పట్లో ఉత్తరాల వెల్లువను తట్టుకోవడానికి 'పీవో బాక్స్ 574, కొలంబో' అనే ప్రత్యేక చిరునామాను సృష్టించాల్సి వచ్చింది. చిత్రమేమిటంటే, ఆ ఉత్తరాల్లో అత్యధికం సికింద్రాబాద్ నుండే వచ్చేవి. ఆ తర్వాత ముంబై, షిల్లాంగ్ నుంచి ఉండేవి'.. అని ప్రస్తుత నిర్వాహకులు గుర్తు చేసుకుంటున్నారు.

ప్రపంచ పరిణామాలకు సాక్షి

ప్రస్తుతం ఎల్‌బీసీ సింహళ, తమిళ, ఇంగ్లిష్‌తో పాటు తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో కూడా సేవలు అందిస్తోంది. 70,000కు పైగా మ్యూజిక్ రికార్డులు, 78 ఆర్‌పీఎం నాటి పాత కాలపు రికార్డుల నుండి నేటి డిజిటల్ యుగం వరకు ఈ రేడియో అన్నీ చూసేసింది. ఎవరెస్ట్ శిఖరారోహణ వార్త దగ్గర నుండి, మనిషి చంద్రుడిపై అడుగు పెట్టిన విశేషాల వరకు ప్రపంచ పరిణామాలన్నింటికీ సాక్షిగా నిలిచింది.

తరాలు మారినా.. తరగని మమకారం

ప్రైవేట్ రేడియోలు, మ్యూజిక్ యాప్‌లు ఎన్ని వచ్చినా.. రేడియో సిలోన్ అందించిన ఆ అనుభూతి సాటిలేనిది. క్లాసికల్ నుండి పాప్ వరకు, జాజ్ నుండి కంట్రీ మ్యూజిక్ వరకు శ్రోతలకు షడ్రసోపేతమైన విందు వడ్డించిన ఈ రేడియో సర్వీస్, మరో వందేళ్ల పాటు తన ప్రయాణాన్ని దిగ్విజయంగా కొనసాగించాలని కోరుకుందాం.

- సాక్షి, నేషనల్ డెస్క్

అమీన్ సయానీ

హెలికాప్టర్‌లో రాజస్థాన్‌కు పులి తరలింపు

24 రోజులుగా తప్పించుకు తిరుగుతున్న ఆడపులి

సియోని: మధ్యప్రదేశ్ పెంచ్ టైగర్ రిజర్వ్‌లో 24 రోజులుగా పట్టుబడకుండా తప్పించుకు తిరుగుతున్న ఒక ఆడపులిని ఎట్టకేలకు పట్టుకుని, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్‌లో రాజస్థాన్‌కు తరలించారు. మూడేళ్ల ప్రాయమున్న ఈ ఆడపులిని (పీఎన్-224) ఏనుగుల సహాయంతో చుట్టుముట్టి, మత్తుమందు ఇచ్చి పట్టుకున్నారు. ఆదివారం సాయంత్రం సుకత్రా ఎయిర్‌స్ట్రిప్ నుండి ఐఏఎఫ్ ఎంఐ-17 హెలికాప్టర్‌లో రాజస్థాన్‌లోని రామ్‌గఢ్ విషధారి టైగర్ రిజర్వ్‌కు తరలించారు.

ఏఐ సాయంతో పర్యవేక్షణ

ఈ పులి కదలికలను గమనించేందుకు అధికారులు అత్యాధునిక ఏఐ ఆధారిత కెమెరా ట్రాప్‌లను, మోషన్ సెన్సార్ కెమెరాలను వాడారు. సుమారు 50 కెమెరాలతో పులి ఆరోగ్యాన్ని, ప్రవర్తనను నిరంతరం పర్యవేక్షించారు. రాజస్థాన్ అధికారులు ఎనిమిది రోజులుగా పెంచ్‌లోనే ఉండి ఈ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ తరలింపు వల్ల రాజస్థాన్‌లోని టైగర్ రిజర్వ్‌లో పులుల సంఖ్య పెరగడమే కాకుండా, జన్యు వైవిధ్యం మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు.

27న శబరిమలలో మండలపూజ

శబరిమల: కేరళలోని శబరిమలలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఈ నెల 27వ తేదీన మండల పూజ ఉంటుందని ఆలయ ప్రధాన పూజారి కుందరారు మోహనారు తెలిపారు. ఉదయం 10.10 గంటలకు మొదలై 11.30 గంటలకు పూజ ముగుస్తుందన్నారు. ఈ నెల 23వ తేదీన ఉదయం 7 గంటలకు అరన్‌ముల పార్థసారథి ఆలయం నుంచి పవిత్రబంగారు వస్త్రాలను శబరిమలకు తీసుకువచ్చే ఊరేగింపు మొదలవుతుందన్నారు. 26వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు వస్త్రాలు చేరుకుంటాయని చెప్పారు. స్వామిని వస్త్రాలతో అలంకరించిన తర్వాత దీపారాధన జరుపుతామని పూజారి తెలిపారు. 27వ తేదీన మధ్యాహ్నం మండల పూజ ముగుస్తుందని, రాత్రి 11 గంటలకు హరివరాసనం తర్వాత ఆలయాన్ని మూసివేస్తామని చెప్పారు. తిరిగి మకర విలక్కు ఉత్సవం కోసం డిసెంబర్ 30వ తేదీన సాయంత్రం 5 గంటలకు తిరిగి తెరుస్తామని ఆయన తెలిపారు.

ఢాకా వర్సిటీలోని బంగబంధు హాల్‌కు ఒస్మాన్ హదీ పేరు

ఢాకా: ఢాకా విశ్వవిద్యాలయంలో ఉన్న బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ హాల్ పేరును ఇటీవల హత్యకు గురైన షరీఫ్ ఒస్మాన్ హదీ జ్ఞాపకార్థం ఒస్మాన్ హదీ హాల్‌గా మార్చారు. హాల్ మెయిన్ గేట్‌పై ఉన్న నేమ్ ప్లేట్‌పైని అక్షరాలను ఆదివారం స్టూడెంట్స్ యూనియన్ నాయకులు చెరిపివేశారు. దానిపై షహీద్ షరీఫ్ ఒస్మాన్ హదీ హాల్ అని రాశారు. హాల్ ప్రధాన భవనంపై ఉన్న బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ గోడ చిత్రంపై విద్యార్థులు రంగులు వేశారు. ఒస్మాన్ హదీ మరణంతో బంగ్లాదేశ్ వ్యాప్తంగా ఉద్రిక్తతలు, భారత్ వ్యతిరేక నిరసనలు చోటుచేసుకోవడం తెల్సిందే.

శాన్‌ఫ్రాన్సిస్కోలో నిలిచిన కరెంట్ సరఫరా

శాన్‌ఫ్రాన్సిస్కో: అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో శనివారం సంభవించిన విద్యుత్ అంతరాయంతో 1.30 లక్షల నివాస గృహాలు, వ్యాపార సంస్థల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. నగరంలోని ఉత్తర భాగం రిచ్‌మండ్ మొదలుకుని ప్రెసిడియో ప్రాంతం వరకు, గోల్డెన్ గేట్ పార్క్ చుట్టుపక్కల ప్రాంతం మొత్తం దీని ప్రభావం ఉందని సంబంధిత పసిఫిక్ గ్యాస్ అండ్ ఎలక్ట్రిక్ కంపెనీ తెలిపింది. అయితే, విద్యుత్ అంతరాయానికి దారి తీసిన కారణాలను ఆ కంపెనీ వెల్లడించలేదు. నగరంలోని మూడింట ఒక వంతు వినియోగదారులపైనే ఈ ప్రభావం పడిందని తెలిపింది. పవర్ కట్ కారణంగా మూతబడిన రెస్టారెంట్లు, దుకాణాలు, వెలగని వీధి దీపాలు, క్రిస్మస్ అలంకరణలపై సోషల్ మీడియాలో ఫొటోలు దర్శనమిచ్చాయి. మరీ అవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని నగర అత్యవసర విభాగం పౌరులకు హెచ్చరికలు చేసింది. కొన్ని రైళ్లు రద్దవడమో, ఆలస్యంగా నడవడమో జరిగింది. సాయంత్రం 4 గంటల తర్వాత విద్యుత్ సరఫరాను క్రమేపీ పునరుద్ధరిస్తున్నట్లు పసిఫిక్ గ్యాస్ అండ్ ఎలక్ట్రిక్ కంపెనీ తెలిపింది

వెబ్‌సైట్ నుంచి 16 ఎప్‌స్టీన్ ఫైళ్లు మాయం

న్యూయార్క్: జెఫ్రీ సెక్స్ కుంభకోణం తాలూకు 16 ఫైళ్లు న్యాయశాఖ వెబ్‌సైట్ నుంచి శనివారం నుంచి కనిపించడం లేదు. వీటిలో ఎప్‌స్టీన్‌తో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కలిసి ఉన్న ఫొటో కూడా ఉండటం గమనార్హం. మొత్తం 3 లక్షలకు పైగా డాక్యుమెంట్లు, 3,500 ఫైల్స్, భారీగా ఫొటోలను అమెరికా న్యాయ శాఖ శుక్రవారం విడుదల చేయడం తెల్సిందే. తాజాగా ఫైళ్ల అదృశ్యం కావడంపై న్యాయశాఖ స్పందించలేదు. ఆ ఫైళ్లను తొలగించారా లేదా ఉద్దేశపూర్వకంగా కనిపించకుండా చేశారా అనేది తెలియరాలేదు. ఫైళ్లను ఆన్‌లైన్ నుంచి ఎందుకు తీసివేశారు, దీనిపై ప్రజలకు సమాచారం ఎందుకు ఇవ్వలేదనే అంశంపై పలు వదంతులు వ్యాప్తిలో ఉన్నాయి.

వెస్ట్‌బ్యాంక్‌లో కొత్తగా 19 సెటిల్‌మెంట్లు

టెల్‌అవీవ్: ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్ ప్రాంతంలో కొత్తగా 19 యూదు సెటిల్‌మెంట్లను ఇజ్రాయెల్ ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనపై ఇజ్రాయెల్ మంత్రివర్గం ఆదివారం ఆమోదం తెలిపింది. 2005నాటి సైన్యం ఉపసంహరణ కార్యక్రమంలో భాగంగా ఖాళీ చేసిన రెండు సెటిల్‌మెంట్లు కూడా ఉన్నాయని ఆర్థిక మంత్రి బెట్‌జలెల్ చెప్పారు. కొత్త ఏర్పాటయ్యే సెటిల్‌మెంట్లతో కలిపితే వెస్ట్‌బ్యాంక్‌లో రెండేళ్లలో ఏర్పాటైన యూదు ఆవాస ప్రాంతాల సంఖ్య 69కు చేరుకోనుంది. 2022 నాటికి ఇక్కడ 141 సెటిల్‌మెంట్లు ఉండగా, ఇప్పుడు వీటి సంఖ్య 210కి చేరిందని పీస్ నౌ సంస్థ తెలిపింది.

మూక హత్య ఘటనలో మరో ఇద్దరి అరెస్ట్

ఢాకా/న్యూఢిల్లీ: బంగ్లాదేశ్‌లో హిందువు మూకహత్య ఘటనకు సంబంధించి ఆదివారం మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో, ఈ కేసులో ఇప్పటి వరకు 12 మందిని అదుపులోకి తీసుకున్నట్లయిందని మీడియా తెలిపింది. మైమన్‌సింగ్‌లోని బలుకాలో గురువారం దీపూ చంద్ర దాస్(25) అనే దుస్తుల ఫ్యాక్టరీ కార్మికుడిని దైవదూషణకు పాల్పడ్డాడంటూ ఓ గుంపు తీవ్రంగా కొట్టి చంపి, నిప్పుపెట్టడం తెల్సిందే. అయితే, చంద్రదాస్ ఆన్‌లైన్‌లో దైవదూషణకు సంబంధించిన పోస్టులు పెట్టాడన్న ఆరోపణల్లో నిజం లేదని ర్యాపిడ్ యాక్షన్ బెటాలియన్ కంపెనీ కమాండర్ మహ్మద్ సంసుద్‌జమాన్ చెప్పారు. మతాన్ని కించపరుస్తూ అతడు మాట్లాడినట్లుగా ఎవరూ చూడలేదు, వినలేదు కూడా అని ఆయన అన్నారు. పరిస్థితి అదుపుతప్పడంతోనే దాస్‌ను బలవంతంగా ఫ్యాక్టరీ బయటకు నెట్టివేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు.

యూపీలో ఎన్‌కౌంటర్.. కరడుగట్టిన నేరగాడు హతం

బులంద్‌షహర్: ఉత్తరప్రదేశ్‌లో వాంటెడ్ జాబితాలో ఉన్న నేరగాడు పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో చనిపోయాడు. ఇతడి తలపై రూ.50 వేల రివార్డు ఉంది. మీరట్‌లోని సియానా రోడ్డులో శనివారం రాత్రి పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. అదే సమయంలో జుబాయిర్ అలియాస్ పీటర్(35) మరో వ్యక్తితో కలిసి బైక్‌పై అటుగా వచ్చాడు. పోలీసులు అతడి వాహనాన్ని అడ్డుకోగా కాల్పులు జరుపుతూ తప్పించుకు పోయేందుకు యత్నించాడు. పోలీసులు వారిని వెంటాడారు. సమీప పోలీస్ స్టేషన్లకు ఈ సమాచారమిచ్చారు. పోలీసులు చుట్టుముట్టగా మళ్లీ కాల్పులకు దిగాడు. పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల్లో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడితోపాటు ఉన్న వ్యక్తి తప్పించుకున్నాడు. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారని కొత్వాలీ దేహత్ పోలీస్ ఎస్ఎస్‌పీ దినేశ్ కుమార్ సింగ్ చెప్పారు. పలు జిల్లాల పరిధిలో దోపిడీ, దొంగతనం, గ్యాంగ్‌స్టర్ సంబంధిత నేరాలకు పాల్పడిన ఇతడిపై 40 క్రిమినల్ కేసులున్నాయన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో ఒక పిస్టల్, ఖాళీ తూటాలు, మందుగుండు సామగ్రి దొరికాయని వివరించారు.

ఆరావళి రక్షణపై రాజీ పడం..

కేంద్రం స్పష్టీకరణ

న్యూఢిల్లీ: అరావళి పర్వతాల పరిరక్షణపై వస్తున్న విమర్శలను కేంద్ర ప్రభుత్వం తిప్పికొట్టింది. కొత్తగా తీసుకొచ్చిన '100 మీటర్ల' నిబంధన వల్ల మైనింగ్ మాఫియాకు మేలు జరుగుతుందన్న ఆరోపణల్లో నిజం లేదని స్పష్టం చేసింది. ఈ అంశంపై కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఆదివారం వివరణ ఇచ్చారు. కొత్త నిబంధనల ప్రకారం దాదాపు 90 శాతానికి పైగా అరావళి ప్రాంతం రక్షిత జోన్‌లోనే ఉంటుందని మంత్రి తెలిపారు. కేవలం 0.19 శాతం భూమిలో మాత్రమే మైనింగ్‌కు అవకాశం ఉంటుందని వివరించారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకండని ప్రతిపక్షాలకు హితవు పలికారు. సమగ్ర మేనేజ్‌మెంట్ ప్లాన్ సిద్ధమయ్యే వరకు కొత్త మైనింగ్ లీజులు మంజూరు చేయరాదని సుప్రీంకోర్టు ఆదేశించడాన్ని ఆయన గుర్తు చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం.. భూతలం కంటే 100 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న ప్రాంతాన్ని 'కొండ'గా, అలాంటి రెండు కొండల మధ్య 500 మీటర్ల లోపు దూరం ఉంటే దానిని 'పర్వత శ్రేణి'గా పరిగణిస్తారు. వంద మీటర్ల కంటే తక్కువ ఎత్తు ఉన్న ప్రాంతాల్లో మైనింగ్‌కు అనుమతి ఇచ్చామన్న వార్తల్లో నిజం లేదని కేంద్రం స్పష్టం చేసింది.

జెనీవాలోని భారత్ మిషన్‌లో రూ. 2 కోట్ల కుంభకోణం

మాజీ అకౌంటెంట్‌పై కేసు నమోదు చేసిన సీబీఐ

న్యూఢిల్లీ: స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఉన్న ఐక్య రాజ్యసమితి భారత శాశ్వత మిషన్‌లో భారీ కుంభకోణం వెలుగు చూసింది. మిషన్‌లో గతంలో పనిచేసిన అకౌంట్స్ అధికారి ఒకరు క్రిప్టో-గ్యాంబ్లింగ్ కోసం 2 లక్షల స్విస్ ఫ్రాంక్‌లు (భారత కరెన్సీలో రూ.2 కోట్లు) ప్రభుత్వ ధనాన్ని వాడుకున్నట్లు తేలింది. మోహిత్ అనే వ్యక్తి 2024 డిసెంబర్‌లో జెనీవాలోని శాశ్వత మిషన్‌లో అకౌంట్స్ అధికారిగా విధుల్లో చేరాడు. మిషన్ తరపున చేసే చెల్లింపుల వివరాలను యూనియన్ బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్(యూబీఎస్)కు అందజేయడం మోహిత్ విధుల్లో ఒకటి. అయితే, స్విస్ ఫ్రాంకుల్లో జరిగిన చెల్లింపుల వివరాల్లో తేడాలను అధికారులు గుర్తించారు. కొన్ని చెల్లింపులు సంబంధిత స్థానిక సంస్థకు బదులు మోహిత్ వ్యక్తిగత ఖాతాలో జమ అయినట్లు తేలింది. ఇలా రెండు లక్షల స్విస్ ఫ్రాంకుల(సుమారు రూ.2 కోట్ల)ను ఇతడు దారి మళ్లించినట్లు గుర్తించారు. మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు మోహిత్ బ్యాంకు స్టేట్‌మెంట్లను సైతం తారుమారు చేసేవాడు. ఈ తంతు కొన్ని నెలలపాటు కొనసాగింది. చివరికి ఆడిటింగ్‌లో అసలు విషయం వెలుగు చూసింది. అధికారులు గట్టిగా ప్రశ్నించగా, తప్పు చేసినట్లు ఒప్పుకున్నాడు. తన క్రిప్టో గ్యాంబ్లింగ్ కోసమే నిధులను దారి మళ్లించినట్లు లిఖితపూర్వక వాంగ్మూలాన్ని మోహిత్ నుంచి తీసుకున్న అధికారులు వెంటనే భారత్‌కు పంపించివేశారు. ఇతడిపై సీబీఐ వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టింది.

చరిత్రను వక్రీకరిస్తున్న మోదీ

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

కలబురగి (కర్ణాటక): అస్సాంలో దేశ వ్యతిరేక కార్యకలాపాలకు కాంగ్రెస్ పార్టీయే కారణమంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ఆరోపణలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు జరగనున్న అస్సాంలో మోదీ చేసిన ప్రసంగంపై ఖర్గే ఆదివారం తీవ్రంగా ప్రతిస్పందించారు. స్వాతంత్ర్యానికి పూర్వం ముస్లిం లీగ్, బ్రిటిష్ వారు కలిసి దేశ విభజనకు పునాదులు వేస్తున్నప్పుడు, అస్సాంను తూర్పు పాకిస్థాన్‌లో కలిపేందుకు కుట్ర పన్నారని, ఆ కుట్రలో కాంగ్రెస్ కూడా భాగస్వామి అయిందని మోదీ ఆరోపించారు. కేవలం గోపీనాథ్ బార్డోలోయ్ మాత్రమే సొంత పార్టీని ఎదిరించి అస్సాం అస్తిత్వాన్ని కాపాడారని ప్రధాని స్పష్టం చేశారు.

వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే..

దీనిపై ఖర్గే విలేకరులతో మాట్లాడుతూ.. మోదీ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. 'కేంద్రంలోనూ, అస్సాంలోనూ బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయి. మరి రక్షణ కల్పించడంలో విఫలమైతే ప్రతిపక్షాలను ఎలా నిందిస్తారు? మీరు విఫలమైన ప్రతిసారీ విపక్షాలపై బురద చల్లడం తగదు. ఈ వ్యాఖ్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను'.. అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం రద్దు చేయడంపై కూడా ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం పేదలకు జీవనాడి వంటిదన్నారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలు, ధనవంతులకు బానిసలుగా మార్చడానికే మోదీ ఈ చట్టాన్ని ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రతి జిల్లాలోనూ ఆందోళనలు చేపడతామని ఖర్గే హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లో హిందువుపై జరిగిన మూకదాడి ఘటనను ఖర్గే తీవ్రంగా ఖండించారు. 'అక్కడ హిందువులకు రక్షణ కల్పించాలి. భారత ప్రభుత్వం వెంటనే ఆ దేశంతో మాట్లాడి హిందువుల రక్షణకు చర్యలు చేపట్టాలి'.. అని ఆయన డిమాండ్ చేశారు.

బెంగాల్ విభజనకు కారణమైన వైస్రాయ్?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

ఆధునిక భారతదేశ చరిత్ర - బ్రిటిషర్ల పాలన

వైస్రాయ్‌లు

లార్డ్ కానింగ్

ఇతడిని 1858 నవంబర్ 1న అలహాబాద్ కోటలో తొలి రాజప్రతినిధిగా ప్రకటించారు.

మొదటి లార్డ్ ఎల్జిన్ (1862-63)

ఇతడి కాలంలో ప్రధానంగా వహాబి ఉద్యమం జరిగింది. సుప్రీమ్, సాదర్ కోర్టులను హైకోర్టులో కలిపారు.

సర్ జాన్ లారెన్స్ (1864-69)

లారెన్స్ 1866లో ఒడిశాలో,1868–69లో రాచపుతానాలో సంభవించిన క్షామానికి సంబంధించిన నివారణన చర్యలు తీసుకోవడానికి సలహా సంఘం నియమించాడు. 1866లో వితంతు వివాహ సంస్థను డి.కె. కార్వే ఆధ్వర్యంలో బొంబాయిలో స్థాపించారు. సర్ జాన్ లారెన్స్ అనేక రైల్వే, తంతి తపాలా సౌకర్యాలను కల్పించాడు. ఇతడు యూరప్‌లో మొదటిసారిగా తంతి సౌకర్యం కల్పించాడు. పంజాబ్ కౌలు చట్టాన్ని జారీ చేశాడు. దీని ప్రకారం కౌలుదార్లకు అధికారాలు ఇచ్చారు. భూటాన్ యుద్ధం చేశాడు. ఇతడి కాలంలో మద్రాస్, బొంబాయి, కలకత్తాలో కోర్టులు ఏర్పాటు చేశారు.

లార్డ్ మేయో (1869-72)

ఇతడు స్టాటిస్టికల్ సర్వే ఆఫ్ ఇండియా, వ్యవసాయ, వాణిజ్య శాఖలను ఏర్పాటు చేశాడు. ఇతడు ఆఫీసులోనే హత్యకు గురైన మొదటి గవర్నర్ జనరల్. అజ్మీర్‌లో విద్య కోసం ఒక కళాశాల, రాజ్‌కోట్‌లో రాజకీయ శిక్షణ ఇవ్వడానికి మరో కళాశాల స్థాపించాడు.

లార్డ్ నార్త్ బ్రూక్ (1872-76)

ఇతడి కాలంలో 1875లో వేల్స్ రాజు (ఏడో ఎడ్వర్డ్) భారతదేశాన్ని సందర్శించాడు. 1872లో బహు భార్యత్వ నిషేధ చట్టాన్ని జారీ చేశారు.

లార్డ్ లిట్టన్ (1876-80)

ఇతడి కాలంలో 1878లో ఆయుధ చట్టం, దేశభాషా పత్రికల చట్టాలను చేశారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే జాతీయ వాదులను అణచివేయడం కోసం దేశభాషా పత్రికల చట్టాన్ని ప్రవేశపెట్టారు. లిట్టన్ 1878లో ఐ.సి.ఎస్. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల గరిష్ఠ వయసును 21 ఏళ్ల నుంచి 19 సంవత్సరాలకు తగ్గిస్తూ కొత్త నిబంధనలు ప్రకటించాడు. ఇతడు రెండో అఫ్గాన్ యుద్ధం చేశాడు. ఇతడి కాలంలో తీసుకువచ్చిన యుద్ధ చట్టం యావత్ జాతిని నిరాయుధులను చేసింది. రాయల్ టైటిల్స్ యాక్ట్ చేశారు. 1877లో ఢిల్లీ దర్బార్ జరిగింది. ఇతడి కాలంలో మొదటిసారిగా కరవుపై కమిషన్ ఏర్పాటు చేశారు.

1919లో స్వాతంత్ర్యోద్యమ నాయకులైన డాక్టర్ సైఫుద్దీన్ కిచ్లూ, డాక్టర్ సత్యపాల్ అరెస్ట్‌కు నిరసనగా అమృత్‌సర్‌లోని జలియన్ వాలాబాగ్‌లో సమావేశమైన ప్రజానీకంపై జనరల్ డయ్యర్ విచక్షణారహితంగా కాల్పులు జరిపించాడు. ఈ ఊచకోతకు నిరసనగా రవీంద్రనాథ్ టాగూర్ బ్రిటిష్ ప్రభుత్వం ఇచ్చిన నైట్‌హుడ్ బిరుదును త్యజించారు. 1929లో లాహోర్ కాంగ్రెస్ సమావేశంలో సంపూర్ణ స్వాతంత్ర్య సాధనే కాంగ్రెస్ ఆశయంగా ప్రకటించారు. ఇదే సంవత్సరం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

లార్డ్ రిప్పన్ (1880-84)

ఇతడు 1882లో దేశభాషా పత్రికల చట్టాన్ని రద్దు చేసి స్వేచ్ఛా ప్రతిపత్తిని కల్పించాడు. 1881లో మొదటి కర్మాగార చట్టం ప్రవేశపెట్టాడు. దీని ద్వారా కర్మాగారంలో పని చేసే శ్రామికుల పరిస్థితులు మెరుగయ్యాయి. 1882లో ఆర్థిక వికేంద్రీకరణ చేసి ఆదాయాన్ని 3 భాగాలుగా విభజించారు. అవి.. 1) కేంద్ర ప్రభుత్వ ఆదాయం, 2) రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం, 3) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి ఆదాయం. 1882లో స్థానిక ప్రభుత్వాలకు పునాది వేసిన ఘనత రిప్పన్‌దే. ఇతడు 1882–85లో స్థానిక ప్రభుత్వ వ్యవహార చట్టం జారీ చేశాడు. ఇదే సంవత్సరంలో సర్ విలియం హంటర్ అధ్యక్షతన విద్యకు సంబంధించి ఒక కమిషన్‌ను నియమించాడు. ఈ కమిషన్ సూచనల ఆధారంగా ప్రాథమిక పాఠశాల విద్యను స్థానిక సంస్థలకు అప్పగించాడు. స్త్రీ విద్య కూడా ప్రవేశపెట్టారు. ఇతడి కాలంలో యూరోపియన్ల ఒత్తిడి మేరకు 'ఇల్బర్ట్ బిల్లు'ను సవరించారు.

ఈ బిల్లు క్రిమినల్ కేసుల్లో యూరోపియన్లను విచారించడానికి భారతీయ జిల్లా మెజిస్ట్రేటులు, సెషన్స్ జడ్జీలకు అవకాశం కల్పించే శాసనంగా ఉండేది. 1879లో వాసుదేవ్ బలవంత్ పాడ్కే అనే ఉద్యోగి అమోషి రైతులను కూడగట్టి మహారాష్ట్రలో సాయుధ తిరుగుబాటు ప్రారంభించాడు. లార్డ్ రిప్పన్ కాలంలో భారతదేశంలో మొదటిసారిగా జనాభా లెక్కలు గణించారు.

లార్డ్ డఫ్రిన్ (1884-88)

ఇతడి కాలంలో 1885లో భారత జాతీయ కాంగ్రెస్ స్థాపనకు ఎ.ఓ. హ్యూమ్ తుది రూపం ఇచ్చాడు. ఇదే సంవత్సరం డిసెంబర్‌లో బొంబాయిలో ప్రథమ జాతీయ కాంగ్రెసు సమావేశానికి డబ్ల్యు.సి. బెనర్జీ అధ్యక్షత వహించాడు. మూడో బర్మా యుద్ధం డఫ్రిన్ కాలంలోనే జరిగింది.

లాండ్జన్ (1888-94)

ఇతడి కాలంలో ఫ్యాక్టరీ చట్టం చేశారు. సివిల్ సర్వీసులను విభజించారు. 'డ్యూరాండ్ కమిషన్' బ్రిటిష్ ఇండియా, అఫ్గానిస్తాన్ మధ్య సరిహద్దును నిర్ణయించింది. 1892లో 'భారత కౌన్సిళ్ల చట్టం' జారీ చేశారు. దీని ప్రకారం కేంద్ర, రాష్ట్ర శాసనసభల్లో సభ్యుల సంఖ్య పెరిగింది. వీరిలో కొందరిని భారతీయులు పరోక్షంగా ఎన్నుకునే వీలు కలిగింది. కానీ ప్రభుత్వం నియమించే సభ్యుల సంఖ్యాధికృత యథాతథంగానే ఉంది. నూతన సభ్యులకు వార్షిక బడ్జెట్‌పై చర్చలో పాల్గొనే అవకాశం కల్పించారు. కానీ, వీరికి ఓటు హక్కు లేదు.

ఎలిజిన్ (1894-99)

ఇతడి కాలంలో 1896–97లో భయంకరమైన క్షామం సంభవించింది. దీనికి కారణాలు తెలుసుకోవడానికి 'విల్లీ' అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించాడు. ఇది నివేదిక సమర్పించక ముందే 1899లో మళ్లీ క్షామం వచ్చింది.చాపేకర్ సోదరులు 1897లో ఇద్దరు బ్రిటిష్ అధికారులను హత్య చేశారు.

లార్డ్ కర్జన్ (1899-1905)

కర్జన్ 1904లో యూనివర్సిటీ చట్టాన్ని జారీ చేశాడు. 'సర్‌థామస్' ర్యారీ అధ్యక్షతన యూనివర్సిటీలకు సలహాలు ఇవ్వడానికి ఒక కమిషన్ నియమించాడు. 1904లో ప్రాచీన కట్టడాల (మాన్యుమెంట్స్) రక్షణ చట్టం, ప్రిజర్వేషన్ యాక్ట్‌ను జారీ చేశాడు. బిహార్‌లోని 'పూసా'లో వ్యవసాయ పరిశోధన సంస్థను స్థాపించాడు. 1905లో బెంగాల్‌ను విభజించాడు. కర్జన్ కాలంలోనే 1904లో వి.డి సావర్కర్ 'అభినవ భారత్' పేరుతో ఒక రహస్య విప్లవ సంస్థను స్థాపించాడు.

లార్డ్ మింటో (1905-10)

ఇతడి కాలంలో అతివాదులు, విప్లవ కారులు విజృంభించారు. వీరి కార్యకలాపాలను అరికట్టడానికి 1908లో 'ఎక్స్‌ప్లోజివ్ సబ్‌స్టెన్స్ యాక్ట్' చేశాడు. పత్రికలు, ప్రజావేదికలపై ఆంక్షలు విధించాడు. దీని కారణంగా 1908లో 'లోక్‌మాన్య' బాలగంగాధర్ తిలక్‌ను మాండలే కారాగారంలో నిర్బంధించారు.లార్డ్ మింటో కాలంలోనే 1906లో 'భారత ముస్లింలీగ్'ను స్థాపించారు. ఆగాఖాన్, ఢాకా నవాబు దీని ఏర్పాటుకు కృషి చేశారు. 1907లో భారత జాతీయ కాంగ్రెస్ అతివాదులు, మితవాదులుగా చీలిపోయింది. బెంగాల్ విభజనకు నిరసనగా ప్రతిఘటనోద్యమ నాయకులు 1905 అక్టోబర్ 16ను జాతీయ సంతాప దినంగా ప్రకటించారు. 1906 ఆగస్టు 15న జాతీయ విద్యా సమితి ఆవిర్భవించింది. కలకత్తాలో జాతీయ కళాశాలను ప్రారంభించారు. అరవింద్ ఘోష్ దీనికి మొదటి ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. 1905 తర్వాత అనేక పత్రికలు విప్లవ హింసావాదాన్ని ప్రచారం చేయడం ప్రారంభించాయి. వీటిలో బెంగాలీలో వెలువడే సంధ్య, యుగంధర్; పుణే నుంచి వెలువడే 'కాల్ ప్రముఖ్' పత్రికలు ముఖ్యమైనవి. 1909లో భారత శాసనసభల చట్టం ద్వారా రాజ్యాంగపరమైన రాయితీలు ప్రకటించారు. వీటినే మింటో–మార్లే సంస్కరణలు అంటారు. వీటి ద్వారా కేంద్ర, రాష్ట్ర శాసనసభల్లో ఎన్నికైన సభ్యుల సంఖ్యను పెంచారు. వీరిలో ఎక్కువ మందిని పరోక్ష పద్ధతి ద్వారా ఎన్నుకునే విధానం ప్రవేశపెట్టారు. మత ప్రాతిపదికన ప్రత్యేక నియోజకవర్గాలను కూడా ఏర్పాటు చేశారు. హిందూ–ముస్లింలను విభజించి పాలించడమే ఇందులోని ప్రధాన ఉద్దేశం.

లార్డ్ హార్డింజ్ (1910-1916)

ఇతడి కాలంలో 1911లో బెంగాల్ విభజనను రద్దు చేశారు. భారత రాజధానిని కలకత్తా నుంచి ఢిల్లీకి మార్చారు. అయిదో జార్జి ఢిల్లీ దర్బారును ఏర్పాటు చేశారు. 1914లో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. భారత సైనికులు,పౌరులను అనుమతి లేకుండానే యుద్ధంలోకి నెట్టారు. 1915లో గాంధీజీ దక్షిణాఫ్రికా నుంచి భారత్ తిరిగి వచ్చారు. ఇదే సంవత్సరంలో అనిబిసెంట్ హోమ్ రూల్ ఉద్యమాన్ని, మదన్ మోహన్ మాలవ్య 'హిందూ మహాసభ'ను స్థాపించారు. 1915లోనే గోఖలే, ఫిరోజ్‌షా మెహతా మరణించారు.

విద్య, ఉద్యోగ సమాచారం

ఐఐఎం ముంబైలో జూనియర్ పీహెచ్‌పీ డెవలపర్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం) ముంబై ఒప్పంద ప్రాతిపదికన జూనియర్ పీహెచ్‌పీ డెవలపర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీ, పీజీ(కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/కంప్యూటర్ అప్లికేషన్స్)లో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
- » **వయసు:** 35 ఏళ్లు మించకూడదు.
- » **వేతనం:** నెలకు రూ.50,000.
- » **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- » **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 23.12.2025.
- » **వెబ్‌సైట్:** https://iimmumbai.ac.in

సిడ్బీలో క్లస్టర్ మేనేజర్ పోస్టులు

చెన్నైలోని స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్ఐడీబీఐ) ఒప్పంద ప్రాతిపదికన క్లస్టర్ మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 02.
- » **పోస్టుల వివరాలు:** సీనియర్ క్లస్టర్ మేనేజర్–01, క్లస్టర్ మేనేజర్–01.
- » **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీ, ఎంబీఏ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
- » **వయసు:** 30.11.2025 నాటికి సీనియర్ క్లస్టర్ మేనేజర్‌కు 35 ఏళ్లు, క్లస్టర్ మేనేజర్‌కు 30 ఏళ్లు మించకూడదు.
- » **వేతనం:** ఏడాదికి సీనియర్ క్లస్టర్ మేనేజర్‌కు 8 లక్షలు, క్లస్టర్ మేనేజర్‌కు 12 లక్షలు
- » **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- » **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- » **ఈమెయిల్:** recruitment@sidbi.in.
- » **దరఖాస్తులకు చివరితేది:** 24.12.2025.
- » **వెబ్‌సైట్:** https://www.sidbi.in/en

నక్షత్రాల ఉష్ణోగ్రతలను కొలవడానికి ఉపయోగించేది?



టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

భౌతిక శాస్త్రం

ఉష్ణం

ఉష్ణోగ్రత మాపక రకాలు

వాయు ఉష్ణోగ్రతా మాపకాలు

ఘన, ద్రవ పదార్థాలతో పోలిస్తే వాయువుల ఉష్ణవ్యాకోచం అనేక రెట్లు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వీటిని ఉపయోగించి తక్కువ ఉష్ణోగ్రతను కచ్చితంగా కొలవచ్చు. ఈ ఉష్ణోగ్రత మాపకాల్లో ఎలాంటి వాయువులైనా ఉపయోగించవచ్చు. ఇవి పరిమాణంలో పెద్దవిగా ఉంటాయి. అందువల్ల వీటిని ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తీసుకెళ్లడం సాధ్యం కాదు. వీటిలో హైడ్రోజన్, నైట్రోజన్, హీలియంలతో పాటు ఏ వాయువునైనా నింపవచ్చు.

నిరోధక ఉష్ణోగ్రతా మాపకాలు

లోహాలను వేడిచేస్తే వాటి నిరోధం పెరుగుతుందనే సూత్రం ఆధారంగా ఈ ఉష్ణోగ్రతా మాపకాలు పనిచేస్తాయి. కానీ వేర్వేరు లోహాల నిరోధాలు వేర్వేరుగా ఉండటం వల్ల వీటిని ఉపయోగించి ఉష్ణోగ్రతలను కచ్చితంగా కొలవలేం. నిరోధక ఉష్ణోగ్రతా మాపకాల్లో ప్లాటినంను వాడతారు.దీన్ని ఉపయోగించి కొలిచే ఉష్ణోగ్రత స్థాయి –200°C నుంచి 1200°C.

అయస్కాంత ఉష్ణోగ్రత మాపకం

పరమశూన్య ఉష్ణోగ్రత –273°C లేదా 0°K-ను కొలవడానికి ఈ ఉష్ణోగ్రతా మాపకాలను ఉపయోగిస్తారు. సాధారణంగా ద్రవస్థితిలో ఉన్న హీలియంను ఇలాంటి మాపకాల్లో వాడతారు.

ఉష్ణ విద్యుత్ ఉష్ణోగ్రతా మాపకం

ఇది సీబెక్ ఫలితం ఆధారంగా పనిచేస్తుంది. దీన్ని ఉపయోగించి క్రిమికీటకాల ఉష్ణోగ్రతలను 0.025°C వరకు కచ్చితంగా కొలవవచ్చు. ఇలాంటి ఉష్ణోగ్రత మాపకాలను Sb, Bi అనే ఉష్ణయుగ్మంతో నిర్మిస్తారు.

సిక్స్ గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతా మాపకం

ఇందులో పాదరసం, ఆల్కహాల్‌ను ఉపయోగిస్తారు. 24 గంటల కాల వ్యవధిలో వాతావరణంలో సంభవించే కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలను కొలవవచ్చు.

బెక్‌మెన్స్ ఉష్ణోగ్రతా మాపకం

వివిధ స్వభావాలు ఉన్న నీటిఆవిరి ఉష్ణోగ్రతలను కొలవడానికి ఈ మాపకాన్ని వాడతారు.

ఉదాహరణ:

1) స్వచ్ఛమైన నీరు 100°C
2) సముద్ర జలం 101°C
3) మలినమైన నీరు 99°C (సుమారు)

బెథిస్కోప్

సముద్రగర్భంలో ఉన్న ఉష్ణోగ్రతలను కొలవడానికి దీన్ని జలాంతర్గామిలో అమరుస్తారు.

క్లినికల్ థర్మోమీటర్

దీన్ని సెంటారియో అనే శాస్త్రవేత్త 1602లో కనుగొన్నాడు. ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఆధునిక క్లినికల్ థర్మామీటర్‌ను 1866లో సర్ థామస్ క్లిఫర్డ్ ఆల్బట్ రూపొందించాడు.

పైరో మీటర్

పరిశ్రమల్లోని బట్టీలు లేదా కొలిమిల నుంచి వెలువడే అత్యధిక ఉష్ణోగ్రతలను కొలవడానికి పైరో మీటర్‌ను ఉపయోగిస్తారు. దీని సహాయంతో 3000°C – 3500°C వరకు ఉష్ణోగ్రతలను కొలవడం సాధ్యపడుతుంది.

ఆప్టికల్ పైరోమీటర్

సూర్యుడు లేదా నక్షత్రాల్లో ఉండే అత్యధిక ఉష్ణోగ్రతలను కొలవడానికి ఉపయోగిస్తారు.

పైరోమీటర్, ఆప్టికల్ పైరోమీటర్లు ఉష్ణ వికిరణం ఆధారంగా పనిచేస్తాయి. కాబట్టి వస్తువుల ఉష్ణోగ్రతలను కొలిచేటప్పుడు వేడి వస్తువులు, ఉష్ణోగ్రత మాపకాల మధ్య భౌతిక స్పర్శ ఉండాల్సిన అవసరం లేదు.

విశిష్టోష్ణం

పదార్థం విశిష్టోష్ణం $S = \frac{1}{m}\frac{Q}{t}$

$$\Rightarrow S \propto \frac{1}{\Delta t}$$

m = పదార్థ ద్రవ్యరాశి,

Q = పదార్థానికి అందించిన ఉష్ణరాశి.

విశిష్టోష్ణం, ఆయా పదార్థాల (ఘన, ద్రవ, వాయు) స్వభావంపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి వేర్వేరు పదార్థాల్లో విశిష్టోష్ణ విలువలు వేర్వేరుగా ఉంటాయి.

పాదరసం

ఇది గది ఉష్ణోగ్రత వద్ద ద్రవస్థితిలో లభించే ఒక లోహ మూలకం. పాదరసాన్ని సిన్నబార్ అనే ముడిపదార్థం నుంచి సంగ్రహిస్తారు. స్వభావరీత్యా వెండిలా మెరవడం వల్ల దీన్ని క్విక్ సిల్వర్ అని కూడా అంటారు. పాదరసం లోహాలతో చర్య జరిపినప్పుడు ఏర్పడిన పదార్థాలను అమాల్గమ్‌లు అంటారు. ఇది Fe(ఇనుము)తో చర్య జరపదు. కాబట్టి దీన్ని ఇనుప పాత్రలో రవాణా/నిల్వ చేస్తారు. పాదరసం మంచి ఉష్ణ వాహకం, విద్యుత్ వాహకం. పాదరస కాలుష్యం వల్ల 'మినిమిటా' అనే వ్యాధి వస్తుంది. తొలిసారిగా ఈ వ్యాధిని జపాన్‌లో కనుగొన్నారు.

ఉష్ణ వ్యాకోచాలు

ఘన పదార్థాల ఉష్ణ వ్యాకోచాలు

ప్రతి ఘన పదార్థంలో ద్రవ్యరాశి మూడు అంశాల వెంబడి అంటే X, Y, Z (X– పొడవు, Y– వెడల్పు, Z– ఎత్తు)లలో విభజితమై ఉంటుంది. ఒక ఘన పరిమాణాన్ని వేడిచేస్తే అది మూడు రకాల వ్యాకోచాలను కలిగి ఉంటుంది.

దైర్ఘ్య వాకోచం: ఘన పదార్థాన్ని వేడిచేస్తే ఏదైనా ఒక అక్షం వెంట వ్యాకోచిస్తే దాన్ని దైర్ఘ్య వ్యాకోచం అంటారు.

విస్తీర్ణ వ్యాకోచం: ఒక ఘన పదార్థాన్ని వేడి చేస్తే ఏదైనా రెండు అంశాల వెంట వ్యాకోచిస్తే దాన్ని విస్తీర్ణ వ్యాకోచం అంటారు.

ఘనపరిమాణ వ్యాకోచం: ఒక ఘన పదార్థాన్ని వేడిచేస్తే అన్ని అక్షాల వెంట వ్యాకోచిస్తే దాన్ని ఘన పరిమాణ వ్యాకోచం అంటారు.

ఒక ఘన పదార్థాన్ని వేడిచేస్తే దానిలో ఉండే వివిధ వ్యాకోచాల నిష్పత్తి 1:2:3గా ఉంటుంది. కాబట్టి ప్రతి ఘనపదార్థం దాని ఘనపరిమాణంలో గరిష్ఠ వ్యాకోచాన్ని కలిగి ఉంటుంది. ఘన పదార్థాలను వేడిచేసినప్పుడు వాటి స్వభావాన్ని బట్టి అణువుల మధ్య బంధ దూరంలో మార్పు వస్తుంది.

- ✶ కొన్ని ఘన పదార్థాలను వేడిచేస్తే వీటి అణువుల మధ్య బంధ దూరం పెరగడం వల్ల ఆ పదార్థాలు వ్యాకోచిస్తాయి.
  ఉదా: Al, Cu, Fe...
- ✶ కొన్ని ఘన పదార్థాలను వేడిచేస్తే వాటి అణువుల మధ్య బంధ దూరం తగ్గి పదార్థాలు సంకోచిస్తాయి.
  ఉదా: ప్లాస్టిక్, రబ్బర్, గాజు, సిల్క్ వస్త్రాలు, తల వెంట్రుకలు, ఫ్యూజు తీగ.
- ✶ కొన్ని ఘన పదార్థాలను వేడి చేసినా లేదా చల్లబర్చినా వాటి అణువుల మధ్య బంధదూరం మారదు. కాబట్టి ఇలాంటి పదార్థాలు సంకోచ, వ్యాకోచాలు చెందవు.
  ఉదా: చెక్కదిమ్మ.

అనువర్తనాలు

- ✶ రెండు వరుస రైలు పట్టాల మధ్యలో తగినంత ఖాళీ వదలడం వల్ల అవి స్వేచ్ఛగా సంకోచ, వ్యాకోచాలు చేయగలుగుతాయి.
  అందుకే రెండు విద్యుత్ స్తంభాలు లేదా టెలిఫోన్ స్తంభాల మధ్య తీగలను కొంచెం వదులుగా బిగిస్తారు.
- ✶ ఒక అల్యూమినియం పాత్రలో ఇనుపపాత్ర బంధించి ఉన్నప్పుడు వాటిని విడదీయాలంటే వేడిచేయాలి. ఇనుము కంటే అల్యూమినియం ఎక్కువగా వ్యాకోచిస్తుంది. అందువల్ల ఇనుప పాత్ర పరిమాణం కంటే అల్యూమినియం పాత్ర పరిమాణం పెరుగుతుంది.
- ✶ ఒకవేళ ఇనుప పాత్రలో అల్యూమినియం పాత్ర బంధించి ఉంటే వాటిని వేరు చేయడం కోసం చల్లబర్చాలి. ఈ సందర్భంలో ఇనుప పాత్ర కంటే అల్యూమినియం పాత్ర ఎక్కువగా సంకోచిస్తుంది.
- ✶ గది ఉష్ణోగ్రత వద్ద ఒక లోహ పలక మధ్య బిందువు వద్ద ఒక రంధ్రం ఉంది. లోహ పలకను వేడిచేసినప్పుడు అది వ్యాకోచించడం వల్ల రంధ్రం వ్యాసం కూడా పెరుగుతుంది.
- ✶ ఎడ్లబండి కొయ్య చక్రంపై వేడిచేసిన ఇనుప చక్రాన్ని అమర్చి నీటిని చల్లినప్పుడు అది సంకోచించి చక్రాన్ని గట్టిగా అదిమి పట్టుకుంటుంది.
- ✶ విద్యుత్ బల్బులను సీల్ చేయడం కోసం ప్లాటినం(Pt)ను ఉపయోగిస్తారు. గాజు, ప్లాటినంల సంకోచ వ్యాకోచాలు పరస్పరం సమానంగా ఉండటమే దీనికి కారణం.
- ✶ ఇంటి పైకప్పుల నిర్మాణంలో కాంక్రీట్‌తో పాటు స్టీలును ఉపయోగిస్తారు. ఆ రెండు పదార్థాల సంకోచం, వ్యాకోచాలు పరస్పరం సమానంగా ఉండటమే దీనికి కారణం.
- ✶ ఇనుప బ్రిడ్జిలను నిర్మించాక వాటిని గోళాకారం లేదా స్థూపాకారం ఉన్న నిర్మాణాలపై ఉంచితే అవి స్వేచ్ఛగా సంకోచ వ్యాకోచాలు చెందుతాయి.
- ✶ వేడి గాజు పలకపై చల్లటి ద్రవాన్ని చల్లితే గాజు పొరల మధ్య అసమాన సంకోచాల వల్ల అది పగిలిపోతుంది.
- ✶ గాజు పలకపై వేడి ద్రవాన్ని చల్లితే గాజు పొరల మధ్య అసమాన వ్యాకోచాల వల్ల అది పగిలిపోతుంది.
- ✶ ఇన్వార్ స్టీల్ అనే పదార్థంలో సంకోచ, వ్యాకోచాలు పరిగణనలోకి తీసుకోలేనంత తక్కువగా ఉంటాయి. కాబట్టి ఈ పదార్థాన్ని శృతి దండాలు, మీటర్ స్కేలు, గోడ గడియారాల్లోని లోలకాల తయారీలో ఉపయోగిస్తారు.

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఏ ఉష్ణోగ్రత వద్ద నీటికి గరిష్ఠ సాంద్రత ఉంటుంది?
   ఎ) –4°C బి) 4°C
   సి) 60°C డి) 100°C
2. నీటి అసంగత వ్యాకోచ ధర్మాన్ని ఏ పదార్థ స్వభావంతో పోల్చవచ్చు?
   ఎ) రబ్బర్ బి) ప్లాస్టిక్
   సి) ట్రైమెటల్ డి) పైవన్నీ
3. క్రిమి కీటకాల ఉష్ణోగ్రత కొలవడానికి ఉపయోగించే ఉష్ణోగ్రతా మాపకం?
   ఎ) సిక్స్–గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతా మాపకం
   బి) పైరోమీటర్
   సి) సీబెక్ ఉష్ణవిద్యుత్ ఉష్ణోగ్రతా మాపకం
   డి) అయస్కాంత ఉష్ణోగ్రతా మాపకం
4. ఉష్ణశక్తి యాంత్రికశక్తిగా ఎందులో మారుతుంది?
   ఎ) వాహనం బి) ఫ్యాన్
   సి) ఇస్త్రీపెట్టె డి) విద్యుత్ హీటర్
5. 80°C వద్ద ఉన్న వేడి టీ 70°Cకు చల్లారడానికి అయిదు నిమిషాల సమయం అవసరం. తిరిగి 70°C నుంచి 60°Cకు చల్లారడానికి కావాల్సిన సమయం?
   ఎ) అయిదు నిమిషాలు
   బి) అయిదు నిమిషాల కంటే ఎక్కువ
   సి) అయిదు నిమిషాల కంటే తక్కువ
   డి) ఏదీకాదు
6. ఒక ఇంధనం నుంచి వెలువడే ఉష్ణరాశిని దేనితో కొలుస్తారు?
   ఎ) ఉష్ణోగ్రతా మాపకం
   బి) సాధారణ కెలోరీమీటర్
   సి) బోలోమీటర్
   డి) బాంబు కెలోరీమీటర్
7. రాగి పాత్రలో వేడి ద్రవాన్ని నింపి ఇనుపబల్లపై ఉంచితే అది ఏ పద్ధతి వల్ల చల్లారుతుంది?
   ఎ) ఉష్ణవహనం బి) ఉష్ణ సంవహనం
   సి) ఉష్ణ వికిరణం డి) ఎ, బి
8. ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించేందుకు ఉపయోగించే థర్మోస్టాట్‌ను దేనితో తయారుచేస్తారు?
   ఎ) ఇనుము, ఇత్తడి బి) ఇనుము, రాగి
   సి) రాగి, ఉక్కు డి) ఇత్తడి, రాగి
9. థర్మాస్‌ఫ్లాస్క్‌లోని వేడిద్రవం ఏ పద్ధతి వల్ల ఉష్ణాన్ని నష్టపోదు?
   ఎ) ఉష్ణవహనం బి) ఉష్ణ సంవహనం
   సి) ఉష్ణ వికిరణం డి) పైవన్నీ
10. ఉష్ణోగ్రత మాపకం కనిష్ఠ రీడింగ్ ఎల్లప్పుడూ దేనికి సమానం?
    ఎ) మంచు ఉష్ణోగ్రత
    బి) పాదరస ఉష్ణోగ్రత
    సి) ఆల్కహాల్ ఉష్ణోగ్రత
    డి) నీటి ఆవిరి ఉష్ణగ్రత
11. ఇనుప పాత్రలో అల్యూమినియం పాత్ర ఉంచారు. వీటిని వేరు చేయాలంటే?
    ఎ) ఆ రెండు పాత్రలు వేడి చేయాలి
    బి) ఆ రెండు పాత్రలూ చల్లని నీటిలో ముంచాలి
    సి) ఆ రెండు పాత్రలను సుత్తితో కొట్టాలి
    డి) పైవన్నీ
12. నీటి అసంగత వ్యాకోచం తగ్గించేందుకు దానిలో ఏ ద్రవం కలపాలి?
    ఎ) ఇథైల్ గ్లైకాల్ బి) బెంజీన్
    సి) పెట్రోలు డి) కిరోసిన్
13. విద్యుత్ ఇస్త్రీపెట్టెను కనుగొన్నవారు?
    ఎ) ప్రివోస్ట్ బి) కూలుంబ్
    సి) హెన్రీషెలె డి) విలియం గిల్‌బర్ట్
14. పగటి సమయంలో చంద్రుడి సగటు ఉష్ణోగ్రత ఎంత?
    ఎ) 25°C బి) 50°C
    సి) 75°C డి) 100°C

సమాధానాలు

1) బి; 2) డి; 3) సి; 4) ఎ; 5) బి; 6) డి; 7) డి; 8) ఎ; 9) డి; 10) ఎ; 11) బి; 12) ఎ; 13) సి; 14) డి.

జనరల్ నాలెడ్జ్ ఫర్ గ్రూప్స్

వివిధ శాస్త్రాలు - అధ్యయనాలు

కార్పాలజీ	:	విత్తనాలపై అధ్యయనం
సైటాలజీ	:	మొక్కలు, జంతువుల కణాలపై అధ్యయనం
కార్డియాలజీ	:	గుండె వ్యాధులకు సంబంధించిన అధ్యయనం
కాస్మాలజీ	:	విశ్వం గురించిన అధ్యయనం
క్రిప్టోగ్రఫీ	:	రహస్య సంకేతాలతో రాసిన చేతిరాతలపై అధ్యయనం
సైటోపాథాలజీ	:	మొక్కల వ్యాధులపై అధ్యయనం

బడే మాలిక్ అనే బిరుదు ఎవరికి ఉంది?

తెలంగాణ కవులు - సాహిత్యం

కాకతీయుల కాలం

విశ్వేశ్వర దేశికుడు (1200–1290): ఇతడినే విశ్వేశ్వర దేశికుడు లేదా శివదేవుడు అంటారు. ఇతడు 'శివతత్వ రసాయనం' రచించాడు. శివదేవుడు కేరళ ప్రాంతానికి చెందిన కీర్తి శంభుని శిష్యుడు. ఇతడు తెలంగాణకు వచ్చి స్థిర పడ్డాడు. ఇక్కడ అనేక మఠాలు (కాళేశ్వరం, ఏలేశ్వరం), దేవాలయాలు (మంథెన, వెల్లాల, గోళగి) నిర్మించాడు. ఇతడు కాకతీయ గణపతి దేవుడి దీక్షా గురువు. ఇతడు రుద్రమదేవి పాలనను, ప్రతాపరుద్రుడి యువరాజత్వాన్ని ప్రశంసించాడు. గణపతి దేవుడి నుంచి 'మందిరం', రుద్రమదేవి నుంచి 'వెలగపూడి' అనే గ్రామాలను పొందాడు. ఈ రెండింటినీ కలిపి 'గోళగి' అనే అగ్రహారంగా మార్చాడు. అక్కడ శివాలయం, ప్రసూతి వైద్యశాల నిర్మించాడు.

గోన బుద్ధారెడ్డి (1210–1240): రంగనాథ రామాయణం రాశాడు. ఇది తెలుగులో తొలి రామాయణం. ఇందులో.. ఇంద్రుడు కోడై కూయడం, లక్ష్మణుడు ఏడుగీతలు గీయడం, ఊర్మిళ నిద్ర, లక్ష్మణ దేవుడి నవ్వు లాంటి కథలు కూడా రాశాడు. దీన్ని ద్విపద కావ్యంలో రచించాడు.

శివదేవయ్య: 'పురుషార్థసారం' గ్రంథాన్ని రచించాడు. ఇతడు గణపతిదేవుడు, రుద్రమదేవి, ప్రతాపరుద్రుడి వద్ద మంత్రిగా పనిచేసి మన్ననలు పొందాడు. సంస్కృతాంధ్ర కవితా పితామహుడిగా కీర్తి పొందాడు.

ఈశ్వర భట్టోపాధ్యాయుడు (1262): ఇతడు మయూరసూరి పుత్రుడు. తన తల్లి పేరుతో, భార్య పేరుతో బూదపురంలో రెండు చెరువులు తవ్వించాడు. అక్కడ దేవాలయాలు నిర్మించాడు. ఇతడు బూదపుర శాసనాన్ని నిర్మించాడు. ఇది మహబూబ్ నగర్ జిల్లాలో ఉంది.

కుప్పాంబిక (1230–1300): ఈమె తొలి తెలుగు/ తెలంగాణ కవయిత్రి. మొల్ల కంటే ముందే అనేక కవిత్వాలు రచించారు.

చక్రపాణి రంగనాథుడు: శివభక్తి దీపిక, గిరిజాది నాయక శతకం, చంద్రాభరణ శతకం, శ్రీగిరినాథ విక్రయం, వీరభద్ర విజయం (సంస్కృతం) రచించాడు. ('వీరభద్ర విజయం' తెలుగులో పోతన రాశాడు)

కపర్ది: అపస్తంభ శ్రౌత సూత్ర భాష్యం, భరద్వాజ గృహ్యాసూత్ర భాష్యం, అపస్తంభ గృహ్యాపరిశిష్ట భాష్యం, శ్రౌత కల్పకావృత్తి, దివ్య పూర్ణభాష్యం ఇతడి ప్రసిద్ధ గ్రంథాలు. ఇతడు ప్రఖ్యాత వ్యాఖ్యాత మల్లినాథసూరి తండ్రి. మెదక్ జిల్లా కొలిచెలిమివాసి. ఇతడు గొప్ప భాష్యకారుడు.

గంగాధర కవి: మహాభారతాన్ని నాటక రూపంలో రచించాడు.

అప్పయార్యుడు: జినేంద్రకల్యాణాభ్యుదయం రాశాడు.

మంచన: కేయూర బాహు చరిత్ర రాశాడు.

క్షేత్రయ్య అసలు పేరు వరదయ్య. ఈయనది కృష్ణాజిల్లా మొవ్వ గ్రామం. ఈయన గోల్కొండ రాజు ఆస్థానంలో కొంతకాలం ఉన్నారు. చివరకు తమిళనాడు ప్రాంత పాలకుడైన విజయ రాఘవనాయకుడి ఆస్థానంలో స్థిరపడ్డారు. అనేక క్షేత్రాలు దర్శించడం వల్ల ఈయనకు 'క్షేత్రయ్య'అనే పేరు శాశ్వతంగా నిలిపోయిందని చరిత్రకారులు భావిస్తున్నారు. ఈయన అబ్దుల్లా కుతుబ్‌షాపై 12 వేల పద్యాలు రచించారు. వాటిని విజయ రాఘవ నాయక రాజుకు అంకితం చేశారు.

శేషాద్రి రమణ: ఇతడు సంస్కృతంలో యయాతి చరిత్ర, ఉషా రాగోదయం (నాటకం) రచించాడు. యయాతి చరిత్రను తెలుగులో పొన్నెగంటి తెనగానచార్యుడు గోల్కొండ రాజు ఇబ్రహీం కుతుబ్‌షా కాలంలో రాశాడు.

మారన (1289–1323): ఇతడు తెలుగులో తొలి పురాణమైన 'మార్కండేయ పురాణం' తెలుగులో తొలి వ్యాకరణ గ్రంథమైన 'ఆంధ్రభాషాభూషణం' రాశాడు.

కేతన: ఇతడు 'విజ్ఞానేశ్వరీయం' రాశాడు. ఇది తెలుగులో తొలి శిక్షాస్మృతి. ఇది యజ్ఞవల్క్యుడి స్మృతికి అనువాదం.

విద్యానాథుడు (1289–1323): ప్రతాపరుద్ర యశోభూషణం, ప్రతాపరుద్ర కల్యాణం గ్రంథాలను రాశాడు. వీటిలో ప్రతాపరుద్రుడి యశోగానం కనిపిస్తుంది.

కుమారస్వామి: 'సోమిపథి రత్నాపణ' గ్రంథాన్ని రాశాడు.

చిలకమర్తి తిరుమలాచార్యులు: 'రత్నశాణ'

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
తెలంగాణ చరిత్ర

రచించాడు. భట్టుమూర్తి 'నరసభూపాతియం' దీని అనువాదమే.

అగస్త్యుడు (1289–1323): బాల భారతం, కృష్ణ చరిత్ర (గద్య కావ్యం), నలకీర్తి కౌముది (పద్య కావ్యం), మణిపరీక్ష (లక్ష్మీ స్తోత్రం), లలిత సహస్రనామం, శివ సంహిత, శివస్తవం తదితర 74 గ్రంథాలు రచించాడు.

గంగాదేవి అగస్త్యుడి శిష్యురాలు. ఈమె విజయనగర రాజైన కుమార కంపరాయలను వివాహం చేసుకుంది. 'మధుర విజయం' గ్రంథంలో భర్త ఘన విజయాలను వివరించింది.

తిక్కన: ఈయన భారతాన్ని తెలుగులోకి అనువదించారు.

- 'నన్నయ' రాజరాజనరేంద్రుడి, 'తిక్కన' గణపతిదేవుడి, 'ఎర్రన' ప్రోలయ వేమారెడ్డి ఆస్థానంలో ఉన్నారు. ఈ ముగ్గురిని 'కవిత్రయం'గా పేర్కొంటారు.
- మల్లికార్జునుడు, హుళక్కి భాస్కరుడు, రుద్రదేవుడు.. ఈ ముగ్గురు కలిసి 'భాస్కర రామాయణం' రచించారు.

రేచర్ల పద్మనాయకులు

విద్యారణ్య స్వామి: ఈయన శృంగేరి పీఠాధిపతి. 'సంగీతసారం' గ్రంథాన్ని రచించారు. విద్యారణ్య స్వామి మహామేధావి, కవి, తాత్వికుడు. హరిహర రాయలు, బుక్కరాయలకు విజయనగర రాజ్యాన్ని స్థాపించడానికి ప్రేరణ ఇచ్చారు. విద్యారణ్యుడు ఏకశిలానగరవాసి అని 21వ శృంగేరి పీఠాధిపతి సచ్చిదానంద భారతి ఆస్థాన విద్వాంసుడైన కాశీ లక్ష్మణ శాస్త్రి 'గురువంశ కావ్యం'లో పేర్కొన్నాడు.

సాయనుడు: ఇతడు చతుర్వేదాలకు భాష్యం రాశాడు. పురుషార్థ సుధానిధి, ఆయుర్వేద సుధానిధి, యజ్ఞతంత్ర సుధానిధి తదితర రచనలు చేశాడు.

పద్మనాయక భూపాలుడు: ఇతడు సారంగధర చరిత్ర రాశాడు. ఇతడికి 'సర్వజ్ఞ' అనే బిరుదు ఉంది.

విశ్వేశ్వరుడు: చమత్కార చంద్రిక, వీరభద్ర విజృంభణ గ్రంథాలను రాశాడు.

కవిభల్లటుడు: గుణమంజరి, పదమంజరి, శూద్రక రాజచరిత్రం, బేతాళ పంచవింశతి ఇతడి ప్రసిద్ధ రచనలు.

మడికి సింగన: సకలనీతి సమ్మతం, పద్మపురోణోత్తర ఖండం, భాగవత దశమ స్కంధం (ద్విపదం), జ్ఞాన వాశిష్ట రామాయణం మొదలైనవి రచించాడు.

సర్వజ్ఞ సింగభూపాలుడు: రసావర్ణ సుధాకరం, సంగీత సుధాకరం, కందర్ప సంభవం, కువలయావళి (రత్నపాంచాలిక) లాంటి రచనలు చేశాడు. ఇతడు బహుముఖ ప్రజ్ఞాశాలి. సంగీత నాట్య మర్మజ్ఞుడు. కవి, నాటకకారుడు. ఇతడు అనేక మంది కవి, పండితులను పోషించాడు. సారంగదేవుడు రచించిన 'సంగీత రత్నాకరం' గ్రంథానికి 'సంగీత సుధాకరం' పేరుతో వ్యాఖ్యానం చేశాడు. రసావర్ణ సుధాకరం అనేది అలంకార శాస్త్రం.

గౌరన: నవనాథ చరిత్ర (దీన్నే శ్రీగిరి పండితుడు చంపువుగా రాశాడు), లక్ష్మణ దీపిక, హరిశ్చంద్రోపాఖ్యానం లాంటి అనేక గ్రంథాలు రచించాడు. ఇతడికి 'సరస సాహిత్య లక్షణ చక్రవర్తి', 'ప్రతివాద మదగజ వంచాననుడు' అనే బిరుదులు ఉన్నాయి. మార్కండేయ, స్కంధ పురాణాల్లో ఉన్న హరిశ్చంద్ర మహారాజు కథే హరిశ్చంద్రోపాఖ్యానం మూలకథ. శ్రీగిరి పండితుడు రెడ్డిరాజుల కాలంలో నవనాథ చరిత్రను చంపువుగా రాశాడు.

బమ్మెర పోతన: పోతన 'వీరభద్ర విజయం', 'భోగినీ దండకం', 'మహాభాగవతం' (తెలుగులో) రచించాడు. ఈయన కొంతకాలం మూడో సింగభూపాలుని ఆస్థానంలో ఉన్నారు. పోతన భాగవతంలో పేర్కొన్న ఏకశిలానగరం నేటి ఓరుగల్లే (వరంగల్). పోతన జన్మస్థలమైన బమ్మెర ఈ జిల్లాలోనే ఉంది. అంతకుముందు ఇది నల్లగొండ జిల్లాలోని గ్రామం. వీరభద్ర విజయంలోని మూలకథ.. శివుడిని ఆహ్వానించకుండా దక్షుడు యజ్ఞం నిర్వహించడం, శివుడి కోప సంకల్పంతో పుట్టిన వీరభద్రుడు దాన్ని ధ్వంసం చేయడం, దక్షుడి శిరస్సు ఖండించడం. భోగినీ దండకంలో నాటి పాలకుల భోగలాలసత్వాన్ని వర్ణించారు. పోతన భాగవతం తెలుగులో భక్తికి మారుపేరుగా నిలిచింది. ఇందులో ప్రహ్లాద చరిత్ర, గజేంద్ర మోక్షం, వామనావతార ఘట్టం, శ్రీకృష్ణ చరిత్ర మొదలైనవాటిని పోతన రమ్యంగా వర్ణించారు.

కొరవి గోపరాజు: 'సింహాసన ద్వాత్రింశిక' రచించాడు. ఇది కథాకావ్యం. ఈ గ్రంథానికి మూలం విక్రమార్క చరిత్ర అనే సంస్కృత కావ్యం. పాల్కురికి తర్వాత తెలంగాణ సాంఘిక జీవితాన్ని విస్తృతంగా వర్ణించిన కావ్యం ఇదే.

కుతుబ్‌షాహీల యుగం (1518–1687)

సుల్తాన్ కులీ: ఇతడికి బడే మాలిక్ (దొడ్డ ప్రభువు) అనే బిరుదు ఉంది.

జంషీద్: కూచిపూడి భాగవతులకు 'కూచిపూడి' గ్రామాన్ని దానం చేశాడు.

ఇబ్రహీం కుతుబ్‌షా: ఇతడిని మల్కిభరాముడిగా పేర్కొన్నారు. ఇతడి ఆస్థానంలో అనేక మంది కవులు ఉండేవారు. వీరిలో ముఖ్యమైనవారు..

అద్దంకి గంగాధరుడు: ఇతడు 1565లో తపతీ సుందరోపాఖ్యానం (తపతీ సంవరణోపాఖ్యానం) రచించి ఇబ్రహీం కుతుబ్‌షాకు అంకితం చేశాడు. 'వసుచరిత్ర'ను దీని ఆధారంగానే రాశారు (1570). అద్దంకి గంగాధరుడు రామరాజ భూషణుడితో పోల్చదగిన ప్రతిభావంతుడైన కవి.

కందుకూరి రుద్రకవి: సుగ్రీవ విజయం (తొలి యక్షగానం), నిరంకుశోపాఖ్యానం, జనార్దనాష్టక స్తోత్రం, గువ్వల చెన్నని శతకం మొదలైనవాటిని రచించాడు. అగ్రశ్రేణి కవుల్లో ఒకరైన రుద్రకవి నల్లగొండ జిల్లాలోని దేవరకొండ సమీపంలో ఉన్న కందుకూరు గ్రామ నివాసి. నిరంకుశోపాఖ్యానం శృంగార ప్రధానమైన సాంఘిక కావ్యం.

పొన్నెగంటి తెలగన: ఇతడు 'యయాతి చరిత్ర' రాశాడు. ఇది అచ్చ తెలుగులో రచించిన తొలి గ్రంథం.

మహమ్మద్ కులీకుతుబ్‌షా: ఇతడు తన ప్రేయసి భాగమతి పేరుపై భాగ్యనగరం నిర్మించాడు. బాగ్ అంటే 'ఉద్యానం' అని అర్థం. చార్మినార్ (1591), హైదరాబాద్ (1593)ను కూడా ఇతడే నిర్మించాడు. ఇతడు మీర్జా మహమ్మద్ అమిన్, వజీహీ, గవాసీ తదితర ప్రముఖ కవులను ఆదరించాడు. మహమ్మద్ కులీకుతుబ్‌షా ఉర్దూ కవితల సంకలనాన్ని దివాన్ పేరుతో అతడి అల్లుడు సుల్తాన్ మహమ్మద్ కుతుబ్‌షా వెలువరించాడు.

సారంగు తమ్మయ్య: హరిభక్తి సుదోదయం, వైజయంతీ విలాసం రచించాడు. సారంగు తమ్మయ్య కుతుబ్‌షాకు ఆప్తుడిగా వ్యవహరిస్తూనే.. కలంపట్టి కమనీయమైన కావ్యరచనలు చేశాడు. వైజయంతీ విలాసం గ్రంథం తెలుగు శృంగార కావ్యాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. నాటి పాలకుల భోగలాలసతను మరో కోణం నుంచి చిత్రించిన కావ్యం ఇది.

నేబతి కృష్ణమంత్రి: 'రాజనీతి రత్నాకరం' అనే గ్రంథం రాశాడు.

ఎల్లారెడ్డి: బాలభారతం (ఆగస్త్యుడి రచనకు అనువాదం), కిరాతార్జునీయం (భారవి రచనకు అనువాదం) రాశాడు.

మల్లారెడ్డి: షట్చక్రవర్తి చరిత్ర, శివధర్మోత్తరం, పద్మపురాణం తదితర రచనలు చేశాడు.

అబ్దుల్లా కుతుబ్‌షా: సంస్కృత 'శుకసప్తతి'ని 'యతినామా' పేరుతో పర్షియన్ భాషలోకి అనువాదం చేశాడు. ఇతడి పాలనా కాలం ఉర్దూ భాషకు స్వర్ణయుగంగా ఉంది. ఇతడు కవి, పండిత పోషకుడే కాకుండా స్వయంగా గొప్ప కవి. అబ్దుల్లా పేరుతో కవితలు రాశాడు. ఇతడి ఆస్థానంలో అనేక మంది పండితులు ఉండేవారు. వారిలో ప్రధాన కవులు–వారి రచనలు..

- గవాసి ఇబిన్ నిషాత్ – తోతినామా.
- తబియా – బహురావగుల్.
- తులసీమూర్తి – సంగీత విద్వాంసుడు.
- క్షేత్రయ్య – రాజుపై 12 వేల కృతులు రాశారు.
- మరింగంటి వేంకట నరసింహాచార్యులు – హరివాసర మాహాత్మ్యం.
- చరిగొండ నరసింహ – శశిబిందు చరిత్ర.
- రాజలింగ కవి – కూర్మపురాణం.
- కోన నారాయణ – వజ్రాభ్యుదయం.
- పిల్లలమర్రి వేంకటపతి – రాజేశ్వర విలాసం.
- గోపతి లింగ కవి – చెన్నబసవ పురాణం.

సురభి మాధవరాయలు: చంద్రికా పరిణయం అనే ప్రౌఢ కావ్యాన్ని శ్లేష అనుప్రాసాది శబ్ద చిత్ర నిపుణత్వంతో రచించాడు.

ఎలకూచి బాలసరస్వతి: సుభాషిత రత్నావళి, మాధవ రాఘవ పాండవీయం రాశాడు. ఇతడు భర్తృహరి సంస్కృతంలో రాసిన శృంగార, నీతి, వైరాగ్య శతకాలను సుభాషిత రత్నావళి పేరుతో అనువాదం చేసి మాధవ రాయల తండ్రి మల్లభూపాలుడికి అంకితం చేశాడు.

అప్పకవి: సాధ్వీజన ధర్మం (ద్విపద కావ్యం), అనంతవ్రతకల్పం (కావ్యం), అంబికావాదం (యక్షగానం), కవి కల్పకం (లక్షణ గ్రంథం) రాశాడు.

పోనుగోటి జగన్నాథాచార్యులు: కుముదవల్లి విలాసం (ఇది భక్తరామదాసు జీవితానికి దగ్గరగా ఉండటం గమనార్హం)

కంచర్ల గోపన్న: దాశరథీ శతకం రాశారు. ఈయనను భక్తరామదాసుగా పేర్కొంటారు. ఈయన అక్కన్న, మాదన్న మేనల్లుడు. 1650లో భద్రాచలం తహశీల్దార్‌గా నియమితులయ్యారు.

భద్రాచలంలో రామాలయం నిర్మించారు. అబుల్‌హసన్ తానీషా ఈయనను గోల్కొండలో బంధించాడు. గోపన్న భక్తికి మెచ్చి చివరకు విడుదల చేశారు.

పెన్గలూరి వెంకటాద్రి:
భువన మోహిని విలాసం రాశారు.

విశ్వనాదయ్య: సిద్ధేశ్వర పురాణం (ద్విపదం) రచించారు.

అన్నంభట్టు: తర్క సంగ్రహం రాశారు.

కృష్ణమాచార్యులు: భగవద్గీత (ద్విపద) రాశారు.

What is the profession of Bharat?

Model Questions

BANK EXAMS
REASONING

Directions (Q.1-5): Study the following information to answer the given questions.

Seven friends, viz Manjit, Naveen, Parul, Hitesh, Tarun, Raghu and Sahil, are pursuing their PhD in different subjects Maths, History, Political Science, Chemistry, Economic, Accounts and Geography, but not necessarily in the same order. They study in three different universities, viz P, Q and S. At least two friends study in the same university. Hitesh is studying Political Science in university P. The one who is studying History is not from university S. Sahil is studying Geography in university Q with only Naveen. Manjit is not studying Economics and is not from university P. Raghu is studying Accounts and is not from university P. Tarun is studying Chemistry but not from university P. No one studies Maths or Economics in university P.

1. Which of the following represents the group that studies in university S?
1) Hitesh, Naveen
2) Parul, Raghu, Tarun
3) Manjit, Tarun
4) Tarun, Raghu, Manjit
5) None of these

2. Parul is studying in which of the following universities?
1) P 2) Q 3) S
4) Can't be determined
5) None of these

3. Which of the following combinations is true?
1) Manjit-Economics-university S
2) Naveen-History-university Q
3) Parul-History-university S
4) Tarun-Chemistry-university Q
5) None of these

4. Naveen studies which subject in PhD?
1) History 2) Maths
3) Economics
4) Can't be determined
5) None of these

5. Who among the following is studying History in PhD?
1) Naveen 2) Parul
3) Raghu 4) Manjit
5) None of these

Directions (Q.6-11): Read the following information carefully and answer the given questions.

Eight friends Aman, Bharat, Rohit, Dinesh, Ishant, Farhan, Aditya and Hirender are sitting around a circular table, facing the centre but not necessarily in the same order. Each of them has a different designation, viz Banker, Teacher, Company MD, Politician, Corporate Leader, General Manager, Specialist Officer and CEO. Aman sits third to the right of the CEO. Only two people sit between the CEO and Hirender. The Specialist Officer and the Company MD are immediate neighbours. Neither Aman nor Hirender is either a Specialist Officer or a Company MD. The Specialist Officer is not an immediate neighbour of the CEO. The Banker sits second to the left of Ishant. Ishant is not an immediate neighbour of Hirender. The Banker is an immediate neighbour of both the Politician and the Corporate Leader. The Corporate Leader sits third to the right of Bharat. Bharat is not a Specialist Officer. Rohit sits on the immediate right of the Teacher. Aman is not a Teacher. Farhan is not an immediate neighbour of Aman. Aditya is not an immediate neighbour of the Banker.

6. Four of the following five are alike in a certain way based on the given arrangement and thus form a group. Which is the one that does not belong to that group?
1) Farhan – Teacher
2) Aditya – General Manager
3) Dinesh – Banker
4) Aman – Corporate Leader
5) Bharat – CEO

7. Who amongst the following sits third to the left of Ishant?
1) Banker 2) Aditya 3) Aman
4) Corporate Leader 5) Bharat

8. Who among the following is a General Manager?
1) Aman 2) Rohit 3) Hirender
4) Aditya 5) Dinesh

9. What is the profession of Bharat?
1) Teacher 2) Banker
3) Company MD
4) Specialist Officer
5) Corporate Leader

10. Who among the following is a Politician?
1) Rohit 2) Farhan 3) Aditya
4) Hirender5) Aman

11. Which of the following is true with respect to the given seating arrangement?
1) The Politician is an immediate neighbour of the Specialist Officer.
2) Aditya sits second to the right of Dinesh.
3) The Politician and the Company MD are immediate neighbours.
4) The Teacher sits on the immediate left of the CEO
5) None of these

Directions (Q.12-16): Study the following information to answer the given questions.

In a certain code language:

'firefighters are armymen' is written as 'tee mee kee',
'courageous people are armymen' is written as 'kee loo nee tee',
'courageous being enthusiastic' is written as 'loo pee jee',
'people are enthusiastic' is written as 'kee nee pee' and
'positive people are unpleasant'is written 'nee kee dee see'.

12. What is the code for 'being'?
1) loo 2) jee 3) kee
4) pee 5) None of these

13. Which of the following may be the possible code for 'unpleasant firefighters are positive'?
1) dee see tee mee
2) dee see kee mee
3) see tee mee kee
4) dee see jee loo
5) None of these

14. What does 'pee' stand for?
1) courageous 2) positive
3) army men 4) enthusiastic
5) None of these

15. Which of the following is represented by the code 'see jee tee pee dee kee loo'?
1) unpleasant armymen enthusiastic being are positive firefighters
2) unpleasant armymen enthusiastic courageous positive are being
3) unpleasant armymen being enthusiastic are positive people
4) unpleasant armymen being are enthusiastic people.
5) None of these

16. Which of the following is the code for 'firefighters armymen belong to positive people'?
1) tee kee cee que loo dee
2) mee cee loo dee kee see
3) mee tee cee too dee nee
4) mee tee cee toe nee see
5) Can't be determined

Directions (Q.17-21): Study the information and answer the given questions.

Seven people P, Q, R, S, T, U and V live on separate floors of a 7-floor building. Ground floor is numbered 1, first floor is numbered 2 and so on until the topmost floor is numbered 7. Each of one of these is travelling to a different city, viz Delhi, Mumbai, Patna, Chennai, Kolkata, Bengaluru and Lucknow but not necessarily in the same order. Only three people live above the floor on which P lives. Only one person lives between P and the one travelling to Bengaluru. U lives immediately below the one travelling to Mumbai. The one travelling to Mumbai lives on an even-numbered floor. Only three people live between the ones travelling to Bengaluru and Patna. T lives immediately above R. T is not travelling to Patna. Only two people live between Q and the one travelling to Kolkata. The one travelling to Kolkata lives below the floor on which Q lives. The one travelling to Delhi does not live immediately above or immediately below Q. S does not live immediately above or immediately below P. V does not travel to Chennai.

17. Which of the following is true with respect to V as per the given information?
1) The one who lives immediately below V is travelling to Mumbai.
2) V lives on floor no. 7
3) V lives immediately below T
4) V lives on the lowermost floor
5) V is travelling to Bengaluru

18. Who among the following lives on floor no. 3?
1) The one travelling to Chennai
2) The one travelling to Kolkata
3) R 4) V 5) T

19. Who lives on the floor immediately above T?
1) P 2) Q 3) S 4) V 5) U

20. To which of the following cities is S travelling?
1) Mumbai 2) Bengaluru
3) Patna 4) Kolkata
5) Chennai

21. How many people live between the floors on which S and the one travelling to Mumbai live?
1) None 2) Two 3) One
4) More than three 5) Three

Answers and Explanations

(1-5):

Friend	University	Subject
Manjit	S	Maths
Naveen	Q	Economics
Parul	P	History
Hitesh	P	Political Science
Raghu	S	Accounts
Sahil	Q	Geography
Tarun	S	chemistry

1. 4 **2.** 1 **3.** 5
4. 3 **5.** 2

(6-11):

6. 5 **7.** 4 **8.** 1
9. 3 **10.** 2 **11.** 4

(12-16):

firefighters are armymen → tee mee kee...(i)
courageous people are armymen → kee loo nee tee...(ii)
courageous being enthusiastic → loo pee jee...(iii)
people are enthusiastic → kee nee pee...(iv)
positive people are unpleasant → nee kee dee see...(v)
From (i), (ii) and (iv) are → kee
From (i) and (ii) armymen → tee
From (i) firefighters → mee
From (iii) and (iv) enthusiastic → pee
From (ii), (iv) and (v) people → nee
From (ii) and (iii) courageous → loo
From (iii) being → jee
From (v) positive/unpleasant → dee/see

12. 2 **13.** 2 **14.** 4
15. 2 **16.** 5

(17-21):

Person	Floor	City
S	7	Chennai
Q	6	Patna
V	5	Lucknow
P	4	Mumbai
U	3	Kolkata
T	2	Bengaluru
R	1	Delhi

17. 1 **18.** 2 **19.** 5
20. 5 **21.** 2